



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:89:- గురువారం 13 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్







## ఢిల్లీ పేలుళ్ల బాధితులకు ప్రధాని పరామర్శ

ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి పీఎం మోదీ
బాధితులతో నేరుగా మాట్లాడిన ప్రధాని
ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా

ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. 4



## ఆత్మాహుతి దాడిలో మరో కారు

4

గుర్తించిన కారు కోసం గాలింపు

## దేశ భద్రత అందరి బాధ్యత

నిఘా, భద్రతా దళాలే మన దేశానికి నిజమైన హీరోలు

- విజయనగరంలో ఐసిస్ ఉగ్రకుట్రను భగ్నం చేసిన తీరును గుర్తుచేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- దేశ భద్రతను ప్రాంతీయ పార్టీలు విస్మరించవద్దు
- నకిలీ లౌకికవాదం, బుజ్జగింపు రాజకీయాలు ప్రమాదకరమని హెచ్చరిక
- ప్రతి పౌరుడూ అప్రమత్తంగా ఉండాలని పిలుపు



దేశ భద్రత కేవలం కేంద్ర ప్రభుత్వానికో, దిల్లీలోని కొందరికో పరిమితమైన అంశం కాదని, గ్రామ పంచాయతీ నుంచి రాజధాని వరకు ప్రతి ఒక్కరి సమష్టి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఎలాంటి గుర్తింపు ఆశించకుండా దేశాన్ని రక్షించే నిఘా, భద్రతా దళాలే నిజమైన హీరోలని ఆయన కొనియాడారు. ఢిల్లీ పేలుడు ఘటన, ఫరీదాబాద్ లో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాల స్వాధీనం నేపథ్యంలో... దేశ భద్రత, అంతర్గత ముప్పులపై ఆయన తన సోషల్ మీడియా పోస్టులో కీలకమైన వ్యాఖ్యలు చేశారు. 02




## 5.9 లక్షల ఇళ్లల్లో గృహ ప్రవేశాలు

- పేదల సొంతింటి కలను సాకారం చేస్తాం

వచ్చే ఉగాది నాటికి పూర్తి చేస్తాం

**అన్నమయ్య :** తమది పేదల ప్రభుత్వమని.. వారికి న్యాయం చేసేందుకు పనిచేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. చిన్నమండెం మండలం దేవగుడిపల్లిలో గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. మూడు లక్షల గృహాలను వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. 17 నెలల్లో ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ప్రసంగించిన సీఎం చంద్రబాబు ఇళ్లు లేని పేదల పేర్లు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలను కలిపేందుకు పక్కపక్కనే రెండు ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇంటిపై సోలార్ పెట్టుకునేలా ప్రోత్సహిస్తామని ప్రకటించారు. ఇళ్లపై, పొలాల్లో

మిగతా 2 లో

## సీఐఐ సదస్సు కోసం విశాఖ సిద్ధం

- సర్వాంగ సుందరంగా ముస్తాబైన వైజాగ్
- విశాఖకు చేరుకున్న సీఎం చంద్రబాబు

03





## తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం

- రెండోరోజు విచారణకు హాజరైన సుబ్బారెడ్డి
- ఆనాటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆదేశాలతోనే నిర్ణయాలు

02



## తిరుమల శ్రీవారితో వైసీపీ చెలగాటం

- కల్తీ నెయ్యి వ్యవహారంలో దొరికిన మాజీ ఈవో
- ఇక సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు
- మాజీమంత్రి దేవినేని ఉమా విమర్శలు

02



## వైద్య కళాశాలలపై ఆందోళన తగదు

- పీపీపీ విధానంతో మేలే తప్ప కీడు లేదు
- వైకాపా తీరుపై మండిపడ్డ మంత్రి సత్యకుమార్

02

## నమో అంటే.. నాయుడు, మోదీల కలయిక

- వికసిత భారత్ విజన్ మేరకు నడుస్తున్నాం
- అందుకే పెట్టుబడులు వస్తున్నాయి
- ఢిల్లీలో మీడియాతో మంత్రి లోకేశ్

వివరాలు 2లో..



నమో అంటే నరేంద్రమోదీ మాత్రమే కాదు.. నాయుడు, మోదీ కలయిక అని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. బుధవారం దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు ఏపీని ఎంచుకోవడానికి మూడు కీలక కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు.

## మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

- కిడ్నీ ఇచ్చిన మహిళ మృతితో ఫిర్యాదు
- తనిఖీ చేసి ఆస్పత్రిని సీజ్ చేసిన అధికారులు

03



## ఢిల్లీ పేలుడు ఘటన కిరాతక చర్య

03

తీవ్రంగా ఖండించిన కేంద్ర కేబినెట్

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## 5.9 లక్షల ఇళ్లలో
# గృహ ప్రవేశాలు

మొదటి పేజీ తరువాయి

కరెంట్ తయారు చేయిస్తున్నామని వివరించారు. సోలార్, విండ్, వాటర్‌తో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. బుధవారం అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. ఒక్కరోజే రాష్ట్రంలో మూడులక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు చేయిస్తున్నామని వివరించారు. మిగిలిన ఇళ్లు కూడా వేగంగా పూర్తి చేసి త్వరలోనే అప్పగిస్తామని స్పష్టం చేశారు. నిన్న(మంగళవారం) కనిగిరిలో 97 పరిశ్రమలు ప్రారంభించామని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో ఓ÷ూఓఇ పార్కులు ఏర్పాటు చేస్తామని ఉద్ఘాటించారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసే బాధ్యత తనదని పేర్కొన్నారు. 2029 నాటికి పేదలకి సొంతిల్లు ఉండాలనేది తన లక్ష్యమని నొక్కిచెప్పారు. ఇళ్లు అంటే నాలుగు గోడలు కాదని.. భవిష్యత్‌కు భద్రత అని అభివర్ణించారు. జగన్‌పై సీఎం చంద్రబాబు షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్లలో ఏపీని నాశనం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో





ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందని విమర్శించారు. ఏపీని తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను కూడా జగన్ పక్కదారి పట్టించారని దుయ్యబట్టారు. కేంద్ర పథకాల్లో రాష్ట్ర వాటా ఇవ్వకుంటే ఏపీకే నష్టమని చెప్పుకొచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వాటా ఇవ్వక చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో 4.73 లక్షల ఇళ్లను రద్దు చేశారని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణ వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని ÷ర్ అయ్యారు. వైసీపీ పాలనలో నివాస యోగ్యం కాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పేదల ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే ఇసుకలోనూ జగన్, ఆయన అనుచరులు దోచుకున్నారని ఆక్షేపించారు. ముస్లింలకు కూడా అందరితో సమానంగా ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది నాటికి 5.90 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# సీఐఐ సదస్సు కోసం విశాఖ సిద్ధం

**సర్వాంగ సుందరంగా ముస్తాబైన వైజాగ్**

**విశాఖకు చేరుకున్న సీఎం చంద్రబాబు**

**విశాఖపట్టణం :** రెండ్రోజుల పాటు జరిగే సిఐఐ సదస్సుతో విశాఖ నగరం కొత్త శోభను సంతరించుకుంది. భాగస్వామ్య సదస్సు కోసం వచ్చే ప్రతినిధుల కోసం ఇప్పటికే హోటల్ గదులు సిద్ధం చేశారు. విదేశీ అతిథులు ప్రత్యేకంగా బస చేసేందుకు ఏర్పాట్లు చేశారు. గూగుల్ డేటా సెంటర్ రాక సూచికగా వైజాగ్‌లో చివరి జి అక్షరం పెద్దగా గూగుల్ ఫాంట్‌తో ప్రతి దగ్గర దర్శనమిస్తూ అందరిని అకట్టుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్వహిస్తున్న భాగస్వామ్య పెట్టుబడుల సదస్సు కోసం నగరం ముస్తాబైంది. విశాఖలోని ప్రధాన మార్గాలన్నీ విద్యుత్తు దీప కాంతులతో కొత్తదనాన్ని సంతరించుకున్నాయి. కూడళ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆకర్షణీయ ఫౌంటెన్‌లు, ఇతర అలంకరణ వస్తువులు కనువిందు చేస్తున్నాయి. విద్యుద్దీపాలలో బీచ్ రోడ్ అంతా మెరుస్తోంది.ఈ నెల 14, 15 తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ మైదానంలో జరగనున్న ఈ సదస్సుకు ఏర్పాట్లు తది దశకు వచ్చాయి. 40 దేశాల నుంచి 3వేల మంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా ప్రధాన వేదికతోపాటు, ప్రత్యేక ప్రాంగణాలు సిద్ధం చేస్తున్నారు. సీఎంతోపాటు గవర్నర్, ఉప రాష్ట్రపతి ఆయా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు ఉండడంతో భద్రతాపరమైన చర్యలు తీసుకుంటున్నారు. సదస్సు నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం సాయంత్రం విశాఖ చేరుకున్నారు. అతిథులకు నోవాటెల్ హోటల్‌లో విందు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దేశ, విదేశాలకు చెందిన రాయబారులు, కాన్సుల్ జనరల్స్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పారిశ్రామిక దిగ్గజాలు, వ్యాపార రంగ ప్రముఖులు, అతిథుల కోసం నగరంలోని 26 హోటళ్లలో 1,200 గదులు సిద్ధం చేశారు. దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రతినిధులు పర్యాటక ప్రదేశాలను వీక్షించే అవకాశం ఉండడంతో విందు ఏర్పాటు చేసి, అక్కడ వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

# తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారం

**తిరుపతి :** తిరుమల లడ్డూ ప్రసాదానికి కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ విచారణ కొనసాగుతోంది. వైకాపా హయాంలో తితిదే ఈవోగా పనిచేసిన ఏవీ ధర్మారెడ్డి వరుసగా రెండో రోజూ విచారణకు హాజరయ్యారు. మంగళవారం జరిగిన విచారణలో పలు ఆసక్తికర విషయాలను ఆయన వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మరింత సమాచారం రాబట్టేందుకు రెండో రోజూ ధర్మారెడ్డిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. మరోవైపు తిరుమల పరకామణి చోరీ ఘటనపై సిట్ విచారణ కొనసాగుతోంది. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో అధికారులు విచారిస్తున్నారు. రెండోసారి విచారణకు సీఐ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. పరకామణి చోరీ సమయంలో తిరుమల వన్‌టౌన్ పీఎస్‌లో ఆయన పనిచేశారు. విచారణకు పలువురు తితిదే అధికారులు కూడా హాజరయ్యారు. ఇకపోతే టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కల్తీ నెయ్యి కేసులో టీటీడీ మాజీ అదనపు ఈవో ధర్మా రెడ్డి అప్రూవర్‌గా మారారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో అప్పట్లో ఏం జరిగిందో సవివరంగా సిట్ ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. వైసీపీ పాలనలో టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి ఒత్తిడి వల్లే అవన్నీ జరిగినట్టు అంగీకారించారు. కల్తీపై సీబీఐ సిట్‌కు ధర్మారెడ్డి కీలక సమాచారాన్ని అందించారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో రెండవ రోజు సీబీఐ సిట్ విచారణ కొనసాగుతోంది. తిరుపతి అలిపిరి కేంద్రంలో సిట్ కార్యాలయానికి టీటీడీ మాజీ అదనపు ఈవో ఏవి ధర్మారెడ్డి, బోలెబాబా డైరెక్టర్ విపిన్ జైన్, పామిల్ జైన్ వేరువేరుగా విచారణకు హాజరయ్యారు. విచారణలో ధర్మారెడ్డి అప్రూవర్‌గా మారి.. ఈ వ్యవహారానికి సంబంధించి అనేక విషయాలను సిట్‌కు తెలియజేసినట్లు తెలుస్తోంది. టీటీడీ పాలకమండలి చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి అప్పట్లో ఈవోగా ఉన్న అనిల్ కుమార్ సింగాల్‌ను ఉపయోగించుకుని కల్తీ నెయ్యికి కారణమైనట్టు ధర్మారెడ్డి బాంబు పేల్చారు.

# తిరుమల శ్రీవారితో వైసీపీ చెలగాటం



**అమరావతి :** వైసీపీ ఐదేళ్ల పాలనలో అఖిలాండ బ్రహ్మాండ నాయకుడి ప్రసాదంలో జరిగిన పాపం కోట్లాది మంది భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని మాజీ మంత్రి దేవినేని ఉమా విమర్శించారు. ఏళ్ల తరబడి ధర్మారెడ్డి.. తాడేపల్లి ప్యాలస్, సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి కనుసన్నల్లో టీటీడీలో పెత్తనం చేశారన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. హైకమాండ్ ఒత్తిడితో కల్తీ నెయ్యికి సహకరించానని, సుబ్బారెడ్డికి అంతా తెలిసే కల్తీ జరిగిందని ధర్మారెడ్డి సిట్ విచారణలో వెల్లడించినట్టు అందరూ చూస్తున్నారని తెలిపారు. శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసిన దొంగల్లో ధర్మారెడ్డి దొరికారని... తర్వాత సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి వంతు వస్తుందన్నారు. దేవుడంటే భయం, భక్తి లేని దొంగల ముఠా.. నెయ్యిని ఎలా కల్తీ చేశారో సుప్రీం కోర్టు పరివేక్షణలో సిట్ బయటపెట్టిందన్నారు. రాజశేఖర్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లో వందల కోట్ల భూకబ్జాలు చేసి సీబీఐ, ఈడీ విచారణను ఎదుర్కొంటున్న ఏ6 ముద్దాయి వైవీ సుబ్బారెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. హార్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హార్ష్ డెయిరీ పేరుతో భోలే బాబా పామాయిల్, తప్పుడు బిల్లులతో 6.5 లక్షల కిలోల మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌లతో నెయ్యి తయారు చేశారని మండిపడ్డారు. పాలు, వెన్న లేకుండా జగన్మోహన్ రెడ్డి బాబాయి సుబ్బారెడ్డి టన్నుల కొద్దీ నెయ్యి తయారు చేయించారని విమర్శించారు. వైసీపీ పాలనలో అన్నదానంలో రేషన్ బియ్యం పెట్టి తిరుమల పవిత్రత దెబ్బతీశారని మండిపడ్డారు. ఏళ్లతరబడి శ్రీవారి పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన కేసులో నిందితుడైన రవికుమార్‌తో రాజీ చేసుకుని అతని ఆస్తులను టీటీడీ పేరిట రాయించి దొంగలకు పెద్దన్నలాగా జగన్ రెడ్డి నిలిచారంటూ వ్యాఖ్యలు చేశారు. వెంకన్న స్వామితో పెట్టుకున్నారు కాబట్టే చిత్తుగా ఓడి 11 సీట్లకు పడిపోయారని... ఇలాంటి దుర్మార్గులను ఉరి తీసిన పాపం లేదంటూ ÷ర్ అయ్యారు. కలియుగ వెంకన్న స్వామి ప్రసాదాన్ని కల్తీ చేసిందే కాకుండా ఇంకా తప్పుడు వార్తలతో భక్తుల మనోభావాలు దెబ్బతీస్తూ ఇంకా దిగజారుతున్నారన్నారు. ప్రమాదకర రసాయనాలతో తయారైన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో ఉపయోగించి ఇంకా సమర్థించుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారదర్శకత అంటున్న వైసీపీ ముఠా.. అజయ్ సుగంధ్ రిమాండ్ రిపోర్టు అంశాలపై ఏం సమాధానం ఇస్తారని దేవినేని ఉమా ప్రశ్నించారు.

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై దృష్టి సారించాలి

**రాయలసీమ స్నాతకోత్సవంలో గవర్నర్ జస్టిస్ నజీర్**

**కర్నూలు :** విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల్లో కూడా మార్పు రావాలని ఏపీ గవర్న్ అబ్దుల్ నజీర్ సూచించారు. ముఖ్యంగా సాంకేతికంగా, విజ్ఞానపరంగా జరుగుతున్న అభివృద్ధివైపు, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. కర్నూల్ జిల్లా రాయలసీమ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఆయన పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. స్నాతకోత్సవంలో అధికంగా బాలికలే బంగారు పతకాలు సాధించడం అభినందనీయమని, బాలురు కూడా అత్యధిక సంఖ్యలో బంగారు పతకాలు సాధించి కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. విద్యతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని,వ్యక్తిగత అభివృద్ధికి ఎంతగానో దోహదమవుతుందని పేర్కొన్నారు. ప్రపంచం సాంకేతికవైపు దూసుకుపోతున్న తరుణంలో వచ్చిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దేశ భద్రత అందరి బాధ్యత



**అమరావతి :** దేశ భద్రత కేవలం కేంద్ర ప్రభుత్వానికో, దిల్లీలోని కొందరికో పరిమితమైన అంశం కాదని, గ్రామ పంచాయతీ నుంచి రాజధాని వరకు ప్రతి ఒక్కరి సమష్టి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఎలాంటి గుర్తింపు ఆశించకుండా దేశాన్ని రక్షించే నిఘా, భద్రతా దళాలే నిజమైన హీరోలని ఆయన కొనియాడారు. ఢిల్లీ పేలుడు ఘటన, ఫరీదాబాద్ లో పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాల స్వాధీనం నేపథ్యంలో... దేశ భద్రత, అంతర్గత ముప్పులపై ఆయన తన సోషల్‌మీడియా పోస్టులో కీలకమైన వ్యాఖ్యలు చేశారు. “ముందుగా మన దేశ భద్రతా, గూఢచార సంస్థలలో పనిచేస్తున్న వారికి నా హృదయపూర్వక వందనాలు. వారే మన నిజమైన హీరోలు, మనకు తెలియని తెర వెనుక యోధులు. ఈ దేశభక్తులు ఎలాంటి గుర్తింపునూ ఆశించకుండా, రేయింబవళ్లు నిశ్శబ్దంగా దేశానికి సేవ చేస్తున్నారు. వారి మౌన కృషే ఊహకందని పెను ప్రమాదాలను నివారిస్తూ, మన దేశ భద్రతను, శాంతిని కాపాడుతోంది. సామాన్య పౌరులుగా మనం ఊహించడానికి కూడా భయపడే ఎన్నో విపత్తులను వారు మొగ్గలోనే తుంచేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంత పెద్ద ప్రమాదం తప్పిందో ఒక్కసారి ఆలోచించండి. 2,900 కిలోల ఐఈడీల తయారీ ముడిసరుకు, దాచిపెట్టిన అసాల్ట్ రైఫిళ్లు, రైసిన్ అనే భయంకరమైన విష ప్రయోగం చేయాలన్న కుట్రలను మన ఏజెన్సీలు భగ్నం చేయకపోయి ఉంటే ఏం జరిగి ఉండేది? మన వీధుల్లోకి రాకముందే వారు నాశనం చేస్తున్న ఆ విలయానికి మనం వారికి సర్వదా రుణపడి ఉంటాం. ఉగ్రవాద మూలాలు దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్నాయి. అవి మన సమాజం నడిబొడ్డుకు చేరుకుంటున్నాయి. ఇది ఎక్కడో దూరంగా ఉన్న సమస్య కాదు. ఇటీవలే, విజయనగరంలో అరెస్టులతో మొదలైన ఐసిస్ భావజాలంతో ముడిపడిన ఒక భయంకరమైన ఉగ్రకుట్రను ఎన్ఐఏ, ఇతర ఏజెన్సీలు విజయవంతంగా ఛేదించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకుని ఐఈడీ దాడులు చేయాలన్న వారి పన్నాగాన్ని అడ్డుకున్నారు. నేటి కఠోర వాస్తవం ఏమిటంటే, ఒకప్పుడు ప్రశాంతంగా ఉండే చిన్న పట్టణాలు, నిశ్శబ్ద పల్లెల నుంచే ఇప్పుడు భద్రతా ముప్పులు, ఉగ్రదాడులు పుట్టుకొస్తున్నాయి. జాతీయ భద్రత అనేది కేవలం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే సంబంధించిన పని కాదు, అది ఢిల్లీలోని కార్యాలయాలకే పరిమితమైన అంశం అంతకన్నా కాదు. ఈ బాధ్యత ప్రతి రాష్ట్ర ప్రభుత్వానిది, ప్రతి ప్రభుత్వ శాఖది, గ్రామ పంచాయతీ నుంచి రాజధాని వరకు ప్రతి స్థానిక సంస్థది. ప్రతి ఒక్కరికీ ఇందులో తిరుగులేని, ఉమ్మడి బాధ్యత ఉంది. ప్రాంతీయ రాజకీయ పార్టీలు జాతీయ భద్రతను కేవలం జాతీయ పార్టీల అంశంగా భావించి పక్కన పెట్టడానికి వీల్లేదు. అది ప్రాంతంతో సంబంధం లేకుండా, భారతదేశంలోని ప్రతి రాజకీయ పార్టీ అజెండాలో అత్యంత ప్రాధాన్య అంశం కావాలి. దేశ భద్రతకు మించి ఏ రాజకీయమూ ఉండకూడదు. మన వీధుల్లో, మన పరిసరాల్లో రాడికలైజేషన్ చాపకింద నీరులా విస్తరిస్తోంది. కానీ, మనం చూసీచూడనట్లుగా కళ్లు మూసుకుంటున్నాం. ఈ పెను ముప్పును ఎదుర్కోవాలంటే ప్రతి సంస్థ ఒక రక్షణ దుర్గంలా మారాలి. ప్రతి కాలనీ, ప్రతి పాఠశాల, ప్రతి కళాశాల, ప్రతి విశ్వవిద్యాలయం, ప్రతి కార్యాలయం, ప్రతి వృత్తిపరమైన సంస్థ, ప్రతి మతపరమైన సంస్థ, దేశంలోని ప్రతి పోలీస్ స్టేషన్ అప్రమత్తంగా ఉండాలి. నిరంతర నిఘా అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు, అది ప్రతి భారత పౌరుడి ప్రాథమిక, ప్రథమ కర్తవ్యం. మనం ఏమరపాటుగా ఉంటే, చెల్లించాల్సిన మూల్యం చాలా ఎక్కువగా ఉంటుంది. భారతదేశం కేవలం అత్యధిక జనాభా ఉన్న దేశం మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. ఈ రోజు మనం ఒక కీలకమైన దశలో ఉన్నాం. బయటి శత్రువులతో మన వీర సైనికులు పోరాడగలరు, సరిహద్దులను కాపాడగలరు. కానీ, దేశాన్ని అంతర్గతంగా విచ్ఛిన్నం చేయడానికి నిరంతరం పనిచేస్తున్న శక్తుల నుంచి మనల్ని ఎవరు కాపాడాలి? బూటకపు లౌకికవాదం, బుజ్జగింపు రాజకీయాలు, జాతీయ సార్వభౌమత్వం కంటే భాషా, ప్రాంతీయ అహంకారాలను రెచ్చగొట్టడం వంటివి కేవలం రాజకీయ ఎత్తుగడలు కావు. అవి మన ప్రజాస్వామ్య పునాదులను బలహీనపరిచేందుకు పన్నిన లోతైన కుట్రలు. పౌరులు, ముఖ్యంగా యువత, కేవలం ప్రేక్షకులుగా మిగిలిపోవద్దు. మన శక్తులను, సమయాన్ని చిల్లర సమస్యలు, కృత్రిమంగా సృష్టించే ఆవేశాలతో వృథా చేసుకోవద్దు. మనం మతం, కులం, భాష, ప్రాంతీయ రాజకీయాల చుట్టూ కొట్టుకుంటుంటే, బయటి శక్తులు మన భారతీయ నాగరికతను, మన ఆత్మను నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ గందరగోళాన్ని దాటి చూడండి, బాధ్యతగా మెలగండి. భారతదేశాన్ని కాపాడాల్సిన, బలోపేతం చేయాల్సిన అంతిమ బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉంది. ఒక్క సత్యాన్ని గుర్తుంచుకోండి – మొదట మనమందరం భారతీయులం, మన కర్తవ్యం ఎల్లప్పుడూ దేశం కోసమే... అంతే!” అంటూ పవన్ తన పోస్టులో స్పష్టం చేశారు.

# నమో అంటే.. నాయుడు, మోదీల కలయిక



**న్యూఢిల్లీ :** నమో అంటే నరేంద్రమోదీ మాత్రమే కాదు.. నాయుడు, మోదీ కలయిక అని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. బుధవారం దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమలు ఏపీని ఎంచుకోవడానికి మూడు కీలక కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, వేగవంతమైన పక్రియ, ఎకో సిస్టమ్ అని వివరించారు. మంచి సంబంధాలు నెలకొల్పుతున్నందునే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయన్నారు. పెట్టుబడులకు వేగవంతమైన సౌకర్యాల కల్పన కీలకమన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి కంపెనీలు ఏపీని ఎంచుకున్నాయి. ఐటీ, తయారీ, సేవలు, పర్యాటక రంగాలు చాలా కీలకం. లక్ష్యాలు నిర్దేశిరచుకుని ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పలు రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కారు నడుస్తోంది. వికసిత్ భారత్ విజన్ మేరకు ముందుకు సాగుతున్నాం. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా సాగుతున్నాం. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచుకుని ప్రగతి దిశగా పయనిస్తున్నాం. విశాఖలో ఈనెల 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగుతోంది. సదస్సు నిర్వహణకు ఏపీకి అవకాశమిచ్చిన సీఐఐకి ధన్యవాదాలు. ప్రభుత్వం, విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులకు ఇదో అవకాశం. క్వాంటమ్, ఏఐ, మెటీరియల్ సైన్స్ తదితర రంగాల్లో మంచి అవకాశాలున్నాయి. సీఐఐ సదస్సులో 410 ఎంవోయూలు జరుగుతాయని భావిస్తున్నాం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. పెట్టుబడుల ద్వారా 7.5లక్షల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని లోకేశ్ తెలిపారు.

# వైద్య కళాశాలలపై ఆందోళన తగదు

మొదటి పేజీ తరువాయి

**అమరావతి:** పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణం వల్ల మేలే తప్ప కీడు లేదన్నారు. దీంతో పాటు త్వరితంగా అవి అందుబాటులోకి వస్తాయని అన్నారు. దీంతో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందన్నారు. దీనిపై వైకాపా ఆందోళన చేస్తుండటం పట్ల వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో వార్షిక ఫీజులు పెంచింది వైఎస్ జగనేనని మంత్రి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించినా జగన్ తీరు మారలేదన్నారు. పీపీపీ విధానంలో 10 వైద్య కళాశాలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయి. విద్యార్థుల ప్రవేశాలు, రిజర్వేషన్లు, వార్షిక ఫీజుల నియంత్రణ, నిర్వహణ ప్రభుత్వ అజమాయిషిలోనే జరుగుతాయి. కాలేజీలకు కేటాయించిన భూములపై సర్వ హక్కులు ప్రభుత్వానివే. నిర్వహణలో లోపాలుంటే ప్రభుత్వానికి జోక్యం చేసుకునే హక్కు ఉంటుంది. పీపీపీ విధానంలో పేద విద్యార్థులకు మేలు జరుగుతుంది. వాళ్లు ఒక్క సీటు కూడా నష్టపోరు. కన్వీనర్ కోటా కింద ప్రతి కాలేజీలో 11 సీట్లు చొప్పున 110 సీట్లు అదనంగా పేద విద్యార్థులకు అందుబాటులోకొస్తాయి. వివిధ కేటగిరీల్లో మొత్తం 220 సీట్లు మన విద్యార్థులకు ఏటా అదనంగా లభిస్తాయి. అసత్యాలతో పీపీపీ వైద్య కళాశాలలపై వైకాపా నాయకులు అసంబద్ధ రాజకీయం చేస్తున్నారు. కల్తీ మద్యం, కల్తీ లడ్డు, అవినీతి, అక్రమాల నుంచి దృష్టి మళ్లించడానికే కుటిల రాజకీయాలు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఖ్యాతి పెరుగుతుండటంతో రాజకీయంగా అక్కసు వెళ్లగక్కుతున్నారు. వైద్య విద్యార్థుల పట్ల జగన్ మొసలి కన్నీళ్లు కారుస్తూ కార్యకర్తలను రోడ్లపైకి ఉసిగొల్పుతున్నారు. పీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ కోటి సంతకాలంటూ నానా యాగీ చేస్తున్నారు‘అని మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు.

# ఢిల్లీ పేలుడు ఘటన కిరాతక చర్య

## తీవ్రంగా ఖండించిన కేంద్రకేబినేట్
## మృతులకు మంత్రివర్గం సంతాపం
## ఉగ్రవాదంపై పోరు కొనసాగుతుందని ప్రకటన

**న్యూఢిల్లీ :** దిల్లీ పేలుడు ఘటనను ఖండించిన కేంద్ర కేబినెట్.. ఇది కిరాతక ఉగ్ర ఘాతుకంగా పేర్కొంది. ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ ఘటనకు కారకులైన వారిని చట్టం ముందు నిలబెడతామని ఉద్ఘాటించింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దిల్లీ కారు పేలుడు ఘటన నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించింది. దర్యాప్తు కొనసాగుతున్న తీరు, భద్రతా చర్యలు, ఆయా సంస్థల మధ్య సమన్వయంపై దృష్టి సారించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రెండు నిమిషాల పాటు కేంద్ర కేబినెట్ మౌనం పాటించింది. ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, తదితరులు పాల్గొన్నారు. ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో దీనికి ఆమోద ముద్ర వేసింది. దీని ద్వారా ఆరేళ్లపాటు రూ.25,060 కోట్లు కేటాయించనున్నారు. ఎగుమతుల ఎకో సిస్టమ్ బలోపేతానికే ఈ మిషన్‌ను తీసుకొచ్చారు. ఎగుమతిదారుల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకం విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

# బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం బంగ్లాలో అధికారంలో ఉన్న యూనస్ నేతత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ.. భారత్‌తో ఆ దేశ సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో తలెత్తిన ఉద్రిక్తతల కారణంగా ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమె తిరిగి తన స్వదేశానికి వెళ్లే విషయంలో అక్కడి ప్రభుత్వానికి కొన్ని షరతులు పెట్టారు. స్వేచ్ఛాయు-ుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించినప్పుడే తాను తిరిగి బంగ్లాదేశ్‌కు వస్తానని ఆమె స్పష్టం చేశారు. అలాగే బంగ్లాలో అవామీ లీగ్ పార్టీ పై నిషేధం ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు నిర్వహించాలని అక్కడి ప్రజలు కూడా కోరుకుంటున్నారని ఆమె తాజాగా పీటీఐకి ఇచ్చిన ఈమెయిల్ ఇంటర్వ్యూలో చెప్పారు. మ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో బలమైన సంబంధాలు కొనసాగించామని, యూనస్ తన మూర్ఖత్వంతో వాటిని బలహీనపరుస్తున్నారన్నారని హసీనా విమర్శించారు. కష్ట సమయంలో ఆశ్రయం కల్పించినందుకు మోడీ ప్రభుత్వానికి, భారత ప్రజలకు ఈ సందర్భంగా ఆమె కతజ్ఞతలు తెలిపారు. తాను అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనలను పరిష్కరించడంలో తమ ప్రభుత్వం విఫలమైందని, అలాంటి భయంకరమైన ఘటనల నుంచి పాఠాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. సమయంలో విద్యార్థి నాయకులు కూడా బాధ్యత తీసుకొని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. తనపై నమోదైన కేసుల విషయంలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో విచారణకు హాజరవడానికి తాను సిద్ధంగా ఉన్నానని షేక్ హసీనా తెలిపారు. యూనస్ ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను హసీనా ఖండించారు. అవన్నీ రాజకీయంగా తనను బలహీనపరచడానికి చేసిన కుట్రగా పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటి నుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు.



# మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టు

**అన్నమయ్య :** అన్నమయ్య జిల్లా మదనపల్లిలో కిడ్నీ రాకెట్ గుట్టురట్టయింది. మదనపల్లి పట్టణంలోని గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీల మార్పిడి గోల్‌మాల్ అయింది. కిడ్నీ ఇచ్చిన మహిళ యమున మృతిచెందడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలి భర్త సూరిబాబు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీలు చేశారు మదనపల్లి పోలీసులు. ఈ కేసులో నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన డీసీహెచ్ఎస్ డాక్టర్ ఆంజనేయులు కోడలు డాక్టర్ శాశ్వతి గ్లోబల్ ఆస్పత్రిని నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లు కూడా కిడ్నీ రాకెట్ వెనుక ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ముఠా ద్వారా కిడ్నీల మార్పిడికి డాక్టర్ శాశ్వతి చేసినట్లు ప్రచారం జరుగుతోంది. డయాలసిస్ సెంటర్‌కు వచ్చే ధనికులను డాక్టర్ శాశ్వతి గుర్తించి, డయాలసిస్ పేషెంట్లకు కొత్తగా కిడ్నీలు మార్పిడి చేస్తామని నమ్మబలికి ఈ దందాకు తెరదీశారు. అలాగే, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొందరు బ్రోకర్లని నియమించి, కిడ్నీలు విక్రయించే పేదలను ఆకర్షించి వారిని మదనపల్లికి తీసుకొచ్చి.. ఎలాంటి అనుమతి లేకుండా కిడ్నీల మార్పిడి చేశారనే అభియోగాలు ఉన్నాయి. విశాఖపట్నానికి చెందిన సూరిబాబు భార్య యమున అనే పేద మహిళను కిడ్నీ రాకెట్ బ్రోకర్లు పద్మ, సత్య, వెంకటేష్ కలిశారు. ఈ క్రమంలోనే కిడ్నీ ఇస్తే రూ.8 లక్షలు ఇస్తామని నమ్మబలికి యమునను మదనపల్లికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం యమునకు ఆపరేషన్ చేసి కిడ్నీని బయటకు తీశారు. కిడ్నీ ఇచ్చిన తర్వాత ఒక్కసారిగా ఆమె అస్వస్థతకు గురయ్యారు. అదే సమయంలో యమున ఆరోగ్య పరిస్థితి పూర్తిగా విషమించి మృతి చెందింది. ఆమె మృతిని గుట్టుచప్పుడు కాకుండా గ్లోబల్ ఆస్పత్రి నిర్వాహకులు దాచి పెట్టడానికి ప్రయత్నించారు. యమున మృతదేహాన్ని తిరుపతి మీదుగా విశాఖపట్నానికి తరలించడానికి ఏర్పాట్లు చేశారు. అయితే, యమున భర్త సూరిబాబుకు అనుమానం రావడంతో ఈ విషయంపై తిరుపతి పోలీసులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. తిరుపతి పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు మదనపల్లి టూ టౌన్ పోలీసులు, గ్లోబల్ ఆస్పత్రిపై తనిఖీ చేసి అక్కడే ఉన్న మదనపల్లి డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాలు, పుంగనూరు డయాలసిస్ కేంద్రం మేనేజర్ వెంకటేశ్ నాయక్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరితోపాటు వైజాగ్‌కు చెందిన ముగ్గురు బ్రోకర్లు సత్య పద్మా వెంకటేశ్వర్లని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ విషయంపై పోలీసుల సమగ్ర దర్యాప్తు చేస్తే మదనపల్లిలో జరుగుతున్న కిడ్నీ రాకెట్ అసలు గుట్టు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో కిడ్నీ రాకెట్ వ్యవహారం ఇప్పుడు సంచలనంగా మారింది.



# ప్రభుత్వ చేయూతతో సొంతింటి కల సాకారం

## పండగ వాతావరణంలో గృహ ప్రవేశాలు
## అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ఇళ్ల మంజూరు
## జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట:** సొంతిల్లు అంటే ఓ కుటుంబానికి గౌరవం, భద్రమైన భవిష్యత్తుకు వేదిక అని.. అర్హులైన ప్రతిఒక్కరికీ సొంతింటి కల సాకారం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని, పండగ వాతావరణంలో గృహ ప్రవేశాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు. 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ లో అందరికీ ఇళ్లు లక్ష్యంగా 2024, జూన్ నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను పేదలకు అందించి.. వారిని ఇంటి యజమానులను చేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయిలో గృహప్రవేశాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, గృహనిర్మాణంతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గృహ ప్రవేశాలు చేస్తున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో గృహ ప్రవేశాల కార్యక్రమాలు జరిగాయన్నారు. పీఎంఏవై అర్బన్, పీఎంఏవై గ్రామీణ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన ప్రతిఒక్కరికీ ఇళ్లు మంజూరు చేయడమే కాకుండా త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రభుత్వం చేయూతనందిస్తోం దని.. ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా వీలైనంత త్వరగా గృహ ప్రవేశాలు జరిగేలా వడివడిగా అడుగులు ముందుకేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏడాది కాలంలో జిల్లాలో దాదాపు 4,300 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. పీఎంఏవై 2.0 కింద జిల్లా వ్యాప్తంగా 1,257 ఇళ్లు మంజూరయ్యాయని.. వారికి మంజూరు పత్రాలు కూడా అందజేయడం జరుగుతోందన్నారు. పీఎంఏవై గ్రామీణ్ కింద సర్వే జరుగుతోందని.. అర్హులైన ప్రతిఒక్కరికీ పథకం వర్తింపజేసేలా క్షేత్రస్థాయిలో అధికారులు చొరవచూపు తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ ప్రతి పేదవానికీ సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులువేస్తోందని.. ఇప్పుడు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇళ్ల స్థలం అందించడంతో పాటు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తిచేసేందుకు కృషిచేస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అదనపు ఆర్థిక సహాయం కూడా అందిస్తోందని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా హౌ సింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.రజనీ కుమారి, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో పర్యాటక రంగమే కీలకం

## స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ గ్రోత్ ఇంజన్‌గా పర్యాటకం
## జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు
## టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంపై ప్రత్యేక దృష్టి
## ట్రెయినీ ఐఏఎస్‌లతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ : స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి ముఖ్యమని.. ఈ ప్రగతికి పర్యాటక రంగ అభివృద్ధి చోదక శక్తి అని.. జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలతో కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ పొందుతున్న 20 మంది ట్రెయినీ ఐఏఎస్ అధికారులు ఫీల్డ్ స్టడీ అండ్ రీసెర్చ్ ప్రోగ్రామ్ కింద జిల్లాలో పర్యటిస్తున్నారు. కలెక్టర్ లక్ష్మీశ బుధవారం ట్రెయినీ ఐఏఎస్ అధికారులతో కలిసి కొండపల్లి ఖిల్లాకు ట్రెక్కింగ్ చేశారు. ఖిల్లా చారిత్రక వైభవాన్ని వివరించారు. స్మార్ట్‌ఫోన్‌తో స్కాన్ చేస్తే చాలు.. చారిత్రక నేపథ్యం గురించి సమాచారం లభించే సాంకేతికత ట్రెయినీ ఐఏఎస్‌లకు వినూత్న పర్యాటక అనుభవాన్ని అందించింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంలో మంచి అభివృద్ధికి అవకాశాలున్నాయని.. ఈ నేపథ్యంలో పర్యాటకులకు మధురానుభూతులు మిగిల్చేలా పర్యాటక ప్యాకేజీలు అందుబాటులోకి తెస్తున్నామని, ఇప్పటికే టూరిజం గైడ్లుగా యువతకు శిక్షణ కూడా ఇచ్చామన్నారు. కొండపల్లి కోటను కూడా పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు చొరవ తీసుకుంటున్నామని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, ఏపీ అడ్వెంచర్ అసోసియేషన్ (ఏపీఏఏ) ప్రెసిడెంట్ డా. తరుణ్ కాకాని, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటరీ స్థాయీ కమిటీ సమావేశం

## ఎర్రకోట పేలుళ్లపై చర్చకు తిరస్కరణ

**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఎర్రకోట సమీపంలో పేలుడు అంశం బుధవారం జరిగిన హోం వ్యవహారాలపై పార్లమెంటరీ స్థాయీ కమిటీ సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. అయితే దీనిపై చర్చించేందుకు చైర్‌పర్సన్ నిరాకరించారు. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం, ఢిల్లీ పేలుడు ఘటనలో 12 మంది మృతి చెందిన అంశాన్ని లేవనెత్తేందుకు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ ఒకరు ప్రయత్నించారు. ఇంటెలిజెన్స్ వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేసారు. అయితే అంశంపై చర్చ చేపట్టేందుకు కమిటీ చైర్‌పర్సన్ రాధా మోహన్ దాస్ నిరాకరించారు. దీనిపై సుమోటో ప్రకటన చేసేందుకు కూడా నిరాకరించారు. విపత్తు నిర్వహణ ఎజెండాపై పార్లమెంటరీ కమిటీ బుధవారంనాడు సమావేశమైంది. దీనిపై తమ అభిప్రాయాలు చెప్పేందుకు హోం మంత్రిత్వ శాఖ, నేషనల్ డిజాస్టర్ మేనేజిమెంట్ అథారిటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజిమెంట్ , నేషనల్ డిజాస్టర్ రెస్పాన్ ఫోర్స్, ÷ర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ క్యాంప్, హోం గార్డ్స్ డీజీలు హాజరయ్యారు.

# ఢిల్లీ పేలుళ్ల వెనక జైషే మహ్మద్ ప్రమేయం

**న్యూఢిల్లీ,నవంబర్12 :** ఢిల్లీలో బాంబు పేలుడు ఘటనతో యావద్దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దాడి వెనుక పాక్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు వెల్లడవుతుండటంతో మరోసారి జైషే ఉగ్రవాది మసూద్ అజార్ పేరు తెరపైకి వచ్చింది. ఐఎస్ఐ నిధులతో ఉగ్రవాదాన్ని నడిపిస్తున్న అజార్‌కు 26/11 ముంబై దాడుల నుంచి తాజాగా ఢిల్లీ బ్లాస్ట్ వరకూ ప్రమేయం ఉందని నిఘా సంస్థలు బలంగా నమ్ముతున్నాయి. పాక్ గడ్డపై అజార్ లేడని ఆ దేశం బుకాయిస్తున్నప్పటికీ ఇస్లామాబాద్ అండదండలతో అతను స్వేచ్ఛగా పాక్ గడ్డపై ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఇప్పుడు ఎర్రకోట వద్ద జరిగిన 10/11 బ్లాస్ట్‌లో ఆయన ప్రమేయంపై మరోసారి అనుమానాలు బలపడుతున్నాయి. తాజాగా ఢిల్లీ పేలుళ్లు ఘటనలో పలువురిని అరెస్టు చేయడంతో జైషే ప్రమేయం మరోసారి బయటకు వచ్చింది. జైషే లింక్స్‌పై ఇటీవల ఫరీదాబాద్‌లో అరెస్టయిన మెడికల్ కాలేజీ డాక్టర్ షహీన్ సయూద్ ఇండియాలో జమాత్ ఉల్-మోయినాత్ యూనిట్ చీఫ్‌గా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను
# నిర్దేశించుకోవాలి

## అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నాతవరం:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు చిన్నతనం నుంచే కృషి చేయాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. మండలంలోని మర్రిపాలెం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంకు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ కృష్ణారావు సుమారు రూ. 6 లక్షల విలువైన బల్లలను విరాళంగా అందచేశారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, దాత కృష్ణారావు ఉదారతను అభినందించారు. ఒకప్పుడు సరైన అవకాశాలు లేక తాను కాకినాడ వెళ్లి చదువుకున్నానని, నేటి తరానికి అందుబాటులో ఉన్న మెరుగైన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆడపిల్లలు చదువులో అద్భుతంగా రాణించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి డాక్టర్, ఇంజనీర్, కలెక్టర్ వంటి ఇష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ కలను సాకారం చేసుకునే దిశగా కష్టపడాలని స్పీకర్ హితవు పలికారు. గ్రామాభివృద్ధి విషయంలో మర్రిపాలెం గ్రామస్థుల ఐక్యత ఆదర్శనీయమన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడాలని సూచిస్తూ, విద్య, వైద్య రంగాలకు తాను ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి.వి రమణ, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఢిల్లీ పేలుళ్ల బాధితులకు పరామర్శ

## ఎల్ఎన్ జేపీ ఆస్పత్రికి పీఎం మోదీ

**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.








# ఆత్మాహుతి దాడిలో మరో కారు

## గుర్తించిన కారు కోసం గాలింపు

**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఎర్రకోట దగ్గర పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమైంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ముష్కరులు మరో కారును కూడా ఉపయోగించినట్టు నిఘా సంస్థలు కనిపెట్టాయి. వీరు ఉపయో గించినట్టు భావిస్తున్న ఎరుపురంగు ఎకోస్పోర్ట్ కారు కోసం పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. ఈ కారు డాక్టర్ ఉమర్ పేరుతో రిజిస్టర్ అయిందని, కారు నెంబర్ డిఎల్ 10సికె 0458 అని నిఘా సంస్థలు గుర్తించాయి. దీంతో అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ పోస్టులు, బోర్డర్ చెక్‌పాయింట్లను పోలీసులు అప్రమత్తం చేశారు. ఢిల్లీ పేలుడు ఘటనతో సంబంధం ఉన్న జైష్ మాడ్యూల్ నుంచి పోలీసులు రాబట్టిన సమాచారం ప్రకారం టెర్రర్ ఆపరేటివ్స్ అయిన డాక్టర్ ఉమర్, అమీర్‌లు ఢిల్లీ నుంచి మరో రెండు కార్లు సేకరించినట్టు బయటపడింది. ఉగ్ర కుట్రలో ఈ కార్లను ఉపయోగించినట్టు అనుమానిస్తున్నారు.

# వరుస దాడులతో ఉక్కిరి బిక్కిరి

## ఒత్తిడి తట్టుకోలేకే ఎర్రకోట వద్ద పేలుళ్లు

**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనపై ప్రాథమిక దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీ-ఎన్సీఆర్, జమ్మూకశ్మీర్ పుల్వామాలోని పలు ప్రాంతాలలో భద్రతా సంస్థలు ఇటీవల దాడులు జరిపి భారీఎత్తున పేలుడు పదార్థాలను పట్టుకున్నాయి. దీంతో ఉగ్రవాదుల్లో ఒత్తిడి మరింత అధికమైంది. ఈ ఒత్తిడిని ఎదుర్కోలేకనే అనుమానితుడు తొందరపడి బ్లాస్టర్ చేశారని అధికారులు వెల్లడించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఈ నెల 9, 10 తేదీల్లో అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో దాదాపు 3000 కిలోల పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, టైమర్లు సహా పలు బాంబు తయారీ సామగ్రినీ స్వాధీనం చేసుకున్నారు. భద్రతా సంస్థలు వాటిని పట్టుకోవడానికి జరిపిన దాడుల కారణంగా భయాందోళన, నిరాశ కారణంగా పేలుడు సంభవించిందని నిఘా వర్గాలు ప్రాథమికంగా అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో బాంబును పూర్తిగా తయారు చేయకుండానే పేలుడుకు పాల్పడినట్టు నిర్ధారణ అవుతోంది. అయితే.. ఈ ఘటనలో పేలుడులో వినియోగించిన పదార్థాలేవో ఇంకా గుర్తించలేదని పోలీసులు తెలిపారు. అనుమానిత మాడ్యూళ్లపై నిఘా వర్గాలు దృష్టి సారించి అరెస్ట్ చేయడం వల్ల ఓ పెద్ద పెను ప్రమాదం తప్పిందంటూ అంచనా వేశారు.

# పేలుడు ఘటనపై ముమ్మర దర్యాప్తు

## 29న కారును కొన్న డాక్టర్ నబీ.. 11 రోజులుగా అండర్ గ్రౌండ్‌లో కారు

**న్యూఢిల్లీ, నవంబర్ 12:** దిల్లీ పేలుడు ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోంది. ఎర్రకోటకు అతి సమీపంలో పేలిన ఐ20 కారును డాక్టర్ ఉమర్ నబీ.. బ్లాస్ట్‌కు పది రోజుల ముందు కొనుగోలు చేశాడని దర్యాప్తు చేస్తున్న వర్గాలు వెల్లడించాయి. అక్టోబర్ 29న దానిని కొనుగోలు చేసిన అతడు.. వెంటనే దానికి కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాన్ని తీసుకున్నాడు. ఆ తర్వాత అతడు అండర్‌గ్రౌండ్‌కు వెళ్లిపోయాడని, అప్పటినుంచి కారు ఎక్కడ ఉందో కచ్చితంగా తెలియడం లేదు. సోషల్ మీడియాలో మాత్రం అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం వద్ద ఉన్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ఫరీదాబాద్ పోలీసుల వాదన దీనికి భిన్నంగా ఉంది. కారు గత 10-11 రోజులుగా అక్కడలేదని వారు చెబుతున్నారు. ఇక కాలుష్య నియంత్రణ ధ్రువీకరణపత్రం తీసుకునే సమయంలో ముగ్గురు వ్యక్తులు కారు నుంచి బయటకు వచ్చారు. వారు ఎవరనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు, వరుసగా తన సహచరులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఆందోళనకు గురైన ఉమర్ నవంబర్ 10న ఆ కారు తీసుకొని, దిల్లీ వైపు వెళ్లాడని ఆ వర్గాలు పేర్కొన్నాయి. జాతీయ దర్యాప్తు సంస్థ, నేషనల్ సెక్యూరిటీ గార్డ్ సహా పలు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నాయి. దీనిలో భాగంగా కారు యజమాని సల్మాన్‌ను గురుగ్రామ్‌లో ఇప్పటికే అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. 2014, మార్చి 18న సల్మాన్ పేరిట దీనిని కొనుగోలు చేశారు. తర్వాత అతడు దానిని దేవేంద్ర అనే వ్యక్తికి అమ్మేశాడు. అనంతరం సోనుకు.. అక్కడి నుంచి పుల్వామాకు చెందిన తారిక్ చేతికి చేరింది. ఈ వాహనం పలువురు చేతులు మారినా.. యాజమాన్య బదిలీకి సంబంధించి ప్రభుత్వం వద్ద ఎలాంటి రిజిస్ట్రేషన్లు లేకపోవడం గమనార్హం. కొనుగోళ్లు, విక్రయాల సమయంలో నకిలీ పత్రాలను ఉపయోగించారని తెలుస్తోంది.

# ఢిల్లీ పేలుడు ఘటనపై ఇజ్రాయిల్ బాసట


**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఢిల్లీ కారు బాంబ్ బ్లాస్ట్ దేశాన్ని మరోసారి కలవరపెట్టిన సందర్భంగా ఇజ్రాయిల్ భారత్‌కు మద్దతు తెలిపింది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ ఈ ఘటనపై స్పందించారు. బాధిత కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేశారు. ' మా ప్రియమైన మిత్రుడు నరేంద్రమోడీకి, భారతదేశంలో ధైర్యవంతులైన ప్రజలకు.. నేను, ఇజ్రాయిల్ ప్రజలు, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ విషాద సమయంలో ఇజ్రాయిల్ మీతో బలంగా నిలుస్తుంది' అని ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భారత్, ఇజ్రాయిల్ పురాతనమైన నాగరికతలు అయినప్పటికీ, అవి ఒకే రకమైన కఠిన పరీక్ష అయిన ఉగ్రవాదంతో బాధపడుతున్నాయి, రెండు దేశాలు ఉగ్రవాదానికి ఎప్పటికీ లొంగిపోవని నెతన్యాహూ అన్నారు. భారత్, ఇజ్రాయిల్ శాశ్వత సత్యాలపై నిలబడే పురాతన నాగరికతలు, దాడులు మన నగరాలను తాకవచ్చు కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేవు, మన దేశాలు వెలుగులు మన శత్రువుల చీకటిని అధిగమిస్తాయి అని ఆయన అన్నారు. ఈ దాడిలో పాకిస్తాన్ ఉగ్ర సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఢిల్లీ మాత్రమే కాకుండా గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో కూడా దాడులు చేయాలని ఈ ఉగ్ర డాక్టర్లు ఎ÷-లాన్ చేశారు. ఆత్మాహుతికి పాల్పడిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని భావిస్తున్నారు. ఇప్పటికే మరో ముగ్గురు డాక్టర్లు షహీన్ సయీద్, ముజ్మిల్ షకీల్ గనాలే, అదీల్ రాథర్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. నెతన్యాహుకు ముందు ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి గిడియన్ సార్ కూడా భారత్ దేశానికి సంఘీభావం తెలిపారు. ఢిల్లీ కారు బాంబ్ బ్లాస్ట్‌లో చనిపోయిన అమాయక బాధిత కుటుంబాలకు ఇజ్రాయిల్ తరుపున సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. భారతదేశంలో ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ కూడా ఈ దాడిని 'హృదయ విదారకమైంది'గా అభివర్ణించారు.



# 26/11 ముంబై దాడుల తరహా పేలుళ్లకు కుట్ర

## • భారీగా పేలుడు పదార్థాలు సిద్ధం చేస్తున్న ఉగ్రవాదులు
## • ఢిల్లీ ఎర్రకోట పేలుడుతో తవ్వుతున్నకొద్దీ పలు విషయాలు వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. దిల్లీలో వరుస పేలుళ్ల కోసం ఉగ్రవాదులు జనవరి నుంచి పథక రచన చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వీరి టార్గెట్ లిస్ట్‌లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్ వంటి ఇతర ప్రముఖ కట్టడాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకోసం భారీగా బాంబులను కూడా తయారుచేస్తున్నట్లు పేర్కొన్నాయి. దిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది. జమ్మూకశ్మీర్, దిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది. ఇందులోభాగంగానే పలు అనుమానితులు, నిందితులను విచారించి వారి నుంచి కూపీ లాగుతున్నారు. ఈ టెర్రర్ మాడ్యూల్ అత్యంత శక్తిమంతమైన 200 ఐఈడీలను సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. దిల్లీలోని ఎర్రకోట, ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం సహా దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద పేలుళ్లకు పాల్పడాలని వీరు కుట్ర పన్నుతున్నట్లు తెలిపాయి. ఈ టెర్రర్ మాడ్యూల్‌పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక, దిల్లీలో పేలుడు జరిగిన ప్రాంతం నుంచి 40 నమూనాలను ఫోరెన్సిక్ అధికారులు సేకరించారు. ఇందులో కూడా అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లతో పాటు అత్యంత శక్తిమంతమైన మరో పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు.





## సంపాదకీయం

# ఉగ్రమూకలను అణచివేయాల్సిందే!

ఉగ్రవాదులను అణచివేయడంలో కఠినంగా వ్యవహరించాల్సిందే. అలాంటి వారిని ఏరిపారేయాల్సిందే. ఇంతకాలం పాక్ నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేస్తూ ఉండేవారు. సరిహద్దుగుండా వచ్చి దాడులకు తెగించేవారు. తాజాగా ఢిల్లీ ఎర్రకోట ఘటనతో ఇక్కడి వారినే ఎంపిక చేసుకుని శిక్షణ ఇస్తున్నట్లుగా తేలిపోయింది. ఇలాంటి ఉగ్రవాద సంస్థలను గుర్తించి వాటిని లేపేయాలి. అలాగే ఇక్కడ ఉగ్రవాదులుగా తయారవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఖండఖండాలుగా నరికి కాకులకు గద్దలకు వేయాలి. అమయాకుల ప్రాణాలు తీస్తున్న వారు ఎవరైనా నడిరోడ్డుపై ఉరితీయాల్సిందే. ఎందుకంటే ఎర్రకోట పేలుడు ఘటనతో పాటు, ఫరీదాబాద్ వ్యవహారంలో మనదేశానికి చెందిన వారే ఉండడం, అందులో ఓ లేడీ డాక్టర్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పాక్‌లోని ఉగ్రమూకలకు నాయకత్వం వహిస్తున్న వారు ఇక్కడి వారిని ఇస్లామిక్ టెర్రరిజంలోకి లాగి విధ్వంస రచన చేస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి అంతమొందించాల్సిందే. ఇక్కడ చట్టం ముందు నిలబెడతామంటే కదురదు. ఇలాంటి వారికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వెనువెంటనే ఉరితీతలు అమలు చేయాలి. అప్పడే ఉగ్రమూకల్లో చేరాలనుకునే వారికి భయం కలుగుతుంది. పహల్గామ్ హత్యాకాండ తరవాత పాక్‌పై దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసినా వారిలో మార్పు కానరావడం లేదు. సరికదా మరింతగా రెచ్చి పోతున్నారనడానికి తాజా ఎర్రకోట పేలుడు ఘటనను చూడాలి. ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ దురాగతం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద సంఘటన సాయంత్రం జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ సరిహద్దుల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళ్లు, పిస్టళ్లు స్వాధీనం చేసుకు న్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వవత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని తేలింది. అయితే ఇందులో కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ లాంటిదే కశ్మీర్‌లో చేపట్టాలి. నిరంతరం అక్కడ ఇల్లిల్లూ గాలించాలి. నిఘా పెంచాలి. 1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద చర్యల పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ మనవద్ద ఓ మహిళా డాక్టర్ పట్టుబడడమే. అంతేగాకుండా ఉగ్రవా చర్యలకు ఆమె విరాళాలు సేకరించడం కూడా ఆందోళన కలిగిస్తోంది. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయనడానికి తాజా ఘటనే నిదర్శనం. కాశ్మీర్ నుంచి ఉగ్రవాదులు పేలుడు సామగ్రిని భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభ మయ్యాయి. మన భద్రతా దళాలు గతంలో కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి.అయినా ఉగ్రమూకులు చెలరేగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటన తరవాత ఎవర్నీ వదిలి పెట్టబోమని భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అత్యసవర సమీక్షలు చేసి గట్టిగానే హెచ్చరికలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమిత్ షా, ఎన్ఐఏ అధికారులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమావేశాలు నిర్వహించారు. ఉగ్రవాద దాడుల్లో సైనికులు, ప్రజలు మరణించినప్పడల్లా ఇలాంటి భద్రతా సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఉగ్రవాదుల్ని వదిలిపెట్టబోమని మన నేతలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. అయితే భారత్‌లో పాక్ ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడంలో ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదని ప్రజలు కోరుకుంటున్నారు. పాక్‌పై గతంలో ఆపరేషన్ సిందూర్ అర్థంతరంగా నిలిపి వేయడంపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. పహల్గామ్ సంఘటన తర్వాత భారత పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు యుద్ధం లాంటి దాడి జరిగింది. యుద్ధం తీవ్రమవుతున్న దశలో అనూహ్యం గా కాల్పుల విరమణ జరిగింది. కాల్పుల విరమణ తర్వాత ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి అత్యంత కీలకమైన ప్రకటన ఒకటి చేశారు. 'భారతదేశం తన సైనిక చర్యను కేవలం తాత్కాలికంగా నిలిపివేసింది. భవిష్యత్‌లో పాకిస్తాన్ ఎటువంటి దాడి చేసినా భారత్ తిరిగి తీవ్రమైన ప్రతీకారం తీర్చుకుంటుంది. ఎవరి ప్రమేయం లేకుండా భారత్ స్వంత నిర్ణయం తీసుకుని పాక్‌కు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అణు హెచ్చరికలతో బెదరించలేరని కూడా అన్నారు. తాజాగా రాజధాని ఢిల్లీలోనే పాక్ ప్రేరిత ఉగ్రవాదులు దాడులు చేశారు. కాబట్టి ఎలాంటి చర్యలు ఉంటాయన్న విషయంలో ప్రజల్లో చర్చ సాగుతోంది. అందువల్ల ఉగ్రవాదులకు బుద్ధి చెప్పే విషయంలో కఠిన వైఖరితోనే ఉండాలి. భారత్ గడ్డపై ఉగ్రవాద చర్యలకు పాల్పడితే అంతే సంగతులు అన్న హెచ్చరిక ఉండాలి. భారత్‌తో పెట్టుకోలేమని గట్టిగా బుద్ధి చెబితే తప్ప ఈ రాక్షసకాండ ఆగదు. పాక్ విసయంలో మనం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ తీవ్రవాదంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందే.

డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
గురువారం 13 నవంబర్ 2025


# 14న ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ విశాఖ రాక



**విశాఖపట్నం (మనసులో మాట),నవంబరు,12:** ఈ నెల 14వ తేదీన ఉప రాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ విశాఖపట్నం రానున్నారు. ఈ నెల 14వ తేదీన ఉదయం 8.30 గంటలకు వాయు మార్గం ద్వారా విశాఖపట్నం చేరుకొని అక్కడ నుండి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ కు చేరుకుంటారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలసి ఇంజనీరింగ్ గ్రౌండ్ లో అల్పాహార విందులో పాల్గొంటారు. అనంతరం ఉదయం 8.55 గంటలకు 30వ సిఐఐ పార్ట్ నర్షిప్ లో పాల్గొంటారు. అదే రోజున ఉదయం 11.15 గంటలకు బయలుదేరి ఐఎన్ఎస్ డేగ చేరుకొని అక్కడ నుండి ఢిల్లీ బయలుదేరి వెళతారు. ఈమేరకు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి ,ఉప రాష్ట్రపతి సెక్యూరిటీ ఆఫీసర్ సింగ్,జాయింట్ కలెక్టర్,మయూర్ అశోక్,ఇతర ఉన్నత అధికారులు వై వీ ఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏర్పాట్లపై సమీక్ష చేశారు. ఉప రాష్ట్రపతి పర్యటనకు అన్ని పటిష్టమైన ఏర్పాట్లు , పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ మిశ్రా,పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సమావేశం లో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ

# వైసిపి భారీ ర్యాలీ

**నియోజకవర్గ సమన్వయకర్త భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవో కు వినతి పత్రం అందజేసిన వైసిపి నాయకులు..**




**అనకాపల్లి రూరల్, నవంబర్ 12 (మనసులో మాట)..**రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని వైఎస్ఆర్సిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ బుధవారం రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు అనకాపల్లిలో భరత్ కుమార్ ఆధ్వర్యంలో వైయస్సార్సీపి శ్రేణులు వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైసీపీ క్యాంప్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ,చిననాలుగు రోడ్ల జంక్షన్ మీదుగా నాలుగు రోడ్ల జంక్షన్ కు చేరుకొని అక్కడ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు సాగింది. కార్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసీపీ నాయకులు నినాదాలు చేశారు. తక్షణమే ప్రభుత్వం వైద్య కళాశాలల ప్రైవేటీకరణ అంశాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం భరత్ కుమార్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు మాజీ ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ తదితరులతో కలిసి ఆర్డీవో కార్యాలయం సూపరెంట్ కు వినతి పత్రం అందజేశారు.

ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన అనంతరం పాత్రికేయులతో భరత్ మాట్లాడారు. వైద్య విద్యను అందరికీ అందించేలా ఏకంగా 17 మెడికల్ కళాశాలలను వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారని తెలిపారు. ఇప్పటికే అందులో 5 మెడికల్ కళాశాలలు అందుబాటులో కూడా వచ్చాయని గుర్తు చేశారు. . ఏకంగా 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విమర్శించారు. పిపిపి విధానం పేరుతో ప్రభుత్వం ఈ దోపిడీకి తెర లేపుతోందని ఆక్షేపించారు. కాగా ప్రభుత్వం తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని వైయస్సార్సీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు వైయస్సార్సీపి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తోందని తెలిపారు. దీనిలో భాగంగా ప్రజల నుంచి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది అన్నారు. ప్రజల సంతకాలను వచ్చే నెలలో పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి అందజేస్తామన్నారు. అలాగే రాష్ట్ర గవర్నర్, దేశ ప్రధానికి కూడా వైద్య కళాశాలలకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ప్రజా వ్యతిరేకతను వారికి తెలిసేలా వినతి పత్రాలు సమర్పిస్తామని వెల్లడించారు. గతంలో వైయస్, గడిచిన ఐదేళ్లలో వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యానికి పెద్దపీట వేసి పేదల కళ్ళల్లో వెలుగులు నింపారన్నారు. కాగా నేడు కూటమి ప్రభుత్వం వైద్య విద్యను పేదలకు దూరం చేస్తోందని విమర్శించారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకాన్ని కూడా అటకెక్కించిందని తెలిపారు. కాగా ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ అంశాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వైయస్సార్సీపి మరింతగా ఆందోళనలు ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. వైసిపి కేంద్ర కమిటీ సభ్యురాలు, మాజీ ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి మాట్లాడుతూ వైద్య కళాశాలలను ప్రభుత్వం ప్రైవేటీపరం చేయటం అత్యంత శోచనీయం అన్నారు. ఈ విధానం ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రైవేటీకరణ అంశాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. .

ఈ కార్యక్రమంలో ఎంపీపీలు గొర్లి సూరిబాబు, కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లి బాబు, వైసీపీ సీనియర్ నాయకుడు కొణతాల మురళీకృష్ణ, వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి మలసాల కుమార్ రాజా, వైసిపి యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జాజుల రమేష్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు వేగి త్రినాథ్, జీవీఎంసీ 80వ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ కేయం నాయుడు, 84వ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ కోరుకొండ రాఘవ, గవర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొడ్డేడ శివ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దాడి నారాయణరావు, వైసీపీ అనకాపల్లి మండల శాఖ అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద్, ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు పల్లెల సాయి,, పెంటకోట శ్రీనివాసరావు, వాలంటరీ విభాగం అధ్యక్షుడు కోన ఉమ, జడ్పిటిసి శ్రీధర్ రాజు, కసింకోట వైసీపీ మండల శాఖ అధ్యక్షుడు మలసాల కిషోర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, మహిళా ప్రతినిధులు మరిపల్లి శోభ, నీటిపల్లి లక్ష్మి, తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





### గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సింహాలు

# స్వైర విహారం

**మునగపాక, నవంబర్ 12, మనసులో మాట..** మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గ్రామ సింహాలు పెరిగిపోయి స్వైర విహారం చేస్తున్నాయి. ఉదయం అంతా గ్రామంలోని తిరుగుతూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి. రాత్రిపూట పంట పొలాల్లో ఉన్న గేదెలపై, ఆవులపై దాడి చేసి చంపేస్తున్నాయి. చిన్నపిల్లలను స్కూలుకు పంపడానికి తల్లిదండ్రులు భయపడే పరిస్థితి ఏర్పడుతుంది. రోడ్డుమీద వాహనాలకు అడ్డంగా రావడంతో ప్రమాదం సంభవిస్తుంది. ఇటీవల నాగులపల్లి లో ఆవులను, గేదెలను, కోళ్లను చంపేస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రామాల్లో గ్రామ సింహాలను నిర్మూలించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి పశువుల ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేయాలని పలువురు కోరుతున్నారు.

## వెంకటాపురంలో రోజుకు 1000 మందికి నిత్య అన్నదాన కార్యక్రమం



**మునగపాక, 12 మనసులో మాట..** మండలం వెంకటాపురం గ్రామంలో గల శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయము నందు కార్తీక మాసం 30 రోజులు రోజుకు 1000 మంది చొప్పున అన్నసంతర్పణ కార్యక్రమం జరుగుతున్న విషయం అందరికీ తెలిసినదే. అందులో భాగంగా నేడు మంగళవారం21వ రోజు అన్నసంతర్పణ కార్యక్రమమునకు తండోపతండాలుగా తరలివచ్చిన భక్తులు. ఒకపక్క అనకాపల్లి నుండి పరవాడ వెళ్లే వాహనదారులతో ట్రాఫిక్ సమస్య – మరొకపక్క భక్తుల తాకిడితో ఉక్కిరిబిక్కిరి పడిన శివాలయం సంఘ సేవకులు ఈ కార్యక్రమం ఈనెల 20వ తారీకు వరకు కొనసాగుతుందని సర్పంచ్ సుందరపు తాతాజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న భక్తులందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం అనే ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ, మాజీ సర్పంచ్ సుందరపు వెంకట కనక అప్పారావు, రాష్ట్ర విఆర్ఓ సంఘం నాయకులు బొమ్మరెడ్డిపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు మద్దాల వీరు నాయుడు, మాజీఎంపీపీ కొయిలాడ వెంకట , వెన్నెల అప్పలనాయుడు, పొలమరశెట్టి సుధాకర్, బొడ్డేడ చెల్లయ్య నాయుడు మరియు జెకె బ్రదర్స్, బుద్ధరాజు మాధవవర్మ, గనిరెడ్డి శ్రీనివాసరావు, పందూరి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ పై

# కేసు నమోదు 4వేలు జరిమానా



**చీడికాడ, నవంబర్ 12, (మనసులో మాట)..** మండల కేంద్రమైన చీడికాడలో అక్రమ మట్టి తరిలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తహసిల్దార్ కిషోర్ లింకన్ తెలిపారు ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రమైన చీడికాడలో ఎటువంటి అనుమతులు అక్రమంగా మట్టి తరలిస్తున్నారని సమాచారం మేరకు దాడులు చేయడం జరిగింది అన్నారు ఒక ట్రాక్టర్ పట్టుకొని 4000 జరిమానా విధించినట్లు తెలిపారు ఇటువంటి అనుమతులు లేకుండా మండలం లో మట్టి తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహసిల్దార్ కిషోర్ లింకన్ తెలిపారు.

### బిజెపి నేత చొక్కాకులవెంకట్రావు నిర్వహించిన ఆంజనేయ స్వామి

# అంబలం పూజకు పోటెత్తిన భక్తులు





**సబ్బవరం, నవంబర్ 12, ( మనసులో మాట):** సబ్బవరం మండలం రావల మ్మపాలెం లో ప్రముఖ పారిశ్రామిక వేత్త, బిజెపి నేత చొక్కాకుల వెంకటరావు కుటుంబం మంగళవారం రాత్రి నిర్వహించిన శ్రీ అభయాంజ నేయ స్వామి అంబలం పూజకు భక్తులు పోటెత్తారు. శ్రీ ఆంజనేయ స్వామి మాల ధారణ భక్తులతో పాటు, అయ్యప్ప స్వామి , శివయ్య స్వామి దీక్ష భక్తులు కూడా అత్యధిక సంఖ్యలో హాజరు కావడంతో, ఆంజనేయ స్వామి స్తోత్రాలు, అయ్యప్ప స్వామి భక్తి గీతాలతో రావలమ్మపాలెం దద్దరిల్లింది. ఈ పూజా కార్యక్రమాలను పరివేక్షించిన విశాఖ గంగవరానికి చెందిన గురు స్వామి నూకరాజు మీడియాతో మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి భక్తులకు నిర్వహించే అంబలం పూజా కాకుండా, శ్రీ అభయాంజనేయ స్వామి మాలధారణ భక్తుల కోసం ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో 23 పూజా కార్యక్రమాలు నిర్వహించాన న్నారు. బిజెపి నేత, లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ షిప్పింగ్ కంపెనీ ఎండి చొక్కాకుల వెంకటరావు మీడియాతో మాట్లాడు తూ, మూడు రోజుల క్రితమే తన కుమారుడు అనిల్ దంపతులు, సోదరుడు చొక్కాకుల గోవిందు దంపతులు, తాము కలిసి శ్రీ అభయాంజనేయ స్వామి సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఆ అభయాంజనేయ స్వామి కృపాకటాక్షణాలతో చేపట్టిన ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండలంలోని ఆంజనేయ స్వామి మాల ధారణ భక్తులు, అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అభయాంజ నేయ స్వామి, శ్రీ అయ్యప్ప స్వామి భక్తి కీర్తనలతో మాల ధారణ భక్తులు మ్యూజిక్ కు లైబ ద్దంగా పాటలు పాడి, ఆహుతులను అలరించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు చొక్కాకుల వెంకటరావు కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ పూజా మహోత్సవ కార్యక్రమంలో ఎంపిపి బొకం సూర్యకుమారి, రామునాయుడు, పారిశ్రమక వేత్త బోకం శ్రీనివాస్, సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, ఎస్ ముత్యాల నాయుడు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, రొంగలి దేవుడు , తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అవసరమైన వనరులు అందుబాటులో..

**బయో రిసోర్స్ సెంటర్ ను ప్రారంభించిన హెూంమంత్రి అనిత**



**ఎస్. రాయవరం, నవంబర్ 12,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం పెట్టుగోళ్ళపల్లి గ్రామంలో బయో రిసోర్స్ సెంటర్ ను బుధవారం రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించారు. బయో విలేజ్ పెట్టుగోళ్ళపల్లి లో ఏర్పాటు అయిన కేంద్రంలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అవసరమైన వనరులు అందుబాటులో ఉంటాయని అనిత తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రం ఆవరణలో మంత్రి అనిత కొబ్బరి మొక్కనునాటి ఎరువులుకు బదులుగా జీవామృతం ను మొక్కకు వేసారు. ఈకార్యక్రమంలో డిపిఎం లచ్చన్న, జెడ్పీటిసి కాకర దేవి, మాజీ ఎంపిపి వినోద్ రాజు, సర్పంచ్ అల్లు ప్రశాంతి, నర్సింహా మూర్తి, మోహన్, వ్యవసాయసిబ్బంది పాల్గొన్నారు.

# భోగలింగేశ్వర స్వామి దేవాలయం లో పేదలకు దుప్పట్లు పంపిణీ

**రిటైర్డ్ లెక్చరర్ సూర్యనారాయణ దంపతులు అందజేత**



**అనకాపల్లి, నవంబర్ 12 (మనసు లో మాట):** అనకాపల్లి శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం కార్తీకమాసం పురస్కరించుకొని రిటైర్డ్ లెక్చరర్ ఎం.ఆర్.జి కుమార్జి సూర్యనారాయణ దంపతులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తొలుత స్వామి వారిని దర్శనం చేసుకుని, పూజలు నిర్వహించారు. అనంతరం 20 మంది పేదలకు సూర్యనారాయణ కుమార్జి కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో దేవస్థాన చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, ధర్మకర్తలు దూలం సత్యవతి, ఎలమంచిలి బంగారురాజు, కాండ్రేగుల శివ, కాండ్రేగుల వెంకట సూరి, దేవస్థాన గుమస్తా మల్ల రామ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### జన నాయక్ బిర్సా ముండా జయంతి సందర్భంగా

# జాతీయ ఆదివాసీ సెమినార్ విజయవంతం చేయండి

**- ఏఐబిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు మాస్టర్ లకే రాజారావు పిలుపు**



**హుకుంపేట నవంబర్ 12 మనసు లో మాట)..** స్వాతంత్ర్య సమర యోధుడు, ఆదివాసి ఉద్యమ నేత, భూమి – భుక్తి–విముక్తి కోసం ప్రాణాలు అర్పించిన జన నాయక్ బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా, ఆదివాసి సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15, 16 తేదీలలో విశాఖపట్నం గిరిజన భవనం, ఎమ్వీపీ కాలనీ సెక్టార్–5లో రెండు రోజులపాటు జాతీయ స్థాయి ఆదివాసి సెమినార్ నిర్వహించబడనున్నది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ (ఏఐబిఎస్పి) రాష్ట్ర అధ్యక్షులు, ఆదివాసి సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ లకే రాజారావు (మాజీ ఎమ్మెల్యే) మాట్లాడుతూ, ఈ సెమినార్ను విజయవంతం చేయాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఆదివాసి నాయకులు, ప్రజాసంఘాలు, కార్యకర్తలను పిలుపునిచ్చారు. సెమినార్లో జీ.ఓ. నెం–3, పీసా చట్టం, 1/70 భూ బదలాయింపు చట్టం, అటవి హక్కుల చట్టం వంటి ఆదివాసుల జీవితానికి సంబంధించిన ప్రధాన అంశాలపై నిపుణులు, ప్రజా నాయకులు విశ్లేషణాత్మకంగా చర్చించనున్నారు. దేశవ్యాప్తంగా ఆదివాసి నాయకులు, రాష్ట్ర–జిల్లా ప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రముఖులు పాల్గొని ఆదివాసి హక్కుల సాధనకు దారితీసే నిర్ణయాలు తీసుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లకే రాజారావు మాట్లాడుతూ "బిర్సా ముండా పోరాటం మన ఆదివాసి చరిత్రలో గర్వం, స్ఫూర్తికి ప్రతీక. ఆయన చూపిన దారిలో నడిచి భూమి, భుక్తి, విముక్తి సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో జన నాయక్ బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఆదివాసి సమాజం ఐక్యంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసి సమాజానికి చట్టపరమైన రక్షణలు, వాటి అమలు, భూహక్కులు, అడవి హక్కులపై అవగాహన పెంపు లక్ష్యంగా ఈ రెండు రోజుల జాతీయ ఆదివాసి సెమినార్ వేదికగా మారనుందని తెలిపారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి




**అచ్యుతాపురం నవంబర్ 12 మనసులో మాట..** మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు ముఠా కార్మికులతో సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము ,మండల కన్వీనర్ కే సోమనాయుడు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ కార్మికులకి కనీస వేతనాలు అమలు చేయటం లేదు. సామాజిక భద్రత సౌకర్యాలు అమలు కావటం లేదు . విద్యుత్తు ,బ్యాంకులో తదితర సంస్థల్లోప్రైవేటీకరణ విధానాలు వేగంగా అమలు చేస్తుంది .కార్మిక హక్కులు కాల్ రాసే లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని జరిగే సిఐటియుఅఖిలభారత 18వ మహాసభలు మొదటిసారి ఆంధ్ర రాష్ట్రంలో విశాఖ పట్నంలో2025 డిసెంబర్ 31 నుండి2026 జనవరి 4 వరకు జరుగుతున్నాయి .ఈ మహాసభలు 22 రాష్ట్రాల నుండి 2000 మంది ప్రతినిధులుజనవరి 4న లక్షమందితో భారీ బహిరంగ సభ జరుగుతుంది. ఈ మహాసభల జయప్రదానికి ముఠా కార్మికులందరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ముఠా సంఘం నాయకులు తాతారావు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

### దారకొండ మండల కేంద్రం ఏర్పాటుకు

# జనసేన నాయకులు, కార్యకర్తల భారీ సమావేశం



**గూడెం/సీలేరు నవంబర్ 12:(మనసు లో మాట).** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం పరిధిలో గల దారకొండను ప్రత్యేక మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలనే ప్రధాన లక్ష్యంతో ఈరోజు దారకొండలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా సమావేశమయ్యారు. దారకొండ, దుప్పుల వాడ, గుమ్మిరేవుల సీలేరు పంచాయతీల నాయకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దారకొండ మండల కేంద్రంగా ఏర్పాటు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న దారకొండ ప్రాంతాన్ని ప్రత్యేక పరిపాలనా కేంద్రంగా ఏర్పాటు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నంబర్ వీర వెంకట్ మాట్లాడుతూ, దారకొండ పంచాయతీని మండల కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. దారకొండను మండలంగా ఏర్పాటు చేయడం వలన స్థానిక ప్రజలకు మెరుగైన పరిపాలన, సేవలు అందుతాయని ఆయన అన్నారు. జనసేన ఇంచార్జి డా: గంగులయ్య దారకొండను మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి తాము పూర్తిగా అనుకూలంగా ఉన్నారని లక్ష్య సాధనలో ప్రజలకు అండగా ఉంటారని వీర స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ఈ ప్రాంత అభివృద్ధికి మండల కేంద్రం ఏర్పాటు అత్యవసరమని వారు అభిప్రాయపడ్డారు

# పాడేరు నియోజకవర్గం లో మండల కమిటీలు ప్రమాణస్వీకారం

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



**పాడేరు నవంబర్ 12 (మనసులో మాట) :** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సంస్థగత ఎన్నికల్లో మండల కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాడేరు ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన బుద్ధ నాగ జగదీశ్వరరావు పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ముందుగా తెలుగుదేశం జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం జరిగిన సమావేశంలో నాగ జగదీష్ కీర్తిశేషులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ దేశంలో తెలుగుదేశం పార్టీకి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, కోటి సభ్యత్వం ఉన్న పార్టీ గా, క్రమశిక్షణతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నడుపుతున్న పార్టీలో మనమంతా కుటుంబ సభ్యులుగా ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పార్టీ సంస్థాగత ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించి పార్టీ నియమాలకు కట్టుబడి ఉంటామని ప్రమాణస్వీకారం చేసి ప్రజా సమస్యల కోసం ప్రజా సేవ కోసం ప్రజల మధ్యనే నిరంతరం ఉంటూ రాష్ట్ర పార్టీ ఆదేశాలతో నడుచుకుంటున్నారని, అదేవిధంగా ఇప్పుడు ఎన్నికైన సభ్యులు అంతా పార్టీ నియమావళికి కట్టుబడి పనిచేయాలని, పార్టీకి కష్టపడి పనిచేసే ప్రతి వ్యక్తికి గుర్తింపు ఉంటుందని, కొంతమందికి పార్టీ పదవులు, మరి కొంతమందికి స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంటుందని, అలాగే ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు వస్తాయని, కనుక మండల కమిటీలు ప్రతి రెండు నెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశాలు నిర్వహించి, కార్యకర్తలు అభిప్రాయాలు, ప్రజా సమస్యలు చర్చించి రాష్ట్ర పార్టీకి తీర్మానాల పంపించవలసి ఉంటుందని, అలాగే క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు బాధ్యతగా పనిచేయవలసి ఉంటుందని, రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో అన్ని మండలాల్లో తెలుగుదేశం విజయకేతం ఎగరేవేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మండల కమిటీ సభ్యులు చేత ప్రమాణస్వీకారం చేయించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ పార్టీ ఆదేశాల ప్రకారం ప్రజాస్వామ్య పద్ధతిలో కొన్ని మండలాల్లో ఏకాభిప్రాయం లేనప్పటికీ, ఒకటికి రెండుసార్లు సమావేశాలు నిర్వహించి అందర్నీ ఏకతాటిపై తీసుకువచ్చి పాడేరు నియోజకవర్గం లో రాబోయే ఏ ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని, రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం అందరమూ సమన్వయంతో ముందుకు వెళ్దామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ స్థాయిలో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగుదేశానికి కంచుకోట కశింకోట...

## కశింకోట మండల అధ్యక్షునిగా గొంతిన శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర భూగర్భగనులు , ఎక్సైజ్ శాఖ మంత్రి... కొల్లి రవీంద్ర




**కశింకోట, నవంబర్ 12 (మనసులో మాట)...** తెలుగుదేశానికి కంచుకోట కశింకోట అని రాష్ట్ర భూగర్భగనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లి రవీంద్ర పేర్కొన్నారు. కశింకోట మండల అధ్యక్షునిగా గొంతిన శ్రీనివాసరావు ప్రమాణ స్వీకార మహోత్సవానికి మంత్రి కొల్లు రవీంద్ర విచ్చేసారు. అంగరంగ వైభవం గా సాగిన ఈ కార్యక్రమం లో శ్రీనివాసరావును ఉపాధ్యక్షులుగా కలగా సోమేశ్వరరావు, కాండ్రేగుల సతీష్ మధ్య నిరంజన్ కుమార్, బుదిరెడ్డి గంగయ్య, చిట్టము రెడ్డి ఈశ్వరరావు, కన్నూరు వాసు, కుక్కల రవణ, గోకవాడ రాజు, కలిపి రవీంద్ర బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఉగ్గిన రవణామూర్తి అధ్యక్షతన ఎస్సార్ రిసార్ట్స్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమర్థత కలిగిన నాయకుడు మండల అధ్యక్షులు శ్రీనివాసరావు నాయకత్వం లో ఈ మండలం మరింత అభివృద్ధి పథం లో నడుస్తుంది అన్నారు. తెలుగుదేశం పార్టీ కి కార్యకర్తె మూలస్థంభం అన్నారు. విజన్ కల్గిన నాయకుడు చంద్రబాబు నాయకత్వం లో దేశంలో మన రాష్ట్రం అగ్రగామిగా మారుతుంది అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 95/ఓట్ల మెజార్టీ తో కూటమి విజయం ఉండాలన్నారు. గొంతున శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , మాజీ శాసనసభ్యులు పీల గోవింద సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు పదవి అలంకరణ కోసం కాకుండా బాధ్యతగా భావించి నిరంతరం మండల అభివృద్ధికి కృషి చేస్తా మన్నారు. పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కూటమి నాయకుల సహాయ సహకారాలతో మండల అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఘనంగా మంత్రి కొల్లి రవీంద్రను శాలువాలతో జ్ఞాపికలతో సత్కరించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి వచ్చిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రీనివాసరావును అభినందనలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యవర్గం కార్యదర్శి దాడి రత్నాకర్, గవర కార్పోరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, మార్కెట్ కమిటీ అధ్యక్షులు పచ్చి కోర రాము, వేగి గోపికృష్ణ, పంచదార లక్ష్మి, పెదపాటి కళ్యాణి, వేగి వెంకట్రావు, పెట్ట కోట రాము తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# నెరవేరనున్న పేదల సొంతింటి కల - ప్రగడ నాగేశ్వరరావు




**అచ్యుతాపురం నవంబర్ 12, మనసులో మాట.** అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు గారు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రగడ నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ ఈరోజు పేదల సొంతింటి కల సాకారం అవుతున్న చారిత్రాత్మక రోజు అని, ప్రతి ఒక్కరికి సొంతిల్లు ఉండాలని స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి వలన కేవలం 16 నెలల్లోనే 3, ఇల్లు పూర్తి చేసి పేదలకు తాళాలు అందిస్తున్నారని, గత 16 నెలల్లో PMAY (ఖ) – BLC : 2,13,180 గృహాలు, PMAY(R): 66,397 గృహాలు, PMJM : 5,980 గృహాలు .. ఇలా మొత్తం 2,85,557 గృహాలను పూర్తి చేయడం జరిగిందని, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చర్యలు చేపట్టి 3 లక్షల గృహాలను పేదలకు చంద్రబాబునాయుడు గారు అందిస్తున్నారని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇల్ల నిర్మాణంలో జాప్యం లేకుండా మూడు లక్షల ఇళ్లను పూర్తి చేసి సామూహిక గృహప్రవేశాలకు ప్రభుత్వం నేడు శ్రీకారం చుట్టిందని, 2014- 19 మధ్య పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు పట్టణాల్లో 1.5, గ్రామాల్లో 2.0 సెంట్లు ఇచ్చి పేదల పెన్నిధిగా చంద్రబాబు గారు నిలిచారని, 2014 మరియు 19 మధ్యకాలంలో టిడ్కో తో కలిపి 12 లక్షల గృహాలను పూర్తి చేసి పేదలకు అందిస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రచార ఆర్భాటం తప్ప పేదలకు గృహాలు పూర్తిచేసింది ఏమీ లేదని, పైగా ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ లబ్ధిదారులకు 920 కోట్ల రూపాయలను బకాయిలు చెల్లించకుండా నిలిపివేశారని, ఇళ్ళు కాదు ఊళ్లే నిర్మిస్తామని చెప్పి రోడ్లు, డ్రైనేజ్, నీరు, విద్యుత్, ఏవీకల్పించకుండానే పెండింగ్లోనే ఉన్న ఇళ్లకు గృహప్రవేశాలు చేసి చేతులు దులుపుకున్నారని, నేడు కూటమి ప్రభుత్వం ఇళ్లతో పాటు రోడ్లు, నీరు ,విద్యుత్, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు అందిస్తుందని, సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికి రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేయనుందని, పేద మధ్యతరగతి వారి కోసం నాలుగు లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేయనిందని, గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో గత ప్రభుత్వం 98 లక్షల ఇసుకను మింగేసిందని, గత ప్రభుత్వం జగనన్న లేఅవుట్ల పేరుతో అవకతవలకు పాల్పడిందని, తెలుగుదేశం పార్టీ పూర్తి చేసిన టిట్కో ఇళ్లను పేదలకు ఇవ్వకుండా వాటిని తాకట్టుపెట్టి పేదలను అప్పుల ఊబిలోకి నెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, లాలం శ్రీ భరత్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

# ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన పిఓ శ్రీ పూజ

అరకులోయ, నవంబర్ 12 (మనసులో మాట):అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ జితేంద్ర శర్మ , ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా పాడేరుపిఓ తిరుమణి శ్రీ పూజ ఆరో ప్లాంట్ ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆరో ప్లాంట్ ద్వారా లభించే నీటిని ప్రతిరోజు త్రాగాలని, దీనివలన విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండగలరని ప్రిన్సిపల్ తెలియజేశారు. అలాగే ఆరో ప్లాంట్ ను మంజూరు చేసిన అల్లూరి జిల్లా కలెక్టర్, పి ఓ మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సభ్యులందరికీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తరఫునవిద్యార్థుల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్లూరి జిల్లా పాడేరు పిఓతిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆరో ప్లాంట్ వినియోగం గురించి, అలాగే ప్రతి విద్యార్థి వారి గ్రామాలకు వెళ్ళినప్పుడు వారి తల్లిదండ్రులతో వేడి చేసిన నీటినే తాగాలని, దీనివలన మలేరియా వంటి వ్యాధులబారిన పడకుండా జాగ్రత్త పడవచ్చని పిఓ తిరుమణి శ్రీ పూజ తెలియజేశారు. అలాగే ప్రతి విద్యార్థి సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ వినియోగం గురించి కూడా అవగాహన కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థిని బాగా చదువుకొని, కళాశాలకు వారి తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తేవాలన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు కళాశాలలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ జితేంద్ర శర్మ, మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా తరపున ఏ ఏ బ్యాంకు స్కీమ్స్ ఉన్నాయో అని, అలాగే వారి బ్యాంకు తరపున అర్హులైన వారికి లోన్ లు మంజూరుచేస్తామని, ఆరో ప్లాంట్ నిర్వహణలో భాగం కావడం సంతోషంగా ఉందని, విద్యార్థులు ఆరోగ్యమైన నీటిని సేవించడం వలన ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు సాంస్కృతిక దింసా నృత్యంతో అందరినీఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకులు, అధ్యాపకేత్ర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# పాడేరులో ఘనంగా కార్తీక వన సమారాధన

## ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమి చైర్మన్, పాడేరు జనసేన పార్టీ ఇంచార్జి డాక్టర్ వంపూరు గంగులయ్య




**గూడెం/ సీలేరు నవంబర్ 12:( మనసు లో మాట).** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజన జీవన శైలి ప్రతిబింబించేలా అడవి తల్లి మధ్య కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించడం ప్రకృతికి దగ్గరగా ఆహ్లాదకరమైన వాతావరణంలో బాధ్యతలు గుర్తుచేసేలా ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా మంచి నిర్ణయమన్నారు.గతంలో మేము మా బాల్యదశలో ప్రాంతానికి వచ్చినప్పుడు ఇక్కడే మా స్నేహితులతో ఆటలాడుకునేవారము అప్పట్లో ఈ అడవి ఇంకా దట్టమైన ఫైన్ వృక్షాలతో చాలా చక్కగా ఉండేవని ప్రస్తుతం అవి కాస్తా పలచబడ్డాయని కారణమేమి లేదు గతంలో 2014 లో “హుధ్ హుద్”తుపాన్ కారణంగా చాలా వరకు జిల్లా వ్యాప్తంగా వృక్ష సంపద పోయిందని అందులో ఈ ఫైన్ వృక్షాలు కూడా చాలా వరకు నెలకొరిగయాన్నారు కార్తీక వన సమారాధన కార్యక్రమం ఒకవైపు ఆధ్యాత్మిక కార్యక్రమమే కాకుండా భౌతిక వృక్ష సంపద పెంపు,ప్రకృతి సమతుల్యత జీవన విధానం పై అంతర్లీనంగా బోడిస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వామ్యులు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, డి.ఎఫ్.ఒ సందీప్,రెడ్డి, ఆర్డీవో,తదితర అధికార యంత్రాంగానికి కార్తీక వన సమారాధన శుభాకాంక్షలు తెలుపుతున్నాం అన్నారు.
ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు సురేష్,ఈశ్వర్ ,ప్రసాద్,పవన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కుష్ఠ వ్యాధి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అవసరం

## జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి, నవంబర్ 12(మనసు లో మాట):** జిల్లాలో కుష్ఠ వ్యాధి కేసులను గుర్తించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న 2025 పోస్టర్లను బుధవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామం, పట్టణం కుష్ఠవ్యాధి రహితంగా మారడానికి ప్రజలలో అవగాహన పెంపుదల అవసరమని అన్నారు. నవంబర్ 17 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా ఎల్సిడిసి కార్యక్రమం జరుగుతుందని, ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో పరిశీలనలు నిర్వహిస్తారని తెలిపారు. ఎవరైనా చర్మంపై తెల్ల మచ్చలు, నరాల నొప్పులు వంటి లక్షణాలు గమనించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని పేర్కొన్నారు. వైద్య విభాగం ఇంటింటికీ వెళ్ళి ప్రజల్లో కుష్ఠవ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లో పోలీస్ శాఖ కూడా భాగస్వామ్యం అవుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమం లో డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం. హైమావతి, డిఎల్ఏటిఓ డాక్టర్ కె. స్వప్న, డిఐఓ డాక్టర్ ఐ. చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసేందుకు రక్తదాతలు ముందుకు రావాలి

## జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్




**పాడేరు నవంబర్ 12, (మనసులో మాట ):** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆయా శాఖల అధికారులు ఉద్యోగులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అనేకమంది రక్తహీనతతో బాధపడుతున్నారని గర్భిణులు బాలింతలకు అత్యవసర సమయంలో సస్త్ర చికిత్సలు నిర్వహించడం కోసం రక్తం అవసరం ఉంటుందని దీనిపై ప్రత్యేక దృష్టి సాధించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా నేడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాడేరు శాఖ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని ఇలా అన్ని శాఖల ఉద్యోగులు అధికారులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. నెలవారి క్యాలెండర్ తయారు చేసి ఆయా శాఖలను సమన్వయపరచుకొని రక్తదాన శిబిరాలు నిర్వహించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బృందానికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసిన తర్వాత విస్తృతంగా రక్తదాన శిబిరాలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన అభినందించారు. జిల్లాలోని రక్తపు నిలువలు పెంచేందుకు అన్ని శాఖల అధికారులు ఉద్యోగులు మండలాల వారీగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. బ్లడ్ బ్యాంక్ లో సిబ్బంది కొరతను అధిగమించేందుకు జిజిహెచ్, డిఎం అండ్ హెచ్ ఓ సమన్వయ పరుచుకుని రక్తదాన శిబిరాలకు సహకరించాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరానికి 18 యూనిట్లు రక్తాన్ని సేకరించారు. ఈ రక్తదాన శిబిరానికి 16 రక్తాన్ని సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృష్ణా నాయక్, యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ జితేంద్ర శర్మ, లీడ్ బ్యాంక్ మేనేజర్ మాతు నాయుడు, మేనేజర్ భానుచందర్ నారాయణ నాయుడు,బిజినెస్ కరస్పాండెన్స్, డాక్టర్డాక్టర్ రాఘవేంద్ర.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కార్యదర్శి జి గౌరీ శంకర్రావు, కోశాధికారి పి సూర్యారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు వి.జయలక్ష్మి, సుబ్రహ్మణ్యం, రవి,శ్రీనివాస్, ప్రసాద్ నాయుడు, సంజీవరావు యూనియన్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# భగవాన్ బిర్సాముండా జయంతిని విజయవంతం చేయండి

## బిజెపి నియోజకవర్గ కన్వినర్ కూడా కృష్ణారావు



**కొయ్యూరు, నవంబర్ 12(మనసులో మాట):** ఈనెల 16న జిల్లా కేంద్రం పాడేరులో నిర్వహించనున్న బిర్సాముండా జయంతోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి పాడేరు నియోజకవర్గం కన్వీనర్, రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ అధ్యక్షతన కృష్ణదేవపేట అల్లూరి సీతారామరాజు పార్క్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కృష్ణారావు మాట్లాడుతూ స్వతంత్ర గిరిజన సమరయోధుడు భగవాన్ బిర్సాముండా 150వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ నిర్దేశించిందన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తగు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో నిర్వహించనున్న జయంతి కార్యక్రమానికి ఒరిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝ్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, విశిష్ట అతిథులుగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ హాజరుకానున్నారన్నారు. పాడేరు జూనియర్ కళాశాల మైదానంలో జనజాతి గౌరవ్ దివస్ భగవాన్ బిరసముండా 150వ జయంతి కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నేతలు జె ప్రభాకర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు, సన్యాసిరావు, జిల్లా నేతల సుబ్రహ్మణ్యం అరిమెల రాజు, ఆర్ చంద్రరావు, ఎం.చిన్న మాజీ మండలాధ్యక్షుడు అప్పలరాజు, వివిధ ధార్మిక సంస్థలు ప్రతినిధులు ఎం శ్రీను డివిడి ప్రసాద్ తదితర పలువురు పాల్గొన్నారు.

# కఠిన చర్యలతో గంజాయి నియంత్రణ

## జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాలి



**అనకాపల్లి రూరల్.. నవంబర్ 12 (మనసులో మాట) :** గంజాయి కి సంబంధించిన ఏవైనా సమాచారం తెలిసినట్లయితే టోల్ ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆధ్వర్యంలో, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా సమక్షంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కమిటీలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టాలని సూచించారు. విద్యా సంస్థల్లో ఈగల్ క్లబ్‌లను ఏర్పాటు చేసి, విద్యార్థుల వద్ద అవగాహన పెంచాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని, గంజాయి వినియోగం లేదా విక్రయాలపై వెంటనే సమాచారం అందించాలని చెప్పారు. టోల్ ఫ్రీ నంబర్ 1972ను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, సమాచారం అందించిన వారి గోప్యత కాపాడబడుతుందని భరోసా ఇచ్చారు.
జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, గంజాయి రవాణా నిరోధానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో తనిఖీలు చేపట్టి రోజువారీగా కేసులు నమోదు చేస్తున్నాయని తెలిపారు. ప్రధానంగా తాటిపర్తి, కోనాం, దౌనూరు, భీమవరం, శ్రీరాంపురం ప్రాంతాల్లో శాశ్వత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, 38 వాహన తనిఖీ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైల్వే మార్గాల ద్వారా గంజాయి రవాణా అధికంగా జరుగుతున్నందున, రైళ్ల పై ప్రత్యేక నిఘా ఉంచి అనుమానితులను తనిఖీ చేయాలని సూచించారు.
గంజాయి నిరోధానికి నెలరోజుల ప్రణాళిక రూపొందించబడిందని, మొదటి వారంలో ప్రజల నుండి సమాచారం సేకరించడం, రెండవ వారంలో అందిన సమాచారాన్ని వర్గీకరించడం, మూడవ వారంలో గంజాయి కార్యకలాపాలపై ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించడం, నాలుగో వారంలో కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదనంగా, ఎన్.టి.ఆర్. జిల్లా ఆసుపత్రిలో 15 పడకల డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 116 కేసులు నమోదై, 382 మందిని అరెస్ట్ చేసి, 8504 కేజీల గంజాయి, 109 వాహనాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు , ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## నూతన గృహాలను ప్రారంభిస్తున్న హౌసింగ్ ఏఈ దేవానందం



**హుకుంపేటనవంబర్ 12 (మనసులో మాట)..** హుకుంపేట మండల పరిదిలో మొత్తం 588 ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.ఈ. దేవానందం తెలిపారు. ఈ ఇండ్లలో భాగంగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. దుర్గం పంచాయతీకి చెందిన సంపంగిపుట్టు గ్రామంలో 14 ఇళ్లకు గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ కొత్త ఇళ్లలో ప్రవేశించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, కూటమి నాయకులు, అలాగే సచివాలయం సిబంది పాల్గొన్నారు. అధికారుల సమక్షంలో గృహప్రవేశాలు విజయవంతంగా జరిగాయి. హౌసింగ్ ఏఈ దేవానందం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి అర్హుడికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో సంకల్పబద్ధంగా పనిచేస్తోంది. ఇప్పటికే హుకుంపేట మండలంలో ఎక్కువభాగం ఇండ్లు పూర్తయ్యాయి. మిగతా ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసే చర్యలు కొనసాగుతున్నాయి," అని తెలిపారు.

## పీఎం జన్ మన్ గృహ నిర్మాణ పథకం సద్వినియోగం చేసుకోవాలి

### పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ



**అరకులోయ,నవంబర్ 12 (మనసులో మాట):** ప్రధానమంత్రి జన్ మన్ గృహనిర్మాణ పథకంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడు గృహ నిర్మాణ పథకం సద్వినియోగం చేసుకోవాలని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ అన్నారు. బుధవారం అరకులోయ మండలంలోని కొత్తబల్లుగుడ పంచాయతీ సిమిలిగూడ గ్రామంలో ప్రధానమంత్రి జన్మన్ గృహ నిర్మాణ పథకంలో నూతనంగా నిర్మించిన ఇల్లు గృహప్రవేశాలకు పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ గృహ నిర్మాణ పథకం అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకొని నిర్ణీత సమయంలో గృహాలు నిర్మించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం వర్తించేలా కృషి చేయాలని పిఓ అధికారులను ఆదేశించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం ఆర్టీసీ రీజినల్ చైర్మన్ దొన్ను దొర మాట్లాడుతూ మేనిఫెస్టోలో పొందుపరచిన విధంగా కూటమి ప్రభుత్వం మరో ముఖ్యమైన ఆమెని నెరవేర్చిందని రాష్ట్రంలో సొంత ఇల్లు లేని పేదలకు ఇల్లు అందించిన ఘనత కూటమి ప్రభుత్వ మిదేనన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకటి న్నర సంవత్సరములోనే రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసిందని ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనన్నారు. రాష్ట్రంలో అర్హుల కుటుంబానికి ఇల్లు కేటాయించే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలియజేశారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి లోకేష్, ఎంపీడీవో లవ రాజు, తహసిల్దార్, హౌసింగ్ డిఇ రాజుబాబు,హౌసింగ్ ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్ కాంతి,సచివాల సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీ ప్రజా ఉద్యమం



**ఎలమంచిలి నవంబర్ 12 మనసులో మాట..** ప్రభుత్వం వైద్య కళాశాలను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆ కార్యక్రమాన్ని వైయస్సార్ పార్టీ ప్రజా ఉద్యమం చేపట్టి జి ఓ రద్దు చేయాలన్నారు. పేదలకు ఉచితంగా వైద్యం అందే విధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేయాలని అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ అన్నారు. బుధవారం ఎలమంచిలి పట్నంలో వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో ఎలమంచిలి పార్టీ కార్యాలయం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు పేద విద్యార్థులు అందుబాటులో ఉండేందుకు 17 మెడికల్ కళాశాలలను నిర్మించేందుకు కృషి చేశారు. ఏడు కళాశాలలో పూర్తి అయ్యి క్లాసులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మిగిలిన పది కళాశాలలు ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిర్మాణ దశలోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రతిభ గల విద్యార్థులకు వైద్యరంగంలో స్థానం కల్పిస్తే ఆంధ్రప్రదేశ్లో పూర్తిస్థాయిలో వైద్యం అందుతుందన్నారు. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు వైద్య కళాశాలను అప్పగించేందుకే జీవో తీసుకొచ్చారన్నారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆంధ్ర ప్రదేశ్ లో కోటి మంది సంతకాలు చేయించి గవర్నర్ కి అందజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణ ప్రభుత్వ విరమించుకునే వరకు తీవ్రస్థాయిలో ప్రజా ఉద్యమం చేయడం జరుగుతుందని తెలిపారు. నిస్వార్థముతో చేసే ప్రజా ఉద్యమానికి ప్రతిపక్ష పార్టీలు కూడా మద్దతు ఇచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు బోదేపు గోవిందు. కోన సంధ్య, లచ్చన్న నాయుడు. గొట్టుముక్కల శిరీష, శీను బాబు, జడ్పీటీసీలు సేనాపతి సంధ్యారాణి రాము, నరమాల నిర్మల్ కుమార్, సోము సత్యనారాయణ, ధూళి నాగరాజు, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధరావు, కిషోర్ రాజు, దేశంశెట్టి శంకర్రావు, గణపతి అచ్చినాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యుటిఆర్, వైస్ చైర్మన్ గుప్త, నియోజకవర్గ బూత్ ఇంచార్జ్ దూది నరసింహమూర్తి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### సౌత్ ఇండియాలో ఉమ్మలాడ గ్రామానికి

# ఉత్తమ సేవ పురస్కారం

### గ్రామ ప్రెసిడెంట్ సేవలకు ప్రతికగా హైదరాబాద్ లో అవార్డు ప్రధానం

### హర్షం వ్యక్తం చేస్తున్న ఉమ్మలాడ ప్రజానీకం




**మునగపాక, నవంబర్ 12, మనసులో మాట..** అనకాపల్లి జిల్లా, మునగపాక మండలం, ఉమ్మలాడ పంచాయతీ గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ సూరిశెట్టి గంగయమ్మ ఎస్.ఆర్ అవిశ్రాంత సేవలకు ప్రతికగా అత్యుత్తమ సేవా పురస్కారం లభించింది. ఈ సేవా పురస్కారం హైదరాబాద్ పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ విశ్వ విద్యాలయంనందు అవార్డుల పురస్కార కార్యక్రమం ప్రముఖులు సమక్షంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధమ స్పీకర్, మొదటి సభాపతి ఎం.ఎల్.సి, ఎస్. మధుసూదనరావు, ఇతర ప్రముఖులు ఫౌండేషన్ నిర్వాహకులు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేష్ చెరిపెల్లి పలువురు ప్రముఖులు చేతుల మీదుగా అవార్డును ఉమ్మలాడ గ్రామ సర్పంచ్ సూరిశెట్టి గంగయమ్మ ఎస్.ఆర్.కు ప్రధానం చేసి ఘనంగా సత్కరించి అభినందించారు. ఉమ్మలాడ గ్రామ సర్పంచ్ గా సూరిశెట్టి గంగయమ్మ ఎస్ఆర్ ఎన్నికైన దగ్గర నుండి సర్పంచ్ ననే అహంకారం లేకుండా ఎటువంటి భేద భావం లేకుండా నిత్యం ప్రజలతో మమేకమై ప్రజలతో కలిసిపోయి పనిచేశారు. గ్రామంలో పారిశుధ్య కార్మికులతో కలిసి కార్మికునిలా పనిచేయడం, కరోనా కష్ట కాలంలో ఇంటింటికి వెళ్లి కాలువలో బ్లీచింగ్ జల్లడం,మందులు పంపిణీ చేయడం, అంగన్వాడి స్కూల్లో సొంత నిధులతో సీలింగ్ ఫ్యాన్ అందించేందుకు సహకరించడం, సొంత నిధులతో పారిశుధ్య కార్మికులకు సహాయ సహకారాలు అందించడం, షుగర్, బిపి పరికరాలను కొన్ని ఏఎన్ఎం లకు అందించడం, సొంత నిధులతో గ్రామంలోని వీధి దీపాలు ఏర్పాటు చేయడం, గ్రామంలోని పేదలకు ఆపద వచ్చినప్పుడు సహకరించడం వంటి కార్యక్రమాల్లో చేయడంలో ఆమెదిట్టా.



### సత్యవరంలో పిఎంఈవై అర్బన్ గృహ ప్రవేశాలలో పాల్గొన్న టిడిపి నాయకులు

**పాయకరావుపేట నవంబర్ 12 మనసులో మాట.** మండలంలోని సత్యవరం గ్రామంలో పీఎంఈవై అర్బన్ గృహప్రవేశాల కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు పాల్గొని రిబ్బన్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, బొంది కాశీ విశ్వనాథ్,గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డాది వాసు,కీర్తి సీతారం,దేవవరపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

### డాక్టరేట్ అందుకున్న వెలగా వెంకట కృష్ణారావును అభినందించిన స్పీకర్ అయ్యన్న



**నర్సీపట్నం ,నవంబర్ 12 (మనసులో మాట)..** ఇటీవల డాక్టరేట్ అందుకున్న నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగా వెంకట కృష్ణారావును రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అభినందించారు. బుధవారం స్పీకర్ అయ్యన్నపాత్రుడును వెంకట కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి తాను డాక్టరేట్ అందుకున్న విషయాన్ని స్పీకర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సౌత్ ఆఫ్రికాకు చెందిన ఎపిక్రైజో ప్రొఫెటిక్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో విశాఖ యూనివర్శిటీ ప్రొఫెసర్ కె.జాన్, ప్రొఫెసర్ ఇందిరా చేతుల మీదుగా విశాఖ పౌర గ్రంధాలయంలో వెలగా కృష్ణారావు ఇటీవల డాక్టరేట్ అందుకున్న విషయం తెలిసిందే. కృష్ణారావు గ్రామీణ ప్రాంతాలలో చేసిన సేవలకు హానరబుల్ కోటాలో ఈ డాక్టరేట్ వరించింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ రాజాన వీర సూర్యచంద్ర పాల్గొన్నారు.

### బంగారు పతకాలు సాధించిన

## ఇద్దరు మహిళా బాక్సర్లు



**నర్సీపట్నం నవంబర్ 12 (మనసులో మాట)..** ఈ నెల 11న ఆంధ్ర యూనివర్శిటీ ఇంటర్ కాలేజీ బాక్సింగ్ సెలక్షన్స్లో నర్సీపట్నంకు చెందిన ఇద్దరు మహిళా బాక్సర్లు గోల్డ్ మెడల్స్ సాధించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న బొంతు మౌనిక (74కేజీలు), ఏబిఎం డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్న ఏడిద లక్ష్మీ తేజస్విని (81 కేజీలు) విభాగంలో వీరు పతకాలు సాధించారు. ఈ మేరకు వచ్చే నెల పంజాబ్లో జరగున్న ఆల్ ఇండియా యూనివర్శిటీలో బాక్సింగ్ టోర్నమెంట్ కు సెలక్ట్ అయ్యారు. వీరిని ద్రోణాచార్య అవార్డు, ఏపీ బాక్సింగ్ ప్రెసిడెంట్ ఐ.వెంకటేశ్వరరావు, శాప్ కోచ్ అబ్బు అభినందించారు. అదేవిధంగా నింజా అకాడమీ డైరెక్టర్ సుతాపల్లి శ్రీకాంత్ బంగారు పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించి అకాడమీ తరపున ట్రాక్ సూట్స్ అందజేస్తామని తెలిపారు.

### ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు అందించడమే

# కూటమి లక్ష్యం

- రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్లను పేదవారికి అందించడం శుభపరిణామం
- గతంలో సెంటున్నర స్థలాన్ని జగన్ రెడ్డి సెంటుకి కుదించారు
- కూటమి రాగానే గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లలో ఇల్లు నిర్మిస్తున్నాం
- రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర



**అనకాపల్లి, నవంబర్ 12 (మనసులో మాట):** రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అనకాపల్లి నియోజకవర్గ పరిధిలోని 24 వ వార్డులో జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలెఫ్మంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణలతో కలిసి పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఇంటి తాళాన్ని, ఇంటి పట్టాను మహిళల చేతికి అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 3 లక్షల ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందించడం సంతోషంగా ఉందని. ప్రతి ఒక్కరి సొంతింటి కలను సాకారం చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే 3 లక్షల మందికి సొంత ఇంటికి కల సాకారం చేయడం పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. అన్న ఎన్టీఆర్ ప్రకటించిన పేదలకు కూడు, గూడు,గుడ్డ నినాదాన్ని పక్కాగా పాటిస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో స్థలం కొరత కారణంగా జి ప్లస్ త్రీ విధానంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి పేదలకు అందిస్తున్నాం. సొంత స్థలం ఉన్నవారికి ప్రభుత్వం రెండున్నర లక్షల ఆర్థిక సాయం అందించి ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. 2014- 19 మధ్య చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను తర్వాత వచ్చిన ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. పట్టాల పంపిణీ నిలిపివేసి పేదలను దగా చేసింది. ఐదేళ్లు బిల్లులు ఇవ్వకుండా ప్రజలను అవస్థలకు గురి చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలకు ఇచ్చే లక్షన్నరకు తోడు రాష్ట్ర ప్రభుత్వం లక్ష ఆర్థిక సాయం చేసి పేదలకు తోడుగా నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా పేదలందరికీ ఇల్లు నిర్మించి అందిస్తాం. 2014 -19 మధ్య ఇళ్ల నిర్మాణాలకు సెంటున్నరు స్థలం కేటాయిస్తే జగన్ రెడ్డి వచ్చాక సెంటు స్థలం పేరుతో పేదలను మోసం చేశాడని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి నిర్మాణాలు చేపడుతున్నాం. అర్హులైన ప్రజలందరికీ ఇళ్ల పట్టాలు అందించి ఇల్లు నిర్మించి ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేరాలనే లక్ష్యంతో నడుస్తున్నామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసాం. ప్రతి నెల ఒకటో తేదీన 65 లక్షల మంది లబ్ధిదారులకు 4000 చొప్పున పెన్షన్ అందిస్తున్నాం. 67 లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అందించాం. అన్నదాత సుఖీభవ పథకంతో రైతుకు అండగా నిలుస్తున్నాం. ఉచిత గ్యాస్, ఉచిత బస్సు పథకాలను అమలు చేసి చూపించాం. ఉచిత బస్సుతో ఆటో డ్రైవర్లు నష్టపోకుండా వారికి ఏటా 15 వేల రూపాయల ఆర్థిక సాయం ప్రకటించామన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా పేదలకు స్వయం ఉపాధి కల్పించే ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్ల మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టామన్నారు

అప్పుడు ప్రతి ఇంటికి ఒక ఐటీ ఉద్యోగి నినాదంతో ముందుకు వెళితే, ఇప్పుడు ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండాలని లక్ష్యంతో అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసే లక్ష్యంతో ఒకే రోజు 80 ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ప్రారంభించడం జరిగిందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీకి కట్టుబడి పని చేస్తున్నామని పేర్కొన్నారు.

గత పాలకులు విశాఖ ఉక్కును నాశనం చేయాలని ప్రయత్నిస్తే కూటమి ప్రభుత్వం రూ.11 వేల కోట్ల నిధులు తీసుకొచ్చాం. గూగుల్ రాకతో విశాఖను ప్రపంచ పటంపై నిలబెట్టాం. అర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ద్వారా అనకాపల్లి ముఖచిత్రాన్ని మార్చబోతు న్నామన్నారు. 2029 నాటికి 2 కోట్ల మందికి సొంత ఇళ్లను అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మెన్ మళ్ళ సురేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యానిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు బి.ఎస్.ఎం.కె జోగినాయుడు, అధికసంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సింహాద్రి అప్పన్న మహిళా సేవ గరిడీ ఏర్పాటు



**మునగపాక, నవంబర్ 12, మనసులో మాట..** మండలంలో సిరసపల్లి గ్రామంలో నూతనంగా సింహాద్రి అప్పన్న సేవ గరిడి మహిళలతో ఏర్పాటు చేశారు.గ్రామానికి చెందిన స్వర్గీయ నాగన్నతాత మనువడు పొలమరశెట్టి వెంకట రామారావు (నాగన్నతాత) మహిళలందరికీ సేవ గరిడీ నేర్పి సరసపల్లి గ్రామంలో నూతన సేవ గరిడీని ఏర్పాటు చేశారు.గత 20 సంవత్సరాల నుంచి సిరసపల్లి గ్రామంలో సేవా గరిడి లేదు మళ్లీ దీన్ని పునర్నిర్మాణం చేయడానికి నాగన్నతాత మనవడు ముందుకొచ్చి మహిళల చేత సేవా గరిడి చేసే విధంగా సేవ నేర్పాడు. సేవకు గరిడీ తాళాలు కొరకు తోటాడ క్లస్టర్ గవర సంఘం అధ్యక్షులు పొలమరశెట్టి ఆనంద్ 5000/- రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మద్దాల వీరునాయుడు, పొలమర శెట్టి నాగేశ్వరరావు, పొలమరశెట్టి జగ్గారావు, పొలమరశెట్టి చినబాబు, సేవ గరిడీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# నర్సీపట్నంలో నిరసన




**నర్సీపట్నం, నవంబర్ 12 (మనసులో మాట)..** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా ఎన్టీఆర్ స్టేడియంలో గాంధీ విగ్రహానికి, అబీద్ సెంటర్లోని అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గణేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ను కూటమి ప్రభుత్వం అన్యాయంగా ప్రైవేటుకరణ చేస్తూ నర్సీపట్నం ప్రజలకు పేదలకు ఉచిత వైద్యం ఉచిత విద్య అందుకుండా చేస్తుందని అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. నర్సీపట్నం ప్రభుత్వం మెడికల్ కాలేజీకి అనుమతులు లేవని తప్పుడు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి అన్యాయం చేస్తున్నారని చెప్పారు. గతంలో 2021 లో వైసీపీ ప్రభుత్వంలో జీవో నెంబర్ 39 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రభుత్వం మెడికల్ కాలేజీలను మంజూరు చేయడం జరిగిందని, అందులో అనకాపల్లి జిల్లాకు ప్రభుత్వం మెడికల్ కాలేజ్ను మంజూరు చేయడం జరిగింది. 2022 సంవత్సరంలో జీవో నెంబర్ 204 ను తీసుకొస్తూ అనకాపల్లి జిల్లాకు వచ్చిన ప్రభుత్వం మెడికల్ కాలేజ్ను నర్సీపట్నం వరకు మారుస్తూ 2022 అనకాపల్లి జిల్లాకు వచ్చిన ప్రభుత్వం మెడికల్ కాలేజ్ను నర్సీపట్నంనకు మారుస్తూ 204వ జీవోను తీసుకురావడం జరిగిందని వివరించారు. 2023లో నాబార్డ్ ద్వారా నర్సీపట్నం ప్రభుత్వం మెడికల్ కాలేజ్కు 500 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నర్సీపట్నం ప్రభుత్వం మెడికల్ కాలేజ్కు అనుమతులు లేవని అవగాహన లేకుండా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతున్నారన్నారు. ఎన్ఎంసి అనుమతులు ఇవ్వడానికి ప్రభుత్వం హస్పటల్ మెడికల్ కాలేజ్ సంబంధించిన కాలేజీను నర్సింగ్ కాలేజ్ ను, హాస్టల్ ను, లైబ్రరీను మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంసికి సిఫార్సు చేస్తుందని అని అవగాహన లేకుండా ఒక ఉన్నతమైన పదవిలో ఉన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విమరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## పీపీపీ విధానం లో మెడికల్ కాలేజీ లకు

# డెయిరీ ఆస్పత్రి గతే పట్టిస్తారు

### - మాజీమంత్రి అమర్నాథ్



**చోడవరం , నవంబర్ 12 (మనసులో మాట ):** వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలల్ని పీపీపీ విధానం లో చేపడతామని అంటూ చెప్పే తీపి కబుర్లు నాడు విశాఖ డెయిరీ రైతులకు ఆసరాగా నిలిచిన కృషి ఆస్పత్రిని కిమ్స్ ఐకాన్ పరం చేసే ముందు చెప్పిన మాయ మాటలు వంటివే న్ని మాజీమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ గుర్తు చేసారు. నాడు పాడి రైతులకు అండగా నిలిచిన డెయిరీ ఆస్పత్రి నేడు కిమ్స్ ఐకాన్ గా మారాక పాడి రైతులకు అందచేసే వైద్య సేవలకు పాతరేసారన్నది ఎంత సత్యమో రేపు పిపిపి లో మెడికల్ కళాశాలలదీ అదే గత అని జోస్యం చెప్పారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని విరమించుకోవాలని, అప్పటి వరకు తమ పార్టీ ప్రజాంధోళనలను విరమించు బోదని హెచ్చరించారు. బుధవారం పార్టీ పిలుపు మేరకు చోడవరం పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు . ప్రభుత్వం పాఠశాల వద్దకు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలనుంచి భారీగా చేరుకున్న పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్య వాదులు మహిళలతో బీఎన్ రోడ్డు పై కదం తొక్కారు. పాత బస్టాండ్ , ఆర్టీసీ కాంప్లెక్స్ , అంభేథ్కర్ విగ్రహం , కోర్టుల సముదాయం, పోలీస్ స్టేషన్ మీదుగా మండల తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని విరమించుకోవాలని కోరుతూ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు .అనంతరం కొత్తూరు జంక్షన్ కు చేరుకుని అక్కడ ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంతరం నిరసన ప్రదర్శన లో పాల్గొన్న భారీ శ్రేణులను ఉద్దేశించి మాజీ మంత్రి గుడివాడ మాట్లాడారు. చంద్రబాబు నాయుడు తన మూడు పర్యాయాల ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క మెడికల్ కాలేజీ ని మంజూరు చేయించి పోగా తమ అధినేత జగన్మోహన్ రెడ్డి సాధించిన 17 నూతన మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు తెగనమ్ము కోవడానికి బరితెగించారని దుయ్యబట్టారు . పిపిపి లో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని నమ్మబలుకుతారు చివరకు పేదల వైద్యానికి నూకలు చెల్లించడం చంద్రబాబు నైజమని స్పష్టం చేశారు . వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం ఆర్భటాలకు పోతుందని ఏటా కొన్ని వందల కోట్లు కేటాయించినట్లయితే ప్రభుత్వ హయాంలో వైద్య కళాశాలలను కొనసాగించు వచ్చున్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మార్చాలని కూటమి ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుందని దీనిని ప్రజాస్వామ్య వాదులంతా ఏకమై తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు . ఏటా వందలాది వైద్య విద్య సీట్లు విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటే మంజూరైన సీట్లు సైతం తమ వద్దనే రీతిలో కూటమి ప్రభుత్వం వ్యవహరించడాన్ని ఏమనాలో ప్రజలే నిర్ణయించాలని కోరారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని తెలిపారు . ప్రభుత్వం తన ప్రజాస్వామిక నిర్ణయాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేసారు . కార్యక్రమంలో నాలుగు మండలాల జడ్పీటీసీ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల పరిషత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు .

## గంగవరం లో విద్యార్థుల కు ఆదాని ఫౌండేషన్ నేతృత్వంలో

# కంటి పరీక్షా శిబిరం ప్రారంభం



**గాజువాక (మనసులో మాట) నవంబర్ 12..** సమాజ ఆరోగ్యం మరియు విద్యా అభివృద్ధి పట్ల ఆదాని ఫౌండేషన్, ఆదాని గంగవరం పోర్ట్‌తో కలిసి గంగవరం జడ్పీ హైస్కూల్ లో విస్తృత స్థాయి కంటి పరీక్షా శిబిరంను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ఎమ్ పి పి యస్ జలరిపల్లెపాలెం, ఎమ్ పి పి ఎస్ దిబ్బపాలెం, జడ్ పి హేచ్ నడుపూరు స్కూల్ తదితర పాఠశాలలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు లబ్ధి పొందారు. ఈ శిబిరాన్ని ఆదాని గంగవరం పోర్ట్ లిమిటెడ్ సీనియర్ అధికారులు ప్రారంభించారు. వారు ఈ ప్రాంతంలో విద్యా వసతుల అభివృద్ధికి కంపెనీ చూపుతున్న దీర్ఘకాల నిబద్ధతను తెలియ చేశారు. తమ ప్రధాన సి యస్ ఆర్ నిధుల కార్యక్రమాల కింద ఆధునిక తరగతి గదులు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు, శాస్త్ర ప్రయోగశాలలు, భోజనశాలలు, సదుపాయవంతమైన మరుగుదొడ్లు, అలాగే సాంస్కృతిక వేదిక 'కళావేదికవంటి వసతులను ఏర్పాటు చేసి, విద్యార్థుల అభ్యాస వాతావరణాన్ని సమృద్ధిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వివరించారు. ఈ కంటి పరీక్షా శిబిరంలో విద్యార్థులందరికీ నిపుణులచే సమగ్ర పరీక్షలు నిర్వహించారు.వైద్య సూచనల మేరకు అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు అందజేయబడ్డాయి. విద్యార్థులు లేదా వారి కుటుంబాలపై ఎటువంటి ఖర్చు లేకుండా ఈ సేవలు అందించబడు తున్నాయ న్నారు. ఈ సందర్భంగా ఆదాని గంగవరం పోర్ట్ యాజమాన్యం మాట్లాడుతూ పరీక్షా శిబిరం మేము సేవలందిస్తున్న సమాజాల పట్ల దీర్ఘకాలిక అంకితభావానికి ప్రతీక అని తెలియ చేసారు. ప్రతి విద్యార్థి ఆరోగ్య సమస్యలతో అడ్డంకులు లేకుండా నేర్చుకునే ఎదిగే అవకాశాన్ని కల్పించడం ప్రధాన లక్ష్యం అని అన్నారు. స్థానిక సమాజం మరియు విద్యా భాగస్వాములు అందిస్తున్న విశ్వాసం, సహకారం పట్ల కృతజ్ఞతలుతెలిపారు.సమగ్ర అభివృద్ధి దిశగా మా అనుబంధాన్ని మరింత బలపరచే అనేక కార్యక్రమాలలో ఇది ఒక ముఖ్యమైన అధ్యాయం అని తెలిపారు.

## చిన్న గొర్రెగెడ్డ గ్రామానికి

# మంచినీరు సమస్య పరిష్కారం చేయండి

**- జిల్లా కలెక్టర్ మేడం గారు క్వారీ ప్రభావత గ్రామాల్లో ఒక్కసారి సందర్శించండి**

**- డెవలప్మెంట్ మినరల్ ఫండ్ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి**



**వి మాడుగుల నవంబర్ 12 (మనసులో మాట)..** మండలం అవురువాడ పంచాయతీ చిన్న గొర్రెగెడ్డ రెవిన్యూ పరిధిలో చిన్న గొర్రెగెడ్డ గ్రామంలో 28 కొండదొర చెందిన ఆదివాసి గిరిజనులు జీవనం సాగిస్తూ ఉన్నాము. మా గ్రామం చుట్టూ పాలరాతి గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. ఈ క్వారీల ప్రారంభించి నేటికీ 15 సంవత్సరాలు అవుతున్నాయి. డెవలప్మెంట్ మినరల్ ఫండ్ %జూ=% నిధులు గిరిజన ప్రాంతంలో ఎక్కడా ఖర్చు పెట్టలేదు. మా గ్రామంలో రెండు బోర్లు ఉన్నాయి. ఈ రెండు బోర్లు నుండి వచ్చి నీరు కలుషితం నీరే వస్తుంది. ఈ నీరు తాగడం వల్ల తరచూ అనారోగ్యం గురవుతున్నాము. దీనివల్ల మేము జీడిమామిడి తోట్లపై ఆధారపడి జీవిస్తున్నాము. అనారోగ్యం సమస్యల కోసం ప్రైవేటు వ్యాపారస్తులు వద్ద అధిక మొత్తంలో వడ్డీలు తెచ్చుకొని మా ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నాము. ఇప్పటికీ క్వారీ అనుమతుల కోసం పర్యావరణ అనుమతులు ఇవ్వాలి రెవిన్యూ గ్రామంలో పర్యావరణ అనుమతులు సభలు పెట్టకుండా. దూరం ఉన్న పంచాయతీలో గ్రామసభలు పెట్టడం వల్ల మా ఆదివాసులు కష్టాలు చెప్పడానికి వీలు కావడం లేదు. మెడికల్ క్యాంపులు పెడతాం రోడ్డుపక్కల మొక్కలు పెంచుతాం అని చెప్పి వెళ్ళిపోతున్నారు. ఒక్క క్వారీ కూడా మంచినీళ్లు కోసం ఆ క్వారీలు వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకొని పరిస్థితి ఇప్పటికైనా అధికారి యంత్రాంగం మా గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి మంచినీరు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ గారిని వేడుకోవడం జరుగుతుంది. ఈ విషయంపై నర్సీపట్నం ఆర్డిఓ గారికి వింత పత్రం ఇచ్చాము. పరిష్కారం చేయకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కలుషితం నీరును వాటర్ బాటిల్లో నింపి అనకాపల్లి కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తాము ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే గోవిందరావు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట. నరసింహమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం కె భవాని గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు,



## ఈనెల 14 నుంచి గ్రంథాలయం వారోత్సవాలు

**కోటవురట్ల(మనసులో మాట) నవంబర్12:** ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జరిగే గ్రంథాలయం వారోత్సవాలను విజయవంతం చేయాలని కోటవురట్ల గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో వారోత్సవాల కరపత్రికను ఆవిష్కరించారు. 14వ తేదీన ఉదయం 10 గంటలకు బాలల దినోత్సవం, చాచా నెహ్రూ జయంతితో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. 15వ తేదీన విద్యార్థులకు లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పుస్తక ప్రదర్శన ఉంటుందన్నారు. 16వ తేదీన చిత్రలేఖనం, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. 17వ తేదీన మాదకద్రవ్యాలు-యువతపై ప్రభావం వక్తృత్వ పోటీలు జరుగుతాయని అన్నారు. 18న గ్రంథాలయ ఉద్యమ కర్తలకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు అనంతరం క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. 19వ తేదీన మహిళ దినోత్సవం సందర్భంగా మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ జయంతిని నిర్వహిస్తామన్నారు. 20వ తేదీన వారోత్సవాల ముగింపు విజేతలకు బహుమతుల అందజేస్తామన్నారు.

## పోతనపూడి గ్రామంలో నూతన గృహప్రవేశాలు ఎమ్మెల్యే



**మాడుగుల నవంబర్ 12 (మనసులో మాట)** మాడుగుల మండలం పోతనపూడి అగ్రహారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈరోజు ప్రారంభిస్తున్న పేదలందరికీ ఇల్లు సామూహిక గృహప్రవేశం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ఇల్లు తాళాలను అప్పజెప్పి గృహప్రవేశం కార్యక్రమంలో మాడుగుల శాసనసభ్యులు శ్రీ బండారు సత్యనారాయణమూర్తి గారు పాల్గొనడం జరిగింది. అనంతరం అదే గ్రామంలో ప్రకృతి వ్యవసాయ స్టోర్ ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## తాండవ రిజర్వాయర్‌లో 10 లక్షల చేప పిల్లల విడుదల

**తాండవ రిజర్వాయర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం (మనసులో మాట) నవంబర్ 12 :** మత్స్యశాఖ ఆధ్వర్యంలో తాండవ రిజర్వాయర్‌లో చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమం బుధవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు , జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత గంగమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించి, అనంతరం స్పీకర్ అయ్యన్న , కలెక్టర్ విజయకృష్ణన్ కలిసి తాండవ నీటిలో 10 లక్షల చేప పిల్లలను (వింగర్లింగ్స్) వదిలారు.

ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, తాండవ రిజర్వాయర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసి, రైతులు మరియు మత్స్యకారులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. మన పూర్వీకులు ఎంతో దూరదృష్టితో నిర్మించిన ఈ రిజర్వాయర్ ద్వారా సుమారు 53 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంతో పాటు పాకలపాడు, కోటవురట్ల, కోటనందూరు, తుని వరకు రైతాంగం ఈ రిజర్వాయర్‌పై ఆధారపడి ఉందన్నారు. గత ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో రిజర్వాయర్ నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, కనీసం గేట్లకు పడిన కన్నాన్ని కూడా పూడ్చలేని దుస్థితిలో గత పాలన సాగిందని ఆయన విమర్శించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఎన్నికైన రిజర్వాయర్ కమిటీ సభ్యులు (324 మంది) రిజర్వాయర్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. నాతవరం నుండి తాండవ జంక్షన్ వరకు ఉన్న ఇరిగేషన్ రోడ్డును గతంలో పట్టించుకోలేదన్నారు. తాను ప్రత్యేక చొరవ తీసుకుని ఆ రోడ్డును ఆర్అండ్‌బీ శాఖకు బదిలీ చేయించానని, రూ. 6.36 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఒకటి రెండు నెలల్లో నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, జంక్షన్ నుండి ప్రాజెక్ట్ స్పిల్‌వే వరకు ఉన్న రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్లు అవసరమని అధికారులు చెప్పారని, ఈ నిధులను సీఎస్ఆర్ గ్రాంట్ల ద్వారా సమీప ఫ్యాక్టరీల నుండి సేకరించి, రోడ్డు నిర్మాణం పూర్తి చేయడానికి సంపూర్ణంగా కృషి చేస్తానని స్పీకర్ తెలిపారు. రిజర్వాయర్‌పై ఆధారపడి 14 గ్రామాల మత్స్యకారులు జీవిస్తున్నారని, వారికి లబ్ధి చేకూర్చేందుకే 10 లక్షల చేప పిల్లలను వదిలామన్నారు. ప్రభుత్వం మత్స్యకారులకు 60 ఏళ్ల నుండి 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తుందని, ఈ ప్రాంతంలో ఇప్పటికే 62 మంది లబ్ధిదారులు ఈ పెన్షన్ పొందుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, ఆర్డీవో వివి రమణ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, తాండవ డి ఈ అనురాధ, ఎఫ్ డి ఓ నాగమణి, నాతవరం ఇన్చార్జి ఎమ్మార్వో మహేష్, ఉమ్మడి విశాఖ జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు పి. లక్ష్మణరావు, అనకాపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి పి విజయ, స్థానిక నాయకులు, అధికారులు, రిజర్వాయర్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు మత్స్యకారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన కోసం

## అభ్యుదయ సైకిల్ ర్యాలీని ప్రారంభించిన హెూం మంత్రి అనిత





**పాయకరావుపేట,నవంబర్ 12 మనసులో మాట..** మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో అభ్యుదయం సైకిల్ ర్యాలీని పోలీసులు నిర్వహించారు. పాయకరావుపేటలో సైకిల్ ర్యాలీని హెూం మంత్రి అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పాల్గొన్నారు. విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి,విజయనగరం, పార్వతీపురం మన్యం,శ్రీకాకుళం జిల్లాల్లో మొత్తం 30 రోజుల పాటు,సుమారు 800 కిలోమీటర్లకు పైగా సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యం లో పాయకరావుపేటలో విద్యార్థులతో ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంతగానో అలరించింది. 'మాదకద్రవ్యాలు వద్దు - జీవితమే ముద్దు' అంటూ ఫ్లాష్‌మాబ్‌లో విద్యార్థులు పిలుపునిచ్చారు. విద్యార్థుల తో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు హెూం మంత్రి అనిత. అనంతరం మంత్రి స్వయంగా గౌతమ్ థియేటర్ జంక్షన్ నుండి సైకిల్ తొక్కి ర్యాలీలో పాల్గొని శ్రీ ప్రకాశ్ కాలేజ్ వరకు నడిపారు. స్థానిక ప్రజలు, విద్యార్థులు అడుగడుగునా ర్యాలీకి హర్షధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ ఎన్డియే ప్రభుత్వంలో గంజాయి పై ఉక్కుపాదం మోపామని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం లో ఈగల్ అనే ఒక వ్యవస్థను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు చట్టాలపై అవగహన కల్పించాలని సూచించారు. గంజాయి మత్తులో యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని మార్గనిర్దేశం చేశారు. మన భవిష్యత్ - మన చేతుల్లోనే ఉందన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చారు. యువత భవిష్యత్ చాలా ముఖ్యమని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఎన్డీపీఎస్ యాక్ట్ కఠినంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం పోలీస్ శాఖ ఎంతో కృషి చేస్తోందని ప్రశంసించారు. డ్రగ్స్ పై ఏపీలో నిఘా పెరిగిందని కఠినతరమైన శిక్షలు, చట్టాలు ఉన్నాయని హెచ్చరించారు. గంజాయి రవాణా చేసిన,గంజాయి సేవిస్తున్నా వెంటనే 1972 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. సమాచారం అందగానే పోలీసులు వస్తారని, చట్టపరంగా చర్యలు తీసుకుంటారని హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.

## వైయస్ఆర్‌సీపీ ర్యాలీతో

# దద్దరిల్లిన అరకులోయ

### దేశ చరిత్రలో మెడికల్ కళాశాలలు ప్రైవేట్ పరం చేసిన ఘనత చంద్రబాబే

### అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం



**అరకులోయ, నవంబర్ 12 (మనసులో మాట):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మెడికల్ కళాశాల ప్రైవేటీ కరణ కు వ్యతిరేకంగా తలపెట్టిన వైయస్సార్సీపి భారీ ర్యాలీ తో దద్దరిల్లిన అరకులోయ నియోజకవర్గ అరకు లోయ మండల కేంద్ర పరిధిలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి రోడ్డు మీద ఎమ్మార్వో కార్యాలయం వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైఎస్ జగన్మోహన్రెడ్డిపిలుపు మేరకు ప్రభుత్వ మెడికల ళాశాలలప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అరకు లోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలోవైసీపీ నేతలతో భారీ ర్యాలీ గా వెళ్లి మండల తహసిల్దార్ వినతి పత్రాన్ని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర తోకలిసి అందజేశారు. ఈ సందర్భంగా అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 17 ప్రభుత్వ మెడికల్ కళాశాల లను ప్రైవేటీకరణ చేయడానికి నిర్ణయించడం జరిగిందని అందుకు అనుగుణంగా వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ పరంగా ఒక్కొక్క మెడికల్ కళాశాలకు సుమారు 500 కోట్లు రూపాయలు వెచ్చించి గత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్మించడం జరిగిందనిదాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రైవేటీకరణ చేయడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దేశ చరిత్రలో మెడికల్ కళాశాలాలు మా కొద్దని చెప్పి చరిత్రకెక్కింది చంద్రబాబు ఒక్కరేనని ఎమ్మెల్యే మత్స్యలింగం అన్నారు. పులివెందుల వైద్యకళాశాలకు ఎన్ఎంసీ అనుమతులు ఇచ్చినప్పటికీ తమకు వద్దంటూ కూటమి సర్కారు లేఖ రాసిందనిఎట్టకేలకు పాడేరులో మెడికల్ కళాశాల ప్రారంభమైనా150 సీట్లు రావలసి ఉండగా కేవలం 50 సీట్లు మాత్రమే వచ్చాయని ఎమ్మెల్యేగుర్తు చేశారు. కూటమి సర్కారు కక్షుపూరిత విధానాలతో రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో మెడికల్ సీట్లు కోల్పోవడం జరిగిందనిగత ఏడాది 750 ఎం బి బి ఎస్ సీట్లు కేటాయించవలసి ఉండగా చంద్రబాబు మంత్రివర్గం మాత్రం నిరంకుశ విధానాలతో 700 సీట్లు కోల్పోయామని,2025 - 26 లో 1750 సీట్లు,అలా మొత్తం 2450 మందిఏపీవిద్యార్థులువైద్యవిద్యకుదూర మయ్యారన్నారు.

వీటన్నిటి నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తక్షణమే ప్రైవేటీకరణ నిర్ణయానికి వెనక్కితీసుకోవాలని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలలు పూర్తి చేసి,అన్నిటిని ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేడిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిలిపివేయాలని లేనిపక్షం లో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు, అరకులోయ,డుంబ్రి గూడ మండలాల జడ్పిటిసిలు శెట్టి రోషిణి, చటారి జానకమ్మ, డుంబ్రిగూడ మండలం ఎంపీపీ బాకా ఈశ్వరి,వైసీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి రవి ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు,వైసీపీ అరకులోయ నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్,ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ భూషణ్, వైసీపీ అరకు నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు సందడి కొండబాబు, వైసీపీ అరకులోయ, డుంబ్రి గూడ,పెదబయలు, అనంతగిరి, హుకుంపేట మండల పార్టీ అధ్యక్షులుస్వాభీ రామ్మూర్తి ,పాంగి పరశురాం ,మజ్జి చంద్రు బాబు,కొర్ర సూర్య నారాయణ ,పాంగి అనిల్, వైస్ ఎంపీపీలుకొర్ర సుమంజలి ,కిల్లో రామన్న,శెట్టి ఆనంద్,లలిత, నియోజకవర్గానికి చెందినసర్పంచులు, ఎంపీటీసీలు,మహిళలు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాడుగలలో వైసిపి కోటి సంతకాల సేకరణ



**విమాడుగుల నవంబర్ 12 (మనసులో మాట)..** మాడుగుల మండలం మాడుగులలో దేవి ఆడిటోరియం దగ్గర నుండి ర్యాలీ నినాదాలతో నిర్వహిస్తూ ఎన్డీఏ ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేస్తామన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం నియోజకవర్గ కేంద్రమైన మాడుగలలో మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్యాల నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం జరిగితే పేద విద్యార్థులకు ఆర్థిక భారం పెరుగుతుందన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారాం మాజీ ఎంపీపీ రామ్ ధర్మజా. దేవరపల్లి నుండి బూరె బాబురావు.సర్పంచ్ కళావతి అనురాధ . బొమ్మిశెట్టి శ్రీను. నియోజకవర్గవైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అడ్డురోడ్డు కు చేరుకున్న అభ్యుదయ సైకిల్ ర్యాలీ



**ఎస్. రాయవరం, నవంబర్ 12,(మనసులో మాట):** మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఎపి పోలీసులు విశాఖ రేంజ్ పరిధిలోని అయిదు జిల్లాలుమీదుగా అభ్యుదయ పేరుతో చేపట్టిన సైకిల్ ర్యాలీ బుధవారం సాయంత్రం ఎస్. రాయవరం మండలం అడ్డరోడ్డ జంక్షన్ కు చేరుకుంది. 25 రోజులుపాటు సాగే ఈ ర్యాలీనీ హెూంమంత్రి అనిత పాయకరావుపేట లో ప్రారంభించారు. అడ్డురోడ్డు చేరుకున్న ర్యాలీలో నర్సీపట్నం డిఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక సి ఐ రామకృష్ణ, మురళీ తదితరులుపాల్గొన్నారు. ఈ ర్యాలీ కి స్థానిక కూటమినేతలు అమలకంటి అబద్ధం, యేజర్లవినోద్ రాజు గుర్రం రామకృష్ణ, అల్లు మోహన్, అల్లనర్సింహమూర్తి, జానకిశ్రీను తదితరులు స్వాగతం పలికి, మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేసారు. యువత గంజాయి, డ్రగ్స్ మత్తులో భవిష్యత్ నాశనంచేసుకోవద్దని పలువురునేతలు సూచించారు.

# విద్యతో పాటు ఆత్మరక్షణ కూడా అవసరం

## హుకుంపేట కేజీబీవీలో కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం



**హుకుంపేట నవంబర్ 12 (మనసులో మాట):** మహిళల భద్రత, ఆత్మరక్షణ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని హుకుంపేట మండలంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో కరాటే శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షణా ఉత్సవంలో భాగంగా, అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ సహకారంతో ప్రారంభమైంది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్ రవి, అలాగే లక్ష్మి సామ్రాజ్యం ఫౌండర్ మరియు ఎగ్జామినర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉమ్మడి జిల్లా తైక్వాండో జాయింట్ సెక్రటరీ కె. సూర్యారావు, టి. చిట్టిబాబు మాట్లాడుతూ "ఇప్పటి కాలంలో విద్యతో పాటు ఆత్మరక్షణ కూడా అత్యంత అవసరం. కరాటే శిక్షణ ద్వారా బాలికలు భయపడకుండా ధైర్యంగా ఎదగగలరు. ఇది వారి భద్రతతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది," అన్నారు. కరాటే శిక్షణ ద్వారా విద్యార్థినులు తమ రక్షణకై ఉపయోగపడే పద్ధతులు, ఎస్కేప్ టెక్నిక్స్, ప్రెషర్ పాయింట్ మువ్స్ వంటి అంశాలు నేర్చుకుంటారు. ఈ శిక్షణ విద్యార్థినుల శారీరక దృఢత్వాన్ని, మానసిక బలాన్ని పెంపొందించడమే కాకుండా, సామాజిక జీవితంలో ధైర్యంగా ముందుకు సాగేలా చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, హుకుంపేట మండల తైక్వాండో కోచ్‌లు టి. గోపాల్ రావు, బి. అప్పన్న బాబు, రుద్రమదేవి అకాడమీ కోఆర్డినేటర్ ఎస్. రాజేష్, చి. చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యతో భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి

## జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం: (మనసులో మాట): నవంబర్ 12::** 2023-24 విద్యా సంవత్సరంకు నిర్వహించిన 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభకనబర్చి, మంచి మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించిన హెూంగార్డ్సు పిల్లలను జిల్లా ఎస్పీ ఎ. ఆర్.దామోదర్ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంకి పిలిపించి,వారిని ప్రత్యేకంగా అభినందించి, మెరిట్ స్కాలర్ షిప్ లను అందజేసారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, మాట్లాడుతూ - ఉన్నత విద్యతో మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, అందుకు తగిన విధంగా విద్యార్థులు శ్రద్ధ, క్రమశిక్షణతో తమ చదువులను కొనసాగించి, మంచి ఫలితాలను సాధించాలన్నారు. చదువుని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని, ఉపాధ్యాయుల సహకారంతో ఎప్పటికప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకొనేందుకు ప్రయత్నించాలన్నారు. మంచి లక్ష్యాన్ని నిర్దేశించుకొని, ఉన్నత స్థానానికి చేరు కొనేందుకు కృషి చేయాలని, తల్లిదండ్రులకు, పోలీసు శాఖకు, జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలఉన్నత విద్యతో భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని హితవు పలికారు. 16మంది హెూంగార్డ్సు ఉద్యోగుల పిల్లలకు రూ.2000/- చొప్పున మెరిట్ స్కాలర్షిప్స్ అందించారు. స్కాలర్షిప్స్ పొందిన విద్యార్థులు ప్రస్తుతం ఏమి చదువుతున్నది, ఎక్కడ చదువుతున్నది, ఎలా చదువుతన్నది వంటి విషయాలను విద్యార్థులను అడిగి జిల్లా ఎస్పీ తెలుసుకొన్నారు. అనంతరం, చదువులో ఉన్నతంగా రాణించేందుకు విద్యార్థులకు జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు చేసారు. శాంతిభద్రతల పరిరక్షణలో హెూంగార్డ్సు ఎంతో సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ, ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. హెూంగార్డ్సు ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో, హెూంగార్డ్సు సంక్షేమానికి కట్టుబడి 2023-24 విద్యా సంవత్సరంకు చదువులో ప్రతిభ కనబర్చిన, ఉన్నతంగా రాణించిన 16మంది విద్యార్ధులకు మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేసామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, వెల్ఫేర్ ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు, పోలీసు ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్కాలర్షిప్స్ పొందిన విద్యార్థులు ప్రస్తుతం ఏమి చదువుతున్నది, ఎక్కడ చదువుతున్నది, ఎలా చదువుతన్నది వంటి విషయాలను విద్యార్థులను అడిగి జిల్లా ఎస్పీ తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, వెల్ఫేర్ ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు, పోలీసు ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# అట్టహాసంగా గృహ ప్రవేశాలు



**దుంబ్రిగుడ, నవంబర్ 12, మనసులో మాట:** మండలంలో అట్టహాసంగా గృహ ప్రవేశాలతో పండుగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్దిదారులు ఆనందంగా గృహ ప్రవేశాలను నిర్వహించారు. కొర్రా పంచాయతీలోని పెదపాడులో గృహ ప్రవేశాలను కూటమి శ్రేణులు, అధికార యంత్రాంగం చేపట్టారు. గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో లబ్దిదారులకు ఇళ్ల చెంతకెళ్లి గృహ ప్రవేశాలను నిర్వహించారు మండల ప్రత్యేక అధికారి నంద్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, ఎంపీడీఓ ప్రేమాసాగర్ ప్రారంభించి లబ్దిదారులకు హక్కు పత్రాలతో తాళం చెవిలను అందజేశారు. తెదేపా, జనసేన మండల అధ్యక్షులు ఆనంద్, దన్నేశ్వరరావు, సర్పంచ్ అర్జున్, ఉప సర్పంచ్ మాలిక్, నేతలు బొంజుబాబు, స్వామి, దన్నెరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ కేసులో పట్టుబడితే ఇకపై జైలు శిక్ష

## జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్



**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 12::**విజయనగరం జిల్లా ఎస్.కోట పోలీసు స్టేషను పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపి, ఎస్.కోట పోలీసులకు పట్టుబడిన నిందితుడు శివరామరాజు పేట గ్రామానికి చెందిన కపిరెడ్డి అప్పారావుకు ఎస్.కోట స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గండి అప్పల నాయుడు 7 రోజుల జైలు శిక్ష విధించినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ బుధవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే - ఎస్.కోట పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎల్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది నవంబరు 12న శివరామరాజు పేట జంక్షను వద్ద వాహన తనిఖీలు చేపట్టగా శివరామ రాజు పేట గ్రామానికి చెందిన కపిరెడ్డి అప్పారావు మద్యం సేవించి శివరామ రాజు పేట గ్రామం నుండి ఎస్.కోట వైపు మోటార్ సైకిల్ నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారన్నారు. పోలీసులు డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేయగా, సదరు వాహనదారుడు మద్యం సేవించి ఉన్నట్లుగా నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేసారన్నారు. సదరు వ్యక్తిని ఎస్.కోట పోలీసులు నవంబరు 12న స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, ఎస్.కోట వారి వద్ద హాజరుపర్చగా స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గండి అప్పలనాయుడు నిందితుడు కపిరెడ్డి అప్పారావు కు 7 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడిరచారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వరుసగా రెండవ రోజు కూడా డ్రంకన్ డ్రైవ్ కేసులో 7 రోజుల జైలు శిక్ష పడిరదని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడిపి ప్రమాదాలకు కారణమవుతున్నందున ఈ తరహా నేరాన్ని తీవ్రంగా పరిగణించి, నిందితులకు జైలుశిక్ష విధించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇకపై జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ హెచ్చరించారు.



# శ్రీవారి హుండీ లెక్కింపు

**అనకాపల్లి, నవంబర్ 12 (మనసులో మాట):** అనకాపల్లి దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం 51 రోజులకు 4,58,256 రూపాయలు హుండీ ఆదాయం కలిగిందని దేవస్థాన ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈఓ బి. మురళీకృష్ణ తెలిపారు. విశాఖపట్నం నుండి విచ్చేసిన శ్రీవారి భక్తులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ గౌరీ పర్యవేక్షణలో హుండీ లెక్కించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు పులకండ గిరిబాబు, గోలి మురళి, సిహెచ్. నూకరాజు, కొణతాల అరుణ పాల్గొన్నారు.

## నీరు, అడవి, భూమి కాపాడడమే

# నిజమైన నివాళి



**దంబ్రిగుడ, నవంబర్ 12 మనసులో మాట:-** నీరు,అడవి,భూమి కాపాడటమే బిర్సా ముండాకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ చెప్పారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బిర్సా ముండా150వ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 వ శతాబ్దంలో జారండ్ రాష్ట్రంలో బ్రిటిష్. స్వదేశీ భూస్వాములచేఉన్న అడవి ప్రజల కోసం పోరాడారన్నారు. గిరిజనుల సంస్కృతిని,సంప్రదాయలు,హక్కుల,చట్టాలు కాపాడిన వీరుడు బిర్సా ముండా అని చెప్పారు. జల్ ,జంగిల్ , జమిన్ (నీరు,భూమి,అడవి) ఆదివాసుల హక్కు తమ ప్రాంతంలో స్వయం పాలన కావాలని గొప్ప త్యాగం చేసిన వీరుడన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనిలకు కొన్ని వేల ఎకరాల అది వాసుల భూములు కట్టబెట్టేందుకు పూను కున్నాయన్నారు. బిర్సాముండా దినోత్సవం పేరుతో ఓటు బ్యాంక్ రాజకీయం కోసం గిరిజనులకు అస్తిత్వాన్ని దెబ్బతియడం సరి కాదని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కే అప్పలనాయుడు, సిబ్బంది,గిరిజన సంఘం నాయకులు పి డొంబు,పి మోహన్ దాస్ ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## హిందీ భాష పై

# టాలెంట్ టెస్ట్



**దుంబ్రిగుడ, నవంబర్ 12, మనసులో మాట:** హిందీ భాషా పట్ల అభిరుచి పెంచేందుకు హిందీ సేవ సదన్ ఆధ్వర్యంలో వచ్చే నెల డిసెంబర్ నుంచి జనవరి వరకు పాఠశాల స్థాయి నుంచి చిల్ల స్థాయి టాలెంట్ టెస్టులను నిర్వహించనున్నట్లు హిందీ సేవా సాధన్ వ్యవస్థాపకులు ఎస్ గైబు వల్లి ,హిందీ ప్రచార ఐటిడిఏ ప్రచార కన్వీనర్ ఎస్ సూరిబాబు తెలిపారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 8న పాఠశాల స్థాయి ప్రతిపక్ష, నిర్వహించడంతోపాటు జనవరి 4న జిల్లాస్థాయి పరీక్ష నిర్వహించనున్నమన్నారు. జనవరి 10 నుండి 20 మధ్య మెడల్స్ బహూకరణ చేయడం జరుగుతుందని, దీంతోపాటు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు సత్కార సన్మాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలల్లో కళాశాలల్లో నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ హిందీ సిలబస్ సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా వేరువేరుగా 6 నుండి ఇంటర్ వరకు విద్యార్థులకు రాష్ట్రస్థాయి హిందీ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాల్గొన్న విద్యార్థులందరికీ పాఠశాల స్థాయి జిల్లా స్థాయి నుంచి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన వారికి మెరిట్ విద్యార్థులకు మెడల్స్ అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి హిందీ ఉపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులతో పాటు పాఠశాల సిబ్బంది యాజమాన్యం చొరవ తీసుకొని విద్యార్థులకు ప్రోత్సహించి హిందీ ప్రతిభ పరీక్షలో పాల్గొనే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ ప్రతిభ పరీక్షకు ఆసక్తి కలిగి పాల్గొన్న విద్యార్థులు ఫోన్ నెంబర్ 8919917096 ను సంప్రదించాలని వారు కోరారు..

## జూనియర్ కళాశాల విద్యార్థినులకు

# హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయాలి

## - ఎస్ఎఫ్ఐ డిమాండ్



**హుకుంపేట నవంబర్ 12 (మనసులో మాట)..** హుకుంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు వసతి గృహాల సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) మండల కమిటీ పేర్కొంది. బుధవారం హుకుంపేటలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల మహాసభలు విజయవంతంగా జరిగాయి. ఈ సమావేశానికి విద్యార్థులు, విద్యార్థినులు ఉత్సాహంగా హాజరయ్యారు. మండల మహాసభల్లో ప్రధాన అతిథులుగా పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్ శ్రీను, జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ మాట్లాడుతూ.. "హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు వసతి గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ప్రభుత్వాలు తగిన హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయాలి. విద్యార్థినులకు బాత్రూములు, రన్నింగ్ వాటర్, వసతి గదులు వంటి ప్రాథమిక సౌకర్యాలు అందించాలి," అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా జి. దేవదాస్, మండల కార్యదర్శిగా పి. రామ్ చరణ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. అలాగే మండల కన్వీనర్‌లుగా సుహాసిని, కవితలు ఎన్నుకోబడ్డారు. నూతనంగా ఎన్నికైన ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు జి. దేవదాస్, కార్యదర్శి పి. రామ్ చరణ్ మాట్లాడుతూ "విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తాం. హాస్టల్ సదుపాయాల కోసం ప్రభుత్వాన్ని కోరుతూ సమగ్ర కార్యక్రమాలు చేపడతాం. మా ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకత్వానికి, విద్యార్థి సంఘాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం," అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, మండల కమిటీ సభ్యులు, విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుండా వాహనం నడపరాదు

## - ఏఎంవీఐ సి.హెచ్. సాయి రమేష్ హెచ్చరిక

**హుకుంపేట నవంబర్ 12 (మనసులు మాట)..** మండల కేంద్రంలోని కొంతిలి జంక్షన్ జాతీయ రహదారిపై అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఏఎంవీఐ) సి. హెచ్. సాయి రమేష్ నేతృత్వంలో బుధవా రం వాహనాల తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంవీఐ సాయి రమేష్ మాట్లాడుతూ, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం ప్రాణాలకు ప్రమాదకరమని, ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి అని సూచించారు. అలాగే, వాహనదారులు చెల్లుబాటు అయ్యే లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పన్ను చలానాలు, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటి పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్, జిల్లా రవాణాశాఖ అధికారి కే.వి. ప్రకాష్ రావు ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు చలానాలు విధించి, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే, త్రైమాసిక పన్ను చెల్లించకుండా సరుకు రవాణా చేస్తున్న గూడ్స్ వాహనాలపై సీజ్ చర్యలు తీసుకున్నామని సాయి రమేష్ తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత, రహదారి నియమాల అమలు కోసం రవాణాశాఖ తరపున ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. "ప్రాణం కంటే హెల్మెట్ ముఖ్యము భద్రత మీ చేతుల్లోనే ఉంది," అని ఏఎంవీఐ సాయి రమేష్ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. వాహనదారులు ఎనిమిటి లేకుంట వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# 11 గంటలైనా కదలని హుకుంపేట ఎంపీడీవో

## ఖాళీ కుర్చీలతో స్వాగతం పలికిన కార్యాలయంలో ప్రజలలో ఆగ్రహం

**హుకుంపేట నవంబర్ 12 (మనసులు మాట)..** ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించాల్సిన హుకుంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయం సమయ పాలన విషయంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. మంగళవారం ఉదయం 11 గంటలు దాటినా కార్యాలయానికి అధికారులు, సిబ్బంది ఎవరూ హాజరు కాలేదు. కార్యాలయం అంతా ఖాళీగా, కేవలం బల్లలు, కుర్చీలు మాత్రమే కనిపించాయి. ఎక్కడ చూసినా నిశ్శబ్దం నెలకొంది. సేవల కోసం సుదూర గిరిజన గ్రామాల నుండి బస్సుల్లో ప్రయాణించి వచ్చిన వృద్ధులు, మహిళలు కార్యాలయం మెట్ల వద్ద గంటల తరబడి వేచిచూడాల్సి వచ్చింది. పింఛన్లు, రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాల దరఖాస్తులు వంటి అత్యవసర పనుల కోసం వచ్చిన ప్రజలు "రోజువారీ కూలి పనిని వదిలి ఇక్కడికి వచ్చాం, అధికారులు ఎప్పుడు వస్తారో తెలియదు," అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రజా సేవ చేయాల్సిన అధికారుల అలసత్వం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమయపాలన లేకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేమి కారణంగా ఈ పరిస్థితి రోజువారీగా కొనసాగుతోంది. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతాం," అని హెచ్చరించారు. ప్రజల డిమాండ్ ప్రకారం, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీవో) తక్షణమే స్పందించి, సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## నేడు జరగబోయే

# జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోండి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**విజయనగరం: (మనసులో మాట): నవంబర్ 12:** విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం భ బి త అధ్యక్షతన సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం జరగబోయే జాతీయ లోక్ అదాలత్ కు సంబంధించి విజయనగరం జిల్లా మరియు పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా కోర్టు సమావేశ మందిరంలో సమావేశమును ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా జడ్జి మాట్లాడుతూ రాజీ కాదగ్గ అన్ని క్రిమినల్ కేసులను చెక్ బౌన్స్ కేసులను గుర్తించి, స్పెషల్ డ్రైవ్ చేపట్టి వాటిని జాతీయ లోక్ అదాలత్ లో పరిష్కరించాలని సూచించారు. తద్వారా కక్షిదారులకు డబ్బు సమయం వృథా కాదని తెలియజేశారు. పోలీస్ అధికారులు వారెంట్ పెండిరగ్ ఉన్న కేసులలోనూ గంజాయికి సంబంధించిన కేసులలో మరియు పోక్సో యాక్ట్ కి సంబంధించిన కేసులలో ముద్దాయిలకు అవగాహన కల్పించాలని తద్వారా నేరాలు తగ్గుముఖం పడతాయని తెలియజేశారు . ఈ సమావేశంలో డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్ గోవిందరావు విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ అధికారులు అధికారులు పాల్గొన్నారు.

## వినాయక గౌరీ సేవా సమితి

# భారీ అన్నసమారాధన



**అనకాపల్లి, నవంబర్ 12 (మనసు లో మాట):** అనకాపల్లి గవరపాలెం లో ప్రసిద్ధి చెందిన శ్రీ వినాయక గౌరీ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ పీలా వారి గౌరీపరమేశ్వరుల మాసోత్సవాల్లో భాగంగా బుధవారం పెద్ద ఎత్తున అన్న సమారాధన జరిగింది. ఈ అన్నసమారాధన (కళ్యాణ విందు) కార్యక్రమాన్ని ఆలయ గౌరవాధ్యక్షులు కొణతాల రఘునాథ్, బొడ్డేడ భాగ్యలక్ష్మి తదితరులు ప్రారంభించారు. సుమారు పది వేల మంది భక్తులు పాల్గొన్న అన్నసమారాధన మహిళలే పంపిణీ చేయడం విశేషం. భక్తులతో కొణతాల సుబ్రహ్మణ్యం రోడ్డు కిటకిట లాడింది. ముందుగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా పూలతో అలంకరించారు. అమ్మవారి ని అలంకరించిన తీరు భక్త జనాన్ని అకట్టుకుంది. ఈ అన్నసమారాధన కు గాజువాక కు చెందిన ఆల్ఫా బిర్యానీ ప్రత్యేక రుచిగా నిలిచింది. అమ్మవారి ని మునిసిపల్ జోనల్ కమిషనర్ చక్రవర్తి తదితర ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాశ్వత చైర్మన్ భీమరశెట్టి వరాహ నూకరాజు, అధ్యక్షులు బీ వ ం ం శె ట్టి మహాలక్ష్మినాయుడు, కార్యదర్శి బుద్ధ శివ, కోశాధికారిలు బీమరశెట్టి లక్ష్మీనారాయణ, కొణతాల కృష్ణ, ఉపాధ్యక్షులు పీలా నాయుడు, సహాయ కార్యదర్శి బుద్ధ శ్రీను ( వైన్స్), సభ్యులు బుద్ధ శ్రీనివాసరావు, భీమరశెట్టి శ్రీనివాసరావు, బుద్ధ బలరాం నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణ
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
గురువారం 13 నవంబర్ 2025 పేజీ : 10


# యువతలో నైపుణ్యాభివృద్ధి

- ▸▸ పరిశ్రమలతో అనుసంధానం లక్ష్యం
- ▸▸ విద్యతో పాటు నైపుణ్య శిక్షణ
- ▸▸ భవిష్యత్తుకు బలమైన పునాది
- ▸▸ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 12:** జిల్లా స్థాయిలో యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగావకాశాల విస్తరణ దిశగా సమగ్ర చర్యలు చేపడుతున్నామని, అందులో భాగంగా మేధో మధనం నేపథ్యంలో సమావేశం నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన బ్రెయిన్‌స్టార్మింగ్ సెషన్ లో నన్నయ్య విశ్వ విద్యాలయం ఉప కులపతి ఎస్ ప్రసన్న, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య డీ మునిరత్నం నాయుడు, నైపుణ్య శిక్షణ, వికాస, ఇంటర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పాఠశాల విద్యాశాఖాధికారి, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ అకాడెమిక్ విద్యతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ కలిపి అమలు చేసినప్పుడే యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని తెలిపారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో ఒక స్కిల్ హబ్ ఏర్పాటు జరుగుతోందని, వీటి ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణా తరగతులు నిర్వహించి వారిలో నైపుణ్యం పెంచే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. డిగ్రీ, పీజీ విద్యార్థులకు సాంకేతిక, భాషా, అకౌంటింగ్, టూరిజం, మొబైల్ యాప్ డెవలప్‌మెంట్, నర్సరీ మేనేజ్‌మెంట్ వంటి శిక్షణలు అందించే చొరవ చూపాలన్నారు. రాజమహేంద్రవరం కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ స్థాపించబడిందని, దీని ద్వారా "One Family One వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్యంతో ఐదు జిల్లాల యువతకు స్టార్టప్స్ ద్వారా ఆర్థిక, సాంకేతిక సహకారం అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు 88 కంపెనీలతో ఎంఓయూలు చేసుకున్నామని వివరించారు. "యువతలో ఉన్న గ్యాప్‌లను గుర్తించి అవసరమైన శిక్షణ అందిస్తే స్థానికంగా మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించవచ్చు" అని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. సీఎస్ఆర్ విధానంలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే క్రమంలో ఆయా కార్పొరేట్ సంస్థలతో సమన్వయం చేసుకోవాలన్నారు.



**సృజనాత్మకతతో కూడిన అకాడమిక్ పద్ధతులు- వీసీ ఎస్ ప్రసన్న**

నన్నయ్య విశ్వ విద్యాలయం ఉపకులపతి ఎస్ ప్రసన్న మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించే శిక్షణా పద్ధతులు ప్రారంభించామని తెలిపారు. కొబ్బరి, పూల వ్యర్థాల వినియోగం, సైబర్ అవగాహన, మహిళ సాధికారత, కంప్యూటర్ అకౌంటింగ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ సెంటర్ అభివృద్ధి, ఇండియన్ హెరిటేజ్ వంటి అంశాలను శిక్షణలో చేర్చినట్లు తెలిపారు. కళాశాల స్థాయిలో టూరిజం, సాంప్రదాయం కళలు, సైబర్ అవగాహన, వనరుల సమర్థ వినియోగం వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థులు ఉపాధి అవకాశాలను సులభంగా పొందగలరని అభిప్రాయపడ్డారు.

**విద్యార్థుల్లో నైపుణ్య శిక్షణలు..**
**-ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర రావు సూచనలు**

ఈ సందర్భంగా గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ రామచంద్ర రావు మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల్లోనూ నైపుణ్య శిక్షణలను తప్పనిసరి చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన స్కిల్ డెవలప్ మెంట్, వికాస్ ఆధ్వర్యంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కోరారు. ఈ సమావేశంలో సంబంధించిన సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## కార్యకర్తల శ్రమను గుర్తించేది

# టీడీపీ ఒక్కటే

- టీడీపీ కార్యకర్తల పార్టీ... పార్టీకి కార్యకర్తలే బలం
- అందరికీ గౌరవం దక్కేలా చూస్తున్నాం
- పార్టీ కోసం మనమంతా చాలా కష్టపడ్డాం
- పార్టీ కోసం క్రమ శిక్షణతో పని చేస్తున్నాం
- ఇప్పటికీ... ఎప్పటికీ రాజమండ్రి టీడీపీకి కంచుకోటే
- 24/7... 365 రోజులు...
  360 డిగ్రీల్లో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటాం
- 18న నగరానికి లోకేష్ వస్తున్నారు..
- 'క్యూబ్స్' ప్రమాణ స్వీకారోత్సవంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 12: తెలుగుదేశం పార్టీ అంటేనే కార్యకర్తల పార్టీ... పార్టీకి కార్యకర్తలే బలమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంగళగిరి తరువాత రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికే ఎక్కువ నామినేటెడ్ పదవులు వచ్చాయని పార్టీ శ్రేణుల కరతాళధ్వనుల మధ్య వెల్లడించారు. స్థానిక ఆనంద రీజెన్సీలోని పందిరి హాల్లో క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు... యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు... బూత్ (క్యూబ్స్) కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం అత్యంత ఆహ్లాదకర ఉత్సాహపూరిత వాతావరణంలో ఒక పండుగ మాదిరిగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ఇన్‌ఛార్జ్‌లు... యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు... బూత్ కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ తాము అందరినీ కలుపుకుని ముందుకు సాగుతున్నామని, అందరికి గౌరవం దక్కేలా చూస్తున్నామన్నారు. మనం ఎంతో క్రమ శిక్షణతో పనిచేస్తూ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు చాలా కష్టపడ్డామన్నారు. అలుపెరగని పోరాటాలు చేశామన్నారు. ప్రజల పక్షాన పోరాడినందుకే గత వైసీపీ ప్రభుత్వం తమపై కేసులు పెట్టిందని, అయినా వాటి గురించి పట్టించుకోకుండా కేడర్ కోసం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేశామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అంతే కాకుండా తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున పేద విద్యార్థులకు ఫీజులు నిమిత్తం, పేదలకు వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేస్తున్నట్టు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తున్నామన్నారు. వివిధ సంస్థల నుంచి ఈ 15 నెలల్లోనే సుమారు రూ. 7.6 కోట్లు సీఎస్ఆర్ నిధులు తీసుకువచ్చి వివిధ సేవా కార్యక్రమాలు చేసినట్టు తెలిపారు. నగరంలో 30 పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రతి కమిటీలో, అలాగే దేవదాయ శాఖ ఆధ్వర్యంలో గల దేవాలయ కమిటీల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఇప్పటికీ ఎప్పటికీ రాజమహేంద్రవరం తెలుగుదేశం పార్టీకి కంచుకోటన్నారు. నగరంలో శాంతి భద్రతల విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. బ్లేడ్, గంజాయి బ్యాచ్ లను అరికట్టామన్నారు. 24/7... 356 రోజుల పాటు... 360 డిగ్రీల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి పాటు పడతామన్నారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల కోసం మంత్రి నారా లోకేష్ ఈ నెల 18న రాజమహేంద్రవరం వస్తున్నట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణు గోపాల రాయుడు, కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, తాడేపల్లిగూడెం పరిశీలకుల నక్కా చిట్టిబాబు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, నాయకులు దొండపాటి సత్యంబాబు, మాలే విజయలక్ష్మి, ఉప్పులూరి జానకి రామయ్య, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, మొటమాటి సత్యనారాయణ తదితరులు మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవ చేయాలన్న సంకల్పంతోనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, నగరంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పనిచేస్తున్నారని అన్నారు. మనమంతా కలిసి కట్టుగా ఉంటూ అన్నీ సాధించుకుందామని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కమిట్‌మెంట్‌తో పనిచేసిన ప్రతి ఒక్కరికీ పదవులు దక్కాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా కేవలం మన రాజమహేంద్రవరంలోనే ఏడాదిన్నరలోపే అన్ని కమిటీలు వేయడం జరిగిందని, దాని వెనుక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ విశేషంగా కృషి చేశారని కొనియాడారు. అందరం ఒకే మాటపై ముందుకు సాగుతూ ఏ ఎన్నికల్లో అయినా మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడానికి

# సీఎం ఎవరు?



- పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమే చంద్రబాబు కుట్ర
- వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం వద్ద నిధులు సిద్ధంగా ఉన్నాయి.. మరి సీఎంకు ఏంటి నొప్పి?
- జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి మంజూరు చేయించిన 17 మెడికల్ కాలేజీలను కాపాడుకుంటాం
- ప్రైవేటీకరణ నిర్ణయాన్ని చంద్రబాబు వెనక్కి తీసుకునే వరకూ వైసీపీ పోరాటం ఆగదు
- ప్రజా ఉద్యమంలో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ హెచ్చరిక




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 12:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ బుధవారం రాజమహేంద్రవరం నగరంలో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. స్థానిక కంబాల చెరువు, లలితా జ్యూవెలరీ గాంధీ బొమ్మ వద్ద ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిరసిస్తూ వైసీపీ శ్రేణులు కదం తొక్కారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం చంద్రబాబు డౌన్ డౌన్ అని నినదించారు. దోపిడీ ప్రభుత్వం, దొంగల ప్రభుత్వం మాకొద్దు బాబోయ్ అంటూ వైసీపీ శ్రేణులు బిగ్గరగా నినాదాలు చేశారు. నారాసుర చరిత్ర కటౌట్స్, వైసీపీ జెండాలతో ఈ ధర్నాలో వైసీపీ కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి వినతి పత్రం అందజేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున యువత బైక్ లపై ర్యాలీగా పాల్గొన్నారు. దేవీ చౌక్ సెంటర్, లక్ష్మీవారపు పేట మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని రెవెన్యూ అధికారిణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, విద్యార్థుల భవితపై ఎంతో దూరదృష్టి ఉన్న జగన్మోహన్ రెడ్డి పేద మధ్య తరగతి విద్యార్థులు మెడికల్ కాలేజీలలో చదివే విధంగా రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టారన్నారు. 2018 కరోనా సమయంలో ఎంతో మంది మరణించటాన్ని చూసి చలించిపోయిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలు నిర్మించాలి, పేద విద్యార్థులకు వైద్య విద్య అందించాలనే సత్ సంకల్పంతో రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు తీసుకొచ్చారన్నారు. వీటి నిర్మాణానికి మొత్తం రూ.8 వేల కోట్లు వ్యయం అవుతుందని, వీటిలో రూ.3 వేల కోట్లు ఖర్చు కాగా, మిగిలిన రూ.5 వేల కోట్లు నాబార్డు నిధులు కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసిందని, అటువంటప్పుడు సీఎం చంద్రబాబుకు నొప్పేంటని ప్రశ్నించారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాల కారణంగానే ఉత్తరాఖండ్, గోవాలో ప్రజలు తిరగబడ్డారని గుర్తు చేశారు. వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. రాజమండ్రి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రస్తుత విలువ రూ.2,500 కోట్లని, ఈ కళాశాల చెంతనే ప్రభుత్వ ఆసుపత్రి ఉందన్నారు. వైద్య కళాశాల ప్రైవేటు పరం చేస్తే, ఆసుపత్రి కూడా ప్రైవేటు పాలవుతుందని.. పేదలు వైద్యం అందని ద్రాక్ష అయ్యే ప్రమాదం ఉందని భరత్ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకూ ఉద్యమం ఆపేది లేదని భరత్ హెచ్చరించారు. వైద్య కళాశాలలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైసీపీ ప్రజల నుంచి సేకరించిన కోటి సంతకాల ప్రజాభిప్రాయాన్ని త్వరలో గవర్నరును కలిసి తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సమర్పించనున్నారని భరత్ తెలిపారు.



## గంజాయితో పట్టుబడ్డ ముద్దాయిలు

- మరో కేసులు లో 60 లక్షలు విలువ చేసే 624 గ్రాముల 44 జతల చెవిలిలు బంగారు ఆభరణాలు చోరీ చేసిన దొంగలు పట్టుకొన్న పోలీస్
- ముద్దాయిలను అరెస్ట్ చేసి చోరీ అయిన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నాం
- కాకినాడ జిల్లా ఎస్ పి జి. బిందు మాధవ్





**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 12:** 10 లక్షల రూపాయలు విలువ చేసే 213.28 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి రవాణా వాహనం,స్మార్ట్ ఫోన్ మొత్తం 16,71,400 రూపాయలు విలువగల సొత్తు స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ బుధవారం తెలిపారు. జగ్గంపేట మండలం, రామవరం గ్రామం, రంగవల్లి నగర్ ఎదురుగా, వైజాగ్ నుండి రాజమండ్రి వైపు పోవు జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తుండగా అశోక్ లైలాండ్ గూడ్స్ వెహికిల్ ను స్వాధీనం చేసుకుని మహమ్మద్ షాహిద్(36) ఖోకాని గ్రామం కటౌలి మండలం ముజాఫర్నగర్ జిల్లా ఉత్తరప్రదేశ్ రాష్టానికి చెందిన రోహిత్ శర్మ(21), కటౌలి గ్రామం మండలం, ముజాఫర్నగర్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్టానికి చెందిన ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద మొత్తం 213.28 కిలోల గంజాయి (99 ప్యాకెట్లలో ప్యాక్ చేయబడినది) ధర 10,66,400 రూపాయలు విలువైన గంజాయి అశోక్ లైలాండ్ గూడ్స్ వెహికిల్ (యు పి 12బి టీ 5652)విలువ 6 లక్షలరూపాయలు ఒక స్మార్ట్ ఫోన్ విలువ 5 వేలరూపాయలు (మొత్తం విలువ 16,71,400 రూపాయలు ముద్దాయిల వద్ద స్వాధీనం చేసుకున్నామన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పర్యవేక్షణ లో పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీహరి రాజు,సీఐ వైఆర్కే శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై టి. రఘునాధ రావు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. మరో కేసులో తాళ్ళూరు హనీ ధాబా వద్ద ఆగి ఉన్న బస్సులో గల బాగ్ నుండి సుమారు రూ.60 లక్షలు రూపాయలు విలువైన 624 గ్రాముల బంగారంతో ఉన్న బాగ్ గండేపల్లి మండలం, తాళ్ళూరు హనీ ధాబా వద్ద బోజనానికి దిగిన సమయంలో చోరికి గురి అవ్వడం జరిగింది. విజయనగరంకు చెందిన ముగ్గరు పాత ముద్దాయిలు టి. నరసింహ,పి. తేజ, మహిందర్ లను అరెస్ట్ చేసి 624 గ్రాముల (5 జతలు బంగారు గాజులు, 44 జతల చేవిలిలు మొత్తం విలువ 60 లక్షల రూపాయలు) బంగారు ఆభరణాలను స్వాదినం చేసుకోవడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ కెవివి సత్యనారాయణ పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు సీఐ వైఆర్కే శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై రఘునాథ రావు, గండేపల్లి ఎస్సై శివ నాగబాబు, కిర్లంపూడి ఎస్సై సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

## కడియం మండలంలో పలు అభివృద్ధి పనులు, గృహప్రవేశ కార్యక్రమాలలో పాల్గొన్న సిటీ ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 12:** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కడియం మండలంలో పలు అభివృద్ధి పనులు, గృహ ప్రవేశ కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, నూతన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేయటమే కాకుండా గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబం తలదాచుకునేందుకు గృహం కలిగి ఉండేలా 'ప్రతి ఇంటికి గృహం - ప్రతి కుటుంబానికి గౌరవం' అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**అభివృద్ధి పనులలో భాగంగా..**

కే సావరం గ్రామంలో సీఎస్ఆర్ నిధులు రూ.22 లక్షలతో సీసీ డ్రెయిన్ నిర్మాణానికి ఎమ్మెల్యే గోరంట్ల శంకుస్థాపన చేశారు. దామిరెడ్డిపల్లి గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.43.6 లక్షలతో నిర్మించినవగ్రామ సచివాలయం భవనాన్ని ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. ఆర్ అండ్ బీ విభాగం ఆధ్వర్యంలో నాబార్డు నిధులు రూ.1.8 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. దుళ్లలో ఎంపీపీ నిధులు రూ.3 లక్షలతో చేపట్టబోయే సంప్, మోటారు నిర్మాణానికి ఎమ్మెల్యే గోరంట్ల శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. "రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో మొత్తం 375 ఇళ్లు పూర్తిచేశామని, బుధవారం లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకున్నారని తెలిపారు. ఇందులో కడియం మండలంలో 164 ఇళ్లు, రాజమహేంద్రవరం రూరల్ మండలంలో 175 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. వీటిలో 339 పీఎంఏవై-బీఎల్సీ ఇళ్లు, 36 పీఎంఏవై-గ్రామీణ పథకాల కింద గృహాలు నిర్మించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీవీజీటీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కుటుంబాలకు అదనపు ఆర్థిక సహాయం అందజేస్తూ సామాజిక సమానత్వాన్ని ప్రతిష్టించింది," అన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, కడియం సర్పంచ్ ఎం సత్యవతి, వైస్ సర్పంచ్ వెలుగుబంటి రఘురాం, ఏపీఐఐసీ డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, తహశీల్దార్ ఎం సునీల్ కుమార్, ఎంపీడిఓ కే రమేష్, హౌసింగ్ అధికారి శ్రీకాంత్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస రగడ



పెద్దాపురం (మనసులో మాట) నవంబర్ 12బీ సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ గంగిరెడ్డి అరుణా కృష్ణమూర్తిపై కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన వ్యవహారంపై రగడ ఏర్పడింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని గతంలో అందించారు. కౌన్సిలర్ ఇచ్చిన వినతి మేరకు బుధవారం కాకినాడ ఆర్డిఓ అధ్యక్షతన కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కానీ మున్సిపల్ చైర్ పర్సన్ అరుణా కృష్ణమూర్తి రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. చైర్పర్సన్ అవిశ్వాస సమావేశాన్ని బుధవారం నిర్వహించరాదని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు సమావేశాన్ని నిలిపివేశారు. కౌన్సిల్ సభ్యులకు సమావేశం సమాచారం అందలేదంటూ కౌన్సిలర్లు సమావేశానికి హాజరయ్యారు. హైకోర్టు ఆదేశాల మేరకు సమావేశాన్ని నిర్వహించడం లేదని కమిషనర్ శ్రీవిద్య ప్రకటించారు. చైర్ పర్సన్ పై అవిశ్వాస చర్చకు సమావేశాన్ని నిర్వహించాలని వైస్ చైర్మన్ జాన్ మోజేష్, కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ ఆవాల లక్ష్మీనారాయణ, షేపెని సురేష్, మోహన్, మహిళా కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. మంగళవారం సమావేశాన్ని నిలిపివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడం, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయటం చేసినప్పటికీ, కౌన్సిలర్లకు కనీస సమాచారాన్ని అందించలేదంటూ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధికారుల నుండి స్పష్టమైన ఉత్తర్వులు వచ్చిన తర్వాత మాత్రమే సమాచారాన్ని అందించినట్లు కమిషనర్ శ్రీవిద్య తెలిపారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో పోలీసులు మున్సిపల్ కార్యాలయం వద్ద భారీ భద్రత కల్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నేతలు అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పథకం ప్రకారంగా అవిశ్వాస తీర్మానం జరగకుండా చేస్తున్నారని కౌన్సిలర్లు ఆరోపించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కౌన్సిలర్లు సమావేశ మందిరంలోనే ఉండిపోయారు. మున్సిపల్ చైర్పర్సన్ అవిశ్వాస తీర్మానం చివరకు వివాదాస్పదంగా మారింది.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలి



**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 12:** రాష్ట్రంలో చంద్ర బాబు ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలని ఆలోచన విరమించుకోవాలని వైఎస్సార్ సీపీ ముమ్మిడివరం ఇంచార్జి పొన్నాడ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఆ నిర్ణయం వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందని, ప్రైవేటీకరణను అడ్డుకుని తీరుతామని స్పష్టంచేశారు. ముమ్మిడివరం మండల కార్యాలయంలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ వైద్య విద్య చదవాలకునే పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తూ, 17కొత్త మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరించాలని టీడీపీ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమంలో భాగంగా వైఎస్సార్ సీపీ చేపట్టిన కోటి సంత కాల కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సంతకాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారన్నారు. వాటిలో ఏడు కాలేజీల పనులు పూర్తి కాగా, ఐదు కాలేజీల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యా యని తెలిపారు. మరో 10 కాలేజీల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు.

**పేదలకువైద్యం దూరం..**

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వల్ల వాటికి అనుబంధంగా ఉండే బోధనాస్పత్రుల్లో పేదలకు పూర్తి స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందవని వైసీపీ సీ ఈ సీ సభ్యుడు పితాని బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా రోగ నిర్ధారణ, ఇన్‌పేషెంట్, మెడిసిన్స్‌కు చార్జ్ చేస్తారని వివరించారు. చంద్రబాబు ప్రభుత్వ నిర్వాకం వల్ల ఉచిత వైద్య సేవలు దూరమై పేద రోగులు.. మెడికల్ సీట్లు కోల్పోయి విద్యార్థులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వస్తోందన్నారు. దీనిపై రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరే కంగా వైఎస్సార్ సీపీ ప్రజా ఉద్యమం చేపట్టిందన్నారు. దీనికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ఇకనైనా చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైయస్సార్ పార్టీ అధినేత గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 17 మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ విషయం పై ముమ్మిడివరం రెవెన్యూ అధికారులకు కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మెమోరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసీ మెంబర్ కాశి బాల ముని కుమారి, మండల అధ్యక్షులు నల్లా నరసింహా మూర్తి, జగతా బాబ్జి , కాదా గోవింద్ కుమార్, పిన్నమరాజు శ్రీనివాసరాజు ముమ్మిడివరం మండల ఎంపీపీ కోలాగంగా భవాని బాబ్జి కాట్రేనికోన ఎంపిపి కోలాటి సత్యవతి సత్యం, ఐ పోలవరం మండలం ఎంపీపీ వీరియం జ్యోతి, జడ్పిటిసి సభ్యులు ముదునూరిసతీష్ రాజు,దొమ్మేటి సాగర్, రాష్ట్ర నాయకులు దొరబాబు,ఢిల్లీ నారాయణ, పెయ్యల చిట్టిబాబు జిల్లా నాయుకులు నాతి సత్యన్నారాయణ ఉంగరాల సంతోష్, మాజీ ఎంపీపీ పాలెపు ధర్మారావు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ వివిధ విభాగాల నాయకులు సర్పంచులు, ఎంపీటీసీలు, నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు,వార్డ్ మెంబర్స్, మాజీ సర్పంచులు, పార్టీ గ్రామ కమిటీ సమన్వయకర్తలు వైయస్సార్ పార్టీ వివిధ విభాగాల సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పేదవాడి సొంత ఇల్లు కల నెరవేరింది - ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం (మనసులో మాట) నవంబరు12:** పేద వర్గాలకు సొంత, గృహాలు ప్రభుత్వ పరంగా నిర్మించి అందించడం ద్వా రా వారి కల నెరవేరి జీవిత ప్రమాణాల పెంచడం సామాజిక ఆత్మ గౌరవాన్ని అందించడంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కీలక భూమిక పోషిస్తుందని స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనంద రావు తెలిపారు. బుధ వారం అమలాపురం రూరల్ మండల పరిధిలో పాల గుమ్మి, జనుపల్లి గ్రామాలలో నిర్మాణాలు పూర్తయిన గృహాలను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా జాయింట్ కలెక్టర్ నిషాంతిలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించి లబ్ధిదారులకు అప్పగిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజనక్రింద గృహ నిర్మాణాలు చేపట్టి ఆర్థికంగా బలహీన వర్గాలు, తక్కువ ఆదాయ వర్గాలు తమ సొంత గృహాన్ని కట్టుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రుణాలపై పెద్ద మొత్తంలో సబ్సిడీనీ అందిం చి పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేస్తున్నాయన్నారు . ఇంటి నిర్మా ణానికి ఎదురయ్యే ఖర్చును తగ్గించి, ఋణం తీసుకోవడాన్ని సులభతరం చేస్తున్నా యన్నారు. అర్హత గల పేదలకి రూ. 1.5 లక్షల వరకు కేంద్ర సహాయం, రాష్ట్రం మరో లక్ష వరకు సహకారం అందిస్తుందన్నా రు. మొత్తం యూనిట్ నిర్మాణవ్యయం రూ 2.50 లక్షలకు పెంచుతూ పట్టణ గృహ నిర్మాణం మరింత సులభం చేశారన్నారు పేదల జీవిత ప్రమాణాలను మెరుగుపర్చడమే కాకుం డా, మహిళలకూ ఆస్తి యాజమాన్యంలో ప్రాధాన్యత ఇచ్చి సామాజిక స్థాయిని పెంచడం జరుగుతుందన్నారు. పట్టణంలో, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదల కు రెండు విధాలుగా సహాయం అందుతుంద న్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో మంజూరు కాబడిన 3 లక్షల గృహాల నిర్మాణాలు కు గాను వీటిలో కోనసీమ జిల్లాకు సంబం ధించి 8,876 గృహాల నిర్మాణాలు పూర్తయ్యాయన తెలిపారు వీటిని ఆయా నియోజకవర్గాల శాసనసభ్యుల ద్వారా లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. బుధ వారం రామచంద్రపురం నియోజవర్గం వెల్ల గ్రామం లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కూడా గృహాలను ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారన్నారు. జిల్లా లోని 4 పట్టణ ప్రాంతాలలో పిఎంఏవై 2.0 కింద 475 గృహాలు మంజూరు అయ్యాయని వీటికి కేంద్రం 1.50 లక్షలు రాష్ట్రం మరో లక్ష 2.50 లక్షలు కేటాయిస్తార న్నారు. జనుపల్లి గ్రామంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, డిఆర్ఓ కే మాధవి గృహాలు ప్రారంభించి లబ్ధిదారులకు అప్పగిం చారన్నారు. ఈ కార్య క్రమంలో గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎంవి నరసింహారావు కార్యనిర్వాహక ఇంజనీర్ జె సత్యనారాయణ ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ న్యుమోనియా దినోత్సవం



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 12:** కాకినాడ సాయి చెస్ట్ ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యంలో ప్రపంచ న్యుమోనియా దినోత్సవం సందర్భంగా ఊపిరితిత్తుల వైద్య నిపుణులు శేషగిరిరావు న్యుమోనియా వ్యాధి పట్ల అవగాహన నిర్వహించి, పలువురికి ఉచిత చికిత్సలు చేయడం తో పాటుగా స్వాశకోస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 12న ప్రపంచ న్యుమోనియా దినోత్సవాన్ని జరుపుకుంటారని, న్యుమోనియా గురించి ప్రజల్లో అవగాహన పెంచడం, నివారించదగిన జాగ్రత్తలు చెప్పడం చేస్తారని తెలిపారు. న్యుమోనియాను నివారించడానికి ముఖ్యంగా,?న్యుమోనియాకు వ్యతిరేకంగా టీకా తీసుకోవడం, చేతులను తరచుగా సబ్బుతో కడుక్కోవడం, పోషకాహారం తీసుకోవడం మరియు పొగతాగడం మానేయడం అని,కాలుష్య కారకాలు మరియు విషపూరిత పొగలకు గురికాకుండా ఉండాలని సూచించారు. డాక్టర్ శేషగిరిరావు మాట్లాడుతూ"న్యుమోనియా అనేది ఊపిరితిత్తులకు వచ్చే ఒక రకమైన ఇన్ఫెక్షన్ అన్నారు.ఇది ఊపిరితిత్తులలోని గాలి సంచులను ప్రభావితం చేస్తుందని,ఈ ఇన్ఫెక్షన్ కారణంగా గాలి సంచులు ద్రవంతో లేదా చీముతో నిండిపోతాయని, తద్వారా మనకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని కలిగిస్తోందన్నారు. న్యుమోనియా వచ్చిన వారిలో కఫంతో కూడిన దగ్గు, చలితో కూడిన జ్వరం, కష్టంగా శ్వాస తీసుకోవడం, దగ్గినప్పుడు లేదా ఊపిరి తీసుకున్నప్పుడు ఛాతీలో నొప్పి రావడం జకరుగుతుందని, మరి కొందరి లో తలనొప్పి, అలసట, వాంతులు కూడా కనిపిస్తాయని తెలిపారు. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు 60 లేదా 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వృద్ధులు. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్న ఆస్తమా, మధుమేహం , గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, పొగతాగేవారి లో న్యుమోనియా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ వల్లి, డాక్టర్ యేరూష, ప్రజలు, పాల్గొన్నారు .



## రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతం

**కాకినాడ(మనసులో మాట), నవంబరు 12:** కాకినాడ సిద్ధార్థ హాస్పిటల్ ఆధ్వర్యంలో అత్యాధునాతన వైద్య సదుపాయలతో 100 రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశామని అధినేత,అర్థోపెడిక్ సర్జన్ డా.ముత్తా ఆదిత్య కృష్ణ తెలిపారు. బుధవారం హాస్పిటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య కృష్ణమాట్లాడుతూ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మిస్సో రోబోటిక్ సిస్టం ప్రత్యేకంగా పూర్తి మోకాలి మార్పిడి కోసమే తయరుకాబడిన రోబోటిక్ సిస్టమని, తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాలలో ఈ రకమైనా చికిత్స ను ప్రప్రధమంగా ప్రారంభించామన్నారు. సిద్ధార్థ హాస్పిటల్లో ఇప్పటి వరకు ఉభయ గోదావరి ప్రాంతం లో 100 రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించిన తొలి ఆసుపత్రి కావడం గర్వకారణమ న్నారు.ఈసంధర్భంలో సిద్ధార్థ హాస్పిటల్ లో రాబోయే రెండు నెలల పాటు స్పెషల్ ప్యాకేజి ప్రకటించారు. ఈ కాలంలో రిజిస్టర్ అయ్యే రోగులు 2 లక్షల రుపాయలకే రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకోవచ్చునని తెలిపారు. సాధారణంగా ఈ శస్త్ర చికిత్స ఖర్చు సుమారుగా 2.5 లక్షలు ఉంటుంది అని వివరించారు. హాస్పిటల్ వైద్య సేవలపై నమ్మకం ఉంచిన రొగులకు, సహచర వైద్యులకు ధన్యవాధములు తెలిపారు. ఈ స్పెషల్ ప్యాకేజీ ద్వారా ప్రపంచంలో ఆధునిక రోబోటిక్ టెక్నాలజీ ఇప్పుడు కాకినాడ వంటి నగరాల్లో కూడా మరింత సులభంగా మరియు చవకగా అందుబాటులో వచ్చిందన్నారు.సిద్ధార్థ హాస్పిటల్, కాకినాడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలను, ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రపంచస్తాయి రోబోటిక్ మోకాలి మర్పిడి సేవలు ఇప్పుడు మీ సమీపం లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.


## ప్రతీ ఒక్కరూ పరిపూర్ణ ఆరోగ్యం కోసం యోగా చేయండి



**కాకినాడ ( మనసులో మాట )నవంబర్ 12..** ప్రతీ మనిషి సంపూర్ణ ఆరోగ్యాన్ని సిద్ధింప చేసే దివ్య ఔషధం యోగ చేయడమే నని యోగ శిక్షకులు పి. పార్థసారథి బుధవారం పేర్కొన్నారు . స్థానిక బోటు క్లబ్బు ఉద్యానవనం లో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నేటి ఆధునిక జీవన విధానంలో ఇంచుమించు ప్రతి ఒక్కరూ అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని దానిని అధిగమించాలంటే యోగ సాధన ఒకటే మార్గమన్నారు. శారీరక వికాసానికి ఆరోగ్యవంతమైన జీవనానికి యోగాసనాలు దోహదపడతాయని పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్ సూర్యనారాయణ, న్యాయవాది యనమల రామం బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

### శిరిగినీడీ దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు పంపిణీ



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 12..** స్థానిక రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో శిరిగినీడి దేవాంస్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుప్పట్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జి. కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రతి ఏటా పుట్టినరోజు వస్తూ వెళ్తుంటాదని అయితే దాని సార్ధకతకు ఏదైనా సేవా కార్యక్రమం చేయాలని అన్నారు. డాక్టర్ బొండా సూర్యారావు మాట్లాడుతూ రోజురోజుకీ చలి తీవ్రత పెరుగుతున్నందున దుప్పట్లు వృద్ధులకు ఎంతో ఉపయుక్తమన్నారు. వృద్ధులకు దుప్పట్లు సమకూర్చిన దేవాంశ తల్లిదండ్రులు రమ్య నగేష్ కుమార్ లు అభినందనీయులని అన్నారు . ఈ సందర్భంగా కేకు కట్ చేసి వృద్ధులకు దుప్పట్ల తో పాటు మిఠాయిలు భోజన ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు , బుద్ధ రాజు సత్యనారాయణ రాజు ,అడబాల సత్యనారాయణ, ఎస్. శ్రీ నగేష్, రాజా, న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





## సీపీఐ వందేళ్ళ సభ విజయవంతం చేయండి

**- డిసెంబర్ 26 న ఖమ్మంలో నిర్వహణ - సామాజిక న్యాయం, సమానత్వం**

**- జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ 18 న సీపీఐ ఆందోళనలు**

**కాకినాడ(మనసులో మాట), నవంబరు 12:** మోదీ అధికారం చేపట్టిన తర్వాత దేశంలో మత వైశ్యమాలు , ఆర్థిక అసమానతలు, కుల ఆధారిత రాజకీయాలు పెరిగిపోతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు. బుధవారంసీపిఐ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశం తోకల ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే చలో ఖమ్మం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో అణగారిన వర్గాల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండగా, మోడీ సర్కారు దాన్ని విస్మరించి కార్పొరేట్ వర్గాలకే ప్రాధాన్యం ఇస్తోందని ఆయన అన్నారు. బీసీలకు హామీ ఇచ్చిన రిజర్వేషన్లు, ఉద్యోగ అవకాశాలు, విద్యలో ప్రోత్సాహక చర్యలు అన్నీ మాటలకే పరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు. మోడీ సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు, విజిలెన్స్ సంస్థలను పెట్టుకొని ప్రతిపక్షాలను భయపెట్టే విధానంలో కేంద్రం వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విభజన హామీలను తుంగలో తొక్కి ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేసిందని వారు విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించకుండా రాజకీయ లాభాల కోసమే నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. బిజెపి పాలనలో దేశంలో మత విద్వేషాలు పెరుగుతున్నాయని ముస్లిం మైనార్టీలతో పాటు దళితులపై అమాయక గిరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్డీఏ పాలన దోపిడి పాలనగా మారిందని వారు ఆరోపించారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా శత వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం మన కర్తవ్యమన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, బీసీలకు స్థానిక సంస్థలలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్నది సిపిఐ డిమాండ్ అని పేర్కొన్నారు.రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలను కాపాడేందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సామాజిక న్యాయం - సమానత్వం ఆత్మగౌరవం కోసం జరిగే నవంబర్ 18 ఆందోళనలను రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పప్పు ఆదినారాయణ, ఏ భవాని, బొబ్బిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపురంలో వైయస్సార్ కాంగ్రెస్ భారీ ఆందోళన



**పెద్దాపురం (మనసులో మాట) నవంబర్ 12..** మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పెద్దాపురంలో బుధవారం పార్టీ నేతలు కార్యకర్తలు భారీ ఆందోళన నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దాపురం ఇన్చార్జ్ దవులూరు దొరబాబు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ సెంటర్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ సెంటర్ వద్ద అంబేద్కర్, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు నివాళులు అర్పించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి మెడికల్ కళాశాల సాధించగా, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రైవేటు కళాశాల కోసం, కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తుందని దొరబాబు ధ్వజమెత్తారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన అనంతరం మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల ఉద్యమాన్ని చేపట్టిందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పిపిపి వైద్య విధానాన్ని రద్దు చేయాలని దొరబాబు డిమాండ్ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి సిపిఎం నేతలు క్రాంతి కుమార్, నీలపాల సూరిబాబు ఆధ్వర్యంలో సిపిఎం నేతలు కార్యకర్తలు కూడా మద్దతు పలికారు. పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయశంకర్, సామర్లకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ భగవాన్ ఎస్సై మౌనిక భారీ భద్రత కల్పించారు. సామర్లకోట ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, సామర్లకోట రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి దొరబాబు, ఇరుసుమల్ల సాయి సత్యనారాయణ, కౌన్సిలర్ విరదాసరి నాగేంద్ర, పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

## న్యుమోనియాను అశ్రద్ధ చేయరాదు

### - డాక్టర్ అడ్డాల సత్యనారాయణ



**కాకినాడ (మనసులో మాట )నవంబర్ 12..** మనిషి శ్వాసక్రియలో అత్యంత కీలకమైనవి ఊపిరితిత్తులు అని వాటికీ ఇన్ఫెక్షన్ కు గురికావడాన్ని న్యుమోనియా అంటామని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. దీనిని అశ్రద్ధ చేయకుండా వెంటనే చికిత్స పొందాలని ఆయన బుధవారం తెలిపారు. స్థానిక రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ న్యుమోనియా నివారణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వైరస్ బ్యాక్టీరియా ఫంగస్ ప్రోటోజీవాల వలన ఈ వ్యాధి వస్తుందన్నారు. ఊపిరి పీల్చుకున్నప్పుడు గాలితో పాటు ఈ సూక్ష్మజీవులు శరీరంలోకి చేరుతాయన్నారు. ధూమపానం మద్యపానం మధుమేహం హెచ్ఐవి క్యాన్సర్ గుండె మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న వారిలో నిమోనియా వచ్చే అవకాశం ఎక్కువ గా ఉంట్టుందని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ నిమ్మకాయల వెంకటేశ్వరరావు జి. కృష్ణమోహన్ బుద్ధరాజు సత్యనారాయణ రాజు ఎస్ శ్రీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



శ్రీ రమా సహిత సత్య దేవా మందిర ప్రాంగణం లో

## 14న కార్తీక సమారాధన

### మందిర నిర్వాహకులు డాక్టర్ పరశురామ్ వెల్లడి

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 12..** నవంబర్ నెల కార్తీక మాసం సందర్భంగా ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ అనుగ్రహంతో స్థానిక గోదారి గుంట జర్నలిస్ట్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్య దేవ మందిర ప్రాంగణంలో ఈనెల 14న కార్తీక సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మందిర నిర్వాహకులు డాక్టర్ పరశురామ్ బుధవారం తెలిపారు. గత 25 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఈ విశేష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం భగవంతుని అనుగ్రహంతో తొలిసారిగా అద్భుతమైన శ్రీదేవి భూదేవి సహిత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పుష్పాలంకరణ పూజ కూడా జరుగుతుందని ఆయన తెలిపారు. 14 వ తేది ఉదయం 10 గంటలకు గణపతి పూజ పుణ్యాహవాచనం మండపారాధన ధాత్రి హెూమం నవగ్రహ హెూమం పూర్ణాహుతి కార్యక్రమాలు మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమం లో అందరూ పాల్గొని కార్తీక దామోదర అనుగ్రహాన్ని పొందాల్సిందిగా ఆయన కోరారు. కార్తీకమాస విశిష్టతపై ప్రవచనము అనంతరం వనభోజన కార్యక్రమం ద్వారా ప్రసాద వితరణ జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొనవలసిందిగాడాక్టర్ పరశురామ్ విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాలకు 9640662837, 98484 84192 లో సంప్రదించవచ్చని ఆయన విజ్ఞప్తి చేసారు

### సొంతింటి కల సాకారం చేస్తున్న

## కూటమి ప్రభుత్వం

### మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్



**కాకినాడ( మనసులో మాట )నవంబర్ 12..** రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ఈ 17 నెలల్లో 3 లక్షల 192 గృహాలను నిర్మించి పేద ప్రజల సొంతింటి కల సాకారం చేయడం పట్ల మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. స్థానిక రమణయ్యపేట లో జరిగిన ప్రత్యేక మైన కార్యక్రమం అడబాల పాల్గొని ప్రభుత్వన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పేద సామాన్య మధ్యతరగతి ప్రజల ఆశల్లో సొంత ఇల్లు అత్యంత ప్రధాన మైందన్నారు. జీవితంలో ఆర్థిక భద్రత సామాజిక స్థాయి పెరుగుదలకు సొంత ఇల్లు సాకారం దోహదపడు తుందన్నారు. కూటమి ప్రభుత్వం పల్లె ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలాన్ని కేటాయించి ఇల్లు నిర్మాణాలను పూర్తి చేస్తామని ఇప్పటికే ప్రకటించిందన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో అందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం గృహ నిర్మాణానికి ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రం ఇచ్చే రూ. 2.50 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మరో 1.50 లక్షలు రూపాయలతో కలిపి మొత్తం రూ. 4 లక్షలు లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. దీనికి అదనంగా బీసీ ఎస్సీలకు మరో 50 వేలరూపాయలు ఎస్టీలకు 75 వేల రూపాయలు వంతున అందిస్తుందన్నారు. సొంతింటి కల నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం గతంలో 4012.53 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ. 6,317.77 కోట్లు కేటాయించిందని అడబాల రత్న ప్రసాద్ తెలిపారు.

## ఉచిత గ్యాస్ కోసం దరఖాస్తు చేసుకోండి



**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 12:** ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ పొందడానికి ముమ్మిడివరం మండలంలోని పేద ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని ముమ్మిడివరం హెచ్. పి గ్యాస్ డీలర్ ప్రకటన చేశారు. తెల్లరేషన్ కార్డు ఉన్న పేద మహిళలు అర్హులని తెలిపారు. దరఖాస్తుతో పాటు డిజిటల్ రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, మహిళా బ్యాంకు పాస్బుక్, రెండు పాస్ ఫోటోలు జత చేయాలని ఆయన సూచించారు.

# రాజానగరంలో కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

- కూటమి పాలనపై వైసీపీ ప్రజా ఉద్యమంలో మిన్నంటిన నిరసన స్వరాలు
- ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ రాజానగరంలో భారీ ర్యాలీ
- తక్షణం వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలి
- లేదంటే ప్రజా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- వైసీపీ నేతలు జక్కంపూడి రాజా, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, చందన నాగేశ్వర్, జక్కంపూడి విజయలక్ష్మి హెచ్చరిక




**రాజానగరం (మనసులో మాట), నవంబరు 12:** కూటమి ప్రభుత్వం తక్షణం వైద్య కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలని, లేదంటే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వైఎస్ఆర్సీపీ నాయకులు, ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నియోజకవర్గ పరిశీలకుడు చందన నాగేశ్వర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా బుధవారం నిర్వహించిన 'ప్రజా ఉద్యమం' కార్యక్రమాన్ని రాజానగరంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. రాజానగరం ఎంపీడీఓ కార్యాలయానికి భారీ స్థాయిలో వైసీపీ శ్రేణులు, పార్టీ అభిమానులు చేరుకుని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజానగరంలో పార్టీ కార్యాలయం నుంచి మొదలైన భారీ ర్యాలీ రాజానగరంలోని ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని అక్కడ గాంధీ మహాత్ముని విగ్రహం సాక్షిగా కోటి సంతకాల్లో భాగంగా సంతకాలు చేసిన పత్రాలను నెత్తిన పెట్టుకుని మోసుకొచ్చిన జక్కంపూడి విజయలక్ష్మి అధికారులకు వినతి పత్రం సమర్పించారు. జక్కంపూడి రాజా, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, చందన నాగేశ్వర్ తదితరులు వినతి పత్రం సమర్పించిన వారిలో ఉన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించాలనే సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారని, అందులో కొన్ని కాలేజీలు నిర్మాణం పూర్తయి తరగతులు కూడా ప్రారంభమయ్యాయని జక్కంపూడి రాజా ఈ సందర్భంగా గుర్తు చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ కాలేజీలను ప్రైవేటీకరించడానికి పూనుకుందని, ఇది ముమ్మాటికి ప్రజా ద్రోహం అని ఆందోళన వ్యక్తం చేశారు రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తక్షణం కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం విరమించుకోవాలని, లేదంటే తీవ్ర స్థాయిలో ప్రజా ఉద్యమాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఇప్పుడు పేదలకు వైద్య విద్యను దూరం చేసే విధంగా ద్రోహం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను గత 50 సంవత్సరాల చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసి వైద్య విద్యను పేదలకు అందించే విధంగా ఏర్పాట్లు చేస్తే, కూటమి ప్రభుత్వం వైద్య విద్యను వ్యాపారంగా మారుస్తోందని ఆరోపించారు.

కూటమి ప్రభుత్వం చెప్పేదొకటి చేసేది ఒకటిగా వ్యవహరిస్తూ ప్రజలకు అన్యాయం చేస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి విజయలక్ష్మి అన్నారు. జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను అడ్డుకుంటామన్నారు. చందన నాగేశ్వర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి వచ్చినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం వల్ల ప్రజలకు అడుగడుగునా అన్యాయమే జరుగుతోందని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ కార్యకర్తలు, నాయకులు, కోర్ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన

# పాత్ర అత్యంత కీలకం

### - ఎంపీ హరీష్ బాలయోగి






**అమలాపురం (మనసులో మాట) నవంబరు 12:** స్వాతంత్ర్యం తర్వాత భార తదేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన కీలక పాత్రకు గౌరవంగా ఆయన పుట్టిన రోజున జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకో వడం ఆనవాయితీగా వస్తుందని స్థానిక పార్లమెం ట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ బాల యోగి అన్నారు. బుధవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయం తిని పురస్కరించుకుని రన్ ఫర్ యూనిటీ ర్యాలీని ఎస్ కే బి ఆర్ కళాశాల నుండి గడి యారపు స్తంభం వరకు ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్థిని విద్యా ర్థులతో నిర్వహించారు. ఈ సం దర్భంగా పార్లమెంట్ సభ్య లు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం దేశవ్యాప్తంగా సంఘ బలాన్ని ప్రదానం చేయడానికీ, ఆయన అందించిన ఐక్యతా పరంపరను యాదృశ్చికంగా స్మరించుకునేం దుకు నిర్వ హించబడుతుంద న్నారు. రన్ ఫర్ యూనిటీ పోటీ సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి రాష్ట్రీయ ఏకతా దివాస్ గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింద న్నారు. దేశఐక్యత, సమైక్యత కోసం ప్రజలకు శాంతి సందేశం ఇవ్వడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్య మన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబరు 31న "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వ హించబడుతుందన్నారు. కొన్ని సార్లు ప్రత్యేక కారణాల వల్ల తేదీ మారవచ్చునన్నారు. దేశ ఐక్యతా అఖండత పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రసంగిస్తూ సర్దార్ వల్లభాయి పటేల్ భారతదేశాన్ని 500కి పైగా దేశిక సంస్థానాల సమ్మేళనంతో ఐక్య భారతంగా నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఆయన సేవను స్మరించుకుంటూ రన్ ఫర్ యూనిటీ ద్వారా మనందరం ఐక్య తకు, సమైక్యతకు అంకితమవు దామనే సందేశాన్ని ఇచ్చా రన్నారు. జిల్లాకేంద్ర మైన అమలాపురంలో పోలీస్ ఇతర ప్రభుత్వ విభాగాల ఆధ్వర్యంలో యూనిటీ ఫర్ రన్, జ్ఞాపికా ర్యాలీ, నిర్వహించడం జరి గిందన్నారు. సర్దార్ వల్ల భాయి పటేల్ ఐక్యతా గొప్పతనాన్ని, దేశ సమైక్య తకు తీసుకున్న ప్రతిజ్ఞను రన్ ఫర్ యూనిటీ ద్వారా ప్రతిధ్వనించాల న్నారు. అక్టోబరు 31న భారత దేశంలో జాతీయ ఐక్యతా దినోత్సవం రాష్ట్రీయ ఏక్తాదివస్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్ నాయకులు సిహెచ్ గణేష్, మోకా సుబ్బారావు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించే వైద్యులు, సిబ్బంది ని సస్పెండ్ చేస్తా



**నూజివీడు/ ఏలూరు, నవంబర్, 12 (మనసులో మాట)..** నిరుపేదల వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించే వైద్యులు, వైద్య సిబ్బందిని సస్పెండ్ చేస్తానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ప్రతీ వార్డు, ప్రతీ వైద్య విభాగం ను పరిశీలించి, రోగులను ఆసుపత్రిలో సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఓ. పి.విభాగంలో రోగులకు సక్రమంగా వైద్య సేవలందించక పోవడం, ఆసుపత్రిలో అపారిశుద్ధ్యం, సిసి కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడం, రోగుల రద్దీని నియంత్రించకపోవడం, ఎన్టీఆర్ వైద్య సేవ సిబ్బంది నిర్లక్ష్యం వంటి వాటిని పరిశీలించి ఆసుపత్రిలో సేవలు పర్యవేక్షించే వైద్యాధికారులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న ప్రభుత్వ ఆశయాల మేరకు వైద్య సిబ్బంది పనిచేయాలని, సుదూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు స్వాంతన చేకూరే విధంగా వైద్యులు చికిత్స అందించాలని, రోగులు ఎక్కువ సమయం వేచిఉండకుండా త్వరితగతిన చికిత్స అందించాలన్నారు. రోగులపట్ల సేవలోపం, విధుల పట్ల నిర్లప్తత ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. తాను ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా వైద్య సిబ్బంది సేవాలోపం గుర్తిస్తే వెంటనే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటానన్నారు. ప్రసూతి, లేబర్ వార్డులలో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో గడువు తీరిన మందులను, బయో మెడికల్ వేస్ట్ ను నిర్దేశించిన ప్రమాణాలతో నిర్మూలించాలన్నారు. ఆసుపత్రిలోని, పరిసరాలలో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రత లేకపోవడం, ఓ. పి . నమోదు, ఎక్స్ రే, స్కానింగ్ విభాగాల వద్ద సరైన నియంత్రణ లేకపోవడం, వార్డులలో పరిశుభ్రత లేకపోవడం, వాహనాల పార్కింగ్ సక్రమంగా నిర్వహించకపోవడం, తదితర అంశాలపై ఆసుపత్రి నిర్వహణలో సరైన పర్యవేక్షణ లేకపోవడం,విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రి ఆర్. ఎం . ఓ ల నుండి వివరణలు తీసుకోవాలని కలెక్టర్ డిసిహెచ్ ఎస్ ని ఆదేశించారు. స్టోర్స్ లో వైద్య పరికరాలు, బెడ్స్ నిరుపయోగంగా ఉంచడంపై డిసిహెచ్ఎస్ పై కలెక్టర్ ఆగ్రహంరోగులకు అత్యున్నత వైద్య సేవలందించాలని ఆధునిక వైద్య పరికరాలు, ఆధునిక బెడ్స్ ను ఆసుపత్రికి ప్రభుత్వం సమకూరుస్తే వాటిని వినియోగించకుండా స్టోర్స్ లో నిరుపయోగంగా ఉంచడంపై కలెక్టర్ వెట్రిసెల్వి డిసిహెచ్ ఎస్ డా. పాల్ సతీష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ పద్మజ లపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నూజివీడు ఏరియా ఆసుపత్రిని మళ్ళీ తనిఖీ చేస్తానని అప్పటికీ వైద్య సిబ్బంది తమ పనితీరును మెరుగుపరచుకోకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిసిహెచ్ ఎస్ డా పాల్ సతీష్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పద్మజారాణి, ఆర్.ఎం. ఓ డా.శ్రీనివాస్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబెర్ కామేష్, తహసీల్దారు, ప్రభృతులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇళ్లు

- నిడదవోలు నియోజకవర్గంలో 41 వేల మందికి ఇళ్లు మంజూరయ్యాయని వెల్లడి
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటాగా ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు అందిస్తున్నామని స్పష్టం
- త్వరలోనే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు జారీ.. ప్రస్తుతం అర్హులైన లబ్ధిదారుల ఎంపిక సర్వే జరుగుతుందని పేర్కొన్న మంత్రి దుర్గేష్
- ఒక్క ఇంటి నిర్మాణంపై గత ప్రభుత్వం ఇచ్చిన సొమ్ము కంటే అదనంగా రూ. 74,000 అందిస్తున్నామని వివరణ

**నిడదవోలు (మనసులో మాట)నవంబర్ 12..** ఇల్లు లేకుండా ఏ పేదవారు ఉండకూడదు అన్న సదుద్దేశంతో, ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలన్న ధ్యేయంతో సంతృప్త స్థాయిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం 2.0 క్రింద నిడదవోలు నియోజకవర్గంలో 41, 000 ఇళ్లు మంజూరు చేసినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం నిడదవోలు నియోజకవర్గం రోటరీ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన గృహప్రవేశ, భూమి పూజ, గృహ నిర్మాణం మంజూరు పత్రాల పంపిణీ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ మేరకు సొంత స్థలాలు ఉండి ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చిన 116 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు ప్రదానం చేశారు. గత ప్రభుత్వం ఒక్క ఇంటి నిర్మాణానికి 1.80 లక్షలు మంజూరు చేస్తే అవి పేద ప్రజల ఇంటి నిర్మాణానికి సరిపోవని గుర్తించి కూటమి ప్రభుత్వం 74 వేల రూపాయలు పెంచి 2.50 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి సబ్సిడీ రూపంలో అందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం నిర్ణయంతో నిడదవోలు నియోజకవర్గంలో 626 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మించుకునే ప్రతి పేదవాడికి కేం ఈ సందర్భంగా ఇళ్ల నిర్మించుకునే ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణానికి రూ. 2.50 లక్షలు అందిస్తున్నామని, అందులో కేంద్ర వాటా 1.50 లక్షలు కాగా, రాష్ట్ర వాటా ఒక లక్ష రూపాయలని తెలిపారు. పునాది స్థాయిలో, రూఫ్ లెవెల్, రూఫ్ కాస్టింగ్ స్థాయిల్లో ఇలా ఒక్కో దశలో 60,000 చొప్పున అందిస్తామని ఇల్లు పూర్తయిన వెంటనే 70000 అందిస్తామని, మొత్తంగా రూ. 2.50 లక్షలు పేదవారి ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ప్రస్తుతం నిడదవోలు నియోజకవర్గం రూరల్ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక సర్వే జరుగుతోందని, త్వరలోనే వారికి కూడా ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు జారీ చేసి ఇళ్లు నిర్మించుకునేందుకు డబ్బులు మంజూరు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఇళ్ల నిర్మాణం చేయాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం 2.0 ను సీఎం చంద్రబాబు నాయుడు శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రారంభించారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని వెల్లడించారు.

గత ప్రభుత్వాధినేత ప్రజలందరికీ సెంట్ స్థలం ఇస్తానని చెప్పిన మాటలను గుర్తుచేస్తూ.. సెంటు స్థలం ఎందుకు సరిపోదని కూటమి ప్రభుత్వం భావించి అర్బన్ ప్రాంతాల్లో నివసించే వారికి రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి మూడు సెంట్ల స్థలం అందజేశామన్నారు. తద్వారా అర్హులైన పేద ప్రజలు విశాలమైన గృహ నిర్మాణాన్ని పొందే అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ నిడదవోలు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ హామీల అమలు తీరును, లబ్ధిదారులకు అందుతున్న లబ్ధిని మంత్రి దుర్గేష్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భూపతి ఆదినారాయణ, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఏఎంసీ వైస్ చైర్మన్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ సౌజన్య, కూటమి నాయకులు, గృహలబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### పేదల సొంతింటి కల సాకారం దిశగా

## కూటమి ప్రభుత్వం

- ప్రతి పేదవాడికి గూడు అందించాలన్న ఎన్టీఆర్ ఆశయ సాధనలో సీఎం చంద్రబాబు
- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు




**కొవ్వూరు (మనసులో మాట), నవంబరు 12:** పేదల సొంతింటి కల సాకారం అయ్యేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక 1వ వార్డు శ్రీరామ కాలనీలో గృహ లబ్ధిదారురాలు యాదగిరి నూకరత్నం ఇంటి గృహ ప్రవేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటి తాళాలు అందజేశారు. అనంతరం గృహలబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం పేదల గృహప్రవేశాలు జరగడం చారిత్రాత్మక ఘట్టం. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) పథకం కింద మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమం ద్వారా ప్రతి అర్హత కలిగిన పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎన్టీఆర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ, ప్రతి పేద వాడికి 'కూడు-గూడు-గుడ్డ' అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పథకాలను రూపకల్పన చేశారు" అన్నారు. కొవ్వూరు పట్టణ అర్బన్ పరిధిలో 2,826 ఇళ్ల నిర్మాణానికి రూ.40.21 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించి, కేవలం 16 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు తాళాలు అందజేయడం చారిత్రాత్మక విజయమని చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇళ్ల నిర్మాణం ఆగకుండా ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ బావన రత్నకుమారి, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ సూరపనేని చిన్ని, సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ డీఈఈ కేవీఎస్ చక్రవర్తి, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## తోట నరసింహం ఆధ్వర్యంలో
# నిరసన ర్యాలీ



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 12..** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జగ్గంపేటలో వైసీపీ నాయకులు శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్, మాజీమంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యుడు, తోట నరసింహం , రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్, తోట శ్రీ రాంజీ పాల్గొన్నారు. జగ్గంపేట శివారు కోనేరు వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేద విద్యార్థి, విద్యార్థినులు ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో చదువుకోవాలనే ఉద్దేశంతో ఎకరం భూమి 60 లక్షలు నుండి 70 లక్షల వరకు కొనుగోలు చేస్తే నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ స్థలాన్ని 100రూపాయలకు ధారదత్తం చేసే దిశగా,వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉన్నాయని అన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 17 మెడికల్ కాలేజీలను తీసుకురావడం జరిగిందని , 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రంలో ఒకేసారి తీసుకొచ్చిన ఏకైక నాయకుడు వైయస్ జగన్ అని కొనియాడారు. వాటిలోఏడుకాలేజీలు ఇప్పటికేనిర్మాణాలు పూర్తయ్యాయని , వాటిలో తరగతులు కూడా నిర్వహిన్నారు ,వీటితోపాటు మరో 10 కాలేజీలో ఇప్పటికే నిర్మాణ దశ పూర్తయింది అన్నారు. పేద విద్యార్థులకు విద్య అందాలని వైద్యులుగా వారు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కొన్నివేల కోట్లతో ప్రభుత్వ హాస్పిటల్స్ తో పాటు కళాశాలలు కూడా నిర్మించడం జరిగిందన్నారు. వాటిని కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేయడం చాలా దారుణమని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీరాంజీ , గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు,జగ్గంపేట మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, జిల్లా జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామకుర్తి మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి కరుటూరి శ్రీనివాస్, పబ్లిసిటీ విభాగం రామకుర్తి జగాలు, జగ్గంపేట టౌన్ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్, జిల్లా కార్యదర్శి వరుపుల సూరిబాబు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు కరుటూరి వీర్రాజు, శ్రామిక విభాగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి, గొల్లలగుంట గ్రామ సర్పంచ్ తిరుమల రాజు కృష్ణంరాజు, మన్యం వారి పాలెం గ్రామ సర్పంచ్ పోట్రు వీర్రాజు ,భూమాడ గణపతిరావు, మండల ప్రధాన కార్యదర్శిలు సప్ప రఘు, నక్కరాజు వీరబాబు, పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిలో కీలక పాత్రదారుడు
# రమేష్ రాజు
### వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి




**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 12..** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు చిరస్మరణీయుడు. కొత్తపేటలో మాజీ అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన రమేష్ రాజు సంతాపసభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని. ముఖ్య నాయకులతో కలిసి రమేష్ రాజు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రమేష్ రాజు మరణం,మా కుటుంబానికి,మన పార్టీ కూడా తీరని లోటనీ వాడపల్లి దేవస్థానం యొక్క బాధ్యతలు రెండుసార్లు అప్పగించిన ఒక్క మచ్చ కూడా లేకుండా పనిచేసి పార్టీకి మంచి పేరు తీసుకొచ్చిన వ్యక్తి, ఈరోజు జరుగుతున్నటువంటి వాడపల్లిలో అన్నదాన మండపం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రమేష్ రాజు చైర్మన్గా ఉండగా శంకుస్థాపన జరిగింది. అనంతరం అకాల మరణానికి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, మండల బూత్ మేనేజర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

### - కమిషనర్ రాహుల్ మీనా - పేదల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 12:** పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు వెళు న్నాయని రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 3 లక్షల గృహ ప్రవేశాల కార్యక్రమంలో భాగంగా, నగరంలోని 46వ వార్డులో నిర్వహించిన సామూహిక గృహప్రవేశ కార్యక్రమం లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణతో కలిసి పాల్గొన్నారు. సభాధ్యక్ష కుడిగా రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో భాగంగా రాజమహేంద్రవరం నగరంలో రూ.2.5 లక్షల యూనిట్ విలువతో 465 గృహాలను కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. గత 17 నెలల్లో రూ.14.95 కోట్ల వ్యయంతో 3,097 ఇళ్లను నిర్మించి పేదలకు అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చట్టబద్ధత లేకుండా ఇళ్లను నిర్మించి పేదలను మోసం చేసిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, అర్బన్ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలంతో ఇళ్లను కేటాయించే కార్యక్రమాన్ని ప్రారంభించ బోతోందని చెప్పారు. లబ్ధిదారులకు ఉచిత ఇసుక పథకం కింద ఒక్కో ఇంటికి 20 టన్నుల ఇసుకను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అదనంగా గృహ నిర్మాణ సాయాన్ని పెంచి ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పీవీజీటీ వర్గాలకు రూ.1 లక్ష అదనంగా ఇవ్వడం జరుగుతోందని వివరించారు. తద్వారా నగరంలోని 3,097 లబ్ధిదారుల్లో 747 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల వారికి అదనంగా లాభం చేకూరిందన్నారు. "కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలతో ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరుస్తోందని" ఎమ్మెల్యే వాసు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నేడు సామూహిక గృహ ప్రవేశాలను నిర్వహించడం ఆనందకర విషయం అన్నారు. జిల్లాలో గత 18 నెలల్లో రూ.36 కోట్ల వ్యయంతో 8,700 ఇళ్లు నిర్మించగా, నగర పరిధిలో రూ.15 కోట్లతో 3,097 ఇళ్లు పూర్తిచేయడం జరిగింది. ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో ప్రతి దశలో నిధులు సమయానికి జమ చేస్తోంది. సొంత స్థలం ఉన్న పేదలు ఎవరైనా సచివాలయా లను సంప్రదిస్తే, అర్హతకు అనుగుణంగా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని" వివరించారు. రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ మాట్లాడుతూ "గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు కేటాయించి, నిర్మాణం పూర్తి చేయకుండా మొక్కుబడిగా వదిలి పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 17 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తిచేసి పేదలకు తాళాలు అందించడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం" అని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదవారి సొంత ఇంటి కలను సాకారం

### - కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కలెక్టర్ కీర్తి చేకూరి
### - కొత్తపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
### - గోకవరం మండలంలో పీఎం అవాస్ యోజన - 2.0 గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించారు



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 12 :** గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులు, గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

**ప్రభుత్వం కలను నిజం చేస్తోంది : ఎంపీ తంగెళ్ల**

కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ పేదవారి స్వంత ఇంటి కల సాకారం అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. పీఎం అవాస్ యోజన 2.0 ద్వారా ఇంకా పూర్తికాని ఇళ్ల నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత అందిస్తున్నాయి అని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో జల జీవన్ మిషన్ కింద కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తెచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో కేంద్ర గ్రాంట్ చేసిన 21 వేల కోట్ల రూపాయలలో 16-18 వేల కోట్ల రూపాయల నిధులు వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు.

**జిల్లాలో 8,773 లబ్ధిదారులకు గృహప్రవేశాలు : కలెక్టర్ కీర్తి చేకూరి**

తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 8,773 మంది లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని బుధవారం గృహప్రవేశాలు చేసుకున్నారనీ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

ప్రధాన మంత్రి అవాస్ యోజన- అర్బన్ కింద రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు మున్సిపాలిటీల పరిధిలో 800 ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు. యూనిట్‌కి రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నందున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఇళ్లు లేని పేద వారినీ గుర్తించి, అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త ఇళ్లు మంజూరు చేయాలనే దిశగా జిల్లా వ్యాప్తంగా సర్వే చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన ఉన్న వారు పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

**పేదవారి ఇళ్ల కల సాకారం అవుతోంది - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పేదవారికి సొంత ఇల్లు కల్పించడం కూటమి ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో సామాజిక న్యాయం, అభివృద్ధి రెండింటికీ ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించడం ప్రభుత్వం సంకల్పబలానికి నిదర్శనం అని తెలిపారు. గోకవరం మండలంలో మొత్తం 168 ఇళ్ల గృహప్రవేశాలు, అందులో 43 పిఎం ఏవై, బిఎల్సి 125 గ్రామీణ పథకాల కింద పూర్తిచేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదల సంక్షేమం కోసం పని చేయాలి. నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుందని స్పష్టం చేశారు. అన్న నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు

**లబ్ధిదారుల ఆనందం**

గోకవరం మండలం కామరాజుపేటకు చెందిన మురమళ్ళ కుమారి, శ్రీను దంపతులు మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా అద్దె ఇంట్లో ఉన్నాం. ఇప్పుడు ప్రధాన మంత్రి అవాస్ యోజన సహాయంతో మా స్వంత ఇంటిని కట్టుకున్నాం. బుధవారం గృహప్రవేశం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, అధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**అభివృద్ధి పనులు - పాఠశాలలు, నీటి సదుపాయాలు, ల్యాబ్‌లు**

పీఎం శ్రీ పథకం కింద సర్వ శిక్షా అభియాన్ నిధులతో రూ.76.26 లక్షల అంచనా వ్యయంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కామరాజుపేట పాఠశాలలో పలు మౌలిక సదుపాయాల పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో కెమిస్ట్రీ ల్యాబ్ ( రూ 23.10 లక్షలు), కంప్యూటర్ ల్యాబ్ ( రూ 18.50 లక్షలు), ఫిజిక్స్ ల్యాబ్ ( రూ 23.10 లక్షలు), ప్లే ఫీల్డ్ (రూ 5.00 లక్షలు), ఫర్నిచర్ (రూ 1.00 లక్ష), సోలార్ ప్యానెల్స్ (రూ 5.00 లక్షలు), ఫైర్ ఎక్స్టింగిషర్స్ (రూ 0.50 లక్షలు) ఉన్నాయి. అదేవిధంగా జల జీవన్ మిషన్ కింద 60 వేల లీటర్ల సామర్థ్యంతో 45 లక్షల రూపాయల వ్యయంతో పైప్ లైన్ వ్యవస్థ (1 కి.మీ. పొడవుతో) పనులు ప్రారంభించారు.

**కొత్తపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

గోకవరం మండలం .. కొత్తపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రం .. ప్యాక్ సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. జగ్గంపేట నియోజకవర్గంలోని గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులు, గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ బుజ్జి, ఎస్ ఎస్ ఏ పిడి ఎస్ సుభాషిణి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవ రావు, డి సి వో ఎమ్ వి వెంకట రమణ, సర్పంచ్ అడపా వెంకటరాజు, ఏం పి టి సీ అడపా సుహాసిని, ఏం ఏ ఎమ్ సి భరత్ కుమార్, సొసైటీ ప్రెసిడెంట్ పీర్ల వెంకటేశ్వర, ఎంపీ డి వో ఎమ్. గోవింద్, తహసిల్దార్ రామకృష్ణ, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగం

### పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడంలో తెదేపా ముందుంటుంది. కొత్తపేట ఎమ్మెల్యే బండారు




**కొత్తపేట (మనసులో మాట )నవంబర్ 12..** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో కొత్తపేట బండారు బులి సత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో మండల, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచనల ప్రకారం జరిగిన ఈ కార్యక్రమంలో, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ, బూత్ కమిటీల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ గుర్తింపు ఇస్తుంది. కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం, సైనికులు." అని పేర్కొన్నారు. పదవులు పొందిన వారు అలంకారప్రాయంగా కాకుండా, ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, కూటమి సూచించిన అభ్యర్థుల విజయం కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేసే దిశగా ముందుకు నడవాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్, నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# నిరుపేద వర్గాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### 20 మందికి 20,56,000 చెక్కులు పంపిణీ చేసిన జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్

**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 12..** కూటమి అధికారంలోకి వచ్చాక అర్హులైన వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని, దీనితో నిరుపేద, మధ్యతరగతి వర్గాలకు అండ లభిస్తుందని జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ వ్యాఖ్యానించారు.బుధవారం స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట మండలం 5, కిర్లంపూడి 4, గోకవరం7, గండేపల్లి మండలం 4 మొత్తం 20 చెక్కులు 20 లక్షల 56 వేల రూపాయలు చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ లభించని రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో తోడ్పాటు అందిస్తుందన్నారు అని నవీన్ అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎక్కువ మొత్తంలో జగ్గంపేట నియోజకవర్గానికి తీసుకురావడానికి ఆయన చాలా కష్టపడుతున్నారని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్హులందరికీ పారదర్శకంగా చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, బస్వా వీరబాబు, అడబాల భాస్కరరావు, దేవరపల్లి మూర్తి, చదరం చంటిబాబు, బుర్రి సత్తిబాబు, దిడ్డి శ్రీను, పీల మహేష్, బస్వా చిన్నబాబు, రాయి సాయి , తూము కుమార్, కుర్ల చిన్నబాబు, వెలమాటి కాశి, సూరిశెట్టి వెంకట శివ, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిక చేసిన పాఠశాలల్లో
# అంగన్ వాడీ కేంద్రాలు అనుసంధానం
### - డీఐ దిలీప్ కుమార్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 12:** జాతీయ విద్యా విధానం 2020 కి అనుగుణంగా విద్యార్థుల్లో పునాది అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ బీ దిలీప్ కుమార్ తెలిపారు. స్థానిక కోటగుమ్మం వద్ద గల డీఐ కార్యాలయంలో అంగన్‌వాడీ సీడీపీఓ, సూపర్వైజర్ లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలలతో అంగన్వాడీ కేంద్రాలను అనుసంధానిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వఆలోచనలకు అనుగుణంగా ఈ సమీక్షను ఏర్పాటు చేసినట్లు డీఐ తెలిపారు. అర్బన్ పరిధిలో 165 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 37 చోట్ల పాఠశాలలకు అనుసంధానం చేసేందుకు అనుకూలంగా ఉన్నట్లు గుర్తించినట్లు డీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ అధికారి యు పద్మ, అంగన్‌వాడీ సూపర్వైజర్లు బీ వరలక్ష్మి, ఆర్ బేబీ రాణి, వీ నాగమణి, కే మహాలక్ష్మి, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

## సిపిఐ (యమ్‌యల్) లిబరేషన్ 9వ రాష్ట్ర మహాసభలను
# జయప్రదం చేయండి
### సిపిఐ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బుగత బంగారావు పిలుపు




**ఏలేశ్వరం (మనసులో మాట) నవంబర్ 12...** సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారావు అధ్యక్షతన ఏలేశ్వరం లో బుధవారం నిర్వహించారు .ఈ సమావేశనికి ముఖ్య అతిధిగా పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు వి.శంకర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బుగత బంగారు రాజు మాట్లాడుతూ 2025 డిసెంబర్ 6,7 తేదీలలో కడప లో జరుగు పార్టీ రాష్ట్ర 9వ మహాసభల ఏర్పాట్లు తెలిపారు. ఈ సమావేశం లో రాజకీయ తీర్మానాల రూప కల్పన పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు ప్రజా పోరాటాల దిశ తదితర అంశాల పై విస్తృత స్థాయి చర్చ జరుగు తుందన్నారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న వి. శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు పార్టీ జీవనంలో అత్యంత ప్రాధాన్యమైన ఘట్టమని ఈ మహాసభల ద్వారా పార్టీ గత కాలపు పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించు కోవాలన్నారు. పార్టీ ప్రతి స్థాయిలో జిల్లా మండల గ్రామ విద్యార్థి యువజన మహిళా కార్మిక రైతు సంఘాలలో మహాసభలకు సన్నాహాలు చురుకుగా జరగాలని ఆయన సూచించారు.

రాష్ట్రంలో ప్రజల జీవన స్థాయి పై తీవ్ర ప్రభావం చూపుతున్న నిరుద్యోగం వ్యవసాయ సంక్షోభం విద్య ఆరోగ్య రంగాల పతనం ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ వంటి అంశాలపై పార్టీ విస్తృత ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య హక్కుల రక్షణ సామాజిక న్యాయం మహిళల భద్రత వంటి అంశాలను ప్రధాన చర్చాంశాలుగా రాష్ట్ర మహాసభల్లో ముందుకు తేవాలని అన్నారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో వామపక్ష శక్తుల ఐక్యత అత్యవసరమని ప్రజా ఉద్యమాల ద్వారా ప్రత్యామ్నాయ రాజకీయ ధోరణిని బలపరచాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యదర్శులు ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం 2025 డిశంబర్ 6-7 తేదీలలో కడపలో జరుగు పార్టీ 9వ రాష్ట్ర మహాసభలలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు ఆయన పిలుపు నిచ్చారు.



గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిపిఓ తో

# సిఐటియు యూనియన్ చర్చలు

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 12..** గ్రామపంచాయతీ కార్మికులందరికీ పి ఎఫ్ ఈ ఎస్ ఐ లు తక్షణం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రతినిధి వర్గం అజయ్ కుమార్, టి రాజాల నాయకత్వంలో జిల్లా పంచాయతీ అధికారి (డి పి ఓ) రవికుమార్ తో వినతి పత్రం పై బుధవారం చర్చలు జరిగాయి. పంచాయతీ యూనియన్ కార్యదర్శి సి హెచ్ అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కాకినాడ రూరల్ మండలంలో ఉన్న ఎక్కువ గ్రామపంచాయతీల్లో కార్మికులకు సంక్షేమ పథకాలైన పి ఎఫ్ ఈ ఎస్ ఐ లు అమలుకావడం లేదని ఆయన తెలియజేశారు. పారిశుద్ధ్య విభాగంలో చాలీచాలని జీతాలు నెలల తరబడి బకాయి వేతనాలతో కార్మికులు పనిచేస్తున్నారు. కనీసం పి ఎఫ్ ఈ ఎస్ ఐ లాంటి సంక్షేమ పథకాలను అమలు చేయమని అధికారులను సంవత్సరాల తరబడి కోరుతున్నా అమలుకు నోచుకోవడం లేదని వారు గుర్తు చేశారు. జీవో నంబర్ 132 ప్రకారం దహన సంస్కారాల ఖర్చులకు బాధిత కుటుంబానికి ఇవ్వాల్సిన 15 వేల రూపాయలు ఇవ్వడం లేదని వారు తెలియజేశారు. ప్రభుత్వ సెలవులు, మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లు 21 వేల రూపాయల జీతం పెంచి ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేసింది. జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ సమస్యలను సానుకూలంగా విన్నారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చినట్లు అజయ్ కుమార్ తెలియజేసారు. న్యాయ సమ్మతమైన ఈసమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్ పోరాటానికి కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు పెంకే వీరభద్రరావు వాసంశెట్టి చంద్రరావు (సి ఐ టి యు) పెంకె నాగేంద్ర గొర్ల శ్రీను సూరిబాబు మోర్త అప్పారావు రమేష్ కాదా నూకరాజు యూనియన్ నాయకులు చర్చల్లో పాల్గొన్నారు.

రమణయ్యపేట నగర పాలక ప్రాథమిక పాఠశాల

# పని తీరు భేష్

మండల విద్యా శాఖాధికారి టీ.జి సుబ్బారావు



**కాకినాడ (మనసులో మాట )నవంబర్ 12..** కాకినాడ మొదట డివిజన్ రమణయ్యపేట స్థానిక నగరపాలక ప్రాథమిక పాఠశాలను బుధవారం ఉదయం 9 :05 గంటలకు మండల విద్యాశాఖ అధికారి టి. జి. సుబ్బారావు ఆకస్మికంగా సందర్శించారు. ఆయన ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పే అంశాలన్నీ నేర్చుకుంటూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవు తూ అడిగిన ప్రశ్నలకు వెంటనే జవాబులు చెప్పడంలో ఎటువంటి భయాన్ని ప్రదర్శించకుండా ఉండాలని విద్యార్థులకు సూచించారు.గత దశాబ్ద కాలం నుంచి కూడా ఈ పాఠశాలకు ఎంతో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అభివృద్ధిలో ముందుకు సాగుతున్న ప్రధానోపాధ్యాయులు సి. హెచ్. సుబ్బారావు సిబ్బంది సేవలను ఆయన ప్రశంసించారు. ఉపాధ్యాయులతో అభివృద్ధి సమీక్షలో భాగంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను మరింత మెరుగుపరిచి వారికి గల వెనుకబాటుతనాన్ని గుర్తించి తగువిధంగా బోధన చేయాలని సూచించారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును 6పరిశీలించారు. అనంతరం సాయంత్రం 2:20 గంటలకు కు కాంప్లెక్స్ హెచ్ ఎం ఎం. సత్యలక్ష్మి పాఠశాలను సందర్శించారు. తరగతి వారీగా పర్యవేక్షించి పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను విద్యార్థులు ప్రగతిని ఆమె ప్రసంసించారు.

# చంద్రబాబు సర్కార్‌పై ప్రజా ఉద్యమ ర్యాలీ

రామచంద్రపురంలో కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ భారీ ర్యాలీ

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలి - కో ఆర్డినేటర్ సూర్యప్రకాశ్



**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 12..** చంద్రబాబు సర్కార్ తక్షణం వైద్య కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలని, లేదంటే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పిల్లి సూర్యప్రకాశ్ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా బుధవారం రామచంద్రపురంలో ప్రజా ఉద్యమ ర్యాలీ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. భారీ స్థాయిలో వైసీపీ శ్రేణులు, పార్టీ అభిమానులు చేరుకుని పెద్ద ఎత్తున నిరసనను తెలియజేశారు. తొలుత సూర్యప్రకాశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రదాన ర హదారిలో ర్యాలీ నిర్వహించారు. రామకృష్ణ సెంటర్ మార్కెట్ సెంటర్ బ్యాంకు సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వర కు భారీ ఎత్తున తరలివచ్చిన అభిమానులు, నాయకులతో నిరసన ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఆర్డీవో డి అఖిలకు మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించాలనే సంకల్పంతో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టారని, అందులో కొన్ని కాలేజీలు నిర్మాణం పూర్తయి తరగతులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ కాలేజీలను ప్రైవేటీకరణకు తెరతీసిందన్నారు. తన వారికి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కట్టబెట్టేందుకు పీపీపీ విధానం పేరుతో ప్రవేటీకరణ చేసేందుకు సిద్దమయ్యిందన్నారు. ఇది ముమ్మాటికి ప్రజా ద్రోహమని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించడం విరమించుకోవాలని, లేదంటే తీవ్ర స్థాయిలో ప్రజా ఉద్యమాన్ని చవిచూడాల్సి వస్తుందన్నారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఇప్పుడు పేదలకు వైద్య విద్యను దూరం చేసే విధంగా చంద్రబాబు ప్రభుత్వం ద్రోహం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను గత 50 సంవత్సరాల చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా జగన్‌మోహన్ రెడ్డి ఏర్పాటు చేసి వైద్య విద్యను పేదలకు అందించే విధంగా చేస్తే, చంద్రబాబు ప్రభుత్వం వైద్య విద్యను వ్యాపారంగా మారుస్తోందని ఆరోపించారు. చంద్రబాబు సర్కార్ చెప్పేదొకటి చేసేది ఒకటిగా వ్యవహరిస్తూ ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను అడ్డుకుంటామన్నారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళీకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, ఎంపీపీలు అంబటి భవానీ, మాతా భారతీ, పంపన నాగమణి, జడ్పిటీసీ సభ్యుడు వనుం వెంకట సుబ్బారావు, పార్టీ కన్వీనర్‌లు గాదంశెట్టి శ్రీధర్, పోలినాటి వరప్రసాద్, పెట్టా శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, మహిళా విభాగం నియోజకవర్గ అద్యక్షురాలు యల్లమిల్లి సతీష్‌కుమారి, కౌన్సిలర్‌లు వాద్రేవు సాయిప్రసాద్, పెంటపాటి శ్రీనివాసరావు, పోతంశెట్టి గోపాలకృష్ణ, కేతా శ్రీను, పార్టీ నేతలు సత్తిశంకర్‌రెడ్డి, మండలాలకు చెందిన పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కన్వీనర్‌లు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే

# ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

త్వరలో మూడు లక్షల గృహప్రవేశ మహోత్సవాలకు శ్రీకారం - ఎంపీ ఉదయ్ శ్రీనివాస్





**గొల్లప్రోలు (మనసులో మాట), నవంబరు 12:** ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గొల్లప్రోలు మండల పరిధి దుర్గాడ గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం మూడు లక్షల గృహ ప్రవేశ మహోత్సవంలో భాగంగా నిర్మించిన రెండు గృహాలను కాకినాడ పార్లమెంటు సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మరియు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు, మాజీ శాసనసభ్యులు పెండెం దొరబాబు తో కలిసి రెండు గృహాల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ఈ పథకంలో భాగంగా ఇంకా అర్హులైన కుటుంబాలకు గృహాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోంది అని తెలిపారు.అలాగే, భవిష్యత్తులో అర్హులైన ప్రతి కుటుంబానికి గృహాల కేటాయింపు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.
జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ....జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుంది అని, సొంతిటి కలలతో జీవిస్తున్న కుటుంబాల స్వప్నాలు నేడు సాకారమవడం ఎంతో ఆనందదాయకం ఉంది అని పేర్కొన్నారు.
మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు మాట్లాడుతూ...ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, వేగం చాలా అవసరం అని ఈ కార్యక్రమం ఆ దిశగా ఎ ం ు గ ు ల ు పెడుతుందని అని పే ర్కొ న్నా ర ు. అంతేకాకుండా కొత్త ఇళ్లలో గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవతోనే గుర్తింపు

సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం





**కాజులూరు (మనసులో మాట) నవంబరు 12..** సమాజంలో నిర్వహించే సేవలతోనే మనిషికి గుర్తింపు లభిస్తుందని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు , రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు . బుధవారం మండల కేంద్రమైన కాజూలూరు లో జనసేన నాయకులు , ప్రవాస భారతీయుడు , సాఫ్ట్వేర్ ఇంజనీర్ అన్యం శ్రీరామ చంద్రమూర్తి 49వ జన్మదిన వేడుకలు అత్యంత వైభావంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ఎన్ని ఆస్తిపాస్తులు ఉన్నప్పటికీ సమాజ సేవ చేసినప్పుడే ప్రతి వ్యక్తి గుర్తింపు పొందుతాడని అందులో అన్యం శ్రీరామచంద్రమూర్తి మొదటి వరుసలో ఉంటారన్నారు ఆయన తండ్రి గోవిందు గ్రంథాలయ ఉద్యోగం చేస్తూనే పాఠశాలలో చదివే మెరిట్ విద్యార్థులను గుర్తించి అనేక బహుమతులు ,స్కాలర్షిప్లు అందించేవారన్నారు, తండ్రి తరహాలోనే శ్రీరామ్ కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వృద్దులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణి చేసి , విద్యార్థులకు పుస్తకాలు పెన్నూ స్వీట్స్ పంపిణి చేశారు.అనంతరం భారీ గజ మాలలతో అభిమానులు మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో 25కేజీల కేక్ కట్ చేయగా శీలలో కలిగినిడి రమేష్, కుయ్యేరు లో నందికోళ్ల హరీష్, కోలంక లో ఆకుల అంజి , తిప్పరాజుపాలెం లో ఆనాల దుర్గా ప్రసాద్ , చేదువాడ మోహన్ నరేంద్ర కనుమల్ల ఉబ వివేక్ సూరిబాబు అంద్రంగి రేలంగి విజయ్ దుగ్గుదురు రంపాల రాజు ఆధ్వర్యంలో అన్యం శ్రీరామ్ కేక చేశారు .ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు గంధం పల్లంరాజు జనసేన ఉభయగోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ ముత్యాల జయ ,కాజూలూరు జనసేన మండల అధ్యక్షుడు బొండా వెంకన్న ,గంగవరం మండల అధ్యక్షుడు చిర్ర రాజ్ కుమార్, రామచంద్రపురం రూరల్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ , జనసేన జిల్లా కార్యదర్శి దేగల సతీష్ ,మాజీ ఎంపీపీ యాళ్ల క్రిష్ణ రావు , వివిధ గ్రామాల సహకార సంఘాల చైర్మన్స్ యాళ్ల వెంకటరమణ, ముప్పనపల్లి గణేష్, కొండమూరీ సత్యనారాయణ, కాజూలూరు డీసీ లాకాని క్రిష్ణ చైతన్య ,కాదా కోటేశ్వరరావు, చోడిశెట్టి శ్రీనివాస్ , రామచంద్రపురం నియోజకవర్గం కూటమి నాయకులు పాల్గొన్నారు.



మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు నిరసనగా

# వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమం

**కాకినాడ (మనసులో మాట), నవంబరు 12:** ఆంధ్రప్రదేశ్లో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ సెంటర్ నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మరియు జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదలు చేశారు. అనంతరం ఆర్డిఓ మల్లిబాబుకి వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకర పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్) విధానంలో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేట్ రంగానికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించడం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమే అంటూ పేర్కొన్నారు.కాలేజీల నిర్మాణం కోసం ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటైన ఈ విద్యా సంస్థలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయమని, అందులో పేద విద్యార్థులకు నష్టమని నేతలు అభిప్రాయపడ్డారు.ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్న ఈ ఉద్యమం ద్వారా, ప్రభుత్వ నిర్ణయం పునరాలోచించే అవకాశం ఉందని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కాలేజీల నిర్మాణంలో చూపిన పట్టుదల, ప్రజలకు అందుబాటులో వైద్య విద్యను ఉంచాలనే ప్రభుత్వ సంకల్పాన్ని తగిన విధంగా నిలబెట్టాలనే ఉద్దేశంతో ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ విప్పర్తి వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ఉద్యమాన్ని ముందుకు నడిపించారు.మెడికల్ కాలేజీలను ప్రజలకు అందుబాటులో ఉంచే చర్యలకు ప్రజల మద్దతు కూడా ఈ కార్యకమంలో స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో వైసిపి నగరఅధ్యక్షురాలు సుంకర శివప్రసాన్నసాగర్, మాజీ కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి (కుమార్), మాజీ కార్పొరేటర్లు కంప్ర బాబి, రోకల సత్య, సంఘాని నందం , అజ్జు, బాల సూరిబాబు, బొదిరెడ్డి పరశురాం, మాజీ మేయర్ పశువులేటి వెంకటలక్ష్మి, బాలత్రిపుర సుందర గుడి మాజీ చైర్మన్ పెద్ది రత్నాజి, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 12..**కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఏం. అర్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ మాదిగ అధ్యక్షతన ఈనెల 17న జరిగే దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన నిమిత్తం చలో ఢిల్లీ వెళ్ళుటకు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ పసుపులేటి చినబాబు మాదిగ హాజరై ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 17వ తారీఖున ఢిల్లీ బయలుదేరాలని పిలుపునివ్వడం జరిగింది.ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి.కాకాడ నూకరాజు మాదిగ మాట్లాడుతూ.మన భారతదేశంలోనే అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.అర్. గవాయి పై జరిగిన అనుచితమైన దాడికి నిరసనగా ఈ నెల ఒకటవ తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిరసన ప్రదర్శన కార్యక్రమం చేయడం జరిగినది.అదేవిధంగా ఇప్పటివరకు ఢిల్లీ ప్రభుత్వం గవాయి పై జరిగిన దాడికి ఎటువంటి సంఘీభావం లేకుండా కాలయాపన చేస్తున్న నేపథ్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత సామాజిక పరివర్తకులు అభినవ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 17వ తారీఖున ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దక్షిణాది రాష్ట్రాల నుండి ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి అన్ని అనుబంధ సంఘాల నాయకులచే దళితుల ఆత్మగౌరవ భారీ ప్రదర్శన ఉంటుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏం.అర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షుడు అనంతారపు రాజు మాదిగ.ఏం.ఎస్.పి జిల్లా కో- ఇంచార్జ్ మండేటి డేవిడ్ రాజు మాదిగ.ఏం.అర్.పి.ఎస్ జిల్లా కార్యదర్శి. ఆరుగోలు పండు మాదిగ ఏం.ఎస్.పి టౌన్ అధ్యక్షుడు కొత్తపల్లి మోహన్ రావు మాదిగ. గండేపల్లి మండలాధ్యక్షుడు బారింగుల నాగబాబు మాదిగ. కిర్లంపూడి మండలంధ్యక్షుడు మండేటి ముంగర్లు మాదిగ. తదితర ఎంఆర్పిఎస్ ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రేపట్నుంచి బాలల హక్కుల

# వారోత్సవాలు ప్రారంభం

గోడ పత్రిక ఆవిష్కరించిన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ సీహెచ్ లక్ష్మి



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 12..** కాకినాడ జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు నవంబర్, 14 ,2025 అనే పోస్టర్స్ ఇనగ్రేషన్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి గారు మాట్లాడుతూ బాలలకు వారికి ఉన్న ప్రతి హక్కును వారు పొందేలా మనం అందరం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు బాలల హక్కుల దినోత్సవానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్. లక్ష్మి డి సి పి ఓ సి.హెచ్. వెంకట్రావు పి ఓ ఐ సి శ్రీనివాస్ చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్) డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బి.కుమారి తదితరులు పాల్గొన్నారు.



## ఏవో సుధా మాధురి ఆధ్వర్యంలో చిరు ధాన్యాల సాగుపై రైతులకు

# అవగాహన

**కిర్లంపూడి (మనసులోమాట) నవంబరు 12..** చిరుధాన్యాల సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలని రైతు శిక్షణా కేంద్రం ఏడిఏ మాల కొండయ్య అన్నారు. బుధవారం జగపతినగరం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి అధ్యక్షతన చిరుధాన్యాలు,వాటి ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు శిక్షణా కేంద్రం ఏ డి ఏ మాలకొండయ్య,ఏఓ సంజీవ్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాలు వేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. ఏఓ సంజీవ్ మాట్లాడుతూ భూసారం పెరుగుతుందని,చిరు ధాన్యాల ఉత్పత్తులకు ప్రస్తుతం మార్కెట్లో మంచి గిరాకీ ఉందని,కాబట్టి రైతులకు తప్పనిసరిగా పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి నాగం సుధామాధురి మాట్లాడుతూ ప్రస్తుతం వరి కోతలు అవుతున్నందున రైతులందరూ ధాన్యాన్ని బాగా ఆరబెట్టుకోవాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆకుల సురేష్,గ్రామ వ్యవసాయ సహాయకులు రమ్య,మంజుష,మణికంఠ,పలువురు రైతులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు వ్యాపారం తప్ప ప్రజలకు మంచి చేయాలనే

# ఆలోచన లేదు

- కమీషన్లకు కక్కుర్తి పడి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ
- అనపర్తిలో ప్రజా ఉద్యమం గ్రాండ్ సక్సెస్
- కూటమి ప్రభుత్వానికి మొదలైన గుబులు
- తహసీల్దార్ కి వినతిపత్రం అందజేసిన మాజీ - శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి ( మనసులో మాట) నవంబర్ 12:** కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా, మంగళవారం అనపర్తి నియోజకవర్గంలో ప్రజా ఉద్యమం ర్యాలీ జోరుగా సాగింది. అనపర్తి నియోజకవర్గంలో కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల నుండి విస్తృతంగా సంతకాలు సేకరించామని, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తహసీ ల్దార్ కి వినతిపత్రాన్ని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, వైయస్ఆర్‌సీపీ పిలుపుకు విశేషంగా స్పందించారు.

## సాంస్కృతిక పోటీల్లో డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయకేతనం




**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 12..** కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వడిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి సాంస్కృతి పోటీల్లో విజయ కేతనం ఎగరవేశారని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రామకృష్ణ వెల్లడించారు. ఈ మేరకు కళాశాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఆయన అభినందించారు. సెట్ రాజ్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో గ్రూప్ ఫోక్ డాన్స్ మొదటి స్థానం ,గ్రూపు ఫోక్ సింగింగ్ మొదటి స్థానం, చిత్రలేఖనం పోటీల్లో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో కూడా మొదటి స్థానంలో బహుమతిని సాధించాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై. పద్మజ , డాక్టర్ ఎన్వి.రమణ డాక్టర్ ఎన్ .లక్ష్మి ఎస్కే. బేగం , డాక్టర్ కె.శ్రీదేవి బి. రవికుమార్ ,కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. సుజాత ఇతర అధ్యాపక బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిఠాపురంలో ధ్వజమెత్తిన వైసిపి-వైద్య కళాశాలల

# ప్రైవేటీకరణ వ్యతిరేకంగా భారీ నిరసన

### నిరసన కార్యక్రమంలో భారీగా పాల్గొన్న వైసీపీ శ్రేణులు - ప్రజా ఉద్యమం పేరిట భారీ నిరసన ర్యాలీ




**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 12:** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ ఆర్ సి పి చేపట్టిన రాష్ట్ర వ్యాప్త 'ప్రజా ఉద్యమం' లో భాగంగా పిఠాపురంలో బుధవారం భారీ ర్యాలీ జరిగింది. పిఠాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త వంగా గీత విశ్వనాథ్ కాకినాడ పార్లమెంటరీ అబ్జర్వర్ సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని రాజావారి కోట వైసీపీ కార్యాలయం వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ కోటగుమ్మం సెంటర్, కూరగాయల మార్కెట్, చర్చి సెంటర్, వన్ వే రోడ్డు, ఉప్పాడ బస్టాండ్ మీదగా పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (పాడా) కార్యాలయం వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం పాడా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పి వసంత మాధవికి వంగా గీతా విశ్వనాథ్ ఇతర నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. పేద విద్యార్థుల వైద్య విద్యకు మరియు నిరుపేదల వైద్యానికి గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలను ప్రైవేటు పదం చేయొద్దని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కూటమి సర్కార్ ను హెచ్చరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథ్ మీడియాతో మాట్లాడారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు 66 సంవత్సరాలు లీజుకు ఇవ్వడం చాలా దారుణమన్నారు. ప్రైవేటు వారికి ఆరు తరాల విద్యార్థుల భవిష్యత్తును ప్రభుత్వం అమ్మేయడానికి నిర్ణయించుకుందని ఎద్దేవా చేశారు. తమకు కావలసినవారికి తమ బంధువులకు కూటమినేతలంతా కలిపి మెడికల్ కళాశాలలను అమ్ముకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ప్రైవేటు మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించినట్లు తెలిపారు. ప్రజలలో ప్రైవేట్ మెడికల్ కాలేజీ లపై తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గస్థాయి వరకు గల ప్రతి నాయకుడు కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ర్యాలీకి ప్రజల నుండి విశేషమైన స్పందన లభించిందన్నారు. ర్యాలీ మొదలైన దగ్గర నుండి ముగిసేంత వరకు రోడ్డు మీద వెళ్తున్న ప్రజలంతా తమకు మద్దతుగా నిలిచారన్నారు. వైయస్సార్సీపి శ్రేణులు మంచి కార్యక్రమం చేస్తున్నారని ప్రజలు అభినందిస్తు ఈ కార్యక్రమానికి పూర్తిగా మద్దతు తెలుపుతున్నారు. ప్రైవేటు మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ కు వినతిపత్రం అందజేశామన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.



కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటరీ అబ్జర్వర్ సత్యనారాయణ రాజు, వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మండలి సభ్యుడు గండేపల్లి బాబి, వైయస్సార్సీపి స్టేట్ కార్యదర్శి కోప్పన శివనాద్, సహాయ కార్యదర్శి బత్తుల నాగ సాయిరాం, వైయస్సార్సీపీ యువజన విభాగ కార్యదర్శి మాదిరెడ్డి దొరబాబు సంయుక్త కార్యదర్శి వైయస్సార్సీపీ యువజన విభాగ కార్యదర్శి మాదిరెడ్డి దొరబాబు, సంయుక్త కార్యదర్శి ఉలవలభూషణం,రాష్ట్ర మహిళా కార్యదర్శి అల్లవరపు నాగమల్లేశ్వరి , జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినిడి సుజాత, నాయకులు వజ్రపు వీరేష్ బత్తిన రాజశేఖర్ పెద్ద పాటి రాజేష్ కుమార్, పశ్చిమల్ల జ్యోతి అప్పలరాజు, సామరౌతు లలితా దేవి, ముమ్మిడి శ్రీనివాసరావు, తలిశెట్టి వెంకటేశ్వరరావు, కారే శ్రీను, దత్తుడు, గంద్రేటి రాము, మొగిలి అయ్యారావు,అరిగెల రామయ్య దొర,రావుల మాధవరావు, ఆనాల సుదర్శన్, మైనం రాజా, అడపా రఘు, సైతన ప్రసాద్,శెట్టిబత్తుల నాని, లోడ అప్పలరాజు, ఆలపు సుధారాణి, వడ్డీ నాగమణి, కందవల్లి జ్యోతి,రాసంశెట్టి భవాని, పెద్దింటి సూర్యప్రభ, పిఠాపురం మండలం, గొల్లప్రోలు మండలం,కొత్తపల్లి మండలం పిఠాపురం పట్టణం గొల్లప్రోలు పట్టణం నుండి వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు

# చిట్టచివరి లబ్ధిదారునికి అందాలి

### - ఎంపీ హరీష్ బాలయోగి



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 12:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి చిట్ట చివరి లబ్ధిదారుని వరకు లబ్దిని చేకూర్చడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా వసతులను మెరుగు పరిచేందుకు అధికారులు సమన్వయం తో కృషి చేయాలని స్థానిక ఎంపీ, (దిశ) జిల్లా అభి వృద్ధి , సమన్వ య, పర్యవేక్షణ కమిటీ చైర్మన్ హరీష్ మాధుర్ సూచించారు. బుధవారం దిశ కమిటీ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టరేట్ లో దిశ చైర్మన్, ఎంపీ జి హరీష్ మాధుర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా సంయుక్త కలెక్టర్ దిశ కమిటీ మెంబర్ టి నిశాంతి, రాజ్య సభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్, ఎమ్మెల్సీ సూ ర్యనా రాయణరావు, శాసనస భ్యులు వేగుళ్ల జోగేశ్వర రావు, బండారు సత్యానందరావులు పాల్గొని డ్వామా, గృహ నిర్మాణ సంస్థ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, వ్యవ సాయ, ఉద్యాన, విద్యా శాఖ, రహదారులు భవనాలు రైల్వే, హాండ్ లూమ్స్, టెక్స్టైల్స్, వైద్య ఆరోగ్య, నైపుణ్య అభివృద్ధి ఫుడ్ ప్రాసెసింగ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, జల జీవన్ మిషన్, జాతీయ ఆరోగ్య మిషన్, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవల ప్మెంట్ సర్వీసెస్, పీఎం జి ఎస్ వై రోడ్లు , బిఎస్ఎన్ ఎల్ రైల్వే ప్రాజెక్టులు సమగ్ర శిక్ష, సీఎం సూర్య ఘర్ , స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్రాజెక్టుల పురోగతి పై ప్రస్తావించారు. జిల్లాలో వెనుక బడిన శాఖల అధికారులు పనితీరు మెరుగుపరుచు కొని ఆశించిన పురోగతిని సాధించాలని దిశ చైర్మన్ ఎంపీ జి హరీష్ మాదర్ అధికారులను ఆదేశించా రు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని పనులు వేగంగా జరిగేలా చర్య లు తీసుకో వాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి లో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు . ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలు తీరు, సమన్వయం, పర్యవే క్షణకు దిశ కమిటీని ఏర్పా టు చేశామని జిల్లా జాయింట్ కలెక్టర్ సభకు వివరించారు. అనంతరం నిర్దేశించిన ఎజెండాలోని ప్రధానాంశాలపై సమీక్షించారు. జిల్లా దిశ కమిటీ సమావేశం ద్వారా జిల్లా సంక్షేమ అభివృద్ధికి కృషి కృషిచేయాలని దిశ కమిటీ సభ్యుల కు వివిధ శాఖల అధికారులకు సూచించారు. అధ్యక్షులు సభ్యులు సూచించిన అంశాలపై అధికారులు మరింత దృష్టి పెట్టి, మెరుగుపరిచేందుకు అవస రమైన చర్యలు చేపట్టాలని జెసి అధికారులను ఆదేశిం చారు. జిల్లాను అభ్యుదయ పదంలో నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అను గుణంగా ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి ప్రజా ప్రతిని ధులకు కూడా ఆ యొక్క వివరాలను సమర్పించిన యెడల కేంద్ర ఉన్నతాధి కారులతో సంప్ర దింపులు జరిపి నిధులు తీసుకు రావడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి ప్రజలకు చేరాలని , దిశ కమిటీ అధ్యక్షులు సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయం తో పనిచేసి ప్రభుత్వ పథకాలను విజయవంతం చేయాలన్నారు. అధికారుల నివేదికల ఆధారంగా, సమస్యాత్మక అంశాలు గుర్తించి వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. జిల్లా ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలో అసంపూర్తి పనులు చాలా ఉన్నాయన్నారు. నేషనల్ హైవే పనులు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రైల్వే ప్రాజెక్ట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశిం చారు. జిల్లా అన్ని రంగాలలో సుస్థిరాభివృద్ధి చెందే విధంగా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయం తో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కే మాధవి జిల్లా పరిషత్ సీఈవో వివిఎస్ లక్ష్మణ రావు స్థానిక ప్రజాప్రతిని ధులు జిల్లా స్థాయి అధికా రులు పాల్గొన్నారు.

## 14 నుంచి 20 వరకు 58 వ జాతీయ శాఖ గ్రంథాలయ పోటీలు



**పల్నాడు, నవంబర్ 12,(మనసులో మాట):** అమరావతి లో 58వ శాఖ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుంచి 20 వరకు జరుగుతాయని లైబ్రరీయన్ వెంకాయమ్మ తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు డ్రాయింగ్, మ్యూజికల్ చైర్స్, చదవడం రాయడం లాంటి పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. విద్యార్థులు రోజువారి కార్యక్రమాల్లో పాల్గొని శాఖ గ్రంథాలయము అమరావతి వారు చేతుల మీదుగా బహుమతులు పొందాలని కోరారు.



## ఆత్రేయపురంలో ఉచిత వైద్య శిబిరం

**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 12..** ఆత్రేయపురం సంతాన సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మండపంలో కిమ్స్ హాస్పిటల్స్, మెడ్ యునైటెడ్ హాస్పిటల్స్, అడాప్ట్ ఎ విలేజ్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించిరు. వైద్యుల పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కిమ్స్ అధినేత శ్రీ చైతన్య రాజు,యువ నాయకులు బండారు సంజీవ్, వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ముదునూరి రామభద్రాజు , గాదిరాజు ప్రసాదరాజు, సంస్థల ప్రతినిధులు, డాక్టర్స్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లేపల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరం



**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 12..** గండేపల్లి మండలం మల్లేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో మల్లేపల్లి సొసైటీ అధ్యక్షులు దిడ్డి వెంకటరాజు (చిన్న శ్రీను) ఆధ్వర్యంలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు పాల్గొని కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ అంజు కంటి ఆసుపత్రి మరియు ధర్మవరం వారిచే డాక్టర్ తేజ పర్యవేక్షణలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని అన్నారు. మల్లేపల్లి పరిసర గ్రామాల ప్రజలు ఈ వైద్య శిబిరానికి వచ్చి ఉచితముగా కంప్యూటర్ పై కంటి పరీక్షలు చేయించుకుని, అవసరమైన వారికి అతి తక్కువ రుసుముతో కళ్ళజోడు ఇవ్వబడుతుందన్నారు. మరియు ఉచిత కంటి ఆపరేషన్ లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ సింగులూరు వీర్రాజు, గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వర లక్ష్మి గంగరాజు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తెలగరెడ్డి భద్రరావు, కాటేపల్లి భద్రం, ఆత్మ కమిటీ డైరెక్టర్ బలిరెడ్డి గణేష్, వైద్య శిబిరం మేనేజర్ విజయ్, తణుకు దుర్గారావు,దార్లంక నూకరాజు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## చేబ్రోలు ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగావకాశలు

### హైదరాబాద్ సూర్య టెక్ సొల్యూషన్స్‌లో 9మంది ఎంపిక




**గొల్లప్రోలు (మనసులో మాట), నవంబరు 12:** గొల్లప్రోలు మండల పరిధి చేబ్రోలు గ్రామంలోని ఆదర్శ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో బుధవారం జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలులో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించాయి. హైదరాబాద్‌కు చెందిన సూర్య టెక్ సొల్యూషన్స్ కంపెనీ నిర్వహించిన ఎంపిక కార్యక్రమంలో మొత్తం 9 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల టిపిఓ టి. ప్రేమ్ బాస్కో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బుర్రా అనుబాబు, సెక్రటరీ అనురాధ, డైరెక్టర్ అఖిలేష్, ప్రిన్సిపల్ డాక్టర్ వి. శ్రీనివాసరావు, డాక్టర్ వై. వి. ఎన్. రాజశేఖర్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బూర్రా అనుబాబు మాట్లాడుతూ.... భవిష్యత్తులో మరిన్ని కంపెనీలను తీసుకువచ్చి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా తమకు ఇలాంటి అవకాశాలు కల్పించిన కళాశాల యాజమాన్యానికి విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉమా వైద్యనాదేశ్వర స్వామి ఆలయం వద్ద

# అన్నసమారాధన




**కిర్లంపూడి (మనసులో మాట) నవంబరు 12..** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం కిర్లంపూడి గ్రామంలో శ్రీ ఉమా వైద్యనాదేశ్వర స్వామి ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి కిర్లంపూడి, పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంటకోట నాగబాబు, జనసేన మండలం ఉపాధ్యక్షుడు గంధం ప్రభాకర్,ఎల్లపు దొరబాబు,బోండా రమణ, బోండా నందిబాబు, కందా వెంకటరమణ, చిక్కాల కల్కి భగవన్, అడబాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పీపీపీతో రాష్ట్రానికి అదనంగా 220 మెడికల్ సీట్లు

**- పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి - రెండేళ్లలోనే 1750 మెడికల్ సీట్లు లభ్యం**

**- ఫీజులు, రిజర్వేషన్లకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయి - సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 12:** జగన్ ప్రభుత్వ విధానం కన్నా కూటమి ప్రభుత్వ పీపీపీ విధానం వల్ల మన రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 220 మెడికల్ సీట్లు వస్తాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇందులో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 110 సీట్లు పేద, మధ్య తరగతి విద్యార్థులకు అదనంగా పెరుగుతాయని పేర్కొన్నారు. అలాగే రెండేళ్ల లోనే పది మెడికల్ కాలేజీల నిర్మాణాలు, వైద్య సిబ్బంది నియామకాలు పూర్తయి 1750 మెడికల్ సీట్లు మన రాష్ట్ర విద్యార్థులు త్వరగా పొందుతారని, జగన్ చేసినట్టు చేస్తే ఈ 1750 సీట్లు పొందాలంటే 15 ఏళ్లు ఎదురు చూడాలన్నారు. పీపీపీ విధానంలో నిర్మించే ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్య సేవలు పేదలు పొందుతారని, రిజర్వేషన్లు, ఫీజులకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయన్నారు. 1995 - 2004 మధ్య చంద్రబాబు ప్రభుత్వం జిల్లాకొక మెడికల్ కాలేజీ, రెవెన్యూ డివిజన్ కొక ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించారు. అందువల్లనే నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో 18, ప్రైవేట్ రంగంలో 18, మొత్తం 36 మెడికల్ కాలేజీలు మన రాష్ట్రంలో నడుస్తున్నాయని చెప్పారు. దీని వల్ల రాష్ట్రంలో పేద విద్యార్థులు ఎక్కువ మంది డాక్టర్లు కాగలిగారని వివరించారు. రాష్ట్రంలో వైద్యుల కొరత ఎక్కువ కాకుండా ఉండేందుకు దోహదపడిందన్నారు. కేవలం ప్రభుత్వం పైనే ఆధారపడితే వైద్యుల కొరత తీవ్రంగా ఉండేదన్నారు. అలాగే నేడు ప్రతి నలుగురు ఎన్ఆర్ఐలలో ఒకరు తెలుగువారు ఉన్నారంటే అందుకు కారణం ఆనాడు చంద్రబాబు అమలు చేసిన హైబ్రిడ్ విధానమే కారణమని తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాలు పొందిన మన డాక్టర్లు, ఇంజనీర్లు వేల కోట్ల రూపాయలు తమ తల్లిదండ్రులకు, తోబుట్టువులకు పంపిస్తున్నారని తెలిపారు. కొందరు విదేశాల్లో డబ్బు సంపాదించి మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి వేలాది ఉద్యోగాలు కల్పించారు. ఇదంతా చంద్రబాబు హైబ్రిడ్ విధానాలవల్లే సాధ్యమైందని తెలిపారు.



చైనా, వియత్నాం హైబ్రిడ్ విధానాలు అమలుచేసి ఆ దేశాలు సంపన్న దేశాలుగా అభివృద్ధి అయ్యాయని, నార్త్ కొరియా, క్యూబా పిడివాదంతో హైబ్రిడ్ విధానాలు అవలంభించనందున వెనకబడిపోయాయని పేర్కొన్నారు.

**మెడికల్ కాలేజీలపై జగన్ మొసలి కన్నీళ్లు..**

జగన్ విధానం రెంటికీ చెడ్డ రేవడిగా ఉందని, 2014-19 మధ్య చంద్రబాబు పాలనలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 15శాతం కేంద్ర కోటా పోగా మిగిలిన అన్ని మెడికల్ సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటాలోనే ఉండేవని, రూ.10వేల ఫీజు చెల్లిస్తే సరిపోయేదని, ఈ విధానాన్ని జగన్ మారుస్తూ జీఓ 107,108,133 విడుదల చేసి 50శాతం మెడికల్ సీట్లు ప్రైవేటుకు కేటాయించారని, ఫీజులు కూడా భారీగా పెంచారన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరికి రూ.12 లక్షలకు పెంచారని, ఎన్నారై కేటగిరి ఫీజు రూ. 20 లక్షలకు పెంచారని, ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సగం సీట్లు ప్రైవేటుకు కేటాయించింది జగన్ ప్రభుత్వమేనని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొత్తగా చేసింది ఏమీలేదన్నారు. మెడికల్ కాలేజీల సీట్లు ప్రైవేటీకరించిన జగన్ నేడు కార్చేది మొసలి కన్నీరు మాత్రమేనని, జగన్ విధానంలో 50 శాతం సీట్లు ప్రైవేటుకు పోవడమే కాక మరో 15 శాతం సీట్లు కేంద్ర కోటాలో ఇతర రాష్ట్రాలకు పోతాయని ఈ విధంగా రెంటికి చెడ్డ రేవడి చేశారని మండిపడ్డారు. పీపీపీ విధానంలో కేంద్ర కోటాలో 15 శాతం ఇతర రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పనిలేదన్నారు. 10 మెడికల్ కాలేజీల్లో అదనంగా మన రాష్ట్ర విద్యార్థులకు ప్రభుత్వ కోటాలో అదనంగా 110 సీట్ల తోపాటు ప్రైవేటు కోటాలో మరో 110 సీట్లు మొత్తం 220 సీట్లు పెరుగుతాయన్నారు. మెడికల్ సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు పెరగడం ముఖ్యంగాని ఎవరు నిర్వహణ చేస్తారనేది ముఖ్యం కాదన్నారు. పీపీపీ విధానంలో కూడా 50 శాతం మెడికల్ సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటా లోనే ఉంటాయని, జగన్ ప్రైవేటుకు కేటాయించిన సీట్లే పీపీపీ విధానంలో ప్రమోటర్ భర్తీ చేస్తారని, పీపీపీ కాలేజీల యాజమాన్య హక్కులన్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉంటాయని, రిజర్వేషన్లకు ప్రభుత్వ నిబంధనలే అమలు జరుగుతాయని, 33 ఏళ్ల తర్వాత వాటి నిర్వహణ కూడా ప్రభుత్వ స్వాధీనమవుతుందని వివరించారు.

**మెడికల్ కాలేజీలకు జగన్ ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు..**

మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర నిధులు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని జగన్ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రూ.8,480 కోట్లు ఖర్చు చేస్తేనే అవి పూర్తి అయి ఉండేవి. కానీ ఐదేళ్ల పాలనలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.1550 కోట్లు మాత్రమే. ఇందులో ఒక రూపాయి కూడా రాష్ట్ర నిధులు జగన్ ఖర్చు చేయలేదు. ఖర్చు చేసిన రూ.1550 కోట్లు పూర్తిగా కేంద్ర నిధులే. పీజీ మెడికల్ సీట్ల కోసం కేంద్రం ఇచ్చిన రూ.700 కోట్లు కూడా దారి మళ్లించి స్పెషలిస్టు వైద్య విద్యకు నష్టం చేశారన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 18 శాతం మాత్రమే మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తి అయ్యాయని, ఈ వాస్తవానికి విరుద్ధంగా 17 కాలేజీలు నిర్మించినట్లుగా అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. క్లాసులు ప్రారంభమైన 5 కాలేజీల్లో కూడా అరకొర సౌకర్యాలే కల్పించారని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై జగన్ అభివృద్ధి.. సంక్షేమ పథకాలకు కోత పెట్టి మెడికల్ కాలేజీలు నిర్మించాలా..? అని ప్రశ్నించారు. జగన్ పాలనలో వైద్య ప్రమాణాలు 10 వ స్థానానికి దిగజారిందన్నారు.



## పీపీపీలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం

**- ఉనికి కోసం జగన్ అండ్ బ్యాచ్ డ్రామాలు**

**- ఆనాడు మెడికల్ కాలేజీలను జగన్ ఎందుకు నిర్మించలేకపోయాడు..?**

**- కల్తీకి కేరాఫ్ అడ్రాస్ తాడేపల్లి ప్యాలెస్**

**- అభివృద్ధి ప్రధాత చంద్రబాబు అభివృద్ధి నిరోధకుడు జగన్**

**- కొమ్మాలపాటి శ్రీధర్**

**పల్నాడు, నవంబర్ 12,(మనసులో మాట):** అభివృద్ధి ప్రధాత చంద్రబాబు అభివృద్ధి నిరోధకుడు జగన్ అని కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ విలేకరుల సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఉనికి కోసం వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని, ఎట్టి పరిస్థితుల్లోనైనా పీపీపీ మోడల్ లో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు నిర్మించి తీరుతుందనీ స్పష్టం చేశారు. కల్తీ మద్యం తయారీలో అన్ని వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయని, కల్తీ నెయ్యి ఘటనలో అన్ని కళ్లూ ఆ ప్యాలెస్ వైపే చూస్తున్నాయని, కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ ప్యాలెస్ అని కొమ్మాలపాటి తీవ్రంగా విరుచుకుపడ్డారు.17 మెడికల్ కాలేజీల నిర్మాణమంటూ అట్టహాసంగా భూమి పూజ చేసిన జగన్ వాటిని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. 2014-19లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి గాలికొదిలేశాడన్నారు.రాజధాని అమరావతిని, పోలవరాన్ని, బీసీ గురుకులాలను, టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పట్టించుకోలేద న్నారు. బీసీ గురుకులాలు,టిడ్కో ఇళ్లు చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే 70, 80 శాతం పూర్తయ్యాయని, నిధులున్నా ఆ నిర్మాణాలను పూర్తిచేయకుండా జగన్ అభివృద్ధిని అడ్డుకున్నాడని విమర్శించారు.చంద్రబాబుకు పేరు వస్తుందపే ఆ నిర్మాణాలను అర్ధాంతరం విడిచిపెట్టేశాడన్నారు. అభివృద్ధి నిరోధకుడు జగన్ అని కొమ్మాలపాటి ఘాటుగా విమర్శించారు.

**జగన్ ఎందుకు పూర్తి చేయలేదు..?**

ప్రచార ఆర్భాటం కోసం 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామంటూ ఓ బూటకపు భూమి పూజ చేశాడని జగన్ పై కొమ్మాలపాటి మండిపడ్డారు. పీపీపీ మోడల్ అయితేనే మెడికల్ కాలేజీలు పూర్తవుతాయన్న విషయం జగన్ కు తెలుసన్నారు, కాని, రాజకీయ ఉనికి కోసం మెడికల్ కాలేజీలపై కోటి సంతకాల సేకరణ అంటూ డ్రామా మొదలెట్టాడన్నారు. మెడికల్ కాలేజీలకు భూమి పూజ చేసిన వ్యక్తి, వాటి నిర్మాణాలను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.కల్తీ మద్యం తయారీలో అన్ని వేళ్లూ తాడేపల్లి ప్యాలెస్ వైపు చూపిస్తున్నాయని, కల్తీ నెయ్యి ఘటనలో అన్ని కళ్లూ ఆ ప్యాలెస్ వైపే చూస్తున్నాయని, కల్తీకి కేరాఫ్ అడ్రాస్ జగన్ ప్యాలెస్ అని విమర్శించారు.

## శ్రీ వరసిద్ధి గణపతి ఆలయంలో ఘనంగా లక్ష గరిక పూజ



**ఐ.పోలవరం, ( మనసులో మాట), నవంబర్. 12..** ఎదురులంక గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ వరసిద్ధి గణపతి శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పెద్దింటి రంగాచార్యులు బ్రహ్మత్వంలో 12 మంది రుత్విక్తులు ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన 11మంది దంపతులు పీటల మీద కూర్చుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. విశ్వసేన పూజ, పుణ్య హవచనం, మండపారాధన, పంచామృత కలశారాధన, శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి పంచామృతాభిషేకములు, లక్షగారిక పూజా కార్యక్రమాలు , శ్రీ లక్ష్మీ గణపతి హెూమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. అలాగే సాయంత్రం ఆలయం వద్ద దీపోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి సహబంది భోజనాలు చేశారు. పూజలకు వినియోగించిన గరికతో వినాయకుడిని అత్యంత సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బెల్ట్ జోరు


**పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు - విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు**

**మందుబాబులకి 24 గంటలూ అందుబాటులో మద్యం - చోద్యం చూస్తున్న ఆబ్కారీ శాఖ**

**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 12:** డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో బెల్టు దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నాయి. పల్లెలు,పట్టణాలనే తేడా లేకుండా మద్యం ఏరులైపారుతోంది. జిల్లా వ్యాప్తంగా బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు,పట్టణాలనే తేడా లేకుండా కిరాణా దుకాణం నుంచి మొదలుకొని నివాసగృహాలు, పాన్ షాపు లలో, మద్యం ఏరులై పారు తోంది. భవన నిర్మాణ కార్మికులకు, కూలీలకు, ఇసుక రవాణా కార్మికులకు తెల్లవారు జామునే మద్యం అందిస్తూ బెల్టు దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. గతంలో వైన్ షాపుల పరిసరాలలో కొనసాగినప్పటికి ఈ దందా ప్రస్తుతం వీధికొకటి ఏర్పాటు కావడంతో మద్యం ప్రియులు ఉదయం టీ,కాఫీలకు బదులుగా మద్యంను తాగుతూ ఎక్కడ పడితే అక్కడ పడిపోతూ గాయాలపాలవుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్టుదుకాణాలు కొనసాగుతున్నా.. చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. లిక్కర్ డాన్లు కమీషన్లకు బెల్టు షాపుల వారికి మద్యం సరఫరా చేస్తున్నారు. రోజుకు ఎంత అమ్మితే అంత కమీషన్లు అందిస్తుండడంతో బెల్టుషాపుల నిర్వాహకులు ఒకరిని చూసి మరొకరు ఈ దందాను జీవనోపాధిగా చేసుకుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దందాను బహిరంగంగా కొనసాగిస్తూ ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఒకప్పుడు నగరాలు, పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ దందా, ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా కొనసాగుతోంది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బెల్టు దుకాణాలపై ఉక్కుపాదం మోపుతున్నామని అధికారులు ప్రకటిస్తుంటే.. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా బెల్టు దుకాణాలు కొనసాగుతున్నాయి. బెల్టు షాపు ల విచ్చలవిడి తనానికి కారణం ఆబ్కారీల అండదండలనే విషయం అందరికీ తెలిసిందే కోనసీమ జిల్లాలో సుమారుగా 22 మండలాలు, 385 పంచాయతీ లు, ఈ జిల్లాలో రామచంద్రపురం మినహాయిస్తే 99 మద్యం షాపులకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కానీ అనధికార బెల్ట్ షాపులు మాత్రం ప్రతీ గ్రామం లోనూ ఒకటి కంటే ఎక్కువే ఉన్నట్టు సమాచారం







**ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు:**

ఒక్కో మండలం లో సుమారు వంద నుంచి రెండు వందలు వరకు బెల్టుషాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఒక్కో బాటిల్ పై ఎంఆర్పీ కంటే రూ.50 నుంచి రూ.100 లు ఎక్కువకు విక్రయిస్తూ మద్యం ప్రియుల జేబులకు కన్నం పెడుతున్నారు. కొందరు సిబ్బందికి ప్రత్యేకంగా వారం,నెలకు చొప్పున ముడుపులు అందుతుండడంతో ఏదైనా ఫిర్యాదురాగానే బెల్టు షాపుల నిర్వాహకులకు సమాచారం అందించి తనిఖీల విషయాలను చేరవేస్తారని ఒక బెల్ట్ షాప్ నిర్వాకుడు తెలిపాడు. దీంతో అప్రమత్తం అవుతున్న బెల్టు షాపుల వారు తనిఖీలలో ఏమీ దొరకకుండా జాగ్రత్త పడుతున్నారనే వాదనలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారిస్తేనే ఈ బెల్టుదందాకు అడ్డుకట్ట పడడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించిన వారవుతారనీ, ప్రజల జేబులకు పడిన చిల్లులు ఆగుతాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యువత మాత్రం నిత్యం వీటికి బానిస అయ్యి ఒళ్లు గుల్ల చేసుకుని భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యం ఎక్కువగా దెబ్బతింటుంది. ఇకనైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు దృష్టి సారించాలి. బెల్ట్ షాప్ నిర్వాహకుల మీద ఉక్కు పాదం మోపాలి. బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేయాలి. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజలు కోరుకుంటున్నారు

**లాభం ఎవరికి:**

విచ్చలవిడి బెల్ట్ షాపులతో లాభం ఎవరికి అని ఆలోచిస్తే అసలు నిజం తెలుస్తుంది. మద్యం ప్రియులకి కానీ ప్రభుత్వానికి కానీ లాభం లేదు, ఉదాహరణకు.. ఒక బీరు రూ.190 అనుకుంటే దానిని వైన్స్ వారు బెల్ట్ షాపుకి రూ.40 నుండి రూ.60 ఎక్కువతో విక్రయిస్తారు. దానిని బెల్ట్ షాపు నిర్వాహకులు మద్యం ప్రియులకు రూ.80 ఎక్కువ చెప్పి రూ.250 కి విక్రయిస్తారు. ఇందులో మద్యం సప్లై చేసే ప్రభుత్వానికంటే మధ్య దళారులైన వైన్స్ షాప్ యజమానులకు , బెల్ట్ షాపు నిర్వాహకులకు 150 శాతం లాభం చేకూరుతోంది. ఇందులో ఇంకొక విషయం దాగుంది వినియోగదారుడి కంటే బెల్ట్ షాపు వారికి ఇస్తే లాభం వస్తుంది కనుక వైన్స్ షాప్ యజమానులు సరుకు బ్లాక్ చేసి మరీ బెల్ట్ షాపు వారికి మాత్రమే అమ్ముతున్నారు. కొసమెరుపు ఏమిటంటే ఆబ్కారీ అధికారులకు అందరికంటే ఎక్కువ లాభం... అటు వైన్స్ షాప్ యజమానులు, ఇటు బెల్ట్ షాపు నిర్వాహకులు ఇద్దరూ మామూళ్లు ఇస్తూ ఆబ్కారీ అధికారులను తమ చెప్పుచేతుల్లో ఉంచుకొని మందు ప్రియుల డబ్బులు దోచుకుంటున్నారు.



## పిఠాపురం టిడిపిలో నూతన ఉత్తేజం

**- పట్టణ,మండల,క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు.**

**- బూత్ కన్వీనర్స్,అసెంబ్లీ అనుబంధ కమిటీ సభ్యులు, మండల,టౌన్ అనుబంధ కమిటీ సభ్యులు. వార్డు మరియు గ్రామ కమిటీల ప్రమాణస్వీకారం.**

**- నయవంచన లేకుండా పార్టీ అభివృద్ధి కోసం సైనికుల్లా పనిచేస్తాం**

**పిఠాపురం, ( మనసులో మాట )నవంబరు 12..** తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ శ్రేణులకి మాజీ ఎమ్మెల్యే వర్మ సూచించారు. పిఠాపురం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కల్యాణ మండపం నందు బుధవారం తెలుగుదేశం అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకార మహెూత్సవం జరిగింది. తెలుగుదేశం పార్టీ పిఠాపురం నియోజకవర్గ పరిశీలికుడు రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీ వీ జి కుమార్ ఈ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగుదేశం శ్రేణులంతా నివాళులర్పించారు. పిఠాపురం మాజీ శాసనసభ్యుడు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ తెలుగుదేశం పార్టీలో వివిధ కమిటీల అనుబంధ సంస్థలకు ఇన్చార్జులుగా, క్లస్టర్ హెడ్ లు గా నియమింపబడిన పార్టీ నేతలతో ప్రమాణ స్వీకారం చేయించారు. తెలుగుదేశం పార్టీ ఆశయాలకు పవిత్ర లక్ష్యాలకు కట్టుబడి ఉంటూ, పార్టీ సభ్యులుగా క్రమశిక్షణతో ప్రజా సేవ భావంతో, మనసా వాచా కర్మణా నిరంతరం పాటుపడుతమని, అంకితభావంతో తెలుగుదేశం ప్రతిష్టతను ప్రతిపత్తిని పరిరక్షించేందుకు, ఎల్లప్పుడూ కృషి చేస్తూ పార్టీ, ప్రజల నాపై ఉంచిన విశ్వాసాన్ని వొమ్ము చేయకుండా నిత్య చైతన్యంతో పార్టీకి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకై నా వంతు కర్తవ్యాన్ని విధులను బాధ్యతగా నిర్వర్తించగలనని, శ్రేణులంతా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ, తెలుగుదేశం అంటే క్రమశిక్షణకు మారుపేరు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు యువ నాయకుడు లోకేష్ ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేసేందుకు వివిధ అనుబంధ సంస్థల కి ప్రతినిధులుగా నియమింపబడిన వారంతా అహర్నిశలు కష్టపడి పని చేయాలన్నారు. కార్యక్రమంలో పిఠాపురం, గొల్లప్రోలు, శ్రేణులు యు. కొత్తపల్లి మండలం, గొల్లప్రోలు మండలం, పిఠాపురం మండలం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల స్క్రీనింగ్ శిబిరానికి విశేష స్పందన

**-61 మంది పిల్లల ఆరోగ్య పరీక్షలు**

**-ఆరుగురికి అత్యవసర శస్త్రచికిత్స అవసరం**

**-డీఎంహెచ్ఓ డాక్టర్ కే వెంకటేశ్వర రావు**

**-జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పీవీవీ సత్యనారాయణ**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 12:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లోని జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో ఎన్‌హెచ్ఎం ఆర్‌బీఎస్‌కే కార్యక్రమంలో భాగంగా విజయవాడ ఇండో బ్రిటిష్ హాస్పిటల్ సహకారంతో చిన్నారుల గుండె సంబంధిత వ్యాధులపై బుధవారం ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ద్వారా గుర్తించిన గుండె వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. చిన్న వయసులోనే ఈ రోగాలను గుర్తించడం ద్వారా పిల్లలకు సమయానుకూల చికిత్స అందించగలము" అన్నారు.

గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పీవీవీ సత్య నారాయణ మాట్లాడుతూ పిల్లల గుండె సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స చేస్తే, భవిష్యత్తులో వారు ఆరోగ్యకరమైన జీవితం గడపగలరని తెలిపారు. శిబిరంలో మొత్తం 61 మంది పిల్లలకు స్క్రీనింగ్ నిర్వహించగా, 6 మందికి అత్యవసర శస్త్రచికిత్స అవసరమని తేలిందని జిల్లా ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిచంద్ర తెలిపారు.

మిగిలిన 55 మంది పిల్లలకు అవసరమైన మందులు, తదుపరి వైద్య సలహాలు ఇండో బ్రిటిష్ హాస్పిటల్‌చే ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే వెంకటేశ్వరరావు, డాక్టర్ పీవీ సత్యనారాయణ, డాక్టర్ హరిచంద్ర, జిల్లా సత్వర చికిత్స కేంద్రం పీడియాట్రిషన్ డాక్టర్ ఇంద్రజ, ఇండో బ్రిటిష్ హాస్పిటల్ చిన్న పిల్లల గుండె నిపుణురాలు డాక్టర్ అనూష, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడలు ముఖ్యం




**పల్నాడు, నవంబర్ 12,(మనసులో మాట):** విద్యార్థులు మానసికంగా శారీరకంగా ఉల్లాసంగా ఉండాలంటే విద్యతో పాటు క్రీడల్లో పాల్గొనాలని ఫాదర్ కిషోర్ అన్నారు. అండర్ 17 లో భాగంగా కబాడీ పోటీలు కో కో లాంటి ఆటలకు ట్రైనింగ్ ఏర్పాటు చేశారు. అమరావతిలోని పల్నాటి జూనియర్ కాలేజీలోని విద్యార్థులు చదువులోనూ విద్యారంగంలోనూ, క్రీడారంగం లోనూ దూసుకుపోవాలని ఆయన కోరారు. బుధవారం కబ్బడి కోకో పోటీలు నిర్వహించారు



## ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు సిద్ధం

**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 12:** సార్వా సీజన్ లో రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పిఠాపురం నియోజకవర్గంలో 44 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని వ్యవసాయ సహాయక సంచాలకులు పి,స్వాతి తెలిపారు. పిఠాపురం సబ్ డివిజన్ పరిధిలో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. పిఠాపురం మండలంలో 23 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గొల్లప్రోలు మండలంలో 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, యు. కొత్తపల్లి మండలంలో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రతి కేంద్రంలోనూ రైతులకు సాయం చేసేందుకు టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, కొనుగోలు కేంద్ర సహాయకుడు వంటి సిబ్బందిని నియమించినట్లు తెలిపారు, కనీసం మద్దతు ధరగా 17 శాతం తేమ కలిగిన ధాన్యానికి సాధారణ రకం 75 కేజీలకు ఒక వెయ్యి ఏడు వందల డెబ్బై ఏడు (1777) రూపాయలు గాను ,గ్రేడ్ ఏ రకానికి 75 కేజీలకు గాను ఒక వెయ్యి ఏడు వందల తొంభై రెండు (1792) రూపాయలను అందించునున్నట్లు తెలిపారు. రైతులు దళార్లకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించవద్దన్నారు. కనీసం మద్దతు ధర కంటే తక్కువ ధరకి ధాన్యం అమ్మవద్దని, ధాన్యం కొనుగోలు కోసం తమ గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి, మద్దతు ధర పొందాలని సూచించారు రైతులు తమ పంట వివరాలను మరియు కొనుగోలు కేంద్రాల గురించి సమాచారాన్ని రైతు సేవా కేంద్రాలలో సంప్రదించి తెలుసుకోవచ్చునన్నారు. అధికారులు కూడా ఈ అంశాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టుతున్నారని ఆమె తెలియజేశారు.

## జగన్మోహిని కేశవస్వామి ఆలయ అన్నదాన పథకానికి విరాళాలు వెలువ




**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 12..** జిల్లా ప్రసిద్ధిగాంచిన ర్యాలీ జగన్మోహిని కేసు స్వామి ఆలయ అన్నదాన ట్రస్టుకు హైదరాబాద్కు చెందిన గొల్లపూడి మారుతి పట్టాభి రామారావు,శైలజ దంపతులు రూ,50 వేలు 116, మగటపల్లి గ్రామానికి చెందిన నామన లక్ష్మణ్, మౌనిక లక్ష్మి దంపతులు రూ 10వేల 116, హైదరాబాద్ చెందిన వెలువలి విక్రమ్, పావని దంపతులు రూ. 5 వేలు116 ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి కు అందజేశారు. దాతలకు స్వామి ప్రత్యేక దర్శనం చేయించి,అర్చకులు ఆలయ విశిష్టత తెలిపి వేద ఆశీర్వచనం అందజేశారు. స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

## ప్రభుత్వ పథకాలకు బ్యాంకర్లు సహకరించాలి



**పిఠాపురం మనసులో మాట నవంబరు 12.** పిఠాపురం పట్టణంలో పట్టణ ప్రాథమిక నిర్మూలన సంస్థ మెప్మా కార్యాలయంలో బుధవారం వివిధ బ్యాంకుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మెప్మా ద్వారా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు కు బ్యాంకులు విలువగా రుణ సదుపాయం కల్పించాలన్నారు. వీధి వ్యాపారులకు మంజూరు చేస్తున్న పీఎం స్వానిధి రుణాలను పెండింగ్ లేకుండా మంజూరి చెయ్యాలన్నారు. అలాగే ఎటువంటి పెండింగ్ బకాయిలు లేకుండా రుణాలు చెల్లిస్తున్న వారికి క్రెడిట్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు ప్రతి కుటుంబం నుండి ఒక వ్యాపారవేత్త ఉండాలన్న దృక్పథంతో జీవనోపాధి ఏర్పాటుకు బ్యాంకు అధికారులు సహకరించాలని మెప్మా అధికారిని వెంకటలక్ష్మి బ్యాంక్ అధికారులను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో భారతీయ స్టేట్ బ్యాంకు, కెనరా బ్యాంకు, సెంట్రల్ బ్యాంకు, డిసిసి బ్యాంకు, బరోడా బ్యాంకు తదితర బ్యాంక్ మేనేజర్లు కమ్యూనిటీ ఆర్గనైజర్లు రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు

## ఇళ్లంటే నాలుగు గోడలు కాదు..
# భవిష్యత్తుకు భద్రత, చిరునామా

**రాష్ట్రంలో ఒకేసారి 3 లక్షల గృహ ప్రవేశాలు - వెల్ల గ్రామంలో సామూహిక గృహప్రవేశాలు - కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్**



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబర్ 12..** అందరికీ ఇళ్ల పథకంలో భాగంగా రాష్ట్రంలోని సొంత ఇల్లు లేని నిరు పేదలకు ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో కూటమి పార్టీ హామీ అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు ప్రభుత్వం కేటాయించిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. నియోజవర్గం వెల్ల గ్రామంలో బుధవారం జరిగిన సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. తొలుత పూజలు నిర్వహించి లబ్దిదారులు పెద్దిరెడ్డి సూర్య కుమారి ఏడుకొండల దంపతులు, మర్రెడ్డి సునీత జానకి రామయ్య దంపతులకు నూతన వస్త్రాలు అందించి గృహప్రవేశం చేయించారు. తమ సొంతింటి కల సాకారం కావడంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన%-%బీఎల్సీ కింద రాష్ట్రంలో నిర్మించిన 2,28,034 ఇళ్లు, పీఎంఏవై రాష్ట్రంలోగ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ పథకం కింద మరో 6,866 ఇళ్లలో లబ్దిదారులు గృహ ప్రవేశాలు జరిగాయన్నారు. మొత్తంగా 3,00,192 ఇళ్లకు ఒకేసారి ఈ గృహ ప్రవేశాలు జరిగాయని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 8,867 మంది పేదలకు గూడు కల్పించామన్నారు. అలాగే రామచంద్రపురం పట్టణంలోని 12 వార్డు లో చిరిగినీడి దుర్గాప్రసాద్ అనే లబ్దిదారుడు పీఎం ఏవై బి ఎల్ సి 2.0 పథకం కింద నిర్మించే గృహానికి మంత్రి సుభాష్ శంకుస్థాపన చేశారు. 2014 తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో 8 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిందని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. గత పాలకులు పేదల సొంతింటి కలల్ని కూల్చేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేసింది. 2.73 లక్షల మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన మొత్తాన్ని బకాయి పెట్టింది. గత ప్రభుత్వం నిలిపేసిన ఇళ్ల నిర్మాణాలకు చెందిన బకాయి బిల్లులను దశల వారీగా కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దేవరకొండ అఖిల, ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, హౌసింగ్ పీడీ ఎమ్ వి నరసింహారావు ,హౌసింగ్ ఈ ఈ బి.వెంకటరమణ, డిఈ రాంబాబు, ఎంపీడీవో పద్మజ్యోతి, టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ అడ్డుకుంటాం

**ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు - ప్రతిపాడు లో వైసీపీ శ్రేణులు భారీ ర్యాలీ**




**ప్రత్తిపాడు (మనసులోమాట) నవంబర్ 12..** రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ బుధవారం ప్రత్తిపాడులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రజా ఉద్యమం చేపట్టారు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని రౌతులపూడి శంఖవరం ప్రత్తిపాడు ఏలేశ్వరం మండలాలు పరిధిలోని అన్ని గ్రామాల నుండి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో ర్యాలీ కొనసాగింది. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపం నుండి ప్రారంభమైన ర్యాలీ అల్లూరి సెంటర్లో మీదుగా తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుని మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు.అనంతరం తాసిల్దార్ ఎం సూర్యప్రభ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ గత వైసిపి హయాంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువస్తే వాటిని చంద్రబాబు ప్రభుత్వం ప్రవేట్ వ్యక్తులకు దారా దత్తం చేస్తూ నిర్ణయం తీసుకోవడానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ పార్టీ ఉద్యమంచే పట్టిందన్నారుచంద్రబాబు ప్రభుత్వంలో ఒక్క మెడికల్ కాలేజ్ కూడా తీసుకురాలేదని విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిలుపుదల చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని గిరిబాబు అన్నారు. చంద్రబాబు పాలనఅంతా అప్పులతో పరిపాలిస్తున్నారని ఆరు నెలల్లో 60 వేల కోట్లు అప్పులు చేసి ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. అభివృద్ధి చేస్తున్నామని ప్రచారం తప్ప ఎక్కడ అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. వేలాది కోట్లు అప్పులు తెచ్చి అమరావతి పై కుమ్మరిస్తున్నారని మెడికల్ కళాశాలలు పూర్తి చేయడానికి కేవలం 5 వేలకోట్లు కేటాయించలేరా అని గిరిబాబు ప్రశ్నించారు రాష్ట్రంలో పేదవాడు డాక్టర్ చదువులకు నోచుకోలేదా ప్రజలకు జబ్బులు వస్తే వారి వైద్యంపై డబ్బులు సంపాదించుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమా ఇది సమంజసమా ప్రభుత్వం ఆలోచించాలని ప్రతిపాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు విమర్శించారుఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, జడ్పిటిసిలు బెహరా రాజరాజేశ్వరి, గొల్లు దివానం, ఎంపీపీ గోళ్ళ క్రాంతి సుధాకర్, బెహరా దొరబాబు, ఒమ్మి రఘురాం,గుడాల వెంకటరత్నం,బదిరెడ్డి గోవింద్, సుంకర రాంబాబు, దలే చిట్టిబాబు ఏడిది రెడ్డి నాయుడు రౌతులపూడి శంఖవరం ప్రత్తిపాడు ఏలేశ్వరం మండలాలు పరిధిలోని వైసిపి నాయకులు ప్రజలు కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా తమ మద్దతు ఇచ్చారు.

## స్క్వాష్‌లో సత్తా చాటుతున్న బాదం మాధవరావు పాఠశాల విద్యార్థినులు



**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 12.** రాష్ట్రస్థాయి 'స్క్వాష్' పోటీలలో ప్రతిభ కనబరిచి, పిఠాపురం లోని బాదం మాధవరావు బాలికో ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి, శ్యామ్ బాబు తెలియజేశారు. కాకినాడలో జరిగిన అంతర్ జిల్లాల స్క్వాష్ పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థానానికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. బాదం మాధవరావు పాఠశాల నుండి ముగ్గురు క్రీడాకారుణులు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలుపుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బూర వెన్నెల , ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న మందేపల్లి తేజస్విని, 8వ తరగతి చదువుతున్న గుత్తుల మహాలక్ష్మి లు జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్న వెన్నెల తేజస్వినీలు జనవరి 3 నుండి 8 వరకు ఢిల్లీలో జరిగే అండర్ 17 విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఎనిమిదో తరగతి చదువుతున్న గుర్తులు మహాలక్ష్మి డిసెంబర్ 8, 9 తేదీలలో మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగే అండర్ 14 విభాగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు . ఈ సందర్భంగా విజేతలైన బాలికలకు అలాగే వారిని తీర్చి దిద్దిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు కే మంగాయమ్మ, విపిఎస్ శేష కుమారి, డి సత్యప్రియ లను కాకినాడ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కెవివి సత్యనారాయణ, ఎంఈఓ లు జి శ్యాంబాబు, నారాయణదాసు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ విజయలక్ష్మి ఉపాధ్యాయులు అభినందించారు.

# ఐ.పోలవరం హై స్కూల్ పాల్ ల్యాబ్




**ఐ. పోలవరం (మనసులో మాట) నవంబర్ 12..** విద్యారంగంలో జిల్లాకే తలమానికముగా ఐలెండ్ పోలవరం జిల్లా పరిషత్ హై స్కూల్లు హెచ్.ఎం మండల విద్యా శాఖ అధికారి .2 వీధి సురేష్ బాబు నిలిపారు. ఆయన నిర్విరామ కృషితో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. ఐ.పోలవరం హైస్కూల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ. పోలవరం మండలం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ పాల్ ల్యాబ్ నందు జిల్లా స్థాయిలోనే మొదటి బహుమతి సాధించింది రికార్డు సృష్టించారు. సమగ్ర శిక్ష అడిషనల్ డైరెక్టర్ అమరావతి శ్రీ రవీంద్రనాథ్ రెడ్డి చేతులమీదుగా స్థానిక హై స్కూల్ హెచ్.ఎం వీధి సురేష్ బాబు అందుకోవడం జరిగింది. ఈ విషయమై ఎస్ఎంసి చైర్మన్ బొలిశెట్టి వీర్రాజు , కో అప్టెడ్ మెంబర్, మండల టిడిపి అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు, ముమ్మిడివరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కాకర్లపూడి రాజేష్, గ్రామ పెద్దలు స్కూల్ పాల్ ల్యాబ్ ఇంచార్జ్ శ్రీ బిల్లా శ్రీనుని తెలుగు మ్యాథ్స్ , ఇంగ్లీష్ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ మండల విద్యాశాఖ అధికారి..2 గా సురేష్ బాబు విశేష సేవలు అందిస్తూ హై స్కూల్ లో చదువుతున్న ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఎన్నో సేవ కార్యక్రమాలను ఉచితంగా సొంత నిధులతో చేపడుతున్నారు. ఆయన చదువుకున్న పాఠశాలకే ఆయన ప్రధానోపాధ్యాయుడిగా పనిచేయడం మరో విశేషం. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు కాలే వెంకట రమణమూర్తి , ఆకుల వెంకటేశ్వరరావు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**గండేపల్లి (మనసులో మాట) నవంబర్ 12..** గండేపల్లి మండలం లో పలు కుటుంబాలను కాకినాడ టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ పరామర్శించారు . మురారి గ్రామానికి చెందిన జాస్తి ధర్మారావు ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని, సింగరంపాలెం గ్రామానికి చెందిన బోళ్ల పుల్లయ్య ఇటీవలే మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆయన వెంట గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, క్లస్టర్ ఇంచార్జ్, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, చింతమనేని చంటిబాబు, ఉండవల్లి బుల్లియ్య, గద్దె అబ్బన్న, కంటే వసంతరావు, పోతుల బుల్లియ్య, జాస్తి రాధాకృష్ణ, దాసరి ధనయ్య, చంద్రరావు, దొరబాబు, పాలకుర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాస్థాయి నైపుణ్య పోటీల్లో విద్యార్థులకు ప్రథమ బహుమతి

**ఐ. పోలవరం (మనసులో మాట) నవంబర్12..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం బాలుర జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి విద్యార్థుల నైపుణ్య పోటీలలో పీ.ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐ.పోలవరం విద్యార్థులకు ఆటోమోటివ్ ట్రైడ్ లో ప్రథమ బహుమతి లభించింది. బి ఎఫ్ ఎస్ ఐ ట్రైడ్ లో ద్వితీయ బహుమతి సాధించి0ది. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనడానికి వీరు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ.వో డాక్టర్ షేక్ సలీం భాషా ఏ.పీ.సి మమ్మీ జి. సి. డి ఓ భీమారావు , ఒకేషనల్ డైరెక్టర్ రమేష్ పాల్గొని విద్యార్థులకు బహుమతులను ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. వీరి ప్రతిభకు స్థానిక హెచ్.ఎం. వీధి సురేష్ బాబు విద్యార్థులను అభినందించారు. అలాగే విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ట్రైనర్స్ కే సతీష్ కే లావణ్య రమ్యాలకుసైతం అభినందనలు తెలియజేశారు.


## తాళ్లరేవు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా
# భగవాన్ ఏకగ్రీవ ఎన్నిక



**తాళ్లరేవు (మనసులో మాట) నవంబర్ 12..** తాళ్లరేవు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సామా భగవాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రమైన తాళ్ళరేవు ఆర్యవైశ్య సంఘం భవనంలో కాకినాడ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పులవర్తి బిఎస్ఎన్ మూర్తి అధ్యక్షతన మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికకు సమాయత్తం అవ్వగా సభ్యులందరూ ముక్తకంఠంతో సామా భగవాను ఏకగ్రీవంగా ఎన్నుకుంటామంటూ తీర్మానించడంతో తమ భగవాన్ అధ్యక్షుడిగా కార్యదర్శిగా కూర్మదాస్ మనీ కృష్ణ కోశాధికారిగా అత్తలూరు శ్రీనివాసరావు ఉపాధ్యక్షులుగా దత్తాత్రేయ మూర్తి , గోకవరపు సుభాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ కుమార్ మాట్లాడుతూ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా, ఏకమతంగా ఆయన నాయకత్వాన్ని అంగీకరించడం ఆయన సేవా కార్యక్రమాలకు నిదర్శనం అన్నారు. భగవాన్ గతంలో కూడా సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిచ్చారన్నారు.. విద్య, వైద్య, సామాజిక సేవ రంగాల్లో ఆయన చేసిన కృషి ఆర్యవైశ్య సమాజంలో విశేషమైన గుర్తింపును తెచ్చిపెట్టిందన్నారు ఈ కారణంగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆయనను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఆనందదాయకమన్నారు ఈ సందర్భంగా తాళ్లరేవు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భగవాన్ మాట్లాడుతూ, "సమాజ అభివృద్ధి, యువత ప్రోత్సాహం, పేద విద్యార్థుల సహాయం, మరియు సామరస్య వాతావరణం సృష్టించడం నా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. సంఘం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి, తాళ్లరేవు ప్రాంతంలో ఆర్యవైశ్య సమాజం ఐక్యతను మరింత ఐక్యతతో ముందుకు సాగుతామన్నారు.సంఘంలోని ప్రముఖులు, సభ్యులు భగవాన్ గారికి శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం తాళ్ళరేవు పరిసర ప్రాంత ఆర్యవైశ్య సభ్యులకు కార్తీక వన సమాధాన సందర్భంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు

# ఆల్ ది బెస్ట్ కైవల్య

- అంతరిక్ష యాత్రకు ఎంపికైన కైవల్య రెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు
- ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' నుండి అందుకున్న లెటర్ ను పరిశీలించిన మంత్రి దుర్గేష్



**నిడదవోలు (మనసులో మాట)నవంబర్ 12.** తూర్పు గోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన విద్యార్థిని కుంచాల కైవల్యా రెడ్డి నాసా ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం(ఐఏఎస్పీ)కి ఎంపిక కావడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. కుంచాల కైవల్య రెడ్డి తన తల్లిదండ్రులతో పాటు బుధవారం మంత్రి కందుల దుర్గేష్ ను నిడదవోలు టౌన్ రోటరీ ఆడిటోరియంలో కలిశారు. ఈ సందర్భంగా తాను సాధించిన రికార్డులను కైవల్య మంత్రి దుర్గేష్ కు వివరించగా చిన్న వయస్సులోనే ప్రతిభ చాటుకొని పదుల సంఖ్యలో రికార్డులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. కైవల్య ఎంపిక నిడదవోలుకే కాకుండా, ఆంధ్రప్రదేశ్, తెలుగు రాష్ట్రాలకు, దేశానికి గర్వకారణమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్'నుండి కైవల్య కు అందిన లెటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన రంగంలో ఏపీ తరపున చిన్నప్రాయంలోనే గుర్తింపు తెచ్చుకున్న చిన్నారిని అభినందిస్తూనే వ్యోమగామి కావాలన్న కైవల్య కల నెరవేరాలని ఆకాంక్షించారు. భవిష్యత్ లో ఖగోళ శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవలందించాలని సూచించారు. ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే వ్యోమగామి శిక్షణకు ప్రపంచ వ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా.. 150 మంది మాత్రమే అర్హత సాధించారు. వారిలో కైవల్య రెడ్డి ఉండటం విశేషం. ఈ శిక్షణ నాలుగేళ్లపాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా కైవల్యకు మంత్రి కందుల దుర్గేష్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప

గురువారం 13 నవంబర్ 2025



### పిపిపీ పేరుతో 10 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు

# ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు విరమించుకోవాలి..

### మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి




**ధర్మవరం నవంబర్ 12 (మనసులో మాట)** పి పి పేరుతో 10 మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ధర్మవరం పట్టణంలో నిరసన ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని వైఎస్సార్సీపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వందల కొద్ది పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తిచేసి ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని తెలిపారు. వైద్య విద్యను అభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం తగదు అని హితవు పలికారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి అడుగులు వేసింది అని జగన్ హయాంలోనే ఏడు కాలేజీల నిర్మాణం పూర్తి కావడం జరిగిందని,ఐదు కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయని మరో 10 కాలేజీల నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని వారు గుర్తు చేశారు. రాష్ట్రానికి చాలా అన్యాయం చేయడమే కాకుండా వైద్య విద్య అభ్యసించాలన్న పేద విద్యార్థుల ఆశపై ప్రభుత్వం నీళ్లు కార్చిందని తెలిపారు. 50 ఎకరాలకు పైగా విస్తీర్ణములో ఒక్కో మెడికల్ కాలేజీ ఉండగా ఎకరా నూరు రూపాయలకే వాటిని ప్రైవేట్ ధారాతత్వం ఈ ప్రభుత్వం చేసిందని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఉచిత వైద్య సేవలు దూరమై పేద రోగులు, మెడికల్ సీట్లు కోల్పోయి విద్యార్థులు నష్టపోతున్నారని వారు మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూ.8,480 కోట్లు అంచనా వేసి మెడికల్ కాలేజీల నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందన్నారు. కొత్త మెడికల్ కాలేజీల కోసం ఏటా 1000 కోట్లు చొప్పున 5 ఏళ్ల వ్యయం చేస్తే చాలు కానీ ప్రభుత్వం ఆ దిశలో ఆలోచన చేయకుండా పేరుతో ప్రైవేటీకరణ పై ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం తగదు అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో వందలాదిమంది వైఎస్ఆర్సిపి నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ ,వైస్ చైర్మన్లు, వివిధ అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో స్వర్ణ పతకాలు సాధించిన చిగిచెర్ల విద్యార్థులు

**ధర్మవరం నవంబర్ 12 (మనసులో మాట)..** రాష్ట్రస్థాయి జూడో పోటీలలో స్వర్ణ పథకాలు చికిచెర్ల విద్యార్థులు సాధించడం జరిగిందని హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 6వ తేదీ నుండి 10 వ తేదీ వరకూ కాకినాడ డి ఎస్ ఏ స్టేడియం లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 17 రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో చిగిచెర్ల పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభతో స్వర్ణ పతకాలు సాధించి ఉమ్మడి అనంతపురం జిల్లా జూడో బాల బాలికల జట్లు మొదటి స్థానంలో విజయం సాధించడం లో కీలక పాత్ర పోషించారు అని తెలిపారు. విజయం సాధించిన వారిలో బాలుర కేటగిరి -45 కేజీ ల విభాగంలో యశ్వంత్,50 కేజీ ల విభాగంలో ఎం. విక్రాంత్, బాలికల కేటగిరి 36 కేజీ ల విభాగంలో నందిని, ,48 కేజీ ల విభాగంలో కె. లాస్య రెడ్డి బంగారు పతకాలు సాధించారు అని తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్, ఫిజికల్ డైరెక్టర్, పాఠశాల కమిటీ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాప్తాడులో అన్న క్యాంటీన్ పనులు 90 శాతం పూర్తి

- మిగిలిన 10శాతం పనులు త్వరగా పూర్తి చేయాలన్న పరిటాల సునీత
- అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే
- పేదలు ఆకలితో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్న సునీత
- రాప్తాడులో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనుల పరిశీలన



రామగిరి నవంబర్ 12 (మనసులో మాట) కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన అన్న క్యాంటీన్ పనులు రాప్తాడు మండల కేంద్రంలో శర వేగంగా సాగుతున్నాయి. ఈ పనులను ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత మేర పనులు పూర్తయ్యాయన్నది అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ నాణ్యతను కూడా పరిశీలించారు. అనంతరం రాప్తాడు పంచాయతీలో 50లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం పక్కన నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కూడా పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాప్తాడు మండల కేంద్రంలో పేదలకు ఉపయోగపడే విధంగా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలన్నది మొదటి నుంచి అనుకుంటున్నట్లు చెప్పారు. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి అన్న క్యాంటీన్ మంజూరు చేశారన్నారు. 61 లక్షల రూపాయలతో ఈ క్యాంటీన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. జులై 4వ తేదీన పనులు ప్రారంభించామని. ఇప్పటికే 90 శాతం మేర పనులు పూర్తయినట్లు చెప్పారు. మిగిలిన 10 శాతం కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. త్వరలోనే అన్న క్యాంటీన్ ప్రారంభిస్తామన్నారు. పేదలు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశంతోనే ఈ క్యాంటీన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రాప్తాడు మండల కేంద్రానికి ప్రతిరోజు వందలాదిమంది వచ్చి వెళుతుంటారని.. వారికి కూడా ఉపయోగపడే విధంగా క్యాంటీన్ ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు అన్నం పెట్టే ఈ క్యాంటీన్లను కూడా మూసివేసారని.. అందుకే వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే సునీత అన్నారు.

### ధర్మవరం పట్టణంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన

# 945 గృహాలకు భూమి పూజ

**మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ధర్మవరం పట్టణంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాల శుభారంభం**

**ఎన్డీఏ ప్రభుత్వమే పేదల నిజమైన మిత్రం - ప్రతి పేదకు ఇల్లు మా లక్ష్యం - ధర్మవరం చేనేత రంగానికి 40 కోట్లతో నూతన క్లస్టర్ 22 వేల మందికి ఉపాధి**

**మోడల్ చేనేత క్లస్టర్‌గా ధర్మవరం - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ ఫలితం" - మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యలు**



ధర్మవరం, నవంబర్ 12 (మనసులో మాట) పేదల గృహ కలలను సాకారం చేయాలన్న ప్రభుత్వ సంకల్పానికి మరో నిదర్శనంగా బుధవారం ధర్మవరం పట్టణంలోని సీఎన్‌బీ ఫంక్షన్ హాల్ సమీపంలోని శివాలయం వద్ద ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పి ఎం ఏ వై ) కింద నిర్మించబడుతున్న బెనిఫిషరీ లెడ్ కన్స్ట్రక్షన్ (బి ఎల్ సి) గృహాలకు భూమి పూజా మరియు నూతనంగా నిర్మించిన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తో కలసి లబ్ధిదారులకు గృహ పత్రాలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భారీ స్థాయి గృహాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగుని నింపింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఒక పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదు అనే మహత్తర లక్ష్యంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ప్రారంభమైంది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా దాదాపు నాలుగు కోట్ల ఇళ్లను పూర్తి చేశారు. రెండో విడతలో మరో మూడు కోట్ల ఇళ్లను నిర్మించాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ధర్మవరం పట్టణంలో %ాహీీ (దీూజ%) కింద 945 గృహాలకు భూమి పూజ జరగగా, 19 మంది లబ్ధిదారులు ఇప్పటికే తమ ఇళ్లను నిర్మించుకున్నారు. ప్రతి లబ్ధిదారునికి కేంద్ర ప్రభుత్వం ?1,50,000 మరియు రాష్ట్ర ప్రభుత్వం ?1,00,000 అందజేస్తోంది. అదనంగా, బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు ?50,000 మరియు ఎస్టీ లబ్ధిదారులకు ?75,000 అదనపు ఆర్థిక సాయం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తోంది. లబ్ధిదారులు కూడా తమ సంపాదనలో కొంత భాగం కలిపి ఒక గౌరవప్రదమైన ఇల్లు నిర్మించుకుంటున్నారు, అని తెలిపారు. ఇప్పుడు పేపర్‌వర్క్ పూర్తయి, క్యాబినెట్ ఆమోదం పొందింది. కేంద్ర ప్రభుత్వం నుంచి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా లభించింది. త్వరలో కొత్త కమిటీ వచ్చి స్థలాన్ని పరిశీలించి, నిర్మాణానికి మంజూరు ఇస్తుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఈ ప్రాజెక్ట్‌పై సమీక్షిస్తూ 'ఈ క్లస్టర్ ఒక మోడల్‌గా ఉండాలి, డిజైన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ట్రైనింగ్, మార్కెటింగ్ సదుపాయాలు అన్నీ బాగా ఉండేలా చూడాలి' అని స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్, మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణమ్మ, డి.ఈ వెంకటేశులు, ఏ.ఈ చిరంజీవి, హౌసింగ్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు కూటమి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మవరం యువతకు కొత్త దిశ - ఉచిత బ్యాంక్ కోచింగ్ ప్రారంభం

- విద్యార్థుల భవిష్యత్తు కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత మంత్రి సత్యకుమార్ యాదవ్
- విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణమే నా లక్ష్యం మంత్రి సత్యకుమార్ యాదవ్
- సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో శిక్షణకు రూ.1.83 లక్షల సహాయం మంత్రి చేతుల మీదుగా చెక్కు ప్రదానం



**ధర్మవరం, నవంబర్ 12 (మనసులో మాట)..** ధర్మవరం నియోజకవర్గం లోని ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించేలా కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి అనుగుణంగా వివిధ శిక్షణా కార్యక్రమాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత నెల సెప్టెంబర్ 16వ తేదీన సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ సహకారంతో ధర్మవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "శిక్షణ అర్హత పరీక్ష" నిర్వహించబడింది. ఈ పరీక్షకు మొత్తం 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో ప్రతిభ ఆధారంగా ఎంపికైన 12 మంది విద్యార్థులు గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌లో ఉచితంగా శిక్షణ పొందే అవకాశం కల్పించబడింది. ఎంపికైన విద్యార్థులను ప్రత్యేక బస్సులో విజయవంతమైన శిక్షణ కోసం పంపించే కార్యక్రమం బుధవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు హాజరై, విద్యార్థులను ప్రత్యేక బస్సు ద్వారా స్వయంగా జండా ఊపి పంపించారు. ఈ సందర్భంలో మంత్రి మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి ఉద్యోగం పొందే స్థాయికి ఎదగడం మన అందరి బాధ్యత. చదువుతో పాటు ఉద్యోగానికి దారితీసే శిక్షణలు చాలా అవసరం. ఈ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొందే విద్యార్థులు భవిష్యత్తులో ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో ఉత్తమ స్థాయిలో నిలవాలని ఆశిస్తున్నాను," అని అన్నారు. అలాగే బ్యాంకింగ్ శిక్షణా కార్యక్రమం నిర్వహణకు సహకరించిన సంస్కృతి సేవా సమితి తరఫున రూ.1,83,600/- (ఒక లక్ష ఎనభై మూడు వేల ఆరు వందల రూపాయల) చెక్కును మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి సేవా సమితి కార్యదర్శి ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

### కర్ణాటక మద్యం, నాటు సారా,బెల్టు షాపులు కానీ అక్రమంగా విక్రయిస్తే

# చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవు..

### ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య.



**ధర్మవరం నవంబర్ 12 (మనసులో మాట)..** ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక మద్యము కానీ నాటు సారా గాని బెల్ట్ షాపులు గాని అక్రమంగా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం ఎక్సైజ్ స్టేషన్ అకస్మికగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో భాగంగా స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఎక్సైజ్ ఏపీ సురక్ష యాప్ ద్వారా పతి షాపులో స్కాన్ చేసి అమ్మకాలు జరిగే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా తరచుగా బెల్ట్ షాపులు పై దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేయాలి అని సూచించారు. అదేవిధంగా బెల్ట్ షాప్ నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిడెంట్ శ్రీరామ్ , ఎక్సైజ్ సీఐ చంద్రమని , ఎస్సై నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు..

### మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు




**ధర్మవరం నవంబర్ 12 (మనసులో మాట)..** ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ (వరదాపురం సూరి) భార్య గోనుగుంట్ల నిర్మలమ్మ ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పట్టణములోని శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ద్వారకనాథ శర్మ వారి పేరిటన ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. వందల సంఖ్యలో అభిమానులు దేవాలయానికి చేరుకొని దంపతులకు పరోక్షంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాహెబ్బి, నారాయణస్వామి, అప్ప స్వామి, రామ్మూర్తి నాయుడు, గిరి, రాము, నారాయణ స్వామి యాదవ్, మల్లికార్జున, పూజారి, మల్లికార్జున, గంధమనేని నారాయణస్వామి, గణేష్, రంగా, నాగరాజు, జయశంకర్ ,జగదీష్, ఒట్టి కొండరాము, డ్రైవర్ శీన, మల్కాపురం సూరి, సుబ్బారావుపేట గంగాధర్, షేక్షావలి, అనిల్ ,మల్లేనిపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.




# పొలం పిలుస్తోంది కార్యక్రమం

### రాయితీ ఉలవల కోసం రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోండి...

### మండల వ్యవసాయ అధికారి ముస్తఫా


ధర్మవరం నవంబర్ 12 (మనసులో మాట) పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా రాయితీ ఉలవల కోసం రైతు సేవ కేంద్రాలలో రైతులు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. ఇందులో భాగంగా వసంతపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ముస్తఫా మాట్లాడుతూ రైతు సోదరులు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని, లాభసాటిగా వ్యవసాయం చేయవలసిందిగాసూచించారు. వేరుశనగ పంటలో తప్పనిసరిగా ఎకరాకు 200 కేజీల జిప్సం వేసుకోవాలని రక్షక పంటగా పొలం చుట్టు జొన్న పంట విత్తుకోవాల్సిందిగా తెలిపారు.అలాగే పంటలో పురుగుల ఉధృతి కనుక్కోవడానికి లింగాకర్షణ బుట్టలు పక్షిస్తావరాలు పెట్టుకోవాల్సిందిగా తెలిపారు. కంది పంట ప్రస్తుతం మండల వ్యాప్తంగా పూత దశలో ఉంది కావున పంటను పురుగుల ఉధృతి నుండి కాపాడుకోవడానికి సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. గూడు పురుగు నివారణ కోసం లీటరుకు 4 గ్రాములు చొప్పున ఇమామెక్టిన్ బెంజోయేట్ పిచికారి చేయవలసిందిగా రైతులకు సూచించారు. ధర్మవరం మండలానికి 300 క్వింటాల్లో ఉలువలు కేటాయించడం జరిగింది అని తెలిపారు. అవసరమైన రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి నమోదు చేసుకోవాలని మరోసారి సూచించారు.

# జనసేన పార్టీలోకి డ్వాక్రా సంఘాల సభ్యులు, మహిళలు




**ధర్మవరం నవంబర్ 12 (మనసులో మాట)..** పట్టణంలోని డ్వాక్రా సంఘాల సభ్యులు మహిళలు కొత్తపేట, శాంతినగర్ కు చెందిన నూరు కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ధర్మవరం పట్టణానికి చెందిన డ్వాక్రా సంఘాల సభ్యులు, మహిళలు, 36 వ వార్డు కొత్తపేట, శాంతినగర్ కు చెందిన పలువురు జనసేన పార్టీలోకి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోటిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో 100 కుటుంబాలు చేరడం జరిగిందన్నారు. చేరిన వారి పేర్లు నాగమణి, సరోజ, కళ్యాణి, బిబి, గౌసియా, రంగమ్మ, హసీనా, సిప్పి, షాహినా, పర్వీన్ తాజ్, గుండా లక్ష్మీదేవి, బి.లక్ష్మీదేవి, ముక్తాపురం శివమ్మ, ,ఆర్పేలు లీలావతి, లక్ష్మీ, తులసి, ప్రభ, లక్ష్మి నాగేశ్వరి, కైవల్య ,ఆశాలత, ప్రమీల, గీత, విజయవాణి, కొత్తపేటకు చెందిన పలువురు పామిశెట్టి లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, తారక్, సుభహాన్ నాగభూషణం, పాండురంగ, పెద్దకోట్ల రవి శ్రీనివాసులు, నరేష్, జయప్రకాష్, మంజునాథ్ తదితరులు పార్టీలో చేరడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కట్టుబడి ఉందని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యకర్తల కోసం నేను నిరంతరం అందుబాటులో ఉంటానని వారికి ఏ ఆపద వచ్చినా ఏ సమస్య ఎదురైనా ముందుండి పరిష్కరించడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని అది ప్రజల ఆశలకు, ఆశయాలకు ప్రతీక అని తెలియజేశారు. పార్టీలో చేరిన కొత్త సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## థింక్ గ్యాస్ చిత్రలేఖన పోటీలో రాణించిన రిషి విద్యాలయ పాఠశాల




**ధర్మవరం నవంబర్ 12 (మనసులో మాట)..** పట్టణంలోని రిషి విద్యాలయ పాఠశాలలో చిత్రలేఖన పోటీ థింక్ గ్యాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దానిలో మంచి ప్రతిభ కనబరచడం జరిగిందని డీన్ భాస్కర్, ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి థింక్ గ్యాస్ అసిస్టెంట్ మేనేజర్ రామ్ కిరణ్ విచ్చేసి, విజేతలకు బహుమతులు అందజేశారని తెలిపారు. ఉపాధ్యాయులకు నిర్వహించిన పోటీలో వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి , టీచర్లు ఉమాదేవి, రాధా, జోమిష, కుమారి బహుమతులు పొందడం జరిగిందన్నారు. ప్రాథమిక విభాగంలో నాలుగవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు శబ్ద ప్రధమ బహుమతి, సవిత్రూ ద్వితీయ బహుమతి, నితిన్ ,విజయ్ తృతీయ తృతీయ, ప్రధమ బహుమతి, సవిత్రూ ద్వితీయ బహుమతినీ, నితిన్ విజయ్ తృతీయ బహుమతులు గెలుచుకున్నారు అని తెలిపారు. ఉన్నత విభాగంలో ప్రథమ బహుమతిని తీక్షన్, ద్వితీయ బహుమతిని తేజ ప్రకాష్ గెలుపొందారు అని తెలిపారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రతిబింబిస్తూ పర్యావరణం ప్రకృతి సౌందర్యం స్వచ్ఛమైన జీవన విధానం గురించి విద్యార్థులు వేసిన చిత్రలేఖనములు చూపించి, దాని ప్రాముఖ్యతను చెప్పి వారిని అభినందించారు. ఈ పోటీలు ద్వారా సృజనాత్మకత పాటు పర్యావరణ పరిరక్షణ పరిరక్షణ పై అవగాహన పెరిగిందని తెలిపారు. ఈ కార్య క్రమంలో సీఈఓ రవీంద్ర, ఏ.వో రంగారెడ్డి పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
గురువారం 13 నవంబర్ 2025



# వేములవాడలో దర్శనాలు నిలిపివేత

- ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు

**వేములవాడ, నవంబర్12 (మనసులో మాట):**

ఆలయ విస్తరణ పనులు కొనసాగుతుండడంతో వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం లో భక్తుల దర్శనాలను నిలిపివేశారు. ఆలయ అధికారులు ముందస్తు ప్రకటన లేకుండా దర్శనాలు నిలిపివేయడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయం ఎదుట స్వామివారి దర్శనం కోసం బుధవారం తెల్లవారుజామున భక్తులు నిరీక్షించారు. ఆలయ ప్రధాన గేటుకు కూడా అధికారులు తాళం వేయడంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన గేటు నుంచి ఆలయం లోపలికి వెళ్లకుండా అడ్డంగా రేకులు ఏర్పాటు చేశారు అధికారులు. ఈ నేపథ్యంలో భక్తులు ఆలయం ఎదుట ఆందోళనకు దిగారు. అయితే, రాజన్న ఆలయం ఎదుట ప్రచార రథంపై స్వామివారి దర్శనం కల్పించారు. ఎల్ఈడీ తెరపై స్వామివారి దర్శనం భక్తులకు కల్పించేలా ఏర్పాట్లు చేశారు. ఆలయ విస్తరణలో భాగంగా ఇప్పటికే భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనాలు కల్పిస్తున్నారు రాజరాజేశ్వరస్వామి స్వామి ఆలయ అధికారులు. ఎంతో దూరం నుంచి వచ్చి స్వామివారికి మొక్కు చెల్లిందమని వస్తే ఆలయ అధికారులు ఇలా చేయడం భావ్యం కాదని భక్తులు మండిపడుతున్నారు. ఇంత చలిలోనూ స్వామివారి దర్శనం కోసం వేచి చూస్తున్నామని.. అయినా అధికారులు కనికరించడం లేదని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మేడారంలో
# మంత్రుల పర్యటన

పనులను పర్యవేక్షించిన మంత్రులు

భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు



**ములుగు, నవంబర్ 12 (మనసులో మాట):**

మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం, బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమలు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారన్నారు. సమ్మక్క - సారలమ్మ ఆదివాసీల అస్థిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



# కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

- ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చలు
- అధికారులతో సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్ష

**హైదరాబాద్,నవంబర్12 (మనసులో మాట):**

కాళేశ్వరం పునరుద్ధరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసర్తతు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గత బిఆర్ఎస్ హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు - నిర్మాణం - నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్‌స్టలెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్‌స్టలెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.



### కాళేశ్వరంపై విచారణ జనవరికి వాయిదా

కాళేశ్వరం కమిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు మరో 3 వారాలు గడువు ఇచ్చింది. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, స్మితా సబర్వాల్, ఎస్కే జోషికి 3 వారాల గడువు ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. అప్పటివరకు మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ వ్యవహారంలో ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించింది. అయితే ఇంతవరకు సిబిఐ రంగంలోకి దిగలేదు. దీనిపై ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి కూడా విమర్శలు సంధించారు.

# నాగార్జునపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా

మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్,నవంబర్12 (మనసులో మాట):**

ప్రముఖ నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ వెనక్కి తీసుకున్నారు. తాను చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానన్నారు. ఈ మేరకు ఆమె ఓ పోస్టు పెట్టారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అని పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారంలో ఇప్పటికే నాగార్జున పరువనష్టం కేసు వేశారు.

# వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం



- రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్
- రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు
- రవాణాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష

**హైదరాబాద్, నవంబర్12 (మనసులో మాట):**

వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లెయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాధికారుల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా నిరంతరం ఉండేలా యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు. అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్, పెనాల్టీతో పాటు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందుతుందని చెప్పారు. శాండ్, యాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ తరలించే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేపడతామన్నారు. అందుకోసం డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్ల వారిని వేధించ వద్దని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ఓవర్ స్పీడ్ వాహనాలతోపాటు సీసీ బస్సులు సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జేటీసీ, డీటీసీలు ప్రతి వారం రెండుసార్లు అంతర్రాష్ట్ర సీసీ బస్సులను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. టిప్పర్లు, ట్రాలీలు టార్పాలిన్‌తో కప్పకుండా వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం చేవెళ్ల ప్రమాదం తర్వాత 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో 352 లారీలు, 43 బస్సులు ఉన్నాయని వివరించారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు వేగవంతం చేయాలని.. సిబ్బందికి శిక్షణ బాట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి అవకాశాల కోసం మహిళా ఆటోలకు అనుమతులు మంజూరు చేయాలని మంత్రులను ఆదేశించారు. రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, చిల్డ్రన్ అవేర్‌నెస్ పార్క్‌ల వద్ద చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందే

- ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం
- కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం
- ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు
- జాగృతిజనం బాటలో కవిత ఘాటు విమర్శలు

**నల్లగొండ, నవంబర్ 12 (మనసులో మాట):**

తెలంగాణ వచ్చాక కూడా నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టామని అన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. ఫ్లెక్సీలు తొలగించడానికి కవిత తప్పు పట్టారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే.. ఫ్లెక్సీలు తొలగిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తాను ప్రస్తావిస్తున్నా అని, చేతనైతే ప్రభుత్వం సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. నల్లగొండకు కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో ఆమె అభిమానులు కటౌట్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ? 'సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరగాలి. నాగార్జున సాగర్ ఎడమ కాలువను రాష్ట్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి. కృష్ణా జలాలను నల్లగొండకు తీసుకురాకపోతే.. భూ నిర్వాసితులతో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం' అని అన్నారు. 'బీఆర్ఎస్‌ను తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయినా కూడా కాంగ్రెస్ అదే నిర్లక్ష్యం చేస్తుంది. సీఎం ఆదేశాలను కలెక్టర్లు పట్టించుకోవడం లేదు. మా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎపిడ్యూరల్ మెడిసీన్ అందివ్వకపోవడం బాధ అనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపిడ్యూరల్ మెడిసీన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో సీఎం చెప్పాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కవిత విమర్శించారు.గత 12 ఏళ్లలో పూర్తి స్థాయిలో జిల్లాకు కృష్ణా జలాలు అందాయో లేదో ఆలోచించాలని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనలేదని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. నల్గొండ జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవన్నారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. భూదాన్ భూములు ఎందుకు వెనక్కి తీసుకోలేదని నిలదీశారు. నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ ఏపీ చేతిలో ఉందని.. లెఫ్ట్ బ్యాంక్ పూర్తిగా సెంట్రల్ చేతులో పెట్టారన్నారు. సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని... అందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. 20 శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడుతోన్న నిబంధనలను సడలించాలన్నారు. కాగా.. నల్గొండ పట్టణంలో పర్యటించిన కవిత.. .జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అయితే కవిత పర్యటన నేపథ్యంలో నల్గొండలో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను జాగృతి నాయకులు ఏర్పాటు చేశారు. కానీ రాత్రికి రాత్రే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించారు. దీనిపై కవిత స్పందిస్తూ.. నల్గొండలో కోమటిరెడ్డికి తనకు పంచాయతీ లేదని.. కానీ తన ఫ్లెక్సీలు తొలగించారని మండిపడ్డారు. అరెస్టు చేసిన జాగృతి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు నల్గొండ వచ్చానని... పాలిటిక్స్ చేసేటప్పుడు గట్టి వాళ్లనే జాగృతి పోటీలో నిలబెడుతోందని అన్నారు. జాగృతి నాయకులతో పెట్టుకున్నోళ్లు బాగుపడలేదని కవిత వ్యాఖ్యలు చేశారు.



# కేబినెట్ సమావేశం 15కు వాయిదా

**హైదరాబాద్,నవంబర్12(మనసులో మాట):**

బుధవారంజరగాల్సిన తెలంగాణ కేబినెట్ సమావేశం మళ్లీ వాయిదా పడింది. ఈ నెల 15వ తేదీకి వాయిదా పడింది. శనివారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే కేబినెట్ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఈ మంత్రివర్గ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. వాస్తవానికి తెలంగాణ కేబినెట్ సమావేశం ఈ నెల 7వ తేదీన జరగాల్సి ఉండే. కానీ సమావేశాన్ని 12వ తేదీకి వాయిదా వేశారు. మళ్లీ ఇవాళ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఫలితం తేలిన మరుసటి రోజున కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం.

# నేడు ఉమ్మడి జిల్లాలో ప్రైవేట్ విద్యాసంస్థల బంద్

**హనుమకొండ, నవంబర్ 12 (మనసులో మాట):**

విద్యాసంస్థలపై విద్యార్థి సంఘాల భౌతిక దాడికి నిరసనగా గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రైవేటు విద్యాసంస్థల బంద్‌కు వపిలుపునిచ్చింది. గురువారం వరంగల్ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల బంద్ పాటించాలని వారు పేర్కొన్నారు. పీడీఎస్‌యూ నాయకులు చందాల కోసం వెళ్లి స్కూల్ యాజమాన్యంపై దాడి చేయడం సీసీ కెమెరాలలో రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులపై హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు, స్కూల్ యాజమాన్యంపై భౌతిక దాడికి నిరసనగా ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు, విద్యార్థి సంఘాలు చందాల దందా నుంచి విముక్తి కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# ఎల్ఎల్ఎం కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

**హైదరాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**

రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఎల్ఎం కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లకు అధికారులు గైడ్‌లైన్స్ విడుదల చేశారు. కన్వీనర్ కోటాలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోని వారు సైతం స్పాట్ అడ్మిషన్లు పొందవచ్చని చెప్పారు. స్పాట్ అడ్మిషన్లు పూర్తిగా మెరిట్ ఆధారంగానే నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్లకు సంబంధించిన నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేస్తామన్నారు. కాలేజ్ లింక్ ద్వారా స్పాట్ రిజిస్ట్రేషన్లను 17వ తేదీ వరకు చేసుకోవాలని సూచించారు. స్పాట్ అడ్మిషన్ల కేటాయింపును 18న విడుదల చేస్తామని, 19వ తేదీ మధ్యాహ్నం పన్నెండుగంటల్లోపు సంబంధిత కళాశాలల్లో సీట్లు పొందిన అభ్యర్థులు రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు.

# సోమశిల బ్యాక్ వాటర్‌లో లక్ష చేప పిల్లలు విడుదల

**మత్స్యకారులకు అండగా ఉంటామన్న మంత్రి జూపల్లి**



**కొల్లాపూర్, నవంబర్ 12 (మనసులో మాట):**

మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం జిల్లాలోని కేంద్ర మత్స్యశాఖ సంయుక్త కార్యదర్శి నీతూ కుమారి ప్రసాద్, తెలంగాణ మత్స్య శాఖ కమిషనర్ నిఖిల, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి సోమశిల వద్ద శ్రీశైలం బ్యాక్ వాటర్ కృష్ణ నదిలో లక్ష చేప పిల్లలను వదిలారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని వంద శాతం సబ్సిడీతో అమలు చేస్తోందని వెల్లడించారు. మత్స్యకారులకు అనేక పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపరచడం, ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా చేప పిల్లల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 2.50 కోట్ల చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు చేశామని అన్నారు. మత్స్యకారులు అలవి వలలను ఉపయోగించరాదని మంత్రి హెచ్చరించారు. నాణ్యమైన చేప పిల్లలనే మత్స్యశాఖ అధికారులు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. శ్రీశైలం వెళ్లే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. సోమశిల గ్రామంలో పర్యటించిన మంత్రి సోమశిల –శ్రీశైలం క్రూయిజ్ లాంచీని సందర్శించారు. శ్రీశైలం వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని, రెగ్యులర్‌గా శ్రీశైలంకు లాంచి నడిపేలా చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహకు ఆదేశించారు.

# స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

- యువత కొత్త ఆలోచనలతో రావాలి
- మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**

యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు. వీటి ద్వారా స్వం శక్తులుగా ఎదగాలన్నారు. అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితిక మనం ఎదగాలని శ్రీధర్‌బాబు అన్నారు.

# ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనానికి వినియోగించాలి

- రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



**ఆదిలాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**

స్థానిక సంస్థల ఆర్థిక స్థితి బలోపేతం కావడం ద్వారానే గ్రామీణాభివృద్ధి వేగవంతమవుతుందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో కమిషన్ సభ్యుడు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి వేగవంతం కావాలంటే స్థానిక సంస్థల ఆర్థిక స్థితి బలోపేతం కావడం అత్యవసరమని తెలిపారు. నిధుల వినియోగం పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని, పంచాయతీలు, మున్సిపాలిటీలు ప్రజల ప్రాథమిక అవసరాలపై దృష్టి పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర నిధుల ద్వారా గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలన్నారు. ప్రజాస్వామ్యం ఫలాలు సామాన్య ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనానికి వినియోగించబడాలని పేర్కొన్నారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య పరిశ్రమ, అటవీ, చిన్నతరహా పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, మహిళా, శిశు సంక్షేమం వంటి రంగాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పునాదులని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో, సమగ్ర ప్రణాళికతో పనిచేస్తే స్థిరమైన గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. అనంతరం ఉమ్మడి జిల్లా పరిధిలోని పంచాయతీల ఆదాయం, వ్యయాల స్థితి, పన్నుల వసూళ్లు, నిధుల వినియోగం, పేదరిక నిర్మూలన, గ్రామీణ గృహనిర్మాణం, విద్యుత్, తాగునీటి సరఫరా, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు పవర్–పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలు అందజేశారు. అనంతరం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సభ్యుడు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవిలను అధికారులు శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు సోమ రాజేశ్వర్, ఫైజాన్ అహ్మద్, దీపక్ తివారి, ఆర్డీఓ స్రవంతి, పంచాయతీ రాజ్, శాఖ అధికారులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారుల చేతుల్లో మోసపోవద్దు

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**బెజ్జంకి, నవంబర్ 12 (మనసులో మాట):**

దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం బెజ్జంకి మండలం ముత్తన్నపేట గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ పత్తి రైతులు దళారుల బారినపడకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే పంట ఉత్పత్తులు విక్రయించాలని కోరారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం వర్షాల కారణంగా పత్తి దిగుబడి తగ్గిందని, ఈ క్రమంలో ప్రైవేటు వ్యాపారులు,దళారులకు పత్తి విక్రయించకూడదన్నారు. ప్రభుత్వం గత సంవత్సరం కన్నా ఈ ఏడాది పత్తికి మద్దతు ధర పెంచినందుకు ఈ అవకాశాన్ని పత్తి రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. అయితే నాణ్యమైన పత్తికే ధర పలుకుతుందనే విషయాన్ని రైతులు గమనించాలన్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం కొన్ని మార్పులు చేసిందని,పత్తి రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడాల్సిన రాకుండా ఉండేందుకు స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆయన చెప్పారు.సాంకేతిక విధానంలో వివరాలు నమోదు చేసుకోవాలని, ఈ వివరాలను ప్రత్యేక యాప్ లోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేయించాలన్నారు. ఆ తర్వాతనే యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. పత్తి సేకరణ, చెల్లింపులన్నీ డిజిటల్ ట్రాకింగ్ ద్వారా పర్యవేక్షించడానికి ఈ యాప్ ఉపకరిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మచ్చ కుమార్, బోనాల రాజేశం, పులి సంతోష్, బైర సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, పర్ష సంతోష్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి రిసెప్షన్ కు ఎమ్మెల్యే హాజరు

గన్నేరువరం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి పెళ్లి రిసెప్షన్ కు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. అక్టోబర్ 31న తిరుమల సన్నిధిలో ఉపేందర్ రెడ్డి వివాహం జరుగగా, బుధవారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్స్ లో రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ రిసెప్షన్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ రిసెప్షన్ కు హాజరైన వారిలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, మహేందర్ రెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి(మానకొండూర్), గోపగోని బస్వయ్య గౌడ్ (శంకరపట్నం), బండారి రమేశ్ (తిమ్మాపూర్), ముక్కిస రత్నాకర్ రెడ్డి (బెజ్జంకి), కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(చిగురుమామిడి),పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, పసుల వెంకటి, తన్నీరు శరత్ రావు, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, సిరిగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, గంకి లక్ష్మారెడ్డి, బొడిగె కొండయ్య గౌడ్, ఎస్.కొండల్ రావు, చింతల లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతి రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ఆశిక్ పాషా, మాతంగి అనిల్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు సునీల్, తాళ్లపల్లి సంపత్ గౌడ్, వి.జ్యోతి, పద్మ, కె.పద్మ, దూలం దేవేంద్ర, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, తాళ్లపల్లి నరేశ్, కోండ్ర సురేష్, ఇర్ఫాన్, తమిశెట్టి రాజేష్, కానిగంటి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం విజయవంతం

**సివిల్స్ ఇంటర్వ్యూలకు 43 మంది ఎంపిక**

**సీఎండీ బలరాం నాయక్**

**ఇంటర్వ్యూలకు ఎంపికైన ప్రతి ఒక్కరికీ మరో లక్ష ఆర్థిక సాయం, మాక్ ఇంటర్వ్యూలు కల్పిస్తామని వెల్లడి**

**హైదరాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**



తెలంగాణ యువత కలలను సాకారం చేసే ప్రయత్నంలో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందని సింగరేణి సి.ఎం.డి. బలరాం నాయక్ తెలిపారు. ఈ పథకం కింద ప్రోత్సాహకం అందుకున్న అభ్యర్థులలో ఏకంగా 43 మంది సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. విజేతలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సింగరేణి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా యువతకు ఆర్థిక అవరోధాలు లేకుండా, వారి కలలను సాకారం చేసేందుకు ప్రారంభించిన ఈ పథకం రెండో ఏడాది కూడా మంచి ఫలితాలను ఇచ్చిందని ఆయన స్పష్టం చేశారు. పట్టుదల, అంకితభావం కలిగిన యువతకు తాము నిర్దేశించుకున్న లక్ష్యంలో ఆర్థిక అవరోధాలను దూరం చేసి, 43 మంది తెలంగాణ బిడ్డలు సివిల్స్ లక్ష్యానికి ఒక్క అడుగు దూరంలో నిలిచేలా చేయడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. ఇది తెలంగాణ యువత అంకితభావానికి, పట్టుదలకు గొప్ప నిదర్శనమని అభివర్ణించారు. గత ఏడాది ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన 140 మందికి రూ. లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించగా, వారిలో 20 మంది మెయిన్స్‌కు ఎంపికయ్యారు. ఈ ఏడాది ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన 202 మందికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించగా, వారిలో 43 మంది ఇంటర్వ్యూలకు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని సి.ఎం.డి. బలరాం నాయక్ తెలిపారు. సివిల్స్ ఇంటర్వ్యూలో కూడా విజయం సాధించి తెలంగాణ రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన ప్రతి అభ్యర్థికి అతి త్వరలోనే తన చేతుల మీదుగా మరో లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని ప్రకటించారు. అలాగే, రాష్ట్రంలోని సీనియర్ సివిల్ సర్వీసెస్ అధికారుల నేతృత్వంలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తామని తెలియజేశారు. ఇంటర్వ్యూలకు వెళ్లే అభ్యర్థులకు ఢిల్లీలో వసతి సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థులందరూ సివిల్స్ లక్ష్యంపైనే దృష్టి సారించాలని మరోమారు కోరుతూ, సి.ఎం.డి. బలరాం నాయక్ 'విజయీభవ' అంటూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# అసఫ్ జాహీల వైభవంపై గ్రంథావిష్కరణ

- కాఫీ టేబుల్ ను ఆవిష్కరించిన సీఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**

సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెకంటి వెంకట రమణ రచించిన 'అసఫ్ జాహీల వారసత్వ సంపద – వరంగల్ తేజస్సు' అనే కాఫీ టేబుల్ పుస్తకాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు బుధవారం ఆవిష్కరించారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన గదిలో ఏర్పాటు చేసిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ సి. హెచ్. ప్రియాంక కూడా హాజరయ్యారు. వరంగల్ నగరంలో అస్ఫజాహీల పాలనా కాలంలో నిర్మితమైన అద్భుత కట్టడాలు, వరంగల్‌ను కేంద్రంగా చేసుకుని పాలన చేసిన సుబేదారుల వివరాలు, వారి చరిత్రతో కూడిన ఈ పుస్తకం చరిత్ర పరిశోధకులకు మరియు పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఎంతో ఉపయోగపడుతుందని సి.ఎస్. రామకృష్ణ రావు తెలిపారు. పౌర సంబంధాల అధికారిగా విధులు నిర్వహిస్తూనే, చారిత్రక అంశాలతో కూడిన ఈ కాఫీ టేబుల్ పుస్తకాన్ని కన్నెగంటి వెంకట రమణ వెలువరించడం అభినందనీయమని సి.ఎస్. ప్రశంసించారు. సాధారణంగా వరంగల్ అనగానే కాకతీయుల పాలన, వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం వెంటనే గుర్తుకు వస్తాయి. అయితే, వరంగల్ నగరంలో కాజీపేట నుండి మామునూర్ వరకు నిజాం నవాబులు నిర్మించిన అద్భుతమైన భవనాలు, కాజీపేట రైల్వే స్టేషన్, ప్రస్తుత మిషన్ భగీరథ పథకమైన ఇంటింటికి తాగునీరందించే ధర్మసాగర్ ఫిల్టర్ బెడ్ వంటి ఎన్నో వారసత్వ కట్టడాలు ఉన్నాయి. వీటితో పాటు, వరంగల్‌ను కేంద్రంగా చేసుకుని వరంగల్ సుబాహ్లో ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలోని కొన్ని ప్రాంతాలు ఉండేవని, ఈ వరంగల్ సుబేదారులుగా ఎవరెవరు ఉన్నారు, వారి ప్రత్యేకతలు ఏమిటి వంటి అరుదైన, విశేష సమాచారంతో పాటు నిజాం నిర్మిత వారసత్వ కట్టడాల ఛాయాచిత్రాలతో సహా ఈ పుస్తకం రూపొందించబడిందని రచయిత తెలిపారు. ఈ పుస్తకం చరిత్ర అధ్యయన వేత్తలు, విద్యార్థులు, చరిత్రపై ఆసక్తి ఉన్న వారందరికీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని సి.ఎస్. స్పష్టం చేశారు.

# మా సోదరుడు అమయాకుడు

- ఎవరో అతడిని ఉగ్రకుట్రలో ఇరికించారు
- డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ సోదరుడి వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**

దేశంలో పెను విధ్వంసం సృష్టించేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌ను గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఏటీఎస్ పోలీసులు ఆదివారం గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో అరెస్టు చేసారు. మొహియుద్దీన్ అరెస్టుపై కుటుంబ సభ్యులు స్పందించారు. మొహియుద్దీన్ సోదరుడు ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ.. తన సోదరుడు మంచోడని, ఎవరో కావాలనే కుట్రలో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తన సోదరుడికి ఉగ్రవాద కార్యకలాపాలతో లింక్స్ ఉన్నట్లు తెలియదని చెప్పాడు. ఒకవేళ తమ సోదరుడు తప్పు చేస్తే కఠినంగా శిక్షించండని ఒమర్ ఫారూఖీ అన్నాడు. చార్మినార్‌లోని రెహమానియా మదర్సాలో మౌలనాగా పనిచేస్తున్న ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ 'మా సోదరుడు మొహియుద్దిన్ ఎవరో ట్రాప్ చేసి ఈ కుట్రలో ఇరికించారు.



మా బ్రదర్‌కు ఉగ్రవాద కార్యకలాపాలతో లింక్స్ ఉన్నట్లు మాకు తెలియదు. నవంబర్ 5న బిజినెస్ డీల్ ఉందని చెప్పి ఇంట్లో నుంచి గుజరాత్ బయల్దేరాడు. 9వ తేదీన ఏటీఎస్ వారు నాకు ఫోన్ చేసి మీ సోదరుడికి ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయని, అరెస్ట్ చేశాం అని చెప్పారు. మొహియుద్దీన్ నివాసాన్ని ముట్టొద్దు, 2 రోజుల్లో వచ్చి ఆయన రూమ్‌లో ఉన్న సామగ్రి స్వాధీనం చేసుకుంటాం అని ఏటీఎస్ పోలీస్ చెప్పారు. ఇంటికి ఏటీఎస్ పోలీసులు వచ్చారు, సామాన్లు సీజ్ చేసి తీసుకువెళ్లారు. ఏటీఎస్ అరెస్టు చేసినవారిలో మరో ఇద్దరు ఆజాద్ సులేమాన్ షేక్, మొహమ్మద్ సుహైల్ వారితో మాకు ఎలాంటి లింక్స్ లేవు' అని అన్నాడు. మొహియుద్దీన్ ఆముదం గింజల నుంచి రెసిన్ విషం తయారు చేసినట్లు నిఘా వర్గాల అనుమానించాయి. అందులో వాస్తవం ఏంటో మాకు తెలియదు. ఈ విషాన్ని మంచినీటి వ్యవస్థ, దేవాలయ ప్రసాద నీటిలో కలపాలని కుట్ర జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. పాకిస్తాన్ హ్యాండ్లర్ అబూ ఖదీజా నుంచి టెలిగ్రాంలో ఆదేశాలు అందినట్లు ఏటీఎస్ వారు కనుగొన్నట్లుగా తెలుస్తుంది. మొహియుద్దీన్ ఫోన్లో లొకేషన్ ఆఫ్ చేసి, చాటింగ్ టెలిగ్రామ్ ద్వారా మాత్రమే ఇదంతా చేశాడా అన్నది మాకు తెలియదు. ఇంట్లోనే రెసిన్ తయారీ ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు ఏటీఎస్ పోలీస్ తెలిపారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా మొయినుద్దీన్ తిరిగిన మార్గాలపై పోలీస్ ఫోకస్ పెట్టారేమో. కేంద్ర ప్రభుత్వం పూర్తి విచారణ జరపాలన్నాడు. మొహియుద్దీన్ 2007-2013 మధ్య చైనాలో మెడిసిన్ చదివాడు. 2021లో వివాహం అయింది. కొంతకాలం అమెరికాలో ఉద్యోగం చేశాడు. రాజేంద్రనగర్ అసద్ మంజిల్, పోర్ట్‌వ్యూ కాలనీలో నివాసం ఉంటున్నాం. వీరి స్వస్థలం ఖమ్మం. 20 ఏళ్లుగా కుటుంబం హైదరాబాద్‌లో నివాసం ఉంటోంది.

# హైదరాబాద్‌లో పోలీసుల తనిఖీలు

రద్దీ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సోదాలు



**హైదరాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**

దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు పేలుడు ఘటనతో దేశవ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. బుధవారం దేశంలోని ఐదు ప్రధాన నగరాల్లోని ఎయిర్ పోర్టులను పేల్చి వేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. ఆ జాబితాలో హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ సైతం ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీసులు అలర్ట్ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. అందులో భాగంగా బస్ స్టాప్‌లు, దేవాలయాలు, షాపింగ్ మాల్స్‌లో తనిఖీలు చేపట్టారు. రద్దీ ప్రాంతాల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఇక బాలా నగర్ పీఎస్ పరిధిలోని పలు షాపింగ్ మాల్స్, టెంపుల్స్, బస్ స్టాప్‌లలోనూ పోలీసులు తనిఖీలు చేపట్టారు. అలాగే పబ్లిక్ ప్లేసెస్ వద్ద బాంబ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీంతో రహదారులపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రద్దీ వేళ.. ఈ సోదాల కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, తిరువనంతపురం ఎయిర్‌పోర్ట్‌లు పేల్చేస్తామంటూ ఇండిగో ఎయిర్ లైన్స్ కార్యాలయానికి ఈ మెయిల్ అందింది. ఈ ఎయిర్ లైన్స్ అధికారులు వెంటనే ఎయిర్ పోర్ట్ ఉన్నతాధికారులతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఐదు ఎయిర్-పోర్ట్‌ల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టాయి. ఆ క్రమంలో ఆయా ఎయిర్ పోర్టుల్లోని ప్రయాణికులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. అయితే సోమవారం అంటే.. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద కారు బాంబు పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 12 మంది మరణించారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. చాలా కాలం తర్వాత బాంబు పేలుడు సంభవించడం.. అదికూడా న్యూఢిల్లీలో కావడంతో కేంద్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. ఈ బాంబు పేలుడు వెనుక ఎవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు జరుగుతుంది. అలాగే ఈ పేలుడు ఘటనలో అనుమానిత కారును ఫరీదాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఖండవాలి గ్రామం వద్ద పార్క్ చేసిన కారును గుర్తించారు. అనుమానిత కారు నెంబర్ ఆఒ 10 అఐ 0458గా గుర్తించారు. డాక్టర్ ఉమర్ పేరుపై ఈ ఎకో స్పోర్ట్స్ కారు రిజిస్టర్ అయినట్లు పోలీసులు కనుగొన్నారు. ఈ బాంబు పేలుడు ఘటనపై దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు.

# సీఐడీ విచారణకు ప్రకాష్ రాజ్

- బెట్టింగ్ యాప్ కేసులో హాజరు
- బెట్టింగులకు దూరంగా ఉండాలని పిలుపు

**హైదరాబాద్,నవంబర్12 (మనసులో మాట):**

బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కేసులో సీఐడీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే హీరో విజయ్ దేవర కొండను విచారించిన సీఐడీ.. బుధవారం మరో నటుడు ప్రకాశ్ రాజ్ ను ప్రశ్నించింది. ప్రకాశ్ రాజ్ రెండోసారి బెట్టింగ్ యాప్స్ కేసులో సీఐడీ ముందుకు విచారణకు వచ్చాడు. ఇందులో సీఐడీ అనేక ప్రశ్నలు వేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కంటెంట్ ఎలా వచ్చింది, డబ్బులు ఎవరు ఇచ్చారు, ఎలా ఇచ్చారు, వాటిని ఏం చేశారు అనే కోణంలో అధికారులు ప్రశ్నించారు. దీనిపై ప్రకాశ్ రాజ్ స్పందిస్తూ.. తాను 2016లో జంగిల్ రమ్మీ యాప్ ను ప్రమోట్ చేశానని.. 2017లో బెట్టింగ్ యాప్స్ నిషేధిస్తూ చట్టం తెచ్చిన తర్వాత ప్రమోట్ చేయడం ఆపేశానంటూ తెలిపాడు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఇంత మంది ఎఫెక్ట్ అవుతారని అప్పుడు తనకు అవగాహన లేక చేశానని.. తెలిసిన తర్వాత ఎవరూ వాటి జోలికి వెళ్లొద్దని జూనియర్లకు చెబుతున్నట్టు ప్రకాశ్ రాజ్ వెల్లడించాడు. విచారణ అనంతరం ప్రకాశ్ రాజ్ మీడియాతో మాట్లాడారు. 2016లో ఓ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేశా. ఆ యాప్.. 2017లో గేమింగ్ యాప్‌గా రూపాంతరం చెందింది. నా ఒప్పందాన్ని అప్పుడు రద్దు చేసుకున్నా. తెలిసి చేసినా.. తెలియక చేసినా తప్పే కాబట్టి దీనిపై నేను క్షమాపణ కోరుతున్నా. సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలు అందజేశా. ఎంతోమంది యువత బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు. వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. కష్టపడితేనే ప్రతిఫలం ఉంటుంది.. కష్టపడితేనే డబ్బులు వస్తాయి కాబట్టి అందరం కష్టపడి పని చేసుకుందాం. ఈ



విషయంలో నన్ను క్షమించాలి. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు చేయనని ప్రకాశ్ రాజ్ తెలిపారు. బెట్టింగ్ యాప్‌లకు సినీతారలు, సెలబ్రిటీలు ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు రాణాల్లో కేసులు నమోదవడంతో వాటి విచారణకు సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్‌తోపాటు సినీనటులు రాణా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. అయితే సీఐడీ మాత్రం తెలిసి చేసినా, తెలియక చేసినా సరే తప్పే అని.. చర్యలు తప్పవని చెబుతోంది. గతంలో కూడా ప్రకాశ్ ఓ సారి విచారణకు వచ్చాడు. పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్ లో ఆయనపై కేసులు నమోదయ్యాయి. వాటన్నింటినీ సీఐడీకి బదిలీ చేశారు అధికారులు. త్వరలోనే మంచు లక్ష్మి, రానా కూడా సీఐడీ విచారణకు రాబోతున్నట్టు తెలుస్తోంది.

# శంషాబాద్ విమానాశ్రయంలో తనిఖీలు

3కోట్ల ఎలక్ట్రానిక్ పరికరాలు పట్టివేత



**హైదరాబాద్, నవంబర్ 12 (మనసులో మాట)::**

శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు పట్టుబడటం కలకలం రేపింది. అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద సుమారు రూ.3 కోట్ల విలువైన వస్తువులను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిత్యం ప్రయాణీకులతో రద్దీగా ఉండే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి లగేజీ బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేయగా, పెద్ద సంఖ్యలో డ్రోన్లు, ఎలక్ట్రానిక్ స్మార్ట్ వాచ్‌లు, ఖరీదైన ఐఫోన్లు బయటపడ్డాయి. స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ సుమారు రూ.3 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితులను సూర్య ప్రకాశ్, మహమ్మద్ జాంగిర్‌గా గుర్తించారు. ఇంత పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాలను ఎలాంటి పత్రాలు లేకుండా ఎందుకు తరలిస్తున్నారనే కోణంలో విమానాశ్రయ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ వస్తువులను ఎక్కడికి తరలించడానికి ప్రయత్నించారు దీని వెనుక ఎవరైనా ఉన్నారా ? అనే వివరాలను రాబట్టే పనిలో దర్యాప్తు చేపట్టారు.

# అటవీ అధికారులపై గ్రామస్తుల దాడి



**నల్లగొండ, నవంబర్ 12 (మనసులో మాట):**

నల్గొండ జిల్లా చందంపేట మండలం గువ్వలగుట్ట వద్ద ఫారెస్ట్ అధికారులపై గ్రామస్థులు దాడి చేశారు. అటవీభూములు దున్నుతున్నారనే సమాచారంతో వెళ్లిన వారిపై గ్రామస్థులు దాడికి తెగించారు. గువ్వలగుట్ట వద్ద అటవీశాఖకు చెందిన భూములను గ్రామస్థులు దున్నుకుంటున్నారనే సమాచారంతో అధికారులు బుధవారం సాయంత్రం అక్కడికి వెళ్లారు. పట్టా కాగితాలు చూపించి దున్నుకోవాలని స్పష్టం చేశారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు.. అటవీ అధికారులు, సిబ్బందిపై రాళ్లు, కర్రలతో దాడికి పాల్పడ్డారు. గ్రామస్థుల దాడిలో ఆరుగురు అటవీ సిబ్బందికి తీవ్ర గాయాలు కావడంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# దొంగతనం చేస్తూ పట్టుబడ్డ బీటెక్ విద్యార్థి

జల్సాలకు అలవాటు పడి దొంగగా అవతారం



**సూర్యాపేట, నవంబర్ 12 (మనసులో మాట):**

ఏపీకి చెందిన ఓ యువకుడు ఈజీ మనీ కోసం తెలంగాణలో చోరీలు చేస్తూ పట్టుబడ్డాడు. అయితే నిందితుడు పోటీ పరీక్షలు రాసినా.. ఉద్యోగం రాకపోవడంతో.. జల్సాలకు అలవాటు పడి చోరీలు చేస్తున్నాడు. సూర్యాపేట జిల్లాలోని వేపల సింగారంలో చోరీ చేసి పారిపోతుండగా.. పోలీసులు పట్టుకున్నారు. ప్రస్తుతం నిందితుడిని పీఎస్ కు తరలించారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన పెనుగొండ మల్లికార్జున్ రెడ్డి బీటెక్ పూర్తి చేశాడు. కాంపీటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయినప్పటికి ఉద్యోగం రాలేదు. దీంతో జల్సాలు, ఈజీ మనీ కోసం చోరీలు చేస్తున్నాడు. అయితే దొంగతనం చేసిన సొమ్ముతో బెట్టింగ్ ఆడి.. డబ్బులు పోగొట్టుకునే వాడు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంలో దొంగతనానికి పాల్పడ్డాడు. గ్రామంలోని ముడెం గోపిరెడ్డి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన మల్లికార్జున్ రెడ్డి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, రూ.90 వేల నగదు దొంగిలించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న హుజూర్‌నగర్ పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ చేసిన సొమ్మును అమ్మేందుకు వెళుతుండగా.. అక్కడే వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో మల్లికార్జున్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించారు. గతంలో ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు, సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్‌లో తాళాలు వేసిన ఇళ్లను చేసి నగదు, బంగారాన్ని దొంగిలించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడి నుంచి 51.78 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2,85,000 నగదు, బైక్, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

# పాడి కౌశిక్ రెడ్డిపై పోలీస్ కేసు

**తెలంగాణ,నవంబర్12 (మనసులో మాట):**

హైదరాబాద్ మధురానగర్ పీఎస్‌లో పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం ఎన్నికల సందర్భంగా యూసఫ్ గూడ వద్ద కౌశిక్ రెడ్డి హల్చల్ చేశారు. తన అనుచరులతో కలిసి మహమ్మద్ ఫంక్షన్ హాల్లోకి కౌశిక్ రెడ్డి దూసుకెళ్లారు. పోలీసులు వద్దని చెప్పినా వినకుండా కౌశిక్ రెడ్డి లోపలికి నెట్టుకెళ్లారు. దీంతో ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారంటూ కౌశిక్ పై కేసు నమోదయింది. ట్రేస్ పాస్‌తో పాటు న్యూసెన్స్ కేసును కూడా మధురానగర్ పోలీసులు నమోదు చేశారు.



# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పోలీసులు




**గజ్వేల్, నవంబర్12 (మనసులో మాట):**

అక్కా, చెల్లెళ్ల మధ్య ఆస్తి తగాదాల విషయంలో బాధితురాలి నుంచి లంచం తీసుకున్న ఎస్సై, కానిస్టేబుల్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని ములుగు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ విజయ్‌కుమార్ , అతడి డ్రైవర్, కానిస్టేబుల్ రాజు మంగళవారం రాత్రి రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇంటి నుంచి అక్కను ఖాళీ చేయించాలని చె÷-లలెలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు లంచం డిమాండ్ చేసి పట్టుబడ్డారు. ఇద్దరిని హైదరాబాద్‌లోని ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టి , దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వంలోని ఉద్యోగి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు గాని, వాట్సప్ నంబర్ 9440446106 అనే నంబర్ ద్వారాగా , తెలంగాణ ఏసీబీ ఫేస్‌బుక్, ట్విటర్ ద్వారా గాని ఫిర్యాదు చేయాలని సూచించారు.

# స్కూలు బస్సులో మంటలు.. తప్పిన ముప్పు



**మెదక్, నవంబర్ 12 (మనసులో మాట):**

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాల బస్సులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో స్కూల్ బస్సు డ్రైవర్, స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. రామాయంపేటకు చెందిన అక్షర టెక్నో స్కూల్ బస్సు.. రోజు మాదిరిగానే విద్యార్థులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చింది. అనంతరం స్థానికంగా ఉన్న వేణుగోపాల స్వామి ఆలయం వద్ద బస్సును పార్కింగ్ చేశాడు డ్రైవర్. కాసేపటికే షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్, సిబ్బందికి సమాచారం అందించాడు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది. అగ్నికీలలు ఎగిసిపడ్డ సమయంలో బస్సులో విద్యార్థులెవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**

విద్య, ఉద్యోగ, సంక్షేమ పథకాల కోసం అవసరమైన మీసేవ ధ్రువపత్రాలు (నివాసం, ఆదాయం, ఈడబ్ల్యూఎస్, ఈబీసీ, ఓబీసీ, కుటుంబ సభ్యుల ధ్రువపత్రం, జననం/మరణం లేట్ రిజిస్ట్రేషన్ మొదలైనవి) పొందడానికి ఇకపై నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో నోటరైజ్డ్ అఫిడవిట్ అడగడం వలన పేద ప్రజలకు అదనపు ధన వ్యయం, సమయ నష్టం జరుగుతున్నదని జిల్లా యంత్రాంగం దృష్టికి రావడంతో, ఇకపై అలాంటి అఫిడవిట్‌లు లేదా గజిటెడ్ ఆఫీసర్ ధృవీకరణ సమర్పించాల్సిన అవసరం లేకుండా మినహాయింపు ఇచ్చినట్లు చెప్పారు. ఇవి లేని పక్షంలో సెల్ఫ్ అఫిడవిట్ జతపరిచినచో తహసీల్దార్‌లు సర్టిఫికేట్‌లను త్వరితగతిన ధృవీకరించి జారీ చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. అయితే, ఈ సడలింపును దుర్వినియోగం చేసి తప్పుడు పత్రాలు సమర్పించే వారిపై సంబంధిత సర్టిఫికేట్ రద్దు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై వివరాల కోసం %వ%-డిస్ట్రిక్ట్ మేనేజర్ బి. రవి (ఫోన్: 9989201470)ని సంప్రదించాలని సూచించారు. అయితే ఈ మినహాయింపు కుల ధ్రువీకరణ పత్రాలకు వర్తించదని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# కౌలు రైతులు వెంటనే పంట నమోదు పూర్తి చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**

జిల్లాలోని కౌలు రైతులు, అలాగే డిజిటల్ సంతకం లేని భూములు, పీపి భూములు, పార్ట్%-%3 భూములు కలిగిన రైతులు కనీస మద్దత్తు ధర కు తమ పంటను విక్రయించే అవకాశాన్ని కోల్పోకుండా తక్షణమే పంట నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. కౌలు పై ప్రత్తి పంట పండించిన రైతులు, తమ పంటను సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి నమోదు చేసుకోవాలంటే, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద తమ కౌలు వివరాలను నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఈ ప్రక్రియలో రైతులు కౌలు చీటీ, తమ స్వీయ వివరాలు, పట్టాదారు వివరాలు సమర్పించాలన్నారు. నమోదు సమయంలో పట్టాదారు మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుందని, ఆ ఓటీపీని వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియజేయాలని సూచించారు. అనంతరం కౌలు ఒప్పంద పత్రం సమర్పించిన తర్వాత కౌలు పంట నమోదు పూర్తి అవుతుందని వివరించారు. నమోదైన రైతుల వివరాలు 'కపాస్ కిసాన్' యాప్‌తో అనుసంధానం అవుతాయని, ఆ యాప్ ద్వారా రైతులు స్లాట్ బుకింగ్ చేసుకుని సీసీఐ కొనుగోలు కేంద్రాలలో ప్రత్తి పంటను కనీస మద్దత్తు ధరకు అమ్ముకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా, డిజిటల్ సంతకం లేని భూములు, పీపీ భూములు, పార్ట్%-%3 భూములు కలిగిన రైతులు కూడా తమ మొక్కజొన్న, సోయాబీన్, ప్రత్తి పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్మాలంటే, తమ పంట వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద తప్పనిసరిగా నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు తమ పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే అమ్ముకోవాలి. దీనివల్ల వారికి సరైన మద్దత్తు ధరతో పాటు ప్రభుత్వ రక్షణ కూడా లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# పాఠశాలల్లో సమగ్ర సదుపాయాలే విద్యా ప్రమాణాల పెరుగుదలకు పునాది

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**

ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాల పనులను నిర్ణీత గడువులో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, తలమడుగు, తాంసి, ఉట్నూర్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాల పురోగతిపై కలెక్టర్ రెండవ దశ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి పాఠశాలల్లో సమగ్ర మౌలిక సదుపాయాలు తప్పనిసరి అన్నారు. పాఠశాలల్లో సమగ్ర సదుపాయాలు ఉంటేనే విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయి. ఇప్పటికే అనేక పనులకు నిధులు విడుదలైనందున అధికారులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. విద్య, ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తే నిర్ణీత గడువులో లక్ష్యాలు చేరుకోవచ్చని అన్నారు. అలాగే, మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయం, మిషన్ భగీరథ కనెక్షన్లు, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, తరగతి గదుల మరమ్మత్తులు వంటి ప్రాథమిక సౌకర్యాలపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాలల పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించి, పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పనుల నాణ్యతతో చేపట్టాలని, లోపాలను వెంటనే సరిచేయాలని సూచించారు. ప్రతి పాఠశాల పనుల రికార్డును నమోదు చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాఠశాలల వారీగా విద్యుత్ కనెక్షన్లు, త్రాగునీటి సరఫరా, మరుగుదొడ్లు, ఎల్పీజీ కనెక్షన్లు, కిచెన్ షెడ్లు, ప్రహరీ గోడలు, తరగతి గదుల మరమ్మత్తులు వంటి అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి రాజేశ్వర్, ఏంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు, కోఆర్డినేటర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# డీజీపీపై అభ్యంతర వ్యాఖ్యలు

**కేటీఆర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం**

**ఐపీఎస్ అధికారుల సంఘం ప్రకటన**

**హైదరాబాద్,నవంబర్12((మనసులో మాట):**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ ఐపిఎస్ అధికారుల సంఘం వార్నింగ్ ఇచ్చింది. ఆఉఖకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని హెచ్చరించింది. ఒక మీడియా ఛానల్ ఇంటర్వ్యూలో కేటీఆర్ చేసిన అవమానకర వ్యాఖ్యలను తెలంగాణ ఐపిఎస్ అధికారుల సంఘం తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొంది. దీనికి సంబంధించి ఐపీఎస్ అధికారుల సంఘం ఒక ప్రకటన విడుదల చేసింది. డిజిపి శివధర్ రెడ్డి ఇంకా, మొత్తం రాష్ట్ర పోలీసు వ్యవస్థను లక్ష్యంగా చేసుకొని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారని సంఘం ఆరోపించింది. పోలీస్ వ్యవస్థ పై నిజమైన అభ్యంతరాలు ఉంటే, వాటిని బహిరంగంగా దూషించడం కాకుండా చట్టబద్దంగా లేవనెత్తాలని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలను తప్పుదారి పట్టించి, పోలీసుల నిష్పాక్షికత, వృత్తి గౌరవాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నాం.. అంటూ ప్రకటన విడుదల చేసింది. ఉఖ రాష్ట్ర పోలీసు వ్యవస్థకు అధిపతి అని, అలాంటి వ్యక్తిపై వ్యక్తిగత లేదా పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు సరైనవి కావని పోలీస్ అధికారుల సంఘం తెలిపింది. రాజకీయ ప్రయోజనాల కోసం సర్వీసులో ఉన్న అధికారులపై నిరాధార ఆరోపణలు చేయడం సరైంది కాదని, తెలంగాణ పోలీసులు ఎల్లప్పుడూ చట్టబద్ధంగా పనిచేస్తున్నారని సంఘం తన ప్రకటనలో వెల్లడించింది. రాజ్యాంగ సంస్థలు, సీనియర్ ప్రభుత్వ అధికారుల గౌరవాన్ని ఎల్లప్పుడూ కాపాడాలని సూచించింది.

# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

- బాధితులకు భరోసా కల్పించాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**మంచిర్యాల. నవంబర్ 12 (మనసులో మాట):**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ గారు వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల జోన్ పరిధిలోని నస్పూర్ పోలీస్ స్టేషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీ కోసం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీకి పోలీస్ అధికారులు పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం, ఆయన పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, పనితీరు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా సీపీ గారు పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సీసీటీఎన్ఎస్ విభాగాల పనితీరును పరిశీలించారు. స్టేషన్‌కు సంబంధించిన పలు రికార్డులు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.అలాగే, స్టేషన్ పరిధిలోని గ్రామాల నేరాల గురించి, సమస్యల గురించి, ప్రజల జీవన విధానం గురించి, ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి ఆరా తీశారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డీసీ, మిస్సింగ్, ప్రాపర్టీ నేరాలకు సంబంధించిన రికార్డులను కూడా పరిశీలించారు.అనంతరం సీపీమాట్లాడుతూ ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి వారికి భరోసా కల్పించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలని, గ్రామాలను, కాలనీలను సందర్శించి ప్రజలతో మమేకమై వారిలో నమ్మకాన్ని, పోలీస్ వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు. ప్రజల సమస్యలను మర్యాదపూర్వకంగా ఆలకించి, తక్షణ స్పందన ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి, అన్ని శాఖల సమన్వయంతో బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ నెల 15న జరిగే లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను రాజీ చేసే విధంగా ఇరువర్గాల వారితో మాట్లాడి, "రాజీ మార్గం రాజ మార్గం" అని సూచించాలన్నారు. తనిఖీల అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒక మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపీఎస్, ఏసీపీ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్.ఐ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఇద్దరి మధ్య సయోధ్య

- మంత్రి పదవి కోసం ఎప్పుడూ అడగలేదు
- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**

సీఎం రేవంత్ రెడ్డి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టతనిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తాను చాలా సంతోషంగా ఉన్నానని, మంత్రి పదవి కావాలని తాను ఎక్కడ అడగడం లేదని కూడా ఆయన వివరణ ఇచ్చారు. ' పార్టీ లో నేను ఆర్గనైజషన్ నుంచి వచ్చాను. పార్టీ అప్పగించే బాధ్యతను నిర్వర్తిస్తాను. నేను మంత్రి వర్గంలోకి వెళ్లాలని ఆరాటపడటం లేదు. నాకు సీఎంతో పాటు మంత్రివర్గం మొత్తం పూర్తిగా సహకారం అందిస్తున్నారు. నాకు, సీఎంకు ఎలాంటి గ్యాప్ లేదు'. అని మహేష్ గౌడ్ చెప్పారు. తెలంగాణలో కూడా ఓటు చోరీ జరిగిందన్న మహేష్ గౌడ్.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు చోరీ చేసి ఎక్కువ సీట్లు గెలిచిందన్నారు. నిజామాబాద్‌లో ఓటు చోరీ చేసినట్లు ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఓల్డ్ సిటీలో ఆధారాలను ఫిరోజ్ ఖాన్ బయట పెట్టాడని, ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తుందనుకోవడం లేదని కూడా టీపీసీసీ చీఫ్ చెప్పారు. ఫిరాయింపుల వ్యవహారం స్పీకర్ పరిధిలో ఉంది. దానం నాగేందర్ మా పార్టీ విధానాలు నచ్చి మాతో ప్రయాణిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కెసిఆర్ ఎందుకు ప్రచారం చేయలేదో ఆ పార్టీ నేతలే చెప్పాలి. వ్యక్తులకు కెసిఆర్ ఫోన్ లు చేసినట్లు మాకు సమాచారం ఉంది. ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ జరగడం దురదృష్టకరం. ఢిల్లీలో బాంబ్ బ్లాస్టింగ్, కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యమని ఆయన అన్నారు.



# గురుకుల పాఠశాల అభివృద్ధికి రూ. 3.80 కోట్లు

**మంత్రి పొంగులేటి**

**ఖమ్మం, నవంబర్ 12 (మనసులో మాట):**

దానవాయి గూడెం గురుకులాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి దానవాయిగూడెంలో టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్. పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) భవన మరమ్మతు పనులకు బుధవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మున్నేరు నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ పాఠశాలలోని విద్యార్థులు బిక్కు బిక్కు మంటూ గడిపారని, అప్పుడు పిల్లలకు ఇచ్చిన మాట మేరకు 3 కోట్ల 80 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు.లో లెవల్ పాఠశాలకు ఎర్త్ ఫిల్లింగ్ చేయడం, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్ పూర్తి చేయడం, వెయిటింగ్ హాల్, జనరేటర్ ఏర్పాటుకు 3 కోట్ల 80 లక్షల రూపాయలు వినియోగించుకోవాలని, యుద్ధ ప్రాతిపదికన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. కాంపౌండ్ లోపల లో లెవెల్ ఉన్న భూమి అయితే ఫిల్లింగ్ పనులు సమాంతరంగా చేపట్టాలని మంత్రి తెలిపారు. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇటీవలే మహిళా క్రికెట్ టీమ్ ప్రపంచ చాంపియన్ గా నిలిచిందని, బాలికలు క్రీడలలో రాణించాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, దానికి అనుగుణంగా ఇక్కడ అవసరమైన క్రీడా ఇన్ ఫ్రా ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు అందించాలని మంత్రి అన్నారు. బాలికలు కోరితే ఇక్కడ స్థానికంగా క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుకు అవకాశాలు పరిశీలించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ప్రతి ఒక్క రూపాయి బాలికలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు డిజైన్ చేసుకోవాలని అన్నారు. పిఎస్ఆర్ ట్రస్ట్ నుంచి పాఠశాలకు గతంలో అవసరమైన ఫర్నిచర్ పంపిణీ చేశామని అన్నారు. దానవాయి గూడెం గురుకుల పాఠశాలను ఆదర్శవంతంగా తయారు చేసే బాధ్యత తీసుకుంటామని అన్నారు.పిల్లలు, తల్లిదండ్రుల కష్టాన్ని గమనించి జీవితంలో ఎదగాలని అమ్మ, నాన్న లను బాగా చూసుకోవాలని అన్నారు. ప్రతి బాలిక జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ భారీ విజయం ఖాయం

- 25 నుంచి 30వేల మెజార్టీతో గెలుస్తున్నాం
- మంత్రి వివేక్



**మంచిర్యాల, నవంబర్ 12 ((మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 నుంచి 30 వేల ఓట్ల మెజార్టీతో గెలవబోతున్నారని.. ఈ ఎన్నికలో హస్తం పార్టీ విజయంతో కేటీఆర్ పని ఖతం కానుందని కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎలక్షన్స్‌లోనూ కాంగ్రెస్సే విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. మంచిర్యాల జిల్లా భీమరం మండలం గొల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లలను వదిలారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 'రెండు నెలలుగా జూబ్లీహిల్స్ లో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇన్‌చార్జులుగా నేను, సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, డివిజన్లు, బూత్ లీడర్లు, కార్పొరేషన్ చైర్మన్లు చాలా శ్రమించాం. రెండు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని ఉన్నతమైన స్థాయికి తీసుకొచ్చాం. జూబ్లీహిల్స్ లోనూ మత్యకారులు కాంగ్రెక్ పార్టీకి మద్దతు ఇచ్చారు. నూరు శాతం రాయితీపై రిజర్వాయర్లు, చెరువులు, వాగులు, గుంటల్లో ఉచితంగా చేప పిల్లలు వేస్తున్నం. చెన్నూరులో మోడల్ ఫిష్ సెంటర్ ఏర్పాటు చేస్త. గొల్లవాగు ప్రాజెక్టును మా నాన్న కేంద్ర మాజీ మంత్రి కాకా వెంకటస్వామి హయాంలో కట్టారు' అని వివేక్ గుర్తుచేశారు. 75? మార్కులు వచ్చిన విద్యార్థులకు తమ అంబేడ్కర్ కాలేజీలో ఉచితంగా సీటు ఇస్తామని, ఇందుకు గానూ రూ. 80 లక్షల వరకు ఖర్చు చేసినట్లు మంత్రి వివేక్? తెలిపారు. విశాఖ ట్రస్ట్ నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో రూ. 2.5 కోట్లతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక జూనియర్ కాలేజీ నూతన భవనాన్ని కలెక్టర్ కుమార్ దీపక్?తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వివేక్ విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలి సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం టీచర్ల కొరత లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్? పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక 51 వేల ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. తాను చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధిలో మొదటగా విద్యకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఎక్కడ సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

# గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మద్దూరు, నవంబర్ 12 (మనసులో మాట):**

నారాయణ పేట జిల్లాలోని మద్దూరు మండలంలో కడ నిధులు, ఇతర నిధులుతో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి ఉమ్మడి మద్దూరు మండలంలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ముందుగా మద్దూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రూ. కోటి 10లక్షల నిధులతో దాదాపు పూర్తి కావచ్చిన పీఏసీఎస్ (సింగిల్విండో) కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. చివరి దశ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే రూ.55 లక్షలతో నిర్మిస్తున్న మద్దూరు సీ హెచ్ సీ ప్రహరీ నిర్మాణ పనులను చూశారు. ఆస్పత్రి లోకి వెళ్ళి అదనపు వార్డులో ఫ్లోరింగ్ పనులు పూర్తి చేసి ఆ వార్డును అందుబాటులోకి తీసుకురావాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు.తర్వాత రూ.30 కోట్లతో కొనసాగుతున్న మద్దూరు - మోమినాపూర్ రెండు వరసల బీటీ రోడ్డు నిర్మాణ పనులను చూసీ, పనులు ఎందుకు ఆలస్యంగా జరుగుతున్నాయని అధికారులు, గుత్తేదారుని ప్రశ్నించారు.రోడ్డుకు ఒకవైపు ఉన్న విద్యుత్ స్తంభాల తొలగింపు జరగక పోవడంతో పనులు ఆగి సాగుతున్నాయని, అలాగే మిషన్ భగీరథ పైప్ లైన్లు ఉన్న చోట కొంత సమస్యగా మారుతోందని గుత్తేదారుడు కలెక్టర్ కు తెలపడంతో స్పందించిన కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణ పనులకు ఆటంకం కలగకుండా స్తంభాలను తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. అదే మార్గంలో రూ. కోటి 60 లక్షలతో వ్యయంతో నిర్మాణం అవుతున్న రేని వట్ల స్కూల్ కాంప్లెక్స్ పనులను చూశారు. పనుల్లో వేగం పెంచాలనీ, వచ్చే విద్యా సంవత్సరం నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. ఆ తర్వాత మద్దూరు మండల కేంద్రం చింతల్ దిన్నే వెళ్ళే దారి పక్కన రూ.30 లక్షల నిధులతో చేపట్టిన సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. అక్కడ నిర్మాణ పనులకు ఇబ్బందిగా మారిన ఓ ప్రార్థనా మందిరాన్ని తొలగించే అంశంపై స్థానిక ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు, అధికారులతో చర్చించారు.

## గూడ్స్ వాహనాల్లో ప్రజలను తీసుకెళ్తే చర్యలు

ఎస్సై విజయ్ కుమార్



**మద్దూరు, నవంబర్ 12 (మనసులో మాట):**

నారాయణపేట జిల్లా మద్దూరు లో తమ సిబ్బంది తోకలిసి ప్రయాణికులను చేరవేసే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ చేసి ఐదు వాహనాలను పట్టుకొని డ్రైవర్లు,ప్రయాణికులకు కౌన్సిలింగ్ ఇచ్చిన మద్దురు ఎస్సై విజయ్ కుమార్.. మళ్ళీ రిపీట్ అయితే వాహనాలను సీజ్ చేసి కోర్టులో సబ్మిట్ చేయాల్సి ఉంటుందని ఎస్సై హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి వాటిలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వానాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుసరించరాదని కోరారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు, ఆటోలు, టాక్సీల వంటివి వాడాలి అని మీ ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి అని గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని ఎస్సై తెలిపారు.



## సఖీ, శిశు గృహాల తనిఖీ

- పిల్లలకు చట్టాలపై అవగాహన, క్రమశిక్షణ అవసరం
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య
- ఉచిత న్యాయ సహాయం కోసం సంప్రదించాలని సూచన

**సంగారెడ్డి, నవంబర్ 12 (మనసులో మాట):**

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర సూచనల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు ఈరోజు సంగారెడ్డిలోని శిశు గృహ, సఖీ కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ... పిల్లలకు అన్ని చట్టాలపై అవగాహన ఉండాలని, అందరూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. శిశు గృహ, సఖీ కేంద్రాల నిర్వాహకులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి బాగోగులను చూడాలని, అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వారు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అదే విధంగా, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు న్యాయపరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఏదైనా న్యాయ సహాయం అవసరమైతే, న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించవచ్చని ఆమె తెలియజేశారు.

# రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

- సీఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**

ఈ నెల 16వ తేదీన ఉప రాష్ట్రపతి, 21 తేదీన రాష్ట్రపతి హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉన్నతాధికారులను ఆదేశించారు. బుధవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. సంబంధిత విభాగాల అధికారులు సమన్వయం చేసుకోని, ఆయా డిపార్ట్ మెంట్ల వారీగా నోడల్ ఆఫీసర్ ను నియమించి నిబంధనల ప్రకారం తగు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఉప రాష్ట్రపతి శ్రీ సి.పి.రాధాకృష్ణన్ ఈ నెల 16వ తేదీన మధ్యాహ్నం బేగంపేట్ ఎయిర్ పోర్టు కు చేరుకుంటారని తదనంతరం రాజ్ భవన్ లో స్వల్ప విశ్రాంతి, గవర్నర్ లో పాల్గొని, అనంతరం రామోజీ ఫిల్మ్ సిటీ లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 8.00 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి న్యూఢిల్లీకి బయలుదేరుతారని అధికారులు పేర్కొన్నారు. బ్లూ బుక్, వీవీఐపీ ప్రొటోకాల్ మాన్యువల్ ప్రకారం తగు భద్రతా, ట్రాఫిక్ నిర్వహణ, బందోబస్త్ ప్రణాళికను పోలీస్ శాఖ రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా వివిఐపిలకు తగు భద్రతా ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. జి.ఎ.డి., ఫైర్ సర్వీస్, రోడ్లు, భవనాలు, వైద్యారోగ్య, మున్సిపల్, ఇంధన, బి.ఎస్.ఎన్,ఎల్, హార్టి కల్చర్ విభాగాలు నిర్దేశించిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి ఈ నెల 21 తేదీన మధ్యాహ్నం బేగంపేట్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారని స్వల్ప విరామం కోసం రాజ్ భవన్ లో బస చేసి, అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన భారతీయ కళా మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. రాత్రి రాజ్ భవన్ లో బస చేసి 22వ తేదీ ఉదయం పుట్టపర్తి పర్యటనకు బయలుదేరుతారని అధికారులు పేర్కొన్నారు. పై రెండు కార్యక్రమాలలో అన్ని సంబంధిత డిపార్టుమెంట్ అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా ప్రతి ఏర్పాటును స్వయంగా పర్యవేక్షించాలని, ప్రస్తుత పరిస్థితులల్లో భద్రతా పరంగా మరింత శ్రద్ధతో ఏర్పాట్లు చేయాలని కోరారు. రామోజీ ఫిల్మ్ సిటీ లో కార్యక్రమ నిర్వహణకు సంబంధిత నిర్వహకులు ఉప రాష్ట్రపతి కార్యాలయం అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకొని తగు ఏర్పాట్లు చేయాల్సిందిగా కోరారు. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్లు ఏర్పాట్లపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని కోరారు. రాజ్ భవన్లో ఏర్పాట్లు, సన్నద్ధతపై తగు చర్యలు తీసుకోవాలని రాజ్ భవన్ జాయింట్ సెక్రెటరీని కోరారు. మిలటరీ, ఏయిర్ పోర్టు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రెండు కార్యక్రమాలలో ప్రోటోకాల్, భద్రత ఏర్పాట్లు సజావుగా ఉండాలని, కార్యక్రమానికి ముందు రోజున ఏఎస్ఎల్, ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ నిర్వహించాలని అధికారులను కోరారు. ఈ సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, అదనపు డిజిపిలు విజయ్ కుమార్, మహేష్ భగవత్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లు, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య, రామోజీ ఫిల్మ్ సిటీ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా 'ఖేల్ ఉత్సవ్'

విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని, నైపుణ్యాన్ని పెంపొందించాలని డా. వి. నరేందర్ రెడ్డి పిలుపు



**కరీంనగర్, నవంబర్ 12 (మనసులో మాట):**

విద్యార్థుల్లో క్రీడా పట్ల ఆసక్తిని పెంపొందించాలని, వారిని క్రీడలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన "ఖేల్ ఉత్సవ్" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ... విద్యార్థులకు వారి ఇష్టమైన క్రీడలలో శిక్షణ ఇప్పించాలని, వారు ఆయా క్రీడల్లో నైపుణ్యం సాధించే విధంగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు. పాఠశాలలో నిపుణులైన వ్యాయామ ఉపాధ్యాయులచే విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తూ, వివిధ స్థాయిలలో నిర్వహించబడే క్రీడా పోటీలకు వారిని ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే, ప్రాథమిక శిక్షణలో ఇచ్చిన ప్రోత్సాహాన్ని కొనసాగిస్తూ, విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. వార్షిక ప్రణాళికలో భాగంగా ఇప్పటికే విద్యార్థులకు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందని ఆయన ప్రకటించారు. 'ఖేల్ ఉత్సవ్'లో భాగంగా ఫుట్బాల్, బాస్కెట్ బాల్, త్రో బాల్, నెట్బాల్, ఖోఖో, కబడ్డి, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్ తదితర క్రీడలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా, క్రీడా స్ఫూర్తితో ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## మంథని మత్స్య కార్మికులకు సభ్యత్వాలు

ఐడీ కార్డుల అందజేత



**మంథని, నవంబర్ 12 (మనసులో మాట):**

మంథని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం పరిధిలో 32 మంది నూతన మత్స్య కార్మికులకు సభ్యత్వాలు. గుర్తింపు కార్డులను బుధవారం అందజేశారు. మంథని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పోతరవేని క్రాంతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం బోయిన్‌పేటలోని లక్ష్మీదేవర గుడి ప్రాంగణంలో జరిగింది. పెద్దపల్లి జిల్లా చైర్మన్ కొలిపాక నర్సయ్య, పెద్దపల్లి జిల్లా అధికారి నరేష్ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై నూతన సభ్యులకు వారి ఐడీ కార్డులను అందజేశారు. అనంతరం, గత రెండు సంవత్సరాల నుండి పెద్దపల్లి జిల్లాలో తొలిసారిగా ఈ సభ్యత్వాలు అందేలా విశేష కృషి చేసిన పెద్దపల్లి జిల్లా డైరెక్టర్, మంథని అధ్యక్షులు పోతరవేని క్రాంతిని నూతన సభ్యత్వం అందుకున్న మత్స్య కార్మికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ అధ్యక్షులు పోతరవేని లక్ష్మీరాజం, మంథని డైరెక్టర్లు కుంట బద్రి, సిలివేరి భూమన్న, బయ్యా రాజేష్ తో పాటు అధిక సంఖ్యలో మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించకుంటే క్రమశిక్షణ చర్యలు

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**హైదరాబాద్, నవంబర్ 11 (మనసులో మాట):**

సమయపాలన పాటించని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. బుధవారం తన పరిధిలోని శాఖల ప్రధాన కార్యాలయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాకా, సీడ్ సర్టిఫికేషన్ కార్పొరేషన్, సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, హ్యాండ్‌లూమ్ అండ్ టెక్స్ టైల్స్ ప్రధాన కార్యాలయాలను సందర్శించారు. తనిఖీల సందర్భంగా సమయానికి హాజరుకాని కొంతమంది అధికారుల తీరుపై మంత్రి గారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పొరుగుసేవల (ఔట్‌సోర్సింగ్) సిబ్బంది సమయపాలన పాటిస్తుండగా, రెగ్యులర్ ఉద్యోగులలో ముఖ్యంగా జనరల్ మేనేజర్, మేనేజర్ స్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల మంత్రి గారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయపాలనను కఠినంగా అమలు చేయాలని, విధులలో అలసత్వం ప్రదర్శించే అధికారులపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని మంత్రి గారు హెచ్చరించారు. సమయానికి విధులకు హాజరుకాని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల కమిషనర్లు, ఎండీలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతస్థాయి అధికారుల నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ సమయపాలన పాటిస్తూ, ప్రజాసేవలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంగారెడ్డిలో ఘనంగా ఐక్యతా మార్చ్

- సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా 'మై భారత్' ఆధ్వర్యంలో సమైక్యతా ర్యాలీ
- '2047 నాటికి భారత్‌ను విశ్వ గురువుగా నిలపాలి': ఎంపీ రఘునందన్ రావు
- దేశ సమైక్యతకు పటేల్ కృషి నేటి తరానికి మార్గదర్శకం: కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి, నవంబర్ 12 (మనసులో మాట):**

దేశ సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకుని బుధవారం సంగారెడ్డిలో 'ఐక్యతా మార్చ్' (దేశ సమైక్యత ర్యాలీ) ఘనంగా జరిగింది. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని "మై భారత్" సంస్థ సమన్వయంతో నిర్వహించిన ఈ పాదయాత్ర ఐబీ నుండి కలెక్టరేట్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న వేలాది మంది 'వందేమాతరం', 'జైహింద్' నినాదాలతో నగరం మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కలెక్టరేట్‌లో సభ

ర్యాలీ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సభను ఎంపీ రఘునందన్ రావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. వందేమాతరం గీతంతో కార్యక్రమం మొదలైంది. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ... ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్‌తో పాటు, దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన 100వ సంవత్సరం 2047 నాటికి భారత దేశాన్ని విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక అని, స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలో 536 సంస్థానాలుగా ఉన్న చిన్న చిన్న రాజ్యాలన్నిటినీ భారతదేశంలో విలీనం చేసిన మహనీయుడు, అఖండ భారత నిర్మాత అని కొనియాడారు. హైదరాబాద్ విలీనం: హైదరాబాద్ సంస్థానం విలీనం కానప్పుడు, 'ఆపరేషన్ పోలో' నిర్వహించి 1948 సెప్టెంబర్ 17న భారతదేశంలో హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. దేశ సమైక్యత వెనుక పటేల్ లాంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయని, ఆయన చూపిన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి యువత దేశ సేవలో ముందుండాలని ఎంపీ పిలుపునిచ్చారు.





### అధికారులకు, యువతకు కలెక్టర్ సందేశం

జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... సర్దార్ పటేల్ దేశ ఏకతకు, సామాజిక సమగ్రతకు చేసిన కృషి అపూర్వం అని, ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకం అని పేర్కొన్నారు. 1947లో దేశాన్ని ఏకం చేసిన సర్దార్ పటేల్ స్ఫూర్తిని ప్రతి భారత పౌరుడు గుండెల్లో దాచుకోవాలని సూచించారు. యువతలో దేశభక్తిని పెంపొందించడం కోసం కేంద్ర ప్రభుత్వం 'ఏక్ భారత్ ఆత్మనిర్భార్ భారత్' పేరిట ఈ యూనిటీ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. "భిన్నత్వంలో ఏకత్వం" భారతదేశ బలమని, మనమంతా సమైక్యతతో ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త ఎం. రంజిత్ రెడ్డి, జిల్లా యువజన అధికారి, మై భారత్, ఖాసీం బేగ్ పర్యవేక్షించారు. ఇందులో ట్రైనీ కలెక్టర్లు దీపికా, ప్రతిభ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాంబు పేలుళ్లపై విమర్శలు అర్థరహితం

ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు. అయితే పేలుళ్ల ఘటనలో ఎవరున్నా వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 12 మంది చనిపోయారు. అయితే, ఢిల్లీ బాంబు పేలుళ్ల ఘటనపై బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో బీజేపీ ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలోని ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు 'సర్దార్ - ఏక్తా' పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. బాంబు పేలుళ్లతో బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికలు వస్తే బ్లాస్టులు జరుగుతు న్నాయని కొంతమంది సోషల్ మీడియాలో నీచంగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదని స్పష్టం చేశారు. పేలుళ్లకు కారణమైన వారి వెనుక బీజేపీ హస్తం ఉందని ఎవరైతే నీచంగా మాట్లాడుతున్నారో.. ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని హితవు పలికారు. అలాంటి వ్యక్తులను ఎవరూ సమర్థించవద్దని సూచించారు. చేతిలో ఫోన్ ఉందని కొంతమంది ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. బాంబులు పేల్చాలని ఓ వర్గం వాళ్లు కుట్ర పన్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.

# ఉక్కు మనిషి స్ఫూర్తితో ఐక్యతకు పునరంకితం

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐక్యత మార్చ్

**ఆదిలాబాద్, నవంబర్ 12 (మనసులో మాట):**

దేశ ఐక్యత, ఏకతా, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ఆదిలాబాద్ పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని "మై భారత్" సంస్థ సమన్వయంతో ఉదయం ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి రెవెన్యూ గార్డెన్స్ వరకు "ఐక్యత మార్చ్" పాదయాత్రగా నిర్వహించారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్, అదనపు కలెక్టర్ శ్యామల దేవి, అధికారులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'వందేమాతరం, జైహింద్' నినాదాలతో నగరమంతా మార్మోగింది. దేశ ఐక్యతకు అంకితభావంతో యువత, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించారు. అనంతరం రెవెన్యూ గార్డెన్స్ లో నిర్వహించిన సమావేశాన్ని పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం వందేమాతరం గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యతకు ప్రతీక. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ యువత దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. పటేల్ కల దేశం ఐక్యంగా, శక్తివంతంగా ఉండటం, దాన్ని నెరవేర్చడం మన అందరి బాధ్యత అన్నారు. ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ దేశ సమైక్యత వెనుక పటేల్ లాంటి మహనీయుల త్యాగాలు ఉన్నాయి. యువత ఆయన స్ఫూర్తిని ఆచరణలో పెట్టి దేశ సేవలో ముందుండాలన్నారు. అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ, సర్దార్ పటేల్ దేశ ఏకతకు, సామాజిక సమగ్రతకు చేసిన కృషి అపూర్వం. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులను, అధికారులను శాలువా, జ్ఞాపకలతో సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థుల దేశభక్తి నృత్యాలు అందర్నీ అలరించాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఏర్పాటుచేసిన యూనిటీ మార్చ్ సెల్ఫీ పాయింట్ దగ్గర ఫోటోలు దిగారు. సంతకాలు చేశారు. కార్యక్రమ సమన్వయకర్తగా జిల్లా ఇన్‌ఛార్జి యువజన అధికారి శైలి బెల్లాల్, డీ.పి.ఆర్.ఓ విష్ణు వర్ధన్, డి.వై.యస్.ఓ జక్కుల శ్రీనివాస్ సమన్వయం వహించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ విద్యా సంస్థల అధ్యాపకులు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

- ఆర్బీఐ నిబంధనలు కచ్చితంగా పాటించాలి
- ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.7821.19 కోట్ల రుణాలు మంజూరు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, నవంబర్ 12 (మనసులో మాట):**

ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలనీ, కచ్చితంగా ఆర్బీఐ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కలెక్టరేట్ సమావేశం మందిరంలో బ్యాంకర్లు , జిల్లా అధికారులతో రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల రుణాలు, రికవరీ, పీఎం జి.పి.వై. రుణాలు, ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల పథకాలకు సంబంధించి రుణ లక్ష్య పురోగతి పై డి.సి.సి, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. వివిధ ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునే అంశం పై వారికి అవగాహన కల్పించాలని, జిల్లాలో వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2025 నుండి సెప్టెంబర్ 2025 నెల వరకు రూ. 7821.19 కోట్ల రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాలకు గాను రూ. 3239.73 కోట్లు, ఎంఎస్ఎంఈ రంగంలో రూ. 1761.41 కోట్లు, విద్యా రుణాలకు రూ. 9.70 కోట్లు, హౌసింగ్ లోన్స్ రూ. 99.89 కోట్లు మహిళా సంఘాలకు రూ.614.36 కోట్లు మరియు ఇతర రంగాలకు సంబంధించి రూ.2096.10 కోట్లు రుణాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అర్హులైన రైతులు అందరికీ రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న లక్ష్యాల్లో 30.09.2025 వరకు 58.22 శాతం పూర్తయిందని, పెండింగ్ లో ఉన్న రుణాల ప్రతిపాదనలు సైతం బ్యాంకర్లు అందించి త్వరగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ పథకాలలో రుణాలు మంజూరి అయిన లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలు తిరిగి సకాలంలో బ్యాంకులకు చెల్లించేలా ఆయా శాఖల అధికారులు జిల్లాలో రుణాల రికవరీ పై శ్రద్ధ వహించాలని ఆదేశించారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిధి కింద మొదటి, రెండవ, మూడవసారి రుణం దరఖాస్తు చేసుకున్న వారి పెండింగ్ దరఖాస్తులను మరియు పీఎంఈజీపి పీఎం విశ్వకర్మ యోజన పథకాలకు సంబంధించి దరఖాస్తులను సత్వరం క్లియర్ చేసి పరిష్కరించాలని బ్యాంకర్లకి సూచించారు. భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా 01.10. 2025 నుండి 31.12.2025 వరకు "మీ డబ్బు మీ హక్కు" అనే శీర్షికతో ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తుల పరిష్కారం కోసం జిల్లా స్థాయి ప్రచారం జరుగుతున్నదని తెలియచేసారు. పౌరులు తమ క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, డివిడెంట్లు మ్యూచువల్ ఫండ్లు, బీమా ఆదాయాలు మొదలైన వాటిని క్లెయిమ్ చేసుకోవడానికి వీలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్లెయిమ్ చేయని ఆర్థిక ఆస్తులకు హక్కుదారులు అవసరమైన పత్రాలతో తమ బ్యాంకులను లేదా ఇతర సంస్థలను సంప్రదించి నిధులను తిరిగి పొందాలని,ఈ ప్రచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ యొక్క వివరాలను తెలుసుకోవటానికి గూగుల్లో (యు డి జి ఏ ఎం) పోర్టల్ లో మీ పేరు రిజిస్టర్ చేసుకొని మీ వివరాలతో మీయొక్క ఎకౌంటు ఉన్నదో లేదో కూడా చూసుకోవచ్చు అని వివరించారు. కాబట్టి ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకొని మీ పాత ఖాతాలో మరిచిపోయిన అమౌంట్లను మీరు తీసుకోవచ్చు అని సూచించారు. జీరో బ్యాలెన్స్ ఖాతాలు మరియు ఇతర పొదుపు బ్యాంకు ఖాతాలు కలిగిన వారు వారి ఖాతాలు ని ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వివరాలు బ్యాంకు వాళ్ళకు యిచ్చి రి కే వై సి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఎల్డిఎం ఆంజనేయులు జెడ్పి సీఈవో శ్రీనివాస్, డిఆర్డిఓ శ్రీధర్, ఆర్.బి.ఐ అధికారి శ్రీనివాస్ నాబార్డ్ డిడిఎం జయే ప్రకాష్ ఎస్బిఐ ఏజీఎం వెంకటేష్ టీజీబీ ఆర్ ఎం బాల నాగు, కెడీసీసీబీ సీఈవో, అన్ని బ్యాంకుల కంట్రోలర్స్, కరీంనగర్ లోకల్ బ్రాంచ్ మేనేజర్స్, డిఎఒ , జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎమ్ , డిడబ్ల్యూఓ సరస్వతి పాల్గొన్నారు.

# నగరంలో ఆసియన్ అభివృద్ధి బ్యాంకు ప్రతినిధుల పర్యటన

- వరద ముంపు ప్రాంతాలు, నాలా స్థితిగతులను పరిశీలించిన బృందం
- వరదల వల్ల దెబ్బతిన్న ప్రాంతాల పునరుద్ధరణకు ఏడీబీ సహకారం: జితేంద్ర

**వరంగల్, నవంబర్ 12 (మనసులో మాట):**

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నగరంలో పలు ప్రాంతాలు ముంపుకు గురై ఆస్తి నష్టం సంభవించిన నేపథ్యంలో, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ప్రతినిధుల బృందం బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించింది. నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి ఈ బృందం బల్దియా పరిధిలోని హన్మకొండలో గల లష్కర్ సింగారం, వరంగల్ పరిధిలోని ఖిలా వరంగల్ ప్రాంతాల్లోని నాలాల స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ సందర్భంగా ఏడీబీ ప్రతినిధి జితేంద్ర గారు, వరద ముంపు ప్రాంతాలలో ఎలాంటి చర్యలు చేపడితే ఉపయుక్తంగా ఉంటుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల నాలా పక్కన నివాసం ఉంటున్న ప్రజలు ఏ విధంగా ప్రభావితం అయ్యారు తదితర వివరాలను కూడా ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలోని చాలా దేశాల్లో వరద ముంపు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఆర్థిక పురోగతి అందించడానికి ఏడీబీ కృషి చేస్తుందని తెలిపారు. రాబోయే ఐదు, పది సంవత్సరాల కోసం చేపట్టాల్సిన చర్యలను ఏడీబీ స్థానిక సంస్థలకు సూచిస్తుందని ఆయన స్పష్టం చేశారు. విపత్తుల ద్వారా దెబ్బతిన్న ప్రాంతాలను పునరుద్ధరించడంతో పాటు, స్థానికులకు పునరావాసం కల్పించడానికి తగు చర్యలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఏడీబీ ప్రతినిధులు పాల్గొన్నారు. బల్దియా, ఇరిగేషన్, కుడా, రెవెన్యూ విభాగాల అధికారులతో మాట్లాడి... వరద వల్ల ప్రభావితమైన ప్రాంతాలు, జరిగిన నష్టం తాలూకు సమాచారాన్ని, అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల నష్టంతో పాటు ప్రజల ఉపాధి అవకాశాలు, జీవన ప్రమాణాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని, ఇందుకోసం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఏడీబీ ద్వారా తగు చర్యలు చేపడతామని తెలిపారు. ఆయా విభాగాలు ఈ సమాచారాన్ని సమగ్రంగా అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్.ఈ. సత్యనారాయణ, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇరిగేషన్ డి.ఈ.లు హర్షవర్ధన్, మధుసూదన్ పాల్గొన్నారు.



# మరో ఐసీసీ టోర్నీలో ఆడనున్న కోహ్లీ, రోహిత్..?




భారత క్రికెట్ అభిమానులకు శుభవార్త! క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమ బ్యాటింగ్ ద్వయంగా పేరొందిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ.. 2027 వన్డే ప్రపంచ కప్ తర్వాత కూడా ఒక కీలక ఐసీసీ టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. ఈ ఇద్దరు దిగ్గజాలు కేవలం 2027 వన్డే ప్రపంచ కప్‌ను మాత్రమే లక్ష్యంగా పెట్టుకున్నారని భావిస్తున్న తరుణంలో, వారి కెరీర్ ప్రణాళికలు అంతకు మించి కూడా కొనసాగవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, ఐసీసీ వన్డే సూపర్ లీగ్‌ను పునరుద్ధరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐసీసీ కీలక నిర్ణయం తీసుకుంటే, ఐసీసీ వన్డే సూపర్ లీగ్ ప్రారంభించే అవకాశం ఉంది. ఇదే నిజమైతే, రోహిత్, కోహ్లీలు మరో ఐసీసీ టోర్నీలో పాల్గొనే ఛాన్స్ ఉందన్నమాట. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 50 ఓవర్ల ఫార్మాట్‌పై ఆసక్తిని పునరుద్ధరించడానికి వన్డే సూపర్ లీగ్‌ను తిరిగి ప్రారంభించేందుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఐసీసీ ఇటీవలి త్రైమాసిక సమావేశంలో ఈ ప్రతిపాదన చర్చకు వచ్చింది. 2023 ప్రపంచ కప్ తర్వాత నిలిపివేసిన ఈ లీగ్‌ను తిరిగి ప్రవేశపెట్టే దిశగా ఇది మొదటి అడుగు. ముఖ్యంగా, భారతదేశంలో జరిగిన 2023 ప్రపంచ కప్‌కు క్వాలిఫికేషన్ మార్గంగా ఐసీసీ 2020లో వన్డే సూపర్ లీగ్‌ను ప్రారంభించింది. 12 పూర్తి స్థాయి సభ్యులు, నెదర్లాండ్స్‌తో సహా 13 జట్లతో కూడిన ఈ లీగ్, అంతర్జాతీయ కట్టుబాట్ల కారణంగా కేవలం ఒక సైకిల్ తర్వాత నిలిపివేశారు. వన్డే సూపర్ లీగ్ సమయంలో, ప్రతి జట్టు నాలుగు హోమ్, నాలుగు విదేశీ సిరీస్‌లతో సహా మొత్తం ఎనిమిది మూడు మ్యాచ్‌ల సిరీస్‌లు ఆడాల్సి ఉంటుంది. టాప్ ఏడు జట్లు 2023 ప్రపంచ కప్‌నకు నేరుగా అర్హత సాధించగా, మిగిలిన జట్లు అదనపు క్వాలిఫైయర్స్‌లో పోటీపడతాయి. అయితే, టీ20 క్రికెట్ వృద్ధి, ఫ్రాంచైజీ లీగ్‌ల ఆధిపత్యం పెరగడం వల్ల అంతర్జాతీయ క్యాలెండర్‌లో ఇతర ఫార్మాట్‌లకు తక్కువ స్థానం లభించింది. ఐసీసీ కొత్తగా సూపర్ లీగ్‌ను పునరుద్ధరించాలని యోచిస్తోంది. సవరించిన ఫార్మాట్‌లో, టీ20 టోర్నమెంట్‌లతోపాటుగా విండోలను సర్దుబాటు చేయవచ్చు. ఇది అన్ని దేశాలకు మరింత సమతుల్యమైన ఆట వాతావరణాన్ని అందిస్తుంది. ముఖ్యంగా, పునరుద్ధరించిన ఈ లీగ్‌ను 2031 వన్డే ప్రపంచ కప్‌నకు నేరుగా క్వాలిఫికేషన్ మార్గంగా ఉపయోగించే అవకాశాన్ని కూడా ఐసీసీ పరిశీలిస్తోంది. వన్డే సూపర్ లీగ్‌ను పునరుద్ధరించాలనే ఐసీసీ ప్రతిపాదనలో ఎన్ని జట్లు పాల్గొంటాయనే దానిపై ఇంకా స్పష్టత లేదు. అయితే, ఈ లీగ్ 2028 నుంచి తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఈ చొరవ 50 ఓవర్ల క్రికెట్‌కు పూర్తిగా ప్రత్యామ్నాయం కాకుండా, దానికి బలమైన నిర్మాణాన్ని అందించడం ద్వారా దాని ఔచిత్యాన్ని పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఒక అధికారి తెలిపారు. ఈ చర్చలు జరుగుతున్నప్పటికీ, పాలక మండలి ప్రస్తుతం ప్రపంచ కప్ ఫార్మాట్‌ను 14 జట్లకు మించి విస్తరించడాన్ని పరిశీలించడం లేదు. గత ఎడిషన్లలో కేవలం 10 జట్లు మాత్రమే పాల్గొన్నాయి. రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత్, వన్డే ప్రపంచ కప్ 2023లో రన్నరప్‌గా నిలిచింది. గ్రూప్ దశలో అద్భుతంగా ఆడి, నాకౌట్ దశకు అజేయంగా చేరుకుంది. ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను 70 పరుగుల తేడాతో ఓడించింది. అయితే, అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పాట్ కమిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా చేతిలో జట్టు ఓటమి పాలైంది. ఈ టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి రెండు స్థానాల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ నిలిచారు. కోహ్లీ 11 మ్యాచ్‌లలో 95.62 సగటు, 90.32 స్ట్రైక్ రేట్‌తో 765 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు ఉన్నాయి. అతను 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డును కూడా గెలుచుకున్నాడు. రోహిత్ 11 మ్యాచ్‌లలో 54.27 సగటు, 125.95 స్ట్రైక్ రేట్‌తో 597 పరుగులు చేశాడు. అతని పేరిట ఒక సెంచరీ ఉంది.

# నితీష్ స్థానంలో జురెల్ బరిలోకి దిగుతాడు

## టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే




సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరగనున్న రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమవుతోంది. కోల్‌కతా వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్ట్‌లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2025-27 సైకిల్‌లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్‌లో విజయమే లక్ష్యంగా ఇరు జట్లు సన్నదమవుతున్నాయి. ఈ సిరీస్‌లో గెలిచిన జట్లకు డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు మెరుగవనున్నాయి. దాంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇంగ్లండ్ పర్యటనలో గాయపడిన వైస్ కెప్టెప్ రిషభ్ పంత్ ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. దాంతో తుది జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రిషభ్ పంత్ గౌర్హాజరీలో ధ్రువ్ జురెల్ మెరుగ్గా రాణించాడు. వెస్టిండీస్‌తో సెంచరీ చేయడంతో పాటు సౌతాఫ్రికా-ఏతో రెండో అనధికార టెస్ట్‌ల్లో రెండు శతకాలు నమోదు చేశాడు. ప్రస్తుతం ధ్రువ్ జురెల్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. తుది జట్టులోకి తీసుకోవాలని ఫ్యాన్స్‌తో పాటు మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇద్దరు వికెట్ కీపర్లతో బరిలోకి దిగితే తుది జట్టులో నుంచి ఎవర్ని తప్పించాలనేది చర్చనీయాంశంగా మారింది. సాయి సుదర్శన్‌ను పక్కన పెట్టాలనే డిమాండ్ వ్యక్తమైంది. కానీ టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే మాత్రం నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో ధ్రువ్ జురెల్ బరిలోకి దిగుతాడని హింట్ ఇచ్చాడు. తొలి టెస్ట్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన డస్కాటే.. నితీష్ కుమార్ రెడ్డి తొలి టెస్ట్ ఆడే అవకాశం లేదన్నాడు. 'నితీష్ కుమార్ రెడ్డి విషయంలో మా వైఖరి మారలేదు. ఆస్ట్రేలియా పర్యటనలో అతనికి అవకాశం దక్కలేదు. కానీ సౌతాఫ్రికాతో సిరీస్ నేపథ్యంలో నెలకొన్న పోటీ కారణంగా అతనికి తుది జట్టులో ఆడే అవకాశం దక్కదని నేను భావిస్తున్నాను. బ్యాటింగ్ డెప్త్, స్పెషలిస్ట్ బౌలర్లతో జట్టును సమతూకంగా ఉంచుకోవడం కీలకం. కేవలం ఒక ఆల్‌రౌండర్ కోసం స్పెషలిస్ట్ ప్లేయర్‌ను పక్కనపెట్టాలని మేం అనుకోవడం లేదు. ధ్రువ్ జురెల్‌ను తుది జట్టులో ఆడుతాడు. అతను సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్ ఇద్దరూ బరిలోకి దిగుతారు. ఈ ఇద్దరిలో ఒకరు లేకపోయినా నేను ఆశ్చర్యపోతాను.'అని ర్యాన్ టెన్ డస్కాటే చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ ఆడిన నితీష్ కుమార్ రెడ్డి పక్కటెముకల గాయంతో టీ20 సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు.

# జడేజా,శాంసన్ ట్రేడ్‌కు బ్రేకులు వేసిన ఐపీఎల్ రూల్




ఐపీఎల్ 2026 రిటెన్షన్ దగ్గర పడుతున్న నేపథ్యంలో, మినీ వేలానికి ముందు తమ స్క్వాడ్‌లలో మార్పులు చేయడానికి ఫ్రాంచైజీలు ఇప్పటికే ట్రేడ్ చర్చల్లో ఉన్నాయి. నవంబర్ 15 రిటెన్షన్‌లకు చివరి రోజు కావడంతో, బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా ట్రేడ్ నియమాలను అర్థం చేసుకోవడం చాలా కీలకం. ఈ వ్యవస్థ జట్లను ఫ్రాంచైజీల మధ్య ఆటగాళ్లను ట్రేడ్ చేయడానికి అనుమతిస్తుంది. అయితే నిష్పాక్షికత, ఆటగాడి సమ్మతి, ఆర్థిక పారదర్శకతను ఇది నిర్ధారిస్తుంది. ఫ్రాంచైజీలు తాము ఆసక్తి ఉన్న ఆటగాళ్లపై వివిధ ఫ్రాంచైజీలతో చర్చలలో పాల్గొనడానికి స్వేచ్ఛగా ఉన్నప్పటికీ, ఆటగాడి సమ్మతి తప్పనిసరి. ఉదాహరణకు, ఒక ట్రేడ్ డీల్‌లో సంజు శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్‌లో చేరడానికి వీలవుతుంటే, రవీంద్ర జడేజా రాజస్థాన్ రాయల్స్‌లో చేరడానికి ఇష్టపడకపోతే, అతన్ని బలవంతం చేయలేరు. 2026 ట్రేడ్ ఫ్రేమ్‌వర్క్, ఇందులో పాలుపంచుకునే అన్ని పార్టీలకు సమానంగా ఉంటుంది. విదేశీ ఆటగాళ్లకు ఏదైనా ట్రేడ్‌కు ముందు వారి స్వదేశీ బోర్డుల నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికేట్ (%చీూజ%) అవసరం. ఫిట్‌నెస్, ఫీజు సమ్మతి: ఆటగాళ్లు వైద్యపరంగా ఫిట్‌గా ఉండాలి. ట్రేడ్ ఆమోదించడానికి ముందు రెండు ఫ్రాంచైజీలు అన్ని లీగ్ ఫీజులను పరిష్కరించాలి. అధికారిక ట్రేడింగ్ విండోలో జట్లు అపరిమిత ట్రేడ్‌లను చేయవచ్చు. %దీజజ×% పర్యవేక్షణ: బోర్డు ఖరారైన అన్ని ట్రేడ్‌లను నిర్ధారిస్తుంది, ప్రకటిస్తుంది, పారదర్శకతను నిర్వహిస్తుంది. ఒక సీజన్‌కు ఒక ట్రేడ్: ఒక ఆటగాడిని ఒక నిర్దిష్ట సీజన్‌లో ఒక్కసారి మాత్రమే ట్రేడ్ చేయవచ్చు. ట్రేడ్ విండో కాలపరిమితి: ట్రేడ్ విండో ఐపీఎల్ సీజన్ ముగిసిన వెంటనే తెరుచుకుంటుంది. వేలానికి ఒక వారం ముందు వరకు కొనసాగుతుంది. ఆటగాడు అధికారిక సమ్మతి పత్రంపై సంతకం చేయకుండా ట్రేడ్ జరగదు. అమ్ముతున్న, కొనుగోలు చేస్తున్న ఫ్రాంచైజీలు ట్రేడ్‌కు, దాని నిబంధనలకు పరస్పరం అంగీకరించాలి. ప్రతి ట్రేడ్‌కు అది చెల్లుబాటు కావడానికి ముందు బీసీసీఐ అధికారిక ఆమోదం అవసరం. కొనుగోలు చేసే ఫ్రాంచైజీ మొదట మరొక జట్టు నుంచి ఆటగాడి కోసం బీసీసీఐకి 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్' పంపుతుంది. ఆ తర్వాత బీసీసీఐ ఆటగాడి ప్రస్తుత ఫ్రాంచైజీకి తెలియజేస్తుంది. దానికి స్పందించడానికి 48 గంటల సమయం ఉంటుంది. అంగీకరించినట్లయితే, ఆటగాడికి సమ్మతి పత్రం పంపబడుతుంది. ఒకసారి సంతకం చేసి, బీసీసీఐ కి సమర్పించిన తర్వాత, ట్రేడ్ చర్చలు అధికారికంగా ప్రారంభమవుతాయి. కొత్త జట్టు అధిక జీతం ఆఫర్ చేస్తే, అదనపు మొత్తం ఆటగాడు, అమ్ముతున్న ఫ్రాంచైజీ మధ్య విభజించబడుతుంది. జీతం కోత ఉంటే, ఆటగాడు రాతపూర్వకంగా అంగీకరించాలి. బీసీసీఐ ఆమోదం అవసరం. మొత్తం లీగ్ ఫీజును సమయానికి చెల్లించాలి. పెండింగ్‌లో ఉన్న ఏవైనా మొత్తాలు ట్రేడ్‌ను నిరోధించవచ్చు. నిబంధనల ఉల్లంఘనలు, ఆసక్తి వైరుధ్యాలు లేదా అక్రమాలను కనుగొంటే బీసీసీఐ ట్రేడ్‌లను రద్దు చేయవచ్చు లేదా తిరస్కరించవచ్చు. వేలం సమతుల్యతను కొనసాగించడానికి ప్రతి ట్రేడ్ తర్వాత ఫ్రాంచైజీ పర్స్ విలువ దానికి అనుగుణంగా సర్దుబాటు చేయబడుతుంది.

# రెండో పెళ్లి చేసుకున్న రషీద్ ఖాన్!



అఫ్ఘానిస్థాన్ క్రికెటర్ రషీద్ ఖాన్ ప్రస్తుతం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారాడు. ఇటీవల రషీద్ ఖాన్ ఓ ఈవెంట్?కు హాజరయ్యాడు. ఆ సమయంలో అతడి పక్కన ఓ అమ్మాయి కనిపించింది. ఆ ఆమ్మాయితో రషీద్ చాలా చనువుగా ఉన్నట్లు కనిపించాడు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఆ ఆమ్మాయి ఎవరా? అని నెటిజన్లు ఇంటర్నెట్?లో సెర్చ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రషీద్ ఖాన్ స్వయంగా ఓ పోస్ట్ చేశాడు. ఈవెంట్?లో అతడి పక్కన కనిపించింది తన భార్యేనని రషీద్ ఖాన్ తాజా పోస్ట్?లో చెప్పుకొచ్చాడు. '2025 ఆగస్టు 02న నా జీవితంలో ఓ అర్థవంతమైన అధ్యాయం ప్రారంభమైంది. నేను ఆశించే ప్రేమ, ప్రశాంతత లభించిన అమ్మాయిని పెళ్లి చేసుకున్నాను. అయితే రీసెంట్?గా ఓ ఛారిటీ ఈవెంట్?ను నేను నా భార్యను తీసుకొని వెళ్లాను. ఇంత చిన్న విషయంపై ఏవేవో ఊహాగానాలు చేయడం దురదృష్టకరం. అయితే దాచడానికి ఏమీ లేదు. ఆమె నా భార్య. మాకు మద్దతుగా నిలుస్తూ, అర్థం చేసుకుంటున్న ప్రతీ ఒక్కరికి థాంక్యూ' అని రషీద్ రాసుకొచ్చాడు. ఇక్కడే అసలు కన్?ఫ్యూజన్ మొదలైంది. అది కొత్త అనుమానాలకు దారి తీస్తుంది. తాజా పోస్టులో రషీద్ తనకు 'ఈ ఏడాది ఆగస్టులో పెళ్లి జరిగింది' అని రాసుకొచ్చాడు. కానీ, వాస్తవానికి గతేడాది అక్టోబర్ 03నే రషీద్?కు పెళ్లి జరిగింది. అఫ్గాన్ రాజధాని కాబుల్?లోని ఓ ప్రైవేటు హోటల్?లో రషీద్, తన కజిన్ అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. అంతేకాదు రషీద్‌తో పాటు అతడి ముగ్గురు సోదరులు జకియుల్లా, రజా ఖాన్, అమీర్ ఖలీల్ కూడా అదే రోజు వివాహం చేసుకున్నారు. అయితే అప్పుడు తన భార్య ఫొటో మాత్రం బయటకు రాలేదు. దీంతో ఇప్పుడు రషీద్ చెబుతున్నది తన రెండో వివాహం గురించే కావొచ్చని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. దీనిపై ఒక్కొక్కరు ఒక్కో రకంగా స్పందిస్తున్నారు. తొలి వివాహం 2024 అక్టోబర్?లో అయితే, తాజాగా 2025 ఆగస్టులో పెళ్లి అని చెప్పడంతో అభిమానులు కన్?ఫ్యూజ్ అవుతున్నారు. కొంతమంది నెటిజన్లు అయితే, రషీద్ రెండో వివాహం చేసుకున్నాడని పోస్టులు షేర్ చేస్తున్నారు. '10 నెలల గ్యాప్?లోనే రెండు పెళ్లిళ్లా' అని షాక్ అవుతున్నారు. కానీ, అతడు మొదటి భార్యకు విడాకులు ఇచ్చి, ఆగస్టులో రెండో వివాహం చేసుకున్నాడా? లేదా తొలి వివాహాన్ని కొనసాగిస్తూనే, ఈ పెళ్లి చేసుకున్నాడా అనేది తెలియాల్సి ఉంది. 27 ఏళ్ల రషీద్ ఖాన్ ప్రస్తుతం ఆఫ్ఘనిస్థాన్ T20 జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. 2015లో అంతర్జాతీయ క్రికెట్?లోకి ఎంట్రీ ఇచ్చిన అతడు ఇప్పటిదాకా 6 టెస్టులు, 117 వన్డేలు, 108 T20 మ్యాచ్‌లలో ఆడాడు. టెస్టుల్లో 45 వికెట్లు, 920 పరుగులు చేయగా, వన్డేల్లో 210 వికెట్లు, 4127 రన్స్ సాధించాడు. ఇక టీ20ల్లో 182 వికెట్లు పడగొట్టిన అతడు, 2492 పరుగులు నమోదు చేశాడు.




# చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు లేనట్లేనా!

2026 ఐపీఎల్ ప్రారంభానికి ఐదు నెలల సమయం ఉన్నా, రోజుకో కొత్త వార్త బయటకు వస్తోంది. ఇన్ని రోజులు ఆటగాళ్ల రిటెన్షన్, ట్రేడింగ్ గురించి వార్తలు రాగా తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హోం గ్రౌండ్ మ్యాచ్?లకు సంబంధించి ఓ ప్రచారం జరుగుతోంది. వచ్చే సీజన్?లో ఆర్సీబీ తమ హోం గ్రౌండ్? మ్యాచ్?లను బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆడడానికి అనుమతి లభించకపోవచ్చని సమాచారం. ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా, 2025 జూన్? 04న బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 10 మంది మృతి చెందారు. దీంతో స్టేడియం సామర్థ్యం, ప్రేక్షకుల భద్రతపై అనేక అనుమానాలు తలెత్తాయి. అప్పట్నుంచి చిన్నస్వామిలో అంతర్జాతీయ మ్యాచ్?లు ఒక్కటి కూడా నిర్వహించలేదు. అంతేకాకుండా వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్?కప్?లోనూ చిన్నస్వామి స్టేడియాన్ని పరిగణలోకి తీసుకోలేదు. దీంతో ఐపీఎల్ నిర్వాహకులు కూడా వచ్చే సీజన్?కు చిన్నస్వామిలో మ్యాచ్?లు నిర్వహించేందుకు అనుమతి నిరాకరించారని తెలుస్తోంది. ఐపీఎల్ అనగానే ప్రతీ మ్యాచ్?కూ స్టేడియం హౌస్?ఫుల్ అవుతుంది. అందుకే ప్రేక్షకుల భద్రతా దృష్ట్యా నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉందట. దీంతో ఆర్సీబీ తమ హోం గ్రౌండ్ మ్యాచ్?లను వేరే స్టేడియానికి షిఫ్ట్ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే సీజన్?లో ఆర్సీబీ హోం గ్రౌండ్ మ్యాచ్?లన్నీ పుణె స్టేడియంలో ఆడే ఛాన్స్ ఉంది. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీల మధ్య చర్చలు జరిగాయి. ఈ మేరకు ఎమ్?సీఏ సెక్రటరీ కమలేశ్ పిసల్ దీనిపై స్పష్టతనిచ్చారు. అయితే డిసెంబర్?లో జరగనున్న మినీ వేలం తర్వాతే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన మీడియాతో తెలిపారు.'ఈ విషయం ప్రస్తుతానికి చర్చల దశలోనే ఉంది, ఇంకా కన్ఫార్మ్ కాలేదు. గత సీజన్?లో తొక్కిసలాట కారణంగా కర్ణాటకలో ఆర్సీబీకి అనుమతి నిరాకరించే ఛాన్స్ ఉంది. అందుకే వాళ్లు ఒక స్టేడియం కోసం వెతుకుతున్నారు. ఈ క్రమంలోనే పుణె స్టేడియంలో హోం గ్రౌండ్ మ్యాచ్?లు నిర్వహించుకునేలా మేం వాళ్లకు ఈ ఆఫర్ ఇచ్చాము. వాళ్లు ఇతర స్టేడియాలను కూడా చూస్తున్నారు. ఇంకా ఏదీ ఫైనలైజ్ కాలేదు. దీనిపై మినీ వేలం ముగిసిన తర్వాతే స్పష్టత వస్తుంది. అయితే అంతా అనుకున్నట్లు జరిగితే, పుణె స్టేడియం ఆర్సీబీ హోం మ్యాచ్?లకు ఆతిథ్యం ఇవ్వడం దాదాపు ఖాయమవుతుంది' అని పిసల్ మీడియాకు వెల్లడించారు. ఇది ఆర్సీబీ ఫ్యాన్స్?ను నిరాశ పర్చే వార్త. ఐపీఎల్?లో అత్యంత ఎక్కువ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో ఆర్సీబీ ఒకటి. అక్కడి ఫ్యాన్స్ అంతా ఆర్సీబీ హోం మ్యాచ్?లకు వేల సంఖ్యలో చిన్నస్వామి స్టేడియానికి వచ్చి ఎంకరేజ్ చేస్తుంటారు. ఒకరకంగా ఆర్సీబీకీ కూడా సొంత అభిమానులే బలం. కానీ ఇప్పుడు పుణెకు మ్యాచ్?లు షిఫ్ట్ అయితే మాత్రం కర్ణాటకలో ఉన్న లోకల్ అభిమానులు మాత్రం నిరాశ చెందడం పక్కా!




# ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి సమంత



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యాపార రంగంలో కూడా తనదైన ముద్ర వేస్తోంది. కొంతకాలం ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత కారణాలతో సినిమాలకు దూరంగా ఉన్న ఆమె, ఇప్పుడు మళ్లీ పూర్తి స్థాయిలో ప్రొఫెషనల్ లైఫ్‌లోకి తిరిగి వచ్చింది. వరుసగా కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూ, నిర్మాతగా కూడా కొత్త ప్రయోగాలు చేస్తోంది. తాజాగా సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' కింద 'మా ఇంటి బంగారం' అనే సినిమాను నిర్మిస్తోంది. ఈ సినిమా పూజా కార్యక్రమం ఇటీవలే ఘనంగా జరిగింది. ఇందులో సమంతతో పాటు దిగంత్, గుల్షన్ దేవయ్య ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటి గౌతమి, మంజుషా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను రాజ్ నిడుమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి సమంత నిర్మిస్తున్నారు. ఇక సినిమాలతో పాటు సమంత వ్యాపార రంగంలో కూడా వేగంగా దూసుకెళ్తోంది. ఇప్పటికే ఆమె క్లాతింగ్ బ్రాండ్‌ను విజయవంతంగా నడుపుతోంది. ఆ తర్వాత పెర్ఫ్యూమ్ బిజినెస్‌లో అడుగు పెట్టిన సామ్, ఇప్పుడు మరోసారి కొత్త వెంచర్‌ను ప్రారంభించింది. తాజాగా సమంత మరో కొత్త క్లాతింగ్ బ్రాండ్‌ను లాంచ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ ప్రమో వీడియోను షేర్ చేసింది. వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు సమంతకు శుభాకాంక్షలు తెలుపుతూ .. 'సామ్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ అవ్వాలి,ఎప్పుడూ యూనిక్‌గా ఉంటుంది' అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొత్త వ్యాపార ప్రయాణం మొదలెట్టిన సమంత ఇప్పుడు నిజంగానే ఒక హ్యాపీ మోడ్‌లో ఉన్నట్టుంది!



## 36 ఏళ్ల తరవాత శివ రీ రిలీజ్

### ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్

నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు. ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.




## బెడ్ సీన్స్ చేసేప్పుడు నలిగిపోక తప్పదు

### మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం

ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్‌సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నామని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిళ్లై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.

## నాని ప్యారడైజ్ కోసం భారీ సెట్




టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని దసరా డైరెక్టర్‌తో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీలో మోహన్ బాబు కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే లాంచ్ చేసిన నాని లుక్‌తోపాటు మోహన్ బాబు పోస్టర్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్ పోషిస్తోంది. సోనాలి కులకర్ణి ఈ చిత్రంలో నాని తల్లిగా కనిపించనుంది. కాగా ది ప్యారడైజ్ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. ఇప్పుడొక ఆసక్తికర వార్త నాని అభిమానుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇంతకీ విషయమేంటంటే ది ప్యారడైజ్ కోసం హైదరాబాద్‌లో ఏకంగా రూ. 7.5 కోట్లతో హౌస్ సెట్ వేస్తున్నారట. ఫలక్‌నుమా ప్యాలెస్‌ను గుర్తుకుతెచ్చేలా ఉండబోతున్న ఈ ఇంటిని అల్యూమినియం ఫ్యాక్టరీలో నిర్మిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. ఈ వార్తతో నాని టీం ఈ సారి ఏదో పెద్ద ప్లానే వేసిందని తెగ చర్చించుకుంటున్నారు. ఇక డిసెంబర్ చివరికల్లా లేదా జనవరి మొదట్లో ఈ మూవీ నుంచి మరో గ్లింప్స్ లాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తుందట. మరి దీనిపై రాబోయే రోజుల్లో మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. ఈ మూవీలో కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో రిపీట్ అవడం, మరోవైపు జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత నాని-అనిరుధ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ది ప్యారడైజ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి ఫ్రెంచ్ అవార్డు



భారత సినీ రంగానికి మరో గర్వకారణం. ప్రఖ్యాత ఆర్ట్ డైరెక్టర్ తోట తరణికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ప్రదానం చేసే అత్యున్నత సత్కారం 'చెవాలియర్' కు ఆయనను ఎంపిక చేసింది. చెన్నైలోని ఫ్రెంచ్ కాన్సులేట్ కార్యాలయంలో గురువారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారం ఆయనకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ తోట తరణికి అభినందనలు తెలిపారు. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో అద్భుతమైన సెట్ డిజైన్‌లతో మాయ చూపించారు. 'నాయకుడు', 'ఇంద్ర', 'దసరథి', 'జనతా గ్యారేజ్', 'తలపతి' వంటి సినిమాల్లో ఆయన సృష్టించిన సెట్లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి తోట తరణి గారు, అని స్టాలిన్ పేర్కొన్నారు. ఇక ఆయనకు ఇప్పటికే మూడు నేషనల్ అవార్డులు, అనేక రాష్ట్ర అవార్డులు లభించాయి. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో 'చెవాలియర్' అవార్డు పొందడం ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. సినీ, కళా రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి ఈ గౌరవం అందజేస్తున్నట్లు ఫ్రెంచ్ అధికారులు తెలిపారు.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169.
PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861